11-03Pg1exHMNWJQEBPR:Layout 1 3/11/23 12:49 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
11-3-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 39, పేజీలు : 10+6 వెల : 6.50

మూడోసారి చైనా అధ్యక్షుడిగా జిన్‌పింగ్ 13లో

హెచ్3 ఎన్2 వైరస్‌తో ఇద్దరు మృతి

# నిందితుడు భాస్కర్ రిమాండ్‌కు తిరస్కృతి

## స్కిల్‌డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో కీలకపరిణామం

### సిఐడి పిటిషన్‌కు కోర్టు నిరాకరణ

**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసుల్లో కీలక నిందితునిగా ఉన్న జీవీఎస్ భాస్కర్‌ను సీఐడీ ఉత్తర ప్రదేశ్‌లోని నోయిడాలో అరెస్ట్ చేసింది. ఆయనను ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడ సీఐడి కోర్టు తీసుకుని వచ్చారు. కోర్టు ఆయనకు రిమాండ్ పంపేందుకు నిరాకరించింది. ఆ మేరకు సిఐడి దాఖలు చేసిన పిటిషన్ కోర్టు తిరస్కరించింది. భాస్కర్‌ను సీఐడీ అధికారులు విచారించాలనుకుంటే 41-ఏ సీఆర్పీసీ ప్రకారం చేయవచ్చునని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆ ఆదేశాలపై ఏపీ హైకోర్టును సీఐడీ ఆశ్రయించింది. హైకోర్టులో లంచమోషన్ పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌ను విచారణకు హైకోర్టు అనుమతించింది. సీమెన్ ఇండస్ట్రియల్ సాఫ్ట్‌వేర్ ప్రైవేటు లిమిటెడ్ మాజీ ఉద్యోగి జీవీఎస్ భాస్కర్‌ను ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ఆయన నివాసంలో సిఐడీ అదుపులోకి తీసుకుంది. అనంతరం ఆయన్ని కోర్టులో హాజరు పరిచి ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడకు తీసుకుని వచ్చారు. నిబంధనలను అనుసరించి విజయవాడలోని సీఐడీ కోర్టులో ఆయనను హాజరు పరిచారు. జీవీఎస్ భాస్కర్‌తో పాటు ఈ కేసులో ఇప్పటి వరకు 8మందిని సిఐడీ అరెస్ట్ చేసింది. ప్రాజెక్టు వ్యయాన్ని భారీగా పెంచేసి రూ.371కోట్ల ప్రజా ధనాన్ని గత ప్రభుత్వ హయాంలో దారి మళ్లించినట్లు ఆరోపణలున్నాయి. ఈ స్కామ్‌లో జీవీఎస్ భాస్కర్ ప్రధాన పాత్రను పోషించారని సీఐడీ దర్యాప్తులో వెల్లడించింది. టీడీపీ ప్రభుత్వం సీమెన్స్ కంపెనీ ముసుగులో డొల్ల కంపెనీలతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం రూపకల్పనలో భాస్కర్ కీలకంగా ≫2

# ఎపి ఆర్థికవృద్ధిరేటు అధికం

## ఎస్ఎల్‌బిసి సమావేశంలో సిఎం జగన్

### వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యసాధనా అధికమే

### విద్యా, గృహరుణాలు మరింతగా ఇవ్వాలని బ్యాంకులను కోరిన సిఎం



శుక్రవారం ఎస్ఎల్‌బిసి చైర్మన్ ఎ.మణిమేకలై తదితరులు సిఎం జగన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బ్యాంకింగ్ వ్యవస్థ అద్భుత విజయాలను సాధిస్తోందని, 2022-23 ఆర్థిక సంవత్సరానికి సబంధించి మొదటి తొమ్మిది నెలల్లోనే వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలకు మించి సాధించిందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఇది 124.69శాతంగా ఉందని చెప్పడానికి సంతోషకరంగా ఉందన్నారు. ప్రభుత్వం చురుకైన విధానాల వలన గత ఆర్థిక సంవత్సరం రాష్ట్రం 11,43శాతం జీఎస్‌డీపీ వృద్ధి రేటను సాధించిందన్నారు. ఇది దేశంలోని అన్ని రాష్ట్రాలకన్నా అధిక వృద్ధి రేటు సాధించామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ లక్ష్యాలను అధిగమస్తామన్నారు. విద్యా, గృహ నిర్మాణాలకు బ్యాంకర్లు మరింత అధికంగా రుణాలు ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధ్యక్షతన శుక్రవారం ముఖ్యమంత్రి మజిలీ కార్యాలయంలో రాష్ట్రస్థాయి బ్యాంకుల సమావేశం (ఎస్ఎల్‌బీసీ)222 జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఎల్‌బీసీ గత ఏడాది ఎంతమేర రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకున్నట్లు తెలిపింది. ప్రాథమిక రంగానికి ఇవాల్సిన రుణాలన్ని దాదాపు ఇచ్చామని తెలిపింది. మిగిలిన రంగాలకు నిర్దేశించుకున్న లక్ష్యాల కన్నా ఎక్కువ రుణాలను ఇచ్చామని వెల్లడి చేసారు. ప్రాథమిక రంగానికి 2022-2రుణ ప్రణాళికలక్ష్యం రూ. 2,35,680 కోట్లు ఇచ్చిన రుణాలు రూ. 2,34,442 కోట్లు అని తెలిపింది. 99.47శాతం లక్ష్యాన్ని చేరుకున్నామని ఎస్ఎల్‌బీసీ తెలిపింది. వ్యవసాయరంగానికి రుణాల లక్ష్యం రూ.1,64,740 కోట్లు నిర్దేశించినట్లు ఎస్ఎల్‌బీసీ తెలిపింది. అంతకన్నా ఎక్కువగా రూ.1,72,225 కోట్లు ఇచ్చామని ఎస్ఎల్‌బీసీ తెలిపింది. అంటే 104.54 శాతం చేరుకున్నామని ఎస్ఎల్‌బీసీ వివరించింది. ఎంఎస్ఎంఈ రంగానికి రుణాలు లక్ష్యం రూ.50,100 కోట్లు నిర్దేశించామన్నారు. అంతకన్నా ఎక్కువగా 5,149 కోట్లు ఇచ్చామని ఎస్ఎల్‌బీసీ వెల్లడించింది. ప్రాథమికేతర రంగానికి రూ.83,800కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్య నిర్దేశితమని ఎస్ఎల్‌బీసీ తెలిపింది. దాదాపు రెట్టింపు స్థాయిలో రూ.1,63,903 కోట్లు అంటే 195.59శాతం మేర రుణాలు ఇచ్చామని ఎస్ఎల్‌బీసీ సమావేశంలో స్పష్టం చేసింది. ఎస్ఎల్‌బీసీలో సీఎం జగన్ మాట్లాడుతూ కొన్ని రంగాలకు సంబంధించి పనితీరు చాలా ప్రశంసనీయంగా ఉందన్నారు. అయినప్పటికి ≫2

# వైఎస్సార్సీ హయాంలో స్కీమ్‌ల కంటే స్కామ్‌లే ఎక్కువ

## మదనపల్లెను జిల్లా కేంద్రం చేస్తాం

## బహిరంగసభలో నారా లోకేష్

**మదనపల్లె, మార్చి 10 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో స్కీమ్‌ల కంటే స్కామ్‌లే ఎక్కువుగా జరుగుతున్నాయని మాజీ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ తెలిపారు. శుక్రవారం మదనపల్లె సమీపంలోని టికెఎం వెంచర్‌లో జరిగిన బహి రంగసభలో ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ఏ పథం ప్రారంభించిన అందులో ఎక్కువ అవి నీతే ఉంటుందన్నారు. చంద్రబాబు పాలనలో సన్‌రైజ్ ఏపిగా ఉంటే జగన్ పాలనలో ఫినిష్ ఆంధ్రాగా ఉంటుందన్నారు. ముస్లింల కోసం ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేస్తామని, రాష్ట్రం లోనే టమోటా వ్యాపార లావాదేవీలకు పేరుపొందిన మార్కెట్‌యార్డును దత్తత తీసుకొని రైతులను అన్ని విధాల ఆదుకొంటామన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు నాలుగు నియోజకవర్గాలను కలిపి మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటి స్తామన్నారు. ఎంతో పవిత్రభూమిగా పేరుపొందిన మదనపల్లె స్వాతంత్ర్య ఉద్యమాలకు పుట్టిన గడ్డ అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మగాంధీ మదనపల్లెకు వచ్చినపుడు భారీగా విరాళాలు ఇచ్చి గొప్ప మనసును చాటుకొన్నా రన్నారు. బ్రిటీష్‌వాళ్ళను తరిమికట్టేలా బిటి కళాశాల విద్యార్థులు ముందుకు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారన్నారు. జాతీయ గీతమైన జనగణమనను విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ ఇదే మదనపల్లెలోని బెంగాళి నుంచి ఆంగ్లంలోకి అనువధించారన్నారు. మంత్రి పెద్దిరెడ్డి కుటుంబం మదనపల్లెను నిర్లక్ష్యం చేస్తూ ఈ ప్రాంత ప్రజలను అవమానపరుస్తున్నారన్నారు. ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపి, మంత్రి ఉండికూడా పట్టణానికి అన్యాయం చేశారన్నారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబం ఇసుక, మట్టి, భూకబ్జాలు, అక్రమ క్వారీల పేరుతో వేల కోట్లు దోచుకొంటున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే వక్ఫ్‌బోర్డు ఆస్థులకు సంబంధించి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. అక్రమాల్లో ఎంపి, ఎమ్మెల్యే, మంత్రులు భాగస్వామ్యం అని తెలిపారు. బాహుదా ప్రాజెక్టు నుంచి రోజుకు 100ట్రిప్పర్లు అక్రమంగా తరలిస్తూ లక్షలాదిరుపాయలు దండుకొంటున్నారన్నారు. బిల్డప్ బాయ్‌గా జగన్ వ్యవహరిస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలు అన్ని కొనసాగిస్తామన్నారు. వైకాపా పాలనలో ఎస్సి, ఎస్‌టిలతో పాటు మైనార్టీలకు రక్షణ కరువైందన్నారు. వైకాపా దాడులు అరికట్టాలంటే టిడిపిని ఆదరించాలని కోరారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా వైకాపా అరాచకాలు ఎక్కువ అవుతున్నాయన్నారు. చంద్రబాబు పాలనలో ముస్లింలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. కల్తి మద్యంతో ప్రజల ఆరోగ్యాలతో ఆడుకొం ≫2



శుక్రవారం మదనపల్లెలో జరిగిన సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

# ఆందోళనలు కొనసాగిస్తాం

## షెడ్యూల్‌ను సిఎస్‌కు అందజేసిన ఉద్యోగ సంఘం నేతలు

**సచివాలయం, మార్చి 10, ప్రభాతవార్త:** ఏపిజెఏసి అమరావతి రాష్ట్ర కమిటి అధ్యర్యంలో ఉద్యో గుల ఆందోళనా కార్యక్రమాల షెడ్యూల్‌ను సిఎస్‌కి సియస్ క్యాంపు కార్యాలయంలో అంద జేసినట్లు ఆ సంఘనాయకులు బొప్పరాజు, పలి శెట్టి దామోదరరావు తెలిపారు. ఏపిలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, రిటైర్డు, కాంట్రాక్టు మరి యు ఔట్ సోర్సింగు ఉద్యోగులు ఎదుర్కొంటు న్న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్యధోరణికి నిరసనగా ఉద్యోగుల నుండి వస్తున్న వత్తిడి మేరకు దశల వారిగా ఆందోళనా కార్యమ్రాలను కొనసాగించాలని రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయం తీసుకున్న విషయం తెలసిందేనన్నారు. రెండు సంవత్స రాలుగా ఉద్యోగులకు చెల్లించాల్సి న డబ్బులు చెల్లించకపోవడం, ఉద్యోగులకు చట్ట ప్రకారం చెల్లించాల్సి న అన్నీ రకాల ఆరియర్స్, లీవ్ ఎన్ క్యాష్మెంట్లు, మెడికల్ రీయింబర్స్ మెం టు బిల్లులు, డిఏ బకాయిలు, కొత్తగా ఇవ్వా ల్సిన డిఏలు తదితర ఆర్థికపరమైన అం శాలతో పాటు ప్రభుత్వమే హామీ ఇచ్చిన ≫2

# పోలీసు వలలో హావాలా దోపిడీ ముఠా

### భారీగా డబ్బును పక్కా ప్లాన్‌తో దోపిడి చేసిన కేరళ ముఠాను పట్టుకున్న అనంత పోలీసులు

### మధ్యప్రదేశ్ తుపాకుల ముఠా, నైజీరియన్ ముఠాలకు చెక్ పెట్టిన అనంత పోలీసులు

### ఆపరేషన్ అనంతతో శ్రీధరన్ ముఠాలోని నలుగురి అరెస్టు

### రూ.1.89 కోట్ల నగదు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న డబ్బును పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

**అనంతపురం క్రైం, మార్చి 10 ప్రభాతవార్త:** ఇటీవల కాలంలో మధ్యప్రదేశ్‌కు చెందిన తుపాకుల ముఠాలు, బెంగళూరు రౌడీషీటర్ల అరాచకాలు/ అక్రమాల గుట్టు రట్టు తర్వాత నైజీరియన్ డ్రగ్స్ ముఠా ఆగడాలు పసిగట్టాక నటోరియస్ శ్రీధరన్ గ్యాంగుపైఆపరేషన్ అనంత చేపట్టి చాకచక్యంగా హావాలా సొమ్మును దోపిడి చేసిన కేరళ ముఠాను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని వారినుంచి రూ.1.89కోట్లనగదు, 2 కార్లు, 5మొబై ≫2

# 13 దాకా అవినాష్‌ను అరెస్టు చేయొద్దు

## సిబిఐకి హైకోర్టు ఆదేశం



**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** వై.ఎస్ వివేకా హత్య కేసులో సిబిఐ తనను అకారణంగా వేధిస్తోందని కడప ఎంపి అవినాష్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన అత్యవసర పిటిషన్ శుక్రవారం నాడు విచారణకు వచ్చింది. దీనిపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అవినాష్ రెడ్డిని సోమవారం వరకు అరెస్టు చేయవద్దని సిబిఐని హైకోర్టు ఆదేశించింది. అంతకుముందు అవినాష్ రెడ్డి హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పలు సిబిఐ గురించి పలు ఆరోపణలు చేశారు. వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించి విచారణలో భాగంగా తనపై సిబిఐ తీవ్రమైన చర్యలు తీసుకోకుండా చూడాలని అవినాష్ రెడ్డి తన పిటిషన్‌లో కోరారు. ఓవైపు ఈ కేసుకు సంబంధించి అవినాష్‌రెడ్డి కోఠిలోని సిబిఐ కార్యాలయంలో విచారణలో వుండగానే దీనిపై హైకోర్టులో విచారణ సాగింది. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి తరపున ఆయన న్యాయవాది వాదించారు. సిబిఐ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు తన క్లయింట్ సమాధానాలు ఇచ్చారని, విచారణకు పూర్తిగా సహకరిస్తూనే వున్నారని తెలిపారు. అయితే విచారణలో భాగంగా అవినాష్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలాన్ని సిబిఐ యధాతథంగా నమోదు చేస్తు ందనే నమ్మకం లేదని న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. దీనిపై సిబిఐ తరపున వాదించిన న్యాయవాది అవినాష్ రెడ్డి విచారణకు సంబంధించి వీడియో రికార్డింగ్ చేస్తున్నామని తెలిపారు. ఇందులో ఎలాంటి అపనమ్మ ≫2

## వివేకా హత్య ఆస్తుల కోసమే


### సిబిఐ విచారణ సవ్యంగా సాగడంలేదు: అవినాష్



VISAKHAPATNAM: PENDURTHI: VARUN MOTOR: 7799224440 | GAJUWAKA: VARUN MOTOR: 9642225148 | SRIKAKULAM: VARUN MOTOR-PEDDAPADU: 8886521999 | MURALINAGAR: VARUN MOTOR: 9885555857 | VIZIANAGARAM: JAYABHERI-BALAJI JUNCTION: 8886662205 | RAJAHMUNDRY: SB MOTOR: 9701681124 | VARUN MOTORS: 9885808444 | KAKINADA: SB MOTOR: 8886661920, VARUN MOTOR: 8142332266, 9885555857 | JAYABHERI: 8919907003, 7780636899.

11-03Pg2exHMNWJQE:Layout 1 3/11/23 12:51 AM Page 1





శుక్రవారం న్యూఢిల్లీలోని హైదరాబాద్‌హౌస్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాని మోడీ, ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్

# భారతీయుల భద్రతకు ఆస్ట్రేలియా ప్రధాని హామీ

## ఆలయాలపై జరిగిన దాడులను ప్రస్తావించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మార్చి 10:** ఆస్ట్రేలియాలోని భారతీయుల భద్రతపై ఆ దేశ ప్రధాని ఆంటోనీ అల్బనీస్ తనకు హామీ ఇచ్చారని ప్రధాని మోడీ తెలిపారు. ఇటీవల ఆస్ట్రేలియాలోని హిందూ ఆలయాలపై జరిగిన దాడుల విషయం ఇద్దరి మధ్యా జరిగిన చర్చల్లో ప్రస్తావనకొచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఇద్దరు ప్రధానులు సంయుక్త మీడియా సమావేశం నిర్వహించారు. ప్రధాని మోడీ మాట్లాడుతూ.. 'ఆస్ట్రేలియాలో దేవాలయాలపై దాడులకు సంబంధించిన నివేదికలు చూశాను. ఆ అంశాన్ని ఆస్ట్రేలియా ప్రధానికి తెలియజేశాను. ఆయన ఆస్ట్రేలియాలోని భారతీయుల భద్రత, శ్రేయస్సుకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని మాట ఇచ్చారు' అని తెలిపారు. గతవారం బ్రిస్బేన్‌లోని హిందూ ఆలయం శ్రీలక్ష్మి నారాయణ్ ఆలయంపై ఖలిస్థాన్ మద్దతుదారులు దాడి చేశారు. ఆస్ట్రేలియాలో గత రెండు నెలల్లో హిందూ ఆలయాలపై జరిగిన దాడుల్లో ఇది నాలుగోది. అలాగే ఇరు దేశాలకు సంబంధించిన ద్వైపాక్షిక అంశాలపైనా ఇరువురు ప్రధానులు చర్చించారు. 'భారత్,ఆస్ట్రేలియా క్వాడ్‌లో సభ్యదేశాలు. ఈ యేడాది మేలో జరగనున్న సమావేశం కోసం ఆస్ట్రేలియా ప్రధాని నన్ను ఆహ్వానించారు. సెప్టెంబర్‌లో జరిగే జి 20 సమావేశానికి హాజరు కావాలని ఆయనను ఆహ్వానించాను' అని ప్రధాని మోడీ తెలిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ రంగం, ఖనిజ తవ్వకాలులాంటి అంశాల్లో సంబంధాలు మెరుగుపరచుకోవడం లక్ష్యంగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇండోపసిఫిక్ ప్రాంతంలో చైనా సైనిక కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో స్థానిక పరిస్థితులపై నేతలు సమీక్ష జరిపారు. గురువారం ఇరువురు ప్రధానులు బోర్డర్..గావస్కర్ సిరీస్‌లో భాగంగా అహ్మదాబాద్‌లో జరుగుతున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌ని తిలకించారు. 75 యేళ్ల ఇండో..ఆస్ట్రేలియా మైత్రి సంబరాల్లో భాగంగా మోడీ, అల్బనీస్ స్టేడియానికి వెళ్లారు.

# రిమాండ్‌కు తిరస్కృతి

≫ వ్యవహరించినట్లు అభియోగం.సీమెన్స్ ఇం డియా లిమిటెడ్‌కు అప్పట్లో ఎండీగా ఉన్న సుమన్ బోస్‌తో కుమ్మక్కై అప్పటి ప్రభుత్వంలోని కీలక వ్యక్తులు ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ఆరో పణలున్నాయి. అయితే జీవీఎస్ భాస్కర్‌ను రిమాండ్‌కు పంపాలని సీఐడీ దాఖలు చేసిన పిటిషన్ సీఐడీ కోర్టు అంగీకరించలేదు.ఆయనను 41-ఏ సీఆర్పీసీ ప్రకారం నోటీసులు ఇచ్చి విచా రించాలని కోరింది. ప్రస్తుతం సిఐడీ కోర్టు ఆదేశాలపై సిఐడీ ఏపీ హైకోర్టులో దాఖలు చేసిన లంచమోషన్ పిటిషన్‌ను న్యాయస్థానం స్వీక రించింది.కేసు విచారణకు అనుమతించింది.

# ఏపి ఆర్థికవృద్ధిరేటు అధికం

≫ కొన్ని రంగాలకు సంబందించి గమనించిన అంశాలను బ్యాంకింగ్ రంగం దృష్టికి తీసుకువస్తున్నానన్నారు. విద్య,గృహ నిర్మాణ రంగాలకు సంబంధించి నిర్దేశించుకున్న లక్ష్యాల స్థాయి కన్నా రుణాలు తక్కువగా ఉన్నాయన్నారు. విద్యారంగానికి కేవలం 42,91శాతం, గృహ నిర్మాణ రంగానికి 33.58శాతం మాత్రమే రుణాలు ఇచ్చాయన్నారు. సామాజిక - ఆర్థిక ప్రగతిలో ఈ రెండు రంగాలు అత్యంత కీలకమన్నారు.బ్యాంకింగ్ రంగాలు విద్య,గృహ నిర్మాణం రంగాల పట్ల మరింత సానుకూల దృక్పథంతో,అనుకూల కార్యచరణత ముందడుగు వేయాలని కోరుతున్నట్లు తెలిపారు.30.75 లక్షల ఇళ్ళ పట్టాలు పంపిణీ చేసామన్నారు. ప్రభుత్వమే ఈ ఇళ్ళ స్థలాలు సేకరించి, లబ్ధిదారులకు ఉచితంగా పంపిణీ చేసిందన్నారు.ఈ ఏప్రిల్ నెలలో మరో 3లక్షల ఇళ్ళను నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. వీటితో కలిపి మొత్తం 25లక్షల ఇళ్ళ నిర్మించబోతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ళ నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందిస్తోందన్నారు.సిమెంటు, స్టీలు రాయితీ ధరలకు అందిస్తోందన్నారు. వీటికి అదనంగా ఇళ్ళ నిర్మాణ లబ్దిదారులకు రూ.35వేలు రుణం,3శాతం వడ్డీతో అందించాలని బ్యాంకులతో చర్చిచామన్నారు.గృహనిర్మాణ రంగంలో బ్యాంకులు మరింత ఊతం ఇవ్వాలన్నారు. వ్యవసాయ రంగా నికి వస్తే స్వల్పకాలిక పంట రుణాల విషయంలో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చూస్తే కేవలం 83.36శాతం మాత్రమే చేరుకున్నామన్నారు. ఎస్ఎల్‌బీసీ దీనికి సంబంధించిన కారణాలపై దృష్టి పెట్టాలని సీఎం జగన్ కోరారు.ఇక కౌలు రైతులకు రుణాలు ఇచ్చే విషయంలో బ్యాంకింగ్ రంగం బాగా సహకరించాలన్నారు. నిర్దేశిత లక్ష్యాలకన్నా చాలా తక్కువగా 49.37శాతం మాత్రమే రుణాలను ఇచ్చా రన్నారు.1,63,811 మంది కౌలు రైతులకు మాత్రమే వారి ఖాతాలకు క్రెడిట్ పొడిగించారన్నారు. కౌలు రైతులకు బ్యాంకులు మరింత బాసట నిలవాలన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే రుణాలపై వడ్డీ విషయంలో బ్యాంకర్లు పునర్ పరిశీలన చేయాలన్నారు.

మహిళలు దాచుకున్న డబ్బుపై నాలుగు శాతం వడ్డీ ని ఇస్తూ వారికి ఇచ్చే రుణాలపై అధిక వడ్డీలు సరికాదన్నారు.తక్కువ వడ్డీకి వారికి రుణాలు ఇవ్వాలన్నారు.వీరి పట్ల బ్యాంకులు ఉదారతతో ఉండాలన్నారు. సున్నా వడ్డీ,చేయూత,ఆసరా వంటి పథకాల వల్ల నేడు ఆంధ్రప్రదేశ్‌లో స్వయం సంఘాల మహిళలు దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచారన్నారు. చిరు వ్యాపారులు సాంప్రదాయ చేతి వృత్తుల వారి అవసరాలను తీర్చడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం జగనన్న తోడు పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రూ.10,000 చొప్పున రుణాలను అందిస్తూ,వీటిపై వడ్డీ బారాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందన్నారు.ఇప్పటి వరకు 25 లక్షల మంది రుణాలు పొందారన్నారు. వీరికి రుణాలు ఇవ్వడానికి బ్యాంకింగ్ రంగం కుడా చక్కటి ఉత్సా హన్ని ప్రదర్శించిందన్నారు.ఈ ఏడాది కుడా బ్యాంకర్లు అదే ఉత్సాహన్ని కొనసాగించాలని కోరారు. జగనన్న తోడు తదుపరి దశను 2023 జూలైలో ప్రారంభించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్దమ వుతుందన్నారు.

రాష్ట్రంలో వ్యాపార అనుకూల వాతావరణం,దృఢమైన మౌలిక సదుపాయాల లభ్యత, నైపుణ్యం కలిగిన మానవశక్తి, స్వాభావిక సహజ ప్రయోజనాల కారణంగా ఈ నెల 3,4 తేదిల్లో విశాఖ పట్టణంలో గ్లోబల్ ఇన్వస్టర్ సమ్మిట్ కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభించిందన్నారు.

ఈ సదస్సు వేదికగా రాష్ట్రంలో పెట్టుబడులకు తమ కృత నిశ్చయాన్ని వ్యక్తం చేసారు.352 ఎంవోయులు ఈ సదస్సులో కుదిరాయన్నారు. రూ.13,05,663 కోట్లు పెట్టుబడులు, 6,03,2234 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ఎలాంటి అవంతరాలు లేకుండా ఈ పెట్టుబడులు పెట్టేందుకు రుణాలు లభ్యత అనేది చాలా ముఖ్యమన్నారు. అలాగే అనుబంధ యూనిట్లుకు అవసరమైన మద్దతుకు కుడా బ్యాంకింగ్ రంగం అందిస్తుందన్నారు.దీనికి సంబంధించి అధికారులు ఎప్పటికప్పుడు వస్తున్న పరి శ్రమలు తదితర అంశాలకు సంబంధించి సమాచారాన్ని బ్యాంకులకు అందిస్తారన్నారు.ఈ సమాచారం ఆదారంగా వారికి క్రేడిట్ సౌకర్యాన్ని కల్పించే దుకు బ్యాంకులు ముందుకు రావాలన్నారు. ఎస్ఎల్‌బీసీ చర్చింకుకున్న అంశాలన్ని లాజికల్ ఎండ్‌కు రావాలన్నారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, గ్రామవార్డు సచివాలయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, పురపాలక పట్టణాభివృద్ధి స్పెషల్ సీఎస్ యర్రా శ్రీలక్ష్మి, ఆర్థికశాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ, మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి ఏ,ఎండీ ఇంతియాజ్,ఏపీ టీడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్, వ్యవసాయశాఖ కమిషనర్ సీహెచ్ హరికిరణ్, ఏపీఐఐసీ వీసీ అండ్‌ఎండీ జి.సృజన,ఇతర ఉన్నతాధికారులు, ఎస్ ఎల్‌బీసీ చైర్మన్ ఏ.మణిమేకలై,ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ నవనీత్‌కుమార్, నాబార్డు సీజీఎం ఎంఆర్ గోపాల్, డీజీఎం ఏపీ, వికాస్ .జైస్వాల్ పలువురు బ్యాంకర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సమా వేశంలో ఎస్ఎల్‌బీసీ చైర్మన్ ,యూనియన్ బ్యాంకు ఎండీ, సీఈవో ఏ.మణిమేకలై సీఎం జగన్‌ను సత్కరించారు.




శుక్రవారం న్యూఢిల్లీలో హెల్త్ టెక్నాలజీపై అంతర్జాతీయ సదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# ఆందోళనలు కొనసాగిస్తాం

≫ సిపిఎస్ రద్దు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంపుదల తదితర ఆర్థికేతర అంశాలు పరిష్కరించేలా చూడనందున ఈ ఉద్యమ కార్యచరణను కొనసాగిస్తున్నామన్నారు. ఏపిజెఏసి అమరావతి అధ్వర్యంలో మార్చి 9 వ తేదీన నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు నల్ల బ్యాడ్జీలతో నిరసనలు, 17 మరియు 20 తేదీలలో ఉద్యమానికి మద్దతు కోరుతూ అన్నీ ప్రభుత్వ కార్యాలయాల సందర్శన కార్యక్రమాలు, 21 వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా అందరూ ఉద్యోగులు వర్కుటూరూల్, 27 వ తేదీన కారుణ్య నియామకాలు పొందని కుటుంబాల ఇండ్ల సందర్శన తదితర ఆందోళణా కార్యక్రమాలు గూర్చి ఈ నెల 9న జరిగిన రాష్ట్ర కార్యవర్గంలో తీసుకున్న ఆందోళన కార్యక్రమాల షెడ్యూల్ నోటీసును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి విజయవాడలోని వారి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందజేశామని ఏపిజెఏసి అమరావతి స్టేట్ ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, అసోషియట్ ఛైర్మన్ ఫణిపేర్రాజు, కోశాధికారి వి.వి. మురళీకృష్ణ నాయుడు, బి.కిషోర్ కుమార్, వి.అర్లయ్య, ఏ.సాంబశివరావు, యస్.మల్లీశ్వరరావు, బి. జగదీష్ తదితరులు ఒక ప్రకటనలో తెలిపారు.

# స్కీమ్‌ల కంటే స్కామ్‌లే ఎక్కువ

≫ టున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా సంపూర్ణ మద్యపానం చేస్తామని చెప్పిన జగన్ దాని ఊసే ఎత్తడం లేదన్నారు. అనంతరం లోకేష్ సమక్షంలో మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో రాజంపేట ఎంపి అభ్యర్థి గంటానరహరి, మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, మార్పూరి సుధాకర్‌నాయుడు, డిఆర్ తులసీప్రసాద్, ఎస్ఎ.మస్తాన్, భవానిప్రసాద్, మోడెం సిద్దప్ప, ఎస్ఎం.రఫి, మాజీ కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అరెస్టు చేయొద్దు

≫ కానికి తావులేదని ఆయన వెల్లడించారు. ఈ విషయంలో జోక్యం చేసుకున్న హైకోర్టు అవినాష్ రెడ్డి విచారణ ఏ దశలో వుందో తెలపాలని ఆదేశించిం ది. ఈ కేసుకు సంబంధించి పూర్తి ఫైల్‌ను సోమవారం తమకు సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. దీనిపై స్పం దించిన సిబిఐ తరపు న్యాయవాది అవినాష్ రెడ్డి విచారణకు సంబం ధించిన ఆడియో, వీడియో రికార్డింగ్ హార్డ్ డిస్క్, కేసు ఫైల్ ఇప్పుడే ఇచ్చేందుకు సిద్ధంగా వున్నామని తెలిపారు. అవినాష్ రెడ్డికి సిఆర్‌పిసి 160 కింద నోటీసు ఇచ్చామని, అవసరం అ యితే అవినాష్ రెడ్డితో పాటు ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిని అదు పులోకి తీసుకునే అవకాశం వుందని సిబిఐ తరపు న్యాయవాది హైకోర్టుకు వివరించారు. దీనిపై స్పందించిన న్యాయ మూర్తి అవినాష్ రెడ్డి విచారణకు సంబంధించిన వివరాలన్నీ సోమవారం నాడు సీల్డ్ కవర్‌లో తమకు సమర్పించాలని న్యాయమూర్తి ఆదేశించారు. అప్పటి వరకు అవినాష్ రెడ్డిని అరెస్టు చేయరాదని ఆయన ఆదేశించారు.

**వివేకా హత్య కేసు విచారణ మార్చి 31కి వాయిదా**

ఇదిలావుండగా వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్యపై విచారణ జరుపుతున్న హైదరాబాద్‌లోని సిబిఐ కోర్టు శుక్రవారం నాడు మరోసారి విచారించింది. ఈ సందర్భంగా ఈ కేసులో నిందితులుగా జుడిషియల్ కస్టడీలో వున్న సునీల్ యాదవ్, ఉమాశంకర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డితో పాటు బెయిలుపై వున్న గంగి రెడ్డి, దస్తగిరిలు హాజరయ్యారు. నిందితులను బందోబస్తు మధ్య పోలీసులు కోర్టుకు తీసుకువచ్చారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి తదుపరి విచారణను ఈ నెల 31వ తేదీకి వాయిదా వేసింది. అనంతరం చంచల్‌గూడ జైల్లో రి మాండులో వున్న సునీల్ యాదవ్, ఉమాశంకర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డిలను జైలుకు తరలించారు.

# పోలీసు వలలో హవాలా దోపిడీ ముఠా

≫ ల్స్,13 నెంబరు ప్లేట్లు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లాఎ స్పీ డాక్టర్ కె.పక్కీరప్ప వెల్లడించారు.

**అరెస్టు చేసిన ముఠా సభ్యుల వివరాలు :** కొలపురంబిల్ నిషాద్ (40) ఆలువ వెస్ట్ గ్రామం, ఎర్నాకులం జిల్లా, కేరళ రాష్ట్రం, జాక్సన్ ఫిలిప్ (29) చెంగానచేరి కొట్టాయం జిల్లా కేరళ రాష్ట్రం, కన్నన్ రియాగు (25) వేలం కులంగర, హరిపాడు పోస్టు, అలప్పుజా జిల్లా కేరళ రాష్ట్రం, ఓతవాత్ షమీమ్(38) కేజాల్‌పోస్టు, వడకర గ్రామం కాలికట్ జిల్లా కేరళ రాష్ట్రం.

హవలా దోపిడిలో పేరు మోసిన కేరళ శ్రీధరన్ ఆధ్వర్యంలో పలు గ్యాంగులు ఈ తరహా దోపిడిలు చేస్తున్నట్లు అనంతపురం పోలీసులకు సమాచారం, కేరళ శ్రీధరన్ ముఠా సభ్యులను పట్టుకోవడంలో అనంత పోలీసులు సేవలు శ్లాఘనీయం, 400 కిలోమీటర్ల పరిధిలో ఉన్న వందలాది సిసి కెమెరాలను పరిశీలించిన అనంత పోలీసులు 40 టోల్ గేట్ల నుంచి వేలాది హవాలా నెంబర్ ప్లేట్లు, వాహనాల రాకపోకలు సమాచారం సేకరించినట్లు తెలిపారు. 5 రాష్ట్రాలలో 25 పోలీసు బృందాలు సంచరించి సమాచారం రాబట్టిన అనంత పోలీసులు జిల్లా చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లా ఎస్పీ డాపక్కీరప్ప కాగినెల్లి పర్యవేక్షణలో అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు, డిఎస్పీలు జి.ప్రసాదరెడ్డి, బి.శ్రీనివాసులు, ఎస్.మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో 100 మ ందికిపైగా ఆపరేషన్‌లో పాల్గొన్నారు. రాప్తాడు పోలీసు స్టేషన్ పరిధిలో గత నెల 23న జరిగిన దారి దోపిడి ఈ ముఠానే పాల్పడినట్లు విచారణలో వెల్లడైందన్నారు. హవాలా సొమ్ము ఇంకా రికవరీ కావాల్సి ఉంది. (సిఆర్ నెం.49/2023 యు/ఎస్ 363, 395 ఐపిసి అండ్ సిఆర్ నెం.58/2023 యు/ఎస్ 395 ఐపిసి ఆఫ్ రాప్తాడు పిఎస్) హవాలా దోపిడి ముఠాల నేతలను అరెస్టు చేసేందుకు ప్రణాళికలు సిద్దం చేసినట్లు తెలిపారు. కేరళ శ్రీధర్ ముఠా ఆగడాలపై మరింత నిఘా పెట్టి ఆపరేషన్ కొనసాగింపు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. హవాలా సొమ్మును కార్ (కెఎ 02 ఎంపి 6658)లో తరలిస్తున్న భరత్, రామచంద్రలను అదుపులోకి తీసుకుని హవాలా సొమ్ము మూలాల గురించి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. హవాలా డబ్బు దోపిడిల ఘటనల్లో పేరు మోసిన నటోరియన్ కేరళ శ్రీధర్ ముఠా సభ్యులను పట్టుకుని భారీగా రూ.1.89 కోట్ల నగదు, 2 కార్లు, తదితరాలు స్వాధీనం చేసుకున్న అనంత పోలీసులను రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్ర నాథ్‌రెడ్డి ఆపరేషన్‌లో పోలీసులకు సహకరించిన తమిళనాడు, కర్ణాటక పోలీసులకు జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి, ప్రస్తుతం రికవరీ చేసిన ఈ హవాలా డబ్బును తదుపరి చర్యల్లో భాగంగా ఇనకం ట్యాక్స్ శాఖకు పంపనున్నాట్లు తెలిపారు.

**పోలీసు అధికారులు, సిబ్బందికి రివార్డులు :** అనంతపురం డిఎస్పీ జి.ప్రసాదరెడ్డి, కళ్యాణదుర్గం డిఎస్పీ బి.శ్రీనివాసులు, అనంతపురం సిసిఎస్ డిఎస్పీ ఎస్.మహబూబ్ బాషా, ఇటుకలపల్లి సిఐ మోహన్, అనంతపురం నాల్గవ పట్టణం సిఐ జాకీర్ హుస్సేన్, కళ్యాణదుర్గం సిఐ టౌన్ తేజోమూర్తి, కళ్యాణదుర్గం రూరల్ సిఐ శ్రీనివాసులు, రాయదుర్గం రూరల్ సిఐ యుగంధర్, అనంతపురం మూడవ పట్టణం కత్తి శ్రీనివాసులు, పామిడి సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డిలకు రివార్డులను ప్రకటించారు.

**సబ్ ఇన్స్‌పెక్టర్లు :** రాప్తాడు ఆంజినేయులు, టెక్నికల్ విభాగం ఎస్సై సుధాకర్‌యాదవ్, ఆర్ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, అనంతపురం వన్‌టౌన్‌ఎస్ఐ జయపాల్‌రెడ్డి, అనంతపురం రూరల్ ఎస్సై నభిరసూల్, అనంతపురం 3 టౌన్ ఎస్ః వలి బాషా, కళ్యాణదుర్గం రూరల్ ఎస్సై సుధాకర్, శెట్టూరు ఎస్సై యువరాజ్, కణేకల్లు ఎస్సై దుగ్గిరెడ్డి, బొమ్మనహాళ్ ఎస్సై శివ, ముదిగుబ్బ ఎస్సై హేమంత్‌కుమార్, బత్తలపల్లి ఎస్సై వెంకట శ్రీహర్షవర్ధన్, పెద్దవడుగూరు ఎస్సై ఎం.రాజశేఖర్‌రెడ్డి, గుత్తి ఎస్సై వెంకటరామిరెడ్డి, ఆత్మకూరు ఎస్సై రంగడు యాదవ్, స్పెషల్ పార్టీ, టెక్నికల్ విభాగం బృంద సభ్యులు, హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుళ్లు, హోంగార్డులు ప్రశంస పత్రాలు అందుకున్నారు.



అరెస్టు అయిన వారిని, స్వాధీనం చేసుకున్న నెంబర్‌ప్లేట్లను చూపుతున్న జిల్లా ఎస్పీ, పక్కన డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది

## వారం - వర్జ్యం

**11-3-2023 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
చవితి రా.08-12; స్వాతి తె.06-19
వర్జ్యం ఉ.11-41 ల 01-18
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** స్త్రీల వల్ల సమస్యలు వస్తాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**వృషభం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది.

**మిథునం:** వ్యవసాయదారులకు చిన్న చిన్న సమస్యలు ఉంటాయి.

**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**సింహం:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. సామాన్య ధన లాభం.

**కన్య:** కుటుంబ సమస్యలు పరిష్కారం. ఉత్సాహంగా గడుస్తుంది.

**తుల:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆకస్మిక ధన లాభం.

**వృశ్చికం:** వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది. ముఖ్య నిర్ణయం అమలు.

**ధనుస్సు:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తి కరం. ముఖ్యమైన పనులు పూర్తి.

**మకరం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. వ్యాపారులకు సామాన్యం.

**కుంభం:** గృహ సౌఖ్యం. శారీరక మానసిక ఒత్తిడికి లోనవుతారు.

**మీనం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వ్యాపారులకు రుణాలు లభిస్తాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:10/03/23

DAY - SINGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 253427
2nd Prize Rs.7000/- 64287
3rd Prize Rs.3500/-
02548 06829 11396 14914 25793
31117 77198 81532 85380 90131
4th Prize Rs.200/-
0403 1334 1948 2992 3185 4385 4431
5389 5709 9845
5th Prize Rs.100/-
0088 1021 1987 3970 4789 4883 7498
7681 8007 8757
6th Prize Rs.50/-
0021 1751 2957 4240 6116 7907 9030
0142 1765 2961 4466 6158 7944 9168
0427 1782 3426 4538 6391 7952 9228
0458 1866 3556 4571 6534 8193 9301
0579 2004 3610 4594 6648 8414 9306
0583 2014 3652 4607 6826 8418 9323
0932 2215 3738 4619 6905 8452 9605
0948 2338 3769 4699 6946 8569 9757
0989 2439 3798 5247 6963 8585 9919
1186 2542 3807 5398 7219 8698 9974
1295 2573 4030 5534 7309 8818
1393 2843 4037 5944 7526 8864
1465 2875 4166 5984 7583 8931
1569 2883 4169 6001 7701 9003
1708 2888 4196 6084 7804 9004

DAY - KUIL SERIES Dr No:177
1st Prize Rs.100000/- 125286
2nd Prize Rs.7000/- 94805
3rd Prize Rs.3500/-
02562 13671 29224 37755 53545
58422 78141 78940 79630 95320
4th Prize Rs.200/-
1456 1689 2043 3960 4597 4703 5061
5278 5824 6389
5th Prize Rs.100/-
0010 1620 2564 2926 3088 3235 3609
4753 9215 9953
6th Prize Rs.50/-
0071 1132 2419 4039 5980 8088 9151
0214 1356 2477 4065 6068 8137 9248
0362 1417 2549 4413 6485 8221 9275
0443 1427 2617 4524 6535 8319 9306
0475 1745 2656 4582 6546 8514 9394
0476 1753 2697 4644 6623 8579 9517
0547 1863 2911 4698 6631 8633 9676
0752 1864 2912 4817 7067 8732 9748
0771 1933 2942 4927 7305 8769 9804
0822 2056 2992 4967 7447 8852 9834
0838 2137 3060 5201 7523 8885
0842 2193 3261 5243 7832 8921
0890 2204 3547 5473 7923 8982
0896 2341 3722 5812 7957 9004
0931 2388 3833 5847 8087 9010

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:10/03/23

DAY - ROSA SERIES Dr No:177
1st Prize Rs.100000/- 367149
2nd Prize Rs.7000/- 17216
3rd Prize Rs.3500/-
00356 39359 43888 60119 62984
66251 75691 79017 92186 97907
4th Prize Rs.200/-
0540 0627 0687 1401 1967 3477 3884
6679 6953 8423
5th Prize Rs.100/-
0463 2208 2651 4096 4852 5960 6821
8922 9423 9932
6th Prize Rs.50/-
0098 1825 2957 4801 6312 7497 9369
0122 1838 2978 5152 6314 7528 9438
0458 1878 3005 5223 6324 7651 9471
0565 1928 3090 5242 6345 7878 9475
0812 1957 3120 5258 6371 8494 9580
0817 1973 3184 5284 6533 8508 9674
0962 2058 3402 5440 6537 8539 9748
0969 2072 3520 5560 6538 8694 9861
0979 2179 3578 5687 6568 8796 9862
1062 2417 3765 5690 6604 8809 9954
1257 2654 3936 5788 6980 8859
1262 2730 4002 5949 7090 9052
1281 2774 4218 6098 7255 9144
1314 2806 4634 6119 7442 9206
1348 2953 4745 6211 7460 9267

DAY - DEAR SERIES Dr No:177
1st Prize Rs.100000/- 776465
2nd Prize Rs.7000/- 62586
3rd Prize Rs.3500/-
03897 09157 40546 40928 61478
84193 90004 93338 97004 98005
4th Prize Rs.200/-
0292 1088 1281 1614 1674 2320 4424
4468 8823 9536
5th Prize Rs.100/-
1747 2391 3632 5018 5690 5940 6203
6692 7856 8631
6th Prize Rs.50/-
0026 1037 2610 3933 6154 7574 9353
0232 1155 2678 4058 6307 7583 9417
0298 1181 2764 4103 6320 7776 9422
0307 1208 3134 4259 6377 7807 9439
0319 1365 3140 4351 6518 7836 9597
0458 1384 3172 4494 6606 8055 9715
0531 1516 3376 4546 6635 8316 9760
0568 1677 3465 4786 6645 8584 9826
0639 1718 3477 4881 6672 8695 9911
0756 1726 3489 5239 6681 8757 9912
0854 1819 3544 5242 6721 8894
0942 1878 3555 5250 6856 8895
0958 1933 3662 5282 6977 8912
1002 2229 3748 5754 7045 9181
1034 2243 3872 5953 7115 9282

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:10/03/23

DAY - THANGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 535598
2nd Prize Rs.7000/- 07250
3rd Prize Rs.3500/-
25311 31085 31253 43940 45923
46642 55263 92983 96277 98937
4th Prize Rs.200/-
1099 1268 1388 1465 1560 5118 6158
6623 8533 9361
5th Prize Rs.100/-
0015 0151 2371 3951 4023 5634 6141
6487 7802 7976
6th Prize Rs.50/-
0049 1757 3570 4755 6721 7892 9325
0148 1836 3585 4821 6726 7909 9401
0553 1979 3635 5008 6867 8029 9449
0586 2151 3801 5058 6896 8110 9516
0753 2492 3815 5248 6947 8451 9652
0851 2501 3894 5403 7127 8612 9726
0890 2543 3910 5435 7140 8666 9762
1143 2809 4130 5459 7174 8703 9803
1190 2961 4144 5478 7237 8780 9919
1219 2964 4161 5498 7380 8784 9987
1350 3169 4238 5808 7459 8939
1473 3181 4494 5840 7578 8951
1500 3331 4669 5951 7581 9107
1646 3439 4704 6014 7616 9275
1675 3534 4739 6384 7721 9307

DAY - VAIRAM SERIES Dr No:36
1st Prize Rs.50000/- 921932
2nd Prize Rs.7000/- 45839
3rd Prize Rs.3500/-
01400 02099 03107 03926 07495
17407 54029 76408 79893 90810
4th Prize Rs.200/-
0456 1048 1499 3847 4512 5491 8300
8578 8641 9001
5th Prize Rs.100/-
0080 0473 0713 1154 4433 5955 7211
8053 8535 9190
6th Prize Rs.50/-
0024 1825 3628 4646 6147 7105 8828
0033 1854 3671 4787 6286 7147 9118
0139 2188 3758 4906 6314 7415 9228
0172 2457 3821 5105 6442 7554 9248
0245 2469 3901 5255 6448 7556 9316
0704 2561 3910 5295 6454 7575 9334
0813 2576 3925 5385 6477 7875 9377
0885 2902 3947 5517 6575 7956 9669
0920 2978 3960 5627 6646 8106 9735
1262 3364 4078 5666 6696 8258 9937
1405 3373 4131 5777 6734 8314
1534 3380 4189 5876 6821 8523
1631 3581 4217 6040 6839 8599
1706 3611 4352 6074 6980 8614
1720 3621 4537 6141 7067 8683

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:10/03/23

DAY - NALLANERAM SERIES Dr No:177
1st Prize Rs.50000/- 147478
2nd Prize Rs.7000/- 50459
3rd Prize Rs.3500/-
15374 15508 15849 16971 29810
40426 49242 69124 70020 97426
4th Prize Rs.200/-
0801 1099 1543 4064 4885 5261 5843
6706 7537 7886
5th Prize Rs.100/-
1493 1637 3696 4238 4486 6206 6325
6465 8191 9919
6th Prize Rs.50/-
0118 1245 2669 4397 5662 7528 8741
0185 1320 2911 4479 5669 7643 8839
0285 1454 2977 4517 5838 7653 9059
0391 1489 3093 4696 6029 7805 9066
0427 1491 3170 4747 6065 7841 9142
0442 1510 3376 4782 6126 7893 9344
0457 1511 3608 4850 6263 8038 9413
0486 1516 3792 4919 6416 8067 9448
0642 1781 3821 5115 6647 8122 9883
0896 1962 3831 5133 6753 8201 9896
0940 2067 3974 5174 6768 8244
0969 2189 4078 5296 6837 8339
0987 2405 4079 5485 7381 8396
1215 2443 4288 5518 7436 8499
1240 2494 4388 5654 7454 8581

DAY - MANI SERIES Dr No:36
1st Prize Rs.50000/- 253649
2nd Prize Rs.7000/- 22698
3rd Prize Rs.3500/-
02997 38572 48574 62786 63124
67233 74442 75425 92698 94370
4th Prize Rs.200/-
1168 2031 2359 3304 4278 5365 5499
6381 7704 8002
5th Prize Rs.100/-
1983 2755 3491 3883 5599 6143 6234
8242 9559 9596
6th Prize Rs.50/-
0012 1630 3321 4931 6496 8321 9462
0213 1817 3327 5047 6553 8429 9522
0236 2294 3602 5136 6625 8490 9567
0319 2309 3616 5170 6653 8579 9597
0514 2396 3819 5309 6775 8586 9654
0527 2454 3846 5432 7074 8619 9676
0569 2483 3878 5433 7169 8630 9739
0624 2511 3885 5539 7181 8857 9746
0900 2600 3911 5745 7242 8888 9861
1231 2608 3990 5818 7477 8918 9935
1414 2656 4117 5862 7505 9145
1459 2798 4256 6055 7924 9213
1507 3073 4280 6192 7986 9286
1579 3223 4581 6360 8100 9317
1597 3239 4664 6400 8301 9394

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:10/03/23

DAY - KUMARAN SERIES Dr No:177
1st Prize Rs.50000/- 963974
2nd Prize Rs.7000/- 44301
3rd Prize Rs.3500/-
00869 01630 08277 09126 29395
33806 46311 67433 67796 85012
4th Prize Rs.200/-
0274 0504 1527 3761 4952 5475 5478
9052 9261 9622
5th Prize Rs.100/-
1601 2501 3398 3513 4913 5736 6502
7964 8495 9015
6th Prize Rs.50/-
0146 1269 2542 4552 5925 6958 8828
0270 1316 2786 4618 5971 7106 9070
0363 1431 3027 5035 6133 7453 9162
0383 1432 3095 5150 6195 7599 9171
0402 1571 3192 5194 6262 7786 9400
0411 1861 3508 5212 6366 7923 9731
0658 2076 3535 5396 6437 7981 9876
0725 2080 4081 5555 6631 8013 9935
0777 2126 4114 5568 6648 8193 9970
0878 2281 4134 5606 6653 8261 9988
0899 2360 4140 5637 6748 8342
0936 2365 4143 5683 6760 8385
0951 2366 4263 5737 6851 8500
0979 2400 4466 5814 6854 8515
1078 2411 4526 5871 6882 8760

DAY - VISHNU SERIES Dr No:177
1st Prize Rs.50000/- 558501
2nd Prize Rs.7000/- 37689
3rd Prize Rs.3500/-
05685 09199 40814 57931 60880
70669 72846 80860 87420 99986
4th Prize Rs.200/-
0196 1461 1914 2056 2138 3350 3449
3614 4658 7648
5th Prize Rs.100/-
0169 1640 1680 1787 6167 6648 7253
7840 8778 8967
6th Prize Rs.50/-
0114 1283 3086 4511 5675 7450 8763
0139 1421 3122 4724 5746 7547 8792
0167 1432 3238 4747 5815 7814 9196
0298 1434 3239 4773 5871 7828 9283
0319 1481 3459 4814 6122 7833 9428
0348 1556 3516 4935 6226 7880 9432
0490 1659 3528 5108 6590 7883 9589
0506 1721 3557 5142 6913 7949 9859
0651 1796 3567 5235 6993 8081 9918
0875 2243 3647 5277 7041 8109 9963
0952 2399 3658 5294 7066 8193
0958 2519 3711 5343 7096 8390
1062 2605 4184 5539 7379 8432
1179 2709 4385 5554 7380 8546
1201 3077 4408 5639 7393 8561

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:10/03/23

SWARNALAXMI SERIES Dr No:177
1st Prize Rs.50000/- 396217
2nd Prize Rs.7000/- 96841
3rd Prize Rs.3500/-
17926 28979 39530 39954 41821
52958 63372 63801 74716 85618
4th Prize Rs.200/-
0372 1853 3112 4575 5158 5356 5669
5747 7178 7201
5th Prize Rs.100/-
0583 1257 2533 2552 3698 7252 8079
8401 9434 9733
6th Prize Rs.50/-
0055 1259 2482 3938 5312 7310 8916
0106 1292 2504 4137 5392 7319 8919
0311 1319 2556 4156 5404 7396 9079
0427 1394 2736 4182 5676 7411 9149
0555 1433 2914 4218 5990 7428 9331
0563 1453 2964 4302 6250 7879 9396
0596 1564 2972 4370 6264 8111 9579
0623 1738 3091 4507 6363 8329 9661
0743 1819 3344 4529 6751 8544 9684
0817 1823 3396 4714 6910 8555 9934
0877 2016 3486 4840 7022 8567
0903 2028 3554 4970 7085 8675
0912 2029 3732 5021 7172 8724
1014 2038 3798 5190 7234 8880
1222 2202 3811 5226 7240 8896

DAY - LION SERIES Dr No:36
1st Prize Rs.50000/- 527776
2nd Prize Rs.7000/- 49151
3rd Prize Rs.3500/-
16901 27116 38528 49603 51933
62404 62712 73598 84320 95310
4th Prize Rs.200/-
0668 1263 1459 2024 3010 4527 4843
6625 7303 9972
5th Prize Rs.100/-
0822 1782 2549 3121 4343 4565 5352
5364 6299 8249
6th Prize Rs.50/-
0155 1628 3508 4882 6187 7320 8632
0193 1721 3633 4891 6234 7402 8743
0262 1988 3702 4965 6242 7482 8906
0304 2059 3726 4974 6467 7602 8975
0385 2072 3827 4976 6491 7682 9205
0583 2386 3999 5115 6608 7703 9340
0750 2502 4023 5133 6747 7731 9401
0860 2703 4255 5225 6853 7786 9698
0875 2785 4283 5280 6872 7900 9800
1029 2810 4301 5502 6908 8097 9814
1131 3123 4366 5561 6962 8156
1228 3357 4571 5585 6999 8165
1346 3438 4816 5688 7001 8401
1443 3478 4838 5734 7107 8489
1580 3490 4858 5947 7275 8536

11-03Pg3fVRS:Layout 1 3/11/23 12:51 AM Page 1



# ప్రజావ్యతిరేక విధానాలతో అధికార పార్టీకి గడ్డు పరిస్థితులే

## రాష్ట్రంలో టిడిపి విజయకేతనం తథ్యం: అచ్చెన్నాయుడు

**శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 10, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధికార పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ఆ పార్టీకి గడ్డుపరిస్థితులు దాపురించాయని రాష్ట్ర టిడిపి అధ్యక్షులు అచ్చంనాయుడు పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి సమీపంలో బ్రాహ్మణపల్లి వద్ద ఓ ఫంక్షన్ హాలులో జరిగిన జిల్లా టిడిపి ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ 160అసెంబ్లీ స్థానాల్లో విజయకేతనం ఎగురవేయడం తథ్యమన్నారు. భగవాన్ సత్యసాయి బాబా నడయాడినీ ప్రదేశం నుండి చెప్తున్నా ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో విజయదుందుఃభి మోగిస్తుందన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నదని, అన్ని వర్గాలలోనూ అధికార పార్టీపై వ్యతిరేకత చోటు చేసుకున్నదన్నారు. ఈ రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా ముఖ్యమంత్రి జగన్ చేస్తున్నారని, ప్రజల నుండి వివిధ రూపాలలో గుమ్మడికాయంత దోచుకుంటూ, ఆవగింజంత ప్రయోజనాన్ని చేకూరుస్తున్నారన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం సొంత చిన్నాననే చంపుకున్న ఘనత జగన్‌ది అన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోందన్నారు. డ్రగ్స్ విక్రయంలోను దేశంలో మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలస్తుందని, జగన్ ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి నేటి వరకు దాదాపు 10 లక్షల కోట్లు అప్పుచేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టుతున్నటువంటి ఘనుడన్నారు. ఈయన చేసే అరాచకాలతో రాష్ట్రానికి కొత్తపరిశ్రమలు రాకపోగా, ఉన్నటువంటివి సైతం పక్కరాష్ట్రాలకు తరలిపోవడం విచారకరమన్నారు. కల్లిబొల్లి మాటలతో నిరుద్యోగ యువతను నమ్మించి గద్దెనెక్కిన ముఖ్యమంత్రి జగన్ నేడు వారికి మొండి చెయ్యి చూపడం రాష్ట్రంలో అభివృద్ధిని అటకెక్కించడం, ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించడం తదతర అనేక అంశాలతో ప్రజలు విసిగి వేసారుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు రాబోయే ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పేందుకు సంసిద్ధంగా ఉన్నారన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. నేతల మధ్య చిన్నపాటి విభేధాలు వీడి సమైక్యంగా పనిచేసి ప్రస్తుతం జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేస్తున్న టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అక్రమ కేసులు బనాయించిన అధికారులకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన సమయం దగ్గరలో ఉందన్నారు. ప్రస్తుతం అధికారపార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటుకు 5 నుండి 10 వేలు పంపిణీ చేసి విజయం సాధించేందుకు తహతహలాడుతున్నదన్నారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి బీదర్ రవీంద్ర, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారథి, ప్రధాన కార్యదర్శి అంబిక లక్ష్మి నారాయణ, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, అత్తర్ చాంద్‌బాషా, ఈరన్న, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, స్థానిక నేతలు కన్వీనర్ రామాంజినేయులు, రాష్ట్ర ముస్లిం మైనారిటీ కార్యదర్శి మహమ్మద్ రఫి తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం బ్రాహ్మణపల్లిలో జరిగిన టిడిపి ముఖ్యనేతలు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొత్త కౌంటర్లు ప్రారంభం

**శ్రీకాళహస్తి,మార్చి 10 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సదుపాయాలకు పెద్ద పీట వేస్తున్నామని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆలయంలో నూతనంగా నిర్మించిన కౌంటర్లను చైర్మెన్ శ్రీనివాసులు పూజలు జరిపి భక్తులకు అంకితం చేసారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి భక్తులకు సకల సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. వచ్చిన భక్తుడు సుదర్శనం, సత్వర దర్శనానికి పలు



ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో పరిపాలనకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈనెల 5వ తేదీ వార్త దినపత్రికలో 'అనధికారిక కౌంటర్ల అడ్డులేదు: దేవస్థానం కౌంటర్లకు దిక్కులేదు' అనే వార్తకు స్పందించిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులను పరుగులు తీయించారు. సిద్ధం చేసి ప్రారంభించారు.

**దేవస్థానం భవనాల ప్రారంభోత్సవం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజల సామగ్రిని ప్యాక్ చేసే మండపం రాహుకేతుదోష నివారణ పూజలు రూ.750లు నిర్వహించే మండపం పక్కన ఉంది. అలాగే రాహుకేతుదోష నివారణ పూజాల టిక్కెట్లు (రూ.500లు, రూ.750ల)విక్రయించే కౌంటర్లు ఇక్కడే ఉన్నాయి. ఈ పూజా సామగ్రి స్టోర్స్‌కు పంపటానికి రూ.750ల పూజల మండపం ఎదురుగా ఉన్న క్యాలైన్లను దాటుకొని రావాల్సి ఉంది. దాంతో ఈ సమస్యలను గుర్తించిన దేవస్థానం అధికారులు, ఇంజనీరింగ్‌శాఖ మంచినిర్ణయం తీసుకున్నారు. పాతాళ వినాయక ఆలయం ఎదురుగా రూ.8.5లక్షలతో ఓ భవనం నిర్మించారు. అలాగే మరో రూ.2.7 లక్షలతో రాహుకేతుదోష నివారణ టిక్కెట్లు విక్రయించే కౌంటర్లను ఏర్పాటు చేసారు. వాటిని శుక్రవారం చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పట్టుబట్టి ప్రారంభోత్సవం చేసారు. ఈ కార్యక్రమాల్లో బోర్డు సభ్యులు పసల సుమతి, రమాప్రభా, లక్ష్మీపతి, ఎఇఓసతీష్‌మాలిక్, సూపరింటెండెంట్ నాగ భూషణం యాదవ్, హరి, ప్రతాప్, సుదర్శనం రెడ్డి, వేదపండితులు పాల్గొన్నారు.



# తిరుపతి జిల్లాలోనే 7 వేల దొంగ ఓట్లు

## ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్‌కు తెలుగుదేశం నాయకుల ఫిర్యాదు

**చిత్తూరు, మార్చి 10 ప్రభాతవార్త:** ఒక్క తిరుపతి జిల్లాలోనే ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో అధికార వైకాపానాయకులు 7వేల దొంగ ఓట్లను నమోదు చేశారని దీనిపై విచారించి చర్యలుతీసుకోవాలని ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తెలుగుదేశం నాయకులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఎస్వీసెట్ ఇంజనీరింగ్ కళాశాలలో తెలుగుదేశం నాయకులు నిమ్మల రామానాయుడు, జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు పులివర్తినాని, ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు తదితరులు జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో దొంగ ఓట్ల నమోదుపై తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తోందని, ఈ విషయంపై ఇప్పటికే తిరుపతి పరిధిలోని పోలీస్ స్టేషన్లలో 18 పోలీస్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే తిరుపతి జిల్లా కలెక్టర్‌కు సైతం ఈ విషయంపై ఇప్పటికే ఫిర్యాదు చేశామన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో డిగ్రీ పూర్తి చేసిన వారు ఓటు హక్కు పొందడానికి అర్హులని అయితే తిరుపతి జిల్లాలో టెన్త్ ఫెయిల్ అయిన వారిని సైతం డిగ్రీ పూర్తి చేసినట్లు చూపి ఓటర్లుగా నమోదు చేశారని ఆరోపించారు. ఈ విషయంపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని వారు జాయింట్ కలెక్టర్‌ను కోరారు.

# వారసుడితో సినీనిర్మాత దిల్‌రాజు వెంకన్న దర్శనం

**తిరుమల,మార్చి 10ప్రభాతవార్తప్రతినిధి:** తన వారసుడితోబాటు కుటుంబంతో కలసి సినీనిర్మాత దిల్‌రాజు శుక్రవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కుటుంబసభ్యులతో కలసి ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని మూలవిరాట్టునుదర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎస్వీ జూ పార్కుకు చేరుకున్న పులి పిల్లలు

## అందులో ఒక పులి పిల్ల పరిస్థితి విషమం

## 24 గంటలు వైద్యుల పర్యవేక్షణలో ఉంచాం

## ఫారెస్ట్ అసిస్టెంట్ కన్జర్వేటర్ నాగభూషణం వెల్లడి

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 10 ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం, పెద్దగుమ్మడాపురం గ్రామ సమీపంలోని అడవిలో తల్లి నుండి విడిపోయి దారి తప్పి గ్రామంలోకి వచ్చిన నాలుగు పులి పిల్లలను తిరుపతి ఎస్వీ జూ పార్కుకు సురక్షితంగా తీసుకొచ్చామని ఫారెస్ట్ అసిస్టెంట్ కన్జర్వేటర్(ఎసిఎఫ్) నాగభూషణం తెలిపారు. శుక్రవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర జంతుప్రదర్శన శాల నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన జూ పార్కు వెటరినరీ వైద్యుడు అరుణ్‌కుమార్, ఫారెస్ట్ రేంజర్ మాధవరావులతో కలిసి మాట్లాడుతూ.. ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ కొత్తపల్లి అటవీ ప్రాంతంతలో గత నాలుగు రోజుల క్రితం నాలుగు పులి పిల్లలు దారి తప్పి సమీప గ్రామంలోకి రావడం, ఆ విషయం అక్కడి ప్రజలు అటవీ అధికారులకు తెలపడం, ఆ తల్లి పులి వద్దకు పులి పిల్లలను చేర్చాలనే ప్రయత్నం విఫలం కావడం అన్న విషయం అందరికీ విధితమేనన్నారు. తల్లి పులి కోసం వందల మంది అటవీ సిబ్బంది చేసిన ప్రయత్నం ఫలించకపోవడంతో శుక్రవారం ఉదయం 7 గంటలకు ఎస్వీ జూకు వాటిని ప్రత్యేక వాహనంలో తీసుకురావడం జరిగిందన్నారు. తీసుకొచ్చిన పులి కూనలను జూలోని వెటరినరీ ఆసుపత్రిలో ఓ ప్రత్యేక గదిలో ఉంచి వాటికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. పులి కూనల వయసు సుమారు 50 రోజులు ఉంటుందన్నారు. అయితే అవి ప్రస్తుతం డీహైడ్రేషన్‌లో ఉన్నాయని, ఒక పులి పిల్ల మాత్రం చాలా నీరసంగా ఉందన్నారు. వాటికి ఆహారంగా రాయల్ కెనాన్ పౌడర్‌లో 100 గ్రాముల చికెన్ లివర్ కలిపి అందిస్తున్నామన్నారు. అలాగే ఎస్వీ వెటరినరీ డాక్టర్ల పర్యవేక్షణలో వాటిని ఉంచి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. వాటికి సంపూర్ణ ఆరోగ్యం వచ్చే వరకు 24 గంటల పాటు అనుభవజ్ఞులైన వైద్యులచే చికిత్స అందిస్తామన్నారు. వాటికి స్వతహాగా తమ ఆహారాన్ని తామే వేటాడి తినే శక్తి వచ్చే వరకు తమ ఆధీనంలో ఒక ఎన్‌క్లోజర్‌లో ఉంచి సంరక్షిస్తామన్నారు. తమ ఆహారం కోసం జంతువులను వేటాడడానికి ముందుగా 50 సార్లు పరీక్షించి, అందులో అవి నైపుణ్యం కనబరిస్తే.. అప్పుడు వాటిని అధికారుల నిర్ణయం మేరకు అటవీ ప్రాంతంలో సురక్షితంగా వదిలి పెట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎసిఎఫ్ నాగభూషణం

# 2024 ఎన్నికల్లో పోటీ చేస్తాం! త్వరలో పార్టీ పేరు ప్రకటిస్తాం

## బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర రావు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 10 ప్రభాతవార్త:** 75 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో నాటి నుండి నుండి నేటి వరకు అన్ని రాజకీయ పార్టీలు బిసి లను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నాయి. అయితే తమకంటూ ఏ రంగంలోను సముచిత స్థానం కల్పించలేదు కాబట్టే రాష్ట్రంలోని బిసిలకు, ఎస్సీ ఎస్టీ, మైనారిటీలకు ప్రాతినిధ్యం వహిస్తూ 2024 ఎన్నికల్లో పోటీ చేస్తామని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్రావు స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక కపిలతీర్థం సమీపంలోని ఓ ప్రైవేట్ హోటల్లో బిసి సం క్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగరాజు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేశన శంకర్రావు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో పోటీ చేసే విషయంపై గత ఏడాది కాలంగా సన్నాహాలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని బిసి లందరినీ ఐక్యం చేసే విషయంలో, అలాగే సోదర బహుజనులను సమైక్యం చేసే విషయంలో ఏపి బిసి సంక్షేమ సంఘం కృషి చేస్తోందన్నారు. నూటికి 80 శాతం బహుజనులకు గత 70 ఏళ్లుగా సరైన ప్రాతినిధ్యం లేకుండా పోతోందన్నారు. ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు ఉన్నప్పటికీ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రాతినిధ్యం లభించడం లేదని వాపోయారు. చట్టసభల్లో బిసిలకు రాజకీ రిజర్వేషన్లు లేని కారణంగా రాజ్యాంగం ప్రకారం 50 శాతం రావాల్సి ఉన్నా 25 శాతం కూడా స్థానాలు దక్కడం లేదన్నారు. రాజ్యాధికారం లేని కారణంగా విద్య, ఉద్యోగ రంగాల్లో బహుజనులు చాలా నష్టపోతున్నారని అన్నారు. ఆధిపత్య కుల రాజకీయ పార్టీల ద్వారా బహుజనులకు సామాజిక న్యాయం లభిస్తుందని ఇంకా గుడ్డిగా నమ్మే పరిస్థితి లేదని తేల్చి చెప్పారు. అందుకే ఎస్సీ ఎస్టీ మైనారిటీలతో కలిసి ఏపి బిసి సంక్షేమ సంఘం ద్వారా కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేయడానికి రాష్ట్రంలోని 26 జిల్లాలలో ఇప్పటికే కార్యకర్తలు, నాయకులను ఏర్పాటు చేసుకుని పటిష్టమైన పార్టీ నిర్మాణ దిశగా అడుగులేస్తున్నామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ మైనారిటాలను కలుపుకుని 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేయాలనే గట్టి సంకల్పంతో ఉన్నామని, దీనికి అందరూ సంసిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సోమశేఖరాచారి, రాష్ట్ర నాయకులు కుమ్మరి క్రాంతికుమార్, రఘుపతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీష్, సురేంద్ర, రాష్ట్ర అధికార ప్రతినిధి సి.శంకర్, తిరుపతి పట్టణ అధ్యక్షుడు కె.సెంథిల్, చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్, యువజన నాయకులు కిషోర్, వాసు, జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డు చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక రుగ్మతలు రూపుమాపితేనే రాజ్యాంగ స్ఫూర్తి సాధ్యం

## జాతీయ సదస్సులో విసి ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి10, ప్రభాతవార్త:** సమాజంలో ఉన్న సామాజిక రుగ్మతలను రూపుమాపితేనే రాజ్యాంగ స్ఫూర్తి నెరవేరు తుందని వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో రెండురోజుల జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీసి మాట్లాడుతూ గతంలో కుల వర్గం ప్రాతిపదికగా అణచివేతకు గురౌతున్న ప్రజల కోసం పూలే జరిపిన నిరంతర పోరాటాలతోనే డా॥అంబేద్కర్ లాంటి గొప్ప నాయకులు కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడేందుకు స్ఫూర్తి లభించిందన్నారు. సమాజంలో కులం అనేది మనిషి పుట్టుక నుంచి శాసిస్తుందన్నారు. కులాన్ని సమాజం నుంచి తరిమేయాలని పేర్కొన్నారు. ముఖ్యంగా మన మెదళ్ళ నుంచి కులం, వర్గం అనే ఆలోచనా భావాన్ని తీసివేయాలని పిలుపునిచ్చారు. దేశంలో ఉచిత, ఖచ్చితమైన విద్య అందరికి అందాలని పాఠశాలలు స్థాపించి విద్యావ్యాప్తికి కృషి చేసిన ఘనత విద్యావేత్తగా పూలేకు దక్కుతుందన్నారు. పూలే స్ఫూర్తితో నేటి సమాజం చైతన్యవంతమైన సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ మాట్లాడుతూ దేశ చరిత్రలో లింగ సమానత్వం గురించి పోరాడిన గొప్ప నాయకుడు పూలే అన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపరాణి మాట్లాడుతూ దేశంలోని బ్రాహ్మణ ఆధిపత్య వ్యవస్థ సూద్ర, అతిశూద్ర కులాలుగా అంటరాని కులాలుగా విభజించి బహుజనులను అణచివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలోని ఉస్మానియా వర్సిటీకి చెందిన ప్రొఫెసర్ సత్యన్నారాయణ, ఆలిండియా రేడియో వార్తా విభాగాధిపతి డా॥కొండలరావు, ఆచార్య రెహమాన్‌లు మాట్లాడుతూ సోషల్ డెమోక్రసీని ఒక సిద్దాంతంగా పూలే ప్రతిపాదించాలరు. సంఘ సంస్కర్తలు ఎవరు చెప్పని మహిళా విద్య ద్వారా మాత్రమే సామాజిక చైతన్యం వస్తుందనే విషయాన్ని పూలే పేర్కొన్నారన్నారు. జనాభాలో 50 శాతం ఉన్న మహిళలు విద్యావంతులు అయిన ప్పుడే సామాజిక సమా నత్వం, నిజమైన స్వాతంత్ర్యం సిద్ధిం చినట్లన్నారు. పరాయిపా లనలోని పొరపాట్లను విమర్శిస్తూనే సమాజంలో సానుకూల అంశాలను పూలే సమర్ధించారని వివరించారు. సదస్సుకు పూలే అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య త్రిమూర్తిరావు సదస్సు ఉద్దేశాలను వివ రించారు. ఈ సదస్సులో ఆచార్య సర్వతీ రాజు అయ్యర్, సిద్దార్ధ లా కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్‌బాబు, ఆచార్య అశోక్‌కుమార్, ఓఎస్‌డి సునీత, మహిళా అధ్యయన కేం ద్రం డైరెక్టర్ డా॥ కె.వి.శాంతిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# వారాంతంలో టైమ్‌స్లాట్ టోకెన్ల కోసం బారులు

**తిరుమల,మార్చి10 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి ముందే తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్ల కోసం భక్తులు భారీగా చేరుకున్నారు. నాలుగునెలల తరువాత మళ్ళీ తిరుపతిలో విపరీతంగా భక్తుల రద్దీ కనిపించింది. వరుసనెలవులు కావడం, వారాంతం రెండవశని, ఆదివారాలు కలసి రావడంతో శనివారం ఉదయం 5గంటలకే అటు తిరుమలలో ఇటు తిరుపతిలోనూ భక్తులు పోటెత్తారు. 30వేల మం దికి పైగా భక్తులు తమిళనాడు, కర్నాటకతో బాటు తెలుగురాష్ట్రాలనుంచి తరలివచ్చారు. ఉదయం 5గంట లకే తిరుపతి ఆర్టీసి బస్టాండు సమీపంలోని శ్రీనివాసం వసతి సముదాయం, రైల్వేస్టేషన్‌కు వెనుకవైపు ఉన్న టిటిడి ఉచిత సత్రాలు, అలిపిరి భూదేవికాం ప్లెక్స్‌లోని టోకెన్ జారీ కౌంటర్ల వద్ద కిలోమీటర్ల దూరం భక్తులు బారులు తీరినిలబడ్డారు. 25వేల టైమ్‌స్లాట్ టోకెన్ల కోసం 30వేలమంది వరకు చేరుకోవడంతో రద్దీగా మారింది. మరోవైపు తిరుమలలోనూ 90వేలవరకు భక్తులు ఉన్నారు. ఇటు తిరుపతిలో అటు తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా చేరారు. సాధారణ సర్వదర్శనంలో టోకెన్ లేని భక్తులను కూడా తిరుమలకు అనుమతినిస్తుండటంతో వేలాదిగా భక్తులు దేశం నలుమూలల నుంచి తరలివస్తున్నారు. శుక్రవారం సాయంత్రానికి వైకుంఠమ్ 2లో 16కంపార్టుమెంట్లలో భక్తులు నిరీక్షిస్తూ, స్వామివారి సర్వ దర్శనానికి 15గంటలు వేచివుండాల్సి వస్తోంది. తిరుమలలోనూ మరో 20వేలమంది వరకు భక్తులు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్ల కోసం నిరీక్షిస్తున్నారు. ప్రత్యేక ప్రవేశ దర్శనానికి, టైమ్‌స్లాట్ టోకెన్లు ఉన్న భక్తులకు దర్శనానికి నాలుగైదుగం టలపైగానే సమయం పడుతుంది. శుక్రవారం సాయంత్రం వరకు 52వేలమంది భక్తులకు సర్వదర్శనంలో మహాలఘు దర్శనం చేయిం చారు. ఇంకా 20వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శ నం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. సాధారణంగా వారాంతం శని, ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు వస్తారు. తిరుమలేశునికి ఎంతో ముఖ్య మైన శనివారంరోజు స్వామివారిని దర్శించుకుంటే రెట్టిం పు ఆశీస్సులు లభిస్తాయనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం. భక్తులు భారీగా తిరుమలకు చేరుకోవడంతో గదుల కోసం సామాన్యభక్తులు నిరీక్షిస్తున్నారు.

# పోలీసు కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీ కోసం జరగాల్సిన ఫిజికల్ ఈవెంట్స్‌టెస్ట్ వాయిదా

**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 6100 పోలీసు కానిస్టేబుల్ పోస్టుల భర్తీకోసం ఈ నెల 14వ తేదీ నుంచి జరగాల్సిన పిజికల్ ఈవెంట్స్(పీఎంటీ/పిఈటీ) టెస్ట్‌వాయిదా పడ్డాయి. పోలీసురిక్రూట్‌మెంట్ బోర్డు ఈ విషయాన్ని ప్రకటించింది. అసెంబ్లీ సమావేశాలు, ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న క్రమంలో ఈ ఈవెంట్స్‌ను వాయిదా వేస్తున్నట్లు బోర్డు తెలిపింది. ఈ పరీక్షలను నిర్వహించే కొత్త తేదిలను తరువాత ప్రకటించనున్నట్లు వెల్లడించింది. అభ్యర్థులకు కలిగిన అసౌకర్యానికి బోర్డు చింతిస్తున్నట్లు పేర్కొంది. ఈ పరీక్షలకు సంబంధించి ఎప్పటికప్పుడు తాజా సమాచారం కోసం తమ వెబ్‌సైట్‌ను చెక్ చేసుకోవాలని రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ మనీష్ కుమార్ సిన్హా విజ్ఞప్తి చేసారు. ప్రిలిమ్స్ పరీక్షల్లో అర్హత సాధించి ఫేజ్-2 పరీక్షల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఫిజికల్ ఈవెంట్స్‌కు హాజరయ్యేందుకు ఇటీవలే హాల్ టిక్కెట్లును వెబ్‌సైట్‌లో ఉంచారు. జనవరి22 ప్రాథమిక పరీక్ష(ప్రిలిమ్స్) జరిగాయి. 4,59,182 మంది హాజరయ్యారు. వారిలో 95,20 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు, ఈ పరీక్షలో అర్హత సాధించిన 95,209 మందికి త్వరలో పిజికల్ ఈవెంట్స్‌లో టెస్ట్ జరుగుతుంది.


**KAKINADA MUNICIPAL CORPORATION**

**'e' PROCUREMENT NOTIFICATION**

Roc No. E.1614/2023/E3. Dated: 10-03-2023

Tenders invited through ap e procurement platform for 36 works with an estimated contract value of Rs. 5,49,78,206/- from the eligible contractors in the following manner.

**Twenty Seven Works for an amount of Rs. 1,92,42,026/-**

Last date and time for downloading bid documents :20.03.2023 upto 10-00 AM

Last date and time for submission of bids: 20.03.2023 upto 10-30 AM

**Nine for an amount of Rs. 3,57,32,180/-**

Last date and time for downloading bid documents: 29.03.2023 upto 10-00 AM

Last date and time for submission of bids: 29.03.2023 upto 10-30 AM

Tender Inviting Authority: Commissioner, Municipal Corporation, Kakinada. Mail: kkd mplcorp@yahoo.com

Call Centre Phone:0884-2357722

Further details can be seen at 'e' procurement market place @ www.apeprocurement.gov.in

Yours faithfully,

Sd.. **K.Ramesh,** Commissioner,

Municipal Corporation, Kakinada


Ref: B1/92/2023, date: 07-03-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు
రాజమహేంద్రవరం

**ఫారం - సి**

**ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు**

(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11 వ విభాగం క్రింద),
(6/12 నియమం చూడండి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న వర రామచంద్ర పురం మండలం, ములకలపల్లి మరియు ఇప్పూరు గ్రామం లోని గిరిజన రైతులకు భూమిని కేటాయించు నిమిత్తము భూమి స్థలసేకరణ నిమిత్తం ఏటపాక మండలం, కన్నాయిగూడెం గ్రామము నందు ఎ .9.75 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు. రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

మండలం: ఏటపాక **షెడ్యూలు** గ్రామం: కన్నాయిగూడెం

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | విస్తీర్ణం ఎకరాలు | భూ సేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని / పట్టాదారుని పేరు లేదా అనుభవదారుని పేరు | దిక్కులువివరములు: ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | భూమి పై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 43 | 5.00 | 4.05 | జిరాయితీ పుంజ | పాపినేని సీతారత్నం భర్త సీతారామారావు | సర్వే నెం 39, సర్వే నెం40 మరియు వాగు | సర్వే నెం 40 మరియు సర్వే నెం,42 | సర్వే నెం 46 మరియు సర్వే నెం 49 | సర్వే నెం 44 | జామాల్ తోట |
| 2 | 43పి | 2.45 | 2.45 | జిరాయితీ పుంజ | పాపినేని కృష్ణ కుమార్ తండ్రి సీతారామారావు | సర్వే నెం 39, సర్వే నెం40 మరియు వాగు | సర్వే నెం 40 మరియు సర్వే నెం,42 | సర్వే నెం 46 మరియు సర్వే నెం 49 | సర్వే నెం 44 | జామాల్ తోట |
| 3 | 42/2 | 3.25 | 3.25 | జిరాయితీ పుంజ | పోకల మోహనకృష్ణ తండ్రి వెంకట చలపతి రావు | సర్వే నెం 41 | సర్వే నెం 63 | సర్వే నెం 42/3 | సర్వే నెం 42/1 | మిర్చి |
| మొత్తం: | | 10.70 | 9.75 | | | | | | | |

పని గంటల సమయంలో ఏదేని పని రోజున పని గంటలలో (సమయంలో) స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు. స్పెషల్: డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఏటపాక యూనిట్-1, చింతూరు వారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ విధమైన లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు. భూసేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం. ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లైయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15(పదిహేను రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం//- పి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref: B1/93/2023, date: 07-03-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు
రాజమహేంద్రవరం

**ఫారం - సి**

**ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు**

(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11 వ విభాగం క్రింద)
(6/12 నియమం చూడండి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న వర రామచంద్ర పురం మండలం, కొటారు గొమ్ము గ్రామం లోని గిరిజన రైతులకు భూమిని కేటాయించు నిమిత్తము భూమి స్థలసేకరణ నిమిత్తం ఏటపాక మండలం, రామగోపాలపురం గ్రామము నందు ఎ 10.00 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ). పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

మండలం: ఏటపాక **షెడ్యూలు** గ్రామం: రామగోపాలపురం

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | విస్తీర్ణం ఎకరాలు | భూ సేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని / పట్టాదారుని పేరు లేదా అనుభవదారుని పేరు | దిక్కులువివరములు: ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | భూమి పై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 48/2 | 1.70 | 1.70 | జిరాయితీ పుంజ | రాయని వెంకమ్మ భర్త అప్పయ్య | సర్వే నెం. 48/1 | సర్వే నెం. 46 | సర్వే నెం. 48/3 | సర్వే నెం. లింగంపల్లి (వి). | జామల్ తోట |
| 2 | 48/3 | 1.66 | 1.66 | జిరాయితీ పుంజ | రాయని సీతయ్య తండ్రి అప్పయ్య | సర్వే నెం 48/2 | సర్వే నెం. 46 | సర్వే నెం.48/4 | సర్వే నెం. లింగంపల్లి (వి). | జామల్ తోట |
| 3 | 48/4 | 1.66 | 1.66 | జిరాయితీ పుంజ | రాయని రాజేశ్వరి భర్త గంగాధరరావు | సర్వే నెం.48/3 | సర్వే నెం.48/6 | సర్వే నెం.48/5 | సర్వే నెం. .లింగంపల్లి (వి). | జామల్ తోట |
| 4 | 48/5 | 1.66 | 1.66 | జిరాయితీ పుంజ | రాయని సత్యం తండ్రి అప్పయ్య | సర్వే నెం.48/4 | సర్వే నెం.47 | సర్వే నెం.48/1 | సర్వే నెం. .లింగంపల్లి (వి). | జామల్ తోట |
| 5 | 48/6 | 1.66 | 1.66 | జిరాయితీ పుంజ | రాయనిరమణయ్య తండ్రి అప్పయ్య | సర్వే నెం.46 | సర్వే నెం.48/7 | సర్వే నెం.48/1 | సర్వే నెం.48 /3,48/4 | జామల్ తోట |
| 6 | 48/7 | 1.66 | 1.66 | జిరాయితీ పుంజ | రాయని నరసింహారావు తండ్రి అప్పయ్య | సర్వే నెం.46 | సర్వే నెం.48/1 | సర్వే నెం.48/1 | సర్వే నెం.48 /6 | జామల్ తోట |
| మొత్తం: | | 10.00 | 10.00 | | | | | | | |

పని గంటల సమయంలో ఏదేని పని రోజున పని గంటలలో(సమయంలో) స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఏటపాక యూనిట్-1, చింతూరు వారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ విధమైన లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

భూసేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లైయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15(పదిహేను) రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం//- పి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

11-3Pg4 :Layout 1 3/11/23 12:52 AM Page 1



వార్త

ఉపదేశం కన్నా ఉదాహరణ గొప్ప ప్రతిభాశాలిగా కన్పిస్తుంది.

-శామ్యూల్ జాన్సన్

# చట్టం అందరికి సమానమేనా?


'దొరతనంబునందు దొంగతనంబునందు భాగ్యవంతునికి ఏదైనా బాధలేదు' అన్నారు పెద్దలు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి ఈ లోకోక్తి పుట్టిందేమోకానీ ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే వారుచెప్పింది నిజమేమోననిపిస్తున్నది. మన రాజ్యాంగ నిర్మాతలు ఇవేవీ దృష్టిలో పెట్టుకోకుండా కుల,మత,వర్గ, లింగ, భేదాలు లేకుండా అందరికి సమానంగా వర్తించేవిధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు.అవి నిష్పక్షపాతంగా అమలుచేస్తారని ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడులకు లొంగో లేదా దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమో. ఫలి తంగా వందలాది కరుడుగట్టిన నేరస్తులు ప్రజలను, బ్యాంకులను వేలాది కోట్ల రూపాయలు దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు తప్పించుకోగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారు చేసి అవసరమైన సాక్ష్యాలతో కోర్టుముందు నిలబెట్టి నేరాన్ని రుజువు చేయడంలో దర్యాప్తు అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావంవల్ల దర్యాప్తు సక్రమంగా ముందుకు నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో అధికారులే కేసులు వీగిపోయే విధంగా రికార్డులు తయారు చేస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలుపడి కోర్టుల ముందు రుజువుకు సర్వంసిద్ధం చేసిన తరుణంలో పాలకులే ఏకంగా మోకాలొడ్డుతున్నట్లు వస్తున్న ఆరోపణలను కొట్టివేయలేం.అలాంటి చర్యలు సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారులలో నిరాశానిస్పృహ పెంచుతుంది. దీనికి తోడు ఆనాటిపరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసీ,ఐపీసీ నిబంధనలను కాలానుగుణంగా సవరించాలని పోలీసు అధికారుల వాదన కూడా సమంజసమే. కానీ ఉన్న నిబంధనలను,చట్టాలను ఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారనేదే ప్రశ్న.ధనిక,పేద తేడా లేకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ముఖ్యం.ఏ అండలేని నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. పోలీసుల ప్రవర్తనాశైలిలో మార్పులు తీసుకురావాలని దశాబ్దాల తరబడి ప్రయత్నాలు జరుగుతున్నా ఆశించిన మేరకు ఫలితాలు చేకూరలేదనే చెప్పొచ్చు. మనదేశంలో బ్యాంకులను మోసం చేసి వేలాది కోట్లరూపాయలు ముంచి విదేశాలకు పారిపోయిన ఘరానా మోసగాళ్లను మెడలువంచి ఇప్పటికీ దేశానికి తీసుకువచ్చి శిక్షలు వేయించలేకపోతున్నారు. ఇక దేశంలో అనేక బోగస్ ఫైనాన్స్ కంపెనీలు కోట్లాదిమంది అమాయకుల కష్టార్జితాన్ని కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. ఇందులో రికవరీ మాట ఎలాఉన్నా నిందితుల్లో పదిశాతం మందిపైకూడా చర్యలు తీసుకున్న దాఖలాలు కన్పించవు.ఇలా ప్రజలను నిలువున ముంచిన ఘరానా పెద్దలు ఎలాంటి భయం, సిగ్గులేకుండా బాహాటం గానే తిరుగుతున్నారు. ఇరవైఐదు లక్షల రూపాయల నుంచి ఐదారువందల కోట్లవరకు మోసం చేసిన ఫైనాన్స్ కంపెనీల యజమానులపై చర్యలు తీసుకోవడంలో నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేయడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. రియల్‌ఎస్టేట్ వ్యాపారంలో జరుగుతున్న మోసాలు అన్నీ ఇన్నీకావు.ఒకే ఫ్లాట్‌ను ఇద్దరు,ముగ్గురికి అమ్ముతున్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు పొందకుండానే పొందినట్టు నకిలీ రికార్డులతోప్లాట్లు అమ్ముకుంటున్న పెద్దలుకూడా ఎందరో ఉన్నారు.చాలావరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఏదోరకంగా డబ్బు సంపాదించగలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన రోజురోజుకు పెరిగిపోతున్నది. ఇలా దగాచేసి సంపాదించిన దాంట్లో పదిశాతం ఖర్చుచేస్తే కేసుల నుంచి బయట పడవచ్చుననే నమ్మకం కూడా బలపడుతున్నది. అందుకే ఒకరిని చూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసంచేసి కోటీశ్వరులు అయిపోతున్నారు.మొన్న ఈమధ్య హైదరాబాద్ నగరంలో పేరుమోసిన పెద్ద వ్యాపారిని ముంబాయి పోలీసులు అరెస్టు చేసి తీసుకు వెళ్లారు. ఈ విషయాల్లో సామాన్య బాధితులు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయం సంగతి ఎలావున్నా అసలు కేసు నమోదు చేసుకోవడానికి కూడా ఇష్టపడడం లేదు.మమ్మల్ని అడిగి ఇచ్చావా?ఇచ్చేటప్పుడు తెలివిలేదా? లాభం వస్తే మావద్దకువచ్చేవాడివా? అంటూ ప్రశ్నల వర్షంకురిపించి బాధితులు మళ్లీ పోలీసు స్టేషన్ మెట్లెక్కకుండా చేసి పంపుతున్నారు. ఇలాంటి ఫిర్యాదులన్నీ నమోదుచేస్తే పోలీసులు వేరేపనిచేయలేరనే వాదన కూడా వాస్తవమేకావచ్చు. పెరిగిన నేరాలతోపాటు పోలీసుల బాధ్యతలు కూడా పెరిగిపోయాయనడంలో సందేహం లేదు.ముఖ్యంగా విఐపిల బందోబస్తులోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు.ఆయాప్రాంతాల్లో దోపిడీలు, దొంగతనాలు జరుగుతున్నా, అరాచకశక్తులు విజృంభించడంతో శాంతిభద్రతలు క్షీణించినా పర్వాలేదు కానీ ఒక్క విఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగానికి ముప్పుతప్పదన్న భావనతోనే ప్రజాసమస్యలను విస్మరించి నేతల సేవవైపు మొగ్గు చూపుతున్నారు. అందుకే ఇలాంటి మోసాల కేసులు సాధ్యమైనంతవరకు నమోదు చేసుకోవడానికి ఇష్టపడడం లేదు. ఫలితంగా మోసాలు పెరిగిపోతున్నాయి. ఇందులో నష్టపోతున్నది, నలిగిపోతున్నది సామాన్యులే. పాలకపెద్దలు ఈ విషయంలో పటిష్టమైన చర్యలకు శ్రీకారంచుట్టాలి. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింత పదునుపెట్టాలి.

> బోధకులు ఎప్పుడూ తాము చెప్పింది చేయమంటారే కాని, తాము చేసినట్లుగా చేయమని చెప్పరు.



జాన్ సెల్డన్

> యుద్ధంలో విజయలక్ష్మి ఒక పక్షాన్నే వరిస్తుంది. కాని, శాంతిమాత ఇరుపక్షాల వారిని గెలిపిస్తుంది.



ఎమర్సన్

# విద్యార్థుల జీవితాలతో ఆటలాడొద్దు!

**రానురాను విద్యావ్యవస్థ ఎంతటి పతనావస్థకు దిగజారిపోతున్నదో జరిగిన, జరుగుతున్న సంఘటనలు అద్దంపడుతున్నాయి. దీనికి తోటు ప్రశ్నాపత్రాల లీక్‌లు,కాపీయింగ్‌ను సమర్థవంతంగా అరికట్టలేకపోతున్నారు. చదువులతల్లి సరస్వతిని నడిబజారులో విక్రయించే ఘోరస్థితికి చేరుకోవడం, చదువే జీవన్మరణసమస్యగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే హృదయం ద్రవించక తప్పదు. ఏదిఏమైనా తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేరుస్తూ భవితకు బాటలు వేసుకుంటూ భవిష్యత్తులో దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన ఈ చిరుదివ్వెలు ఇలా అర్థాంతరంగా ఆరిపోవడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం.**

దామెర్ల సాయిబాబ

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి పూజించిన 'సరస్వతి'ని రానురాను అంగడి బొమ్మగా మార్చేస్తున్నారు. నేడు విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందింది. విద్యనే కాదు విద్యార్థులతోసహా విద్యాసంస్థలను ఏకంగా అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. కాలేజీలకు కాలేజీలే మూకుమ్మడిగా అమ్మకాల వ్యాపారం జరుగుతున్నది.ఈ రాష్ట్రం,ఆరాష్ట్రం అనికాదు. దేశమంతా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. అందులో తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. విద్యాశాఖ అసమర్థతకు, పాలకుల నిర్లక్ష్యానికి, అవినీతికి వీటన్నింటిని మించిన రాజకీయ జోక్యానికి నిదర్శనంగా విద్యావ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలేకానీ ప్రైవేట్‌బడులు లేవు.ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో ప్రైవేట్ పాఠశాలలు నడిచేవి. తెలంగాణలో 'కానిగ' బడులు అనే వారు.వాటిలో ఎలాంటి వ్యాపార ధోరణులు కన్పించేవికావు. లాభనష్టాలతో సంబంధంలేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు ప్రజలకు సేవలందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి ఆ బడులు నడిపేవారు. అందువల్ల వాటిని అరికట్టాల్సిన అవసరం లేకుండాపోయింది. అందుకే అప్పట్లో చట్టాల అవసరం తలెత్తలేదు. మారిన పరిస్థితుల్లో పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, కొందరు అధికారుల అవినీతి, వీటన్నింటిని మించికొందరు నేతలు నీతులు వల్లిస్తున్నా విద్యావిధానంలో నానాటికీ రాజకీయ జోక్యం పెరగడంతో అందుకు రెట్టింపు స్థాయిలో ప్రభుత్వ విద్యలో నాణ్యత దిగజారిపోయింది, దిగజారిపోతున్నది. దీనికితోడు మమ్మీ,డాడీ చదువులపై మోజు పెరగడంతో దాన్ని ఆసరాగా తీసుకొని లాభసాటి వ్యాపారంగా మార్చుకున్నారు.బీదాబిక్కి జనం సైతం ప్రైవేట్ విద్యకోసం ఆరాటపడుతున్నారు. ఏమాత్రం ఆర్థికవసతులు లేక మరో దారిలేని వారు విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. గత రెండు,మూడు దశాబ్దాలుగా మండల కేంద్రాలకు, ఆ తర్వాత మారుమూల గ్రామాలకు సైతం విద్యావ్యాపారం విస్తరించింది. మరొక పక్క తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలోఉంచుకొని మిగిలినవన్నీ పక్కకు పెట్టి ఆకోణంలో అడుగులు వేస్తున్నారు. తమ పిల్లలను చదివించుకోవడమే తమ జీవిత లక్ష్యంగా భావిస్తున్నారు. అందుకుకోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సివస్తున్నది. పిల్లల చదువుల కోసమే పల్లెల నుంచి పట్టణాలకు వలసవచ్చి వాచ్‌మెన్‌లుగానో, లేక రోజువారీ కూలీలుగానో మరో ఏదైన చిన్నాచితక జీవనోపాధి చూసుకొని ఆ వచ్చే కొద్దిపాటి జీతంలోనే జాగ్రత్తగా పొదుపుచేసుకొని ఫీజులు కడుతున్నారు.అన్నింటికంటే ముఖ్యంగా చదువు అంటే ఇంజినీరింగ్, మెడిసిన్ అనే ధ్యేయంగా ఏడెనిమిది తరగతుల నుంచే అధికశాతం విద్యార్థులు ఈ చదువుల్లో మునిగి తేలుతున్నారు. ప్రభుత్వం ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. ప్రభుత్వ పథకాలు,ఆశయాలు, కాగితాలవరకు బాగానే ఉంటాయి. ఆచరణకు వచ్చేసరికి అసలు సమస్యలు ప్రారంభమవుతాయి.

ప్రాథమిక విద్యపరిస్థితి అలావుంటే ఇంటర్మీడియేట్ విద్య మరింత ఆందోళనకరంగా తయారైంది.విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించేది ఈ దశలోనే. ఇంటర్ విద్య ఉన్నత విద్యకు పునాది లాంటిది. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలుపడే కీలకదశ ఇదే. అందుకే ఈ స్థాయిలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎంతో జాగ్రత్తలు తీసుకుంటారు. పిల్లలకు నాణ్యమైన చదువులు చెప్పించేందుకు తలతాకట్టుపెట్టి లక్షలాది రూపాయలు తెచ్చి వెచ్చిస్తున్నారు. విద్యార్థులు కూడా ఇళ్లు,ఒళ్లు పట్టించుకోకుండా ఒక తపస్సుమాదిరి ఈ రెండేళ్లపాటు అహర్నిశలు కష్టపడుతున్నారు. శక్తికిమించిన శ్రమ చేస్తున్నారు. ఆ చదువుల కోసమే ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న విద్యార్థులు ఎందరోఉన్నారు.అటు యాజమాన్యాలు పెట్టేఇబ్బందులు, ఇటు తల్లిదండ్రులు పడుతున్న కష్టాలు చూడలేక మధ్యలో అడకత్తెరలాగా నలిగి ఆత్మహత్యలు చేసుకుంటున్నవారు వందల సంఖ్యలో ఉంటు న్నారు. మొన్న హైదరాబాద్ శివారులో ప్రైవేట్ జూనియర్ కళాశాలలో మనోధైర్యాన్ని నింపాల్సిన గురువులే సూటిపోటి మాటలతో వేధించి అవమానపరచడంతో బంగారు భవిష్యత్ ఉన్నసాత్విక్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. తాను ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నది వివరంగా లేఖరాసి,

## ఒక్క మాట

ఎవరు బాధ్యులో స్పష్టంగా వివరించి తనువు చాలించాడు. ఆ లేఖ పోలీసులకు లభించడంతో ఆ అధ్యాపకులపై కేసు నమోదు చేసి అరెస్టుచేసి జైలుకు పంపారు. ఆ తర్వాత మొన్న నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏడోతరగతి చదువుతున్న బాలిక తరగతి గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. చదువుల్లో వెనుక బడిందని ఉపాధ్యాయులు వేధించడం వల్లనే మనస్తాపంతో తమ కుమార్తె బలవన్మరణానికి పాల్పడిందని తల్లిదండ్రులు ఆరోపించారు.తమకోసం తల్లిదండ్రులు పడుతున్న కష్టాలు,మరోకపక్క చదువుల ఒత్తిడి తట్టుకోలేక దేశవ్యాప్తంగా ఇలా వేలాది మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆ మధ్య కేంద్ర హోంశాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2011 నుండి 2016 వరకు నలభైతొమ్మిదివేల రెండువందల ఇరవై తొమ్మిది మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. దేశంలో ప్రతి గంటకు సగటున ఒకవిద్యార్థి బలవన్మరణానికి పాల్పడుతున్నారని జాతీయ నేరగణాంకాల విభాగం ఇటీవల పార్లమెంటుకు వెల్లడించింది. పరీక్షల ఒత్తిడి, యాజమాన్యాల వ్యవహారశైలితోపాటు కుటుంబ సమస్యలు, అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు, ప్రేమ వ్యవహారాలు లాంటివి కూడా తోడవుతున్నాయి. విద్యార్థుల ఆత్మహత్యలు ప్రధాని నరేంద్రమోడీని సైతం కదిలించాయి. పరీక్షల ఒత్తిడి ఎలా తట్టుకొని బయటపడాలనే విషయాన్ని తెలియచేస్తూ 'ఎగ్జామ్ వారియర్స్' అనే పుస్తకాన్ని రాశారు. విద్యార్థులు పరీక్షల ఒత్తిడి ఎలా జయించాలో అనే విషయాన్ని ఆ పుస్తకంలో వివరించారు. ప్రధానేకాదు ఎందరో మేధావులు, విద్యార్థులను ఈ ఒత్తిడి నుంచి బయటపడేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.అయినా ఏ మాత్రం తగ్గడం లేదు. పోటీ పెరిగే కొద్దీ ఆ స్థాయిలో ఒత్తిడి పెరిగి ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. మరొకపక్క ప్రభుత్వ కళాశాలల్లో దేశవ్యాప్తంగా వేలాది అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.తాత్కాలిక అధ్యాపకులతో నడుస్తున్న కాలేజీలు మరి కొన్ని. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో ఏర్పడిన అవినాభావ సంబంధమేమోకానీ వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ కళాశాలలను ఒక వ్యూహం ప్రకారం కుంటుపడేస్తున్నారేమోననే భావన కలిగేలా పరిస్థితి దర్శనమిస్తున్నది. ఇంటర్ విద్యాబోధనను, పరీక్ష నిర్వహణను పర్యవేక్షించాల్సిన ఇంటర్‌బోర్డు నిర్వాకంతో విద్యార్థుల తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ప్రభుత్వరంగంలో ప్రమాణాలు ఏస్థాయిలో పడిపోతున్నాయో అంతకు రెట్టింపు స్థాయిలో ప్రైవేట్ రంగం నాణ్యత పెంచినట్లు నమ్మించి కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నాయి. ఇంటర్మీడియేట్ రెండేళ్లకు పది నుంచి పదిహేను లక్షలరూపాయలు వసూలు చేసే యాజమాన్యాలు పుట్టుకొచ్చాయి. ఒక ఇంటర్‌స్థాయిలోనే తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ఇరవైవేల కోట్ల రూపాయలకుపైగా వ్యాపారం జరుగుతున్నట్లు అనధికార అంచనా.ప్రభుత్వ నిబంధనలను కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు పాటించవు. కొన్నికార్పొరేట్ యాజమాన్యాలు అయితే విద్యాశాఖనే శాసించే స్థాయికి ఎదిగిపోయాయి. నిర్దిష్టమైన ఫీజులు వసూలుచేయాలని చట్టవిరుద్ధంగా ఏరూపంలో ఫీజులు పెంచి వసూలుచేసినా చర్యలు తప్పవని పాలకుల హెచ్చరికలను పట్టించుకునే పరిస్థితుల్లో కొన్ని యాజమాన్యాలు లేవు. కళాశాలల్లో ఉండాల్సిన క్రీడామైదానాలు,సైన్స్‌ల్యాబ్‌లు, లైబ్రరీలు, మరుగుదొడ్లు, సరిపడ వెలుతురు, గాలి, ఉండేలా నిబంధనలను రూపొందించారు.వీటిని పాటించేవారికే అనుమతులివ్వాలన్నారు. కానీ ఎన్నో జూనియర్ కాలేజీలు గాలి, వెలుతురు లేని గదుల్లో నిబంధనలకు వ్యతిరేకంగా లెక్కకు మించి కుక్కుతున్నారు. ఆట స్థలాల సంగతి దేవుడెరుగు. కాలుమోపడానికి ఖాళీస్థలం లేని ఎన్నో కాలేజీలు ఉన్నాయి. రానురాను విద్యావ్యవస్థ ఎంతటి పతనావస్థకు దిగజారిపోతున్నదో జరిగిన, జరుగుతున్న సంఘటనలు అద్దంపడుతున్నాయి. దీనికి తోడు ప్రశ్నాపత్రాల లీక్‌లు, కాపీయింగ్‌ను సమర్థవంతంగా అరికట్టలేకపోతున్నారు. చదువులతల్లి సరస్వతిని నడిబజారులో విక్రయించే ఘోరస్థితికి చేరుకోవడం చదువే జీవన్మరణసమస్యగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే హృదయం ద్రవించక తప్పదు. ఏదిఏమైనా తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేరుస్తూ భవితకు బాటలు వేసుకుంటూ భవిష్యత్తులో దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన ఈ చిరుదివ్వెలు ఇలా అర్థాంతరంగా ఆరిపోవడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం. ●

# పనిగంటల పెంపు సమర్థనీయమేనా!

ఆళవందార్ వేణు మాధవ్

నాలుగు లేబర్ కోడ్‌లను బలవంతంగా అమలులోకి తెచ్చేందుకు కేంద్రప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను దేశవ్యాప్తంగా కార్మికులు వ్యతిరేకిస్తున్నారు. అదే సమయంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ల ప్రయోజనాలను ప్రోత్సహించేందుకు వివిధ చట్టాలను సవరిస్తున్నాయి. 22 ఫిబ్రవరి 2023న కర్ణాటక ప్రభుత్వం ఫ్యాక్టరీల చట్టం (కర్ణాటక సవరణ) బిల్లు 2023 అనే అటువంటి సవరణ బిల్లును ఆమోదించింది. మనదేశంలో నిత్యం శ్రామికుల పట్ల జరుగుతున్న దాడికి ఇది ఉదాహరణ. పాలకపక్షం లేదా సంకీర్ణం కొన్ని బిల్లులను ఆమోదించాలని నిర్ణయించిన తర్వాత, కొంతమంది ఎన్నికైన సభ్యులు వ్యతిరేకించినా, వ్యతిరేకించకపోయినా అది ఆమోదించబడుతుంది. ఈ కొత్త చట్టం పూర్తిగా కార్మిక వ్యతిరేక, పెట్టుబడిదారీ అనుకూల స్వభావాన్ని తెలియచేస్తుంది. రోజువారీ పని గంటలను తొమ్మిది నుండి పన్నెండు గంటలకు పెంచాలని, గరిష్టంగా వారానికి 48గంటలు పని చేయాలని ఈ బిల్లునుసమర్థిస్తూ కర్ణాటక లా, పార్లమెంటరీ మంత్రి శాసనసభలో మాట్లాడుతూ రోజుకు 12 గంటలు పని చేయడం తప్పనిసరి కాదు. అయితే యజమాని, ఉద్యోగి పరస్పరం అంగీకరించాలి. ఏ కార్మికుడైనా పని చేస్తే మొత్తం 48 గంటల పాటు వరుసగా నాలుగు రోజులు, అప్పుడు కార్మికులు మూడు రోజుల జీతం వీక్లీ ఆఫ్ పొందుతారని వెల్లడించడం జరిగింది. కార్మికుల, యాజమాన్యం పరస్పర అంగీకారం వాస్తవానికి ఉనికిలో లేదని కార్మికులందరికీ బాగా తెలుసు. చట్టం నిజమైన ఉద్దేశం చాలా స్పష్టంగా, కార్మికులను రోజుకు 12 గంటలు పని చేయమని చట్టబద్ధంగా బలవంతం చేయడానికి కంపెనీలు రేటు కంటే రెట్టింపు వేతనాలు చెల్లించాలి. కంపెనీలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఇప్పుడు కార్మికుల ఓవర్‌టైమ్ వేతనాలు తగ్గించబడతాయి. కర్మాగారాలు, కార్యాలయాలలో రాత్రిషిఫ్టులలో పనిచేసేందుకు కూడా చట్టం మహిళలను అనుమతిస్తుంది. సాధారణంగా మహిళా ఉద్యోగుల



ప్రయోజనాలకు, తమ పరిరక్షణకు సంబంధించి లా చూపించాలని ప్రభుత్వం భావిస్తోందని మంత్రి అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని హైకోర్టు కూడా ఆదేశాలు ఇచ్చింది. ప్రభుత్వం ఈ సవరణను కోరడానికి అసలు కారణాలను చట్టం, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి వెల్లడించారు. మహిళలకు పనిగంటలపై పరిమితులు ఉన్నాయి. దీన్ని సడలించాలని సాఫ్ట్‌వేర్ పరిశ్రమతోసహా ప్రతి చోటా ప్రభుత్వంపై చాలా ఒత్తిడి వచ్చింది. మహిళల భద్రతపై కర్ణాటక ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధను ప్రదర్శించేందుకు చట్టంలో కొన్ని నిబంధనలు చేశారు. దానిప్రకారం యజమానులు ఉంచాల్సిన భద్రతా చర్యల సుదీర్ఘ జాబితాకు లోబడి మహిళలు రాత్రి 7నుండి ఉదయం ఆరు గంటల మధ్య పనిచేయవచ్చు. లైంగిక వేధింపు చర్యలను నిరోధించడం లేదా పని ప్రదేశాలలో యజమాని లేదా ఇతర బాధ్యతగల వ్యక్తుల విధి అని చట్టం నిర్దేశిస్తుంది. రాత్రి షిఫ్టులలో మహిళా కార్మికులకు వారి ఇళ్ల నుండి, తిరిగి రావడానికి యజమానులు రవాణా సౌకర్యాన్ని అందించాలి, ప్రతి రవాణా వాహనంలో సిసిటివి, జిపిఎస్ అమర్చాలని చెప్పారు. మహిళలపై హింసపెరుగుతున్న నేపథ్యంలో ఈ నిబంధనలన్నీ కేవలం మాటలకు పరిమితం. పగటిపూట కూడా మహిళలు తమ పని ప్రదేశాలలో సురక్షితంగా లేరన్నది వాస్తవం. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే డేటా, ఇతర అధికారిక నివేదికల ప్రకారం, కర్ణాటకలో మహిళలపై నేరాలకు సంబంధించి నమోదైన కేసుల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2019లో మహిళలపై నేరాలకు సంబంధించి నమోదైన మొత్తం కేసుల సంఖ్య 13,828 కాగా, 2021 నాటికి 14,468కి పెరిగింది. కొత్త చట్టం మొత్తం కార్మికుల ప్రయోజనాలకు గాని, మహిళా కార్మికులకు గాని ప్రయోజనం చేకూర్చేది కాదని చాలా స్పష్టంగా అర్థమైంది.నాలుగు అపఖ్యాతి పాలైన లేబర్ కోడ్‌లను అమలు చేయడానికి కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తూనే వివిధ రాష్ట్రప్రభుత్వాలు తీసుకుం టున్న కార్మికవ్యతిరేక చర్యలపట్ల కార్మికులు జాగ్రత్త వహించాలి. ●

# అవినీతి నేతలు జవాబు ఇవ్వాల్సిందే!

సభావాట్ కళ్యాణ్

దేశంలో ఇప్పుడు అక్రమాలకు, అన్యాయాలకు పాల్పడుతున్నది కేవలం రాజకీయనేతలు మాత్రమే. వారే అవినీతిలో కూరుకుపోతున్నారు. అధికారం చేపట్టిన ఏడాదిలోనే రాజమందిరాలు నిర్మించుకోవడం, కోట్లు కూడబెట్టడం, అక్రమాలకు పాల్పడడం చూస్తున్నాం. ఇలా అక్రమ సంపాదనలో మునిగి తేలుతూ ఎన్నికల్లో డబ్బులు పెట్టి ఓట్లను కొల్లగొడుతూ అధికార దర్పం వెళ్లదీస్తున్నారు. ఒకరని చెప్పడానికి లేదు. అన్నీ ఒకేతాను ముక్కలు. అక్రమాలపై నిలదీస్తే ఎదురుదాడి చేయడం అలవాటు చేసుకున్నారు. మోడీ అక్రమాల గురించి ఆధారాలుంటే నిలదీయాల్సిందే. బిజెపి నేతల అక్రమాలు ఉన్నా నిలదీయాల్సిందే.సోషల్ మీడియా ప్రస్తుతం చురుకుగా ఉంది. చీమ చిటుక్కుమన్నా కోడై కూస్తోంది. ఈ క్రమంలో ఎవరి అక్రమాలను వేలెత్తి చూపినా వాటి నుంచి బయటపడేందుకు విచారణలను ఎదుర్కోవాలి. కడిగిన ముత్యంలా బయటపడాలి. అంతేగానీ ఇడి, సిబిఐ, ఐటిలను తిడుతూ అధికార పార్టీ బిజెపిపై దండెత్తి తమ అక్రమాలను కప్పిపుచ్చుకోవడం కుదరదు. మొన్నటికి మొన్న కర్ణాటకలో ఓ బిజెపి ఎమ్మెల్యే తనయుడు లక్షలు లంచంగా తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయాడు. మీడియా ఏకి పారేసింది. బిజెపిని తూర్పారబట్టింది.అలాగే ఎపి సిఎంగా ఉన్న జగన్ తనతండ్రి అధికారాన్ని అడ్డంగా పెట్టుకొని చేసిన అక్రమాలకు జైలులో ఉండివచ్చారు. ఆ కేసులేమీ తొలగిపోలేదు.ఎప్పటికైనా విచారణ ఎదుర్కోవాల్సిందే. లాలూప్రసాద్ యాదవ్, తృణమూల్ మంత్రుల, ఆప్ నేతలు అంతా కూడా అక్రమ సంపాదనలో దొరికిన వారే. లిక్కర్‌స్కామ్ ఇంకా నేరం రుజువు కాలేదు. అయితే ఆరోపణలు మాత్రమే వస్తున్నాయి. ఈ క్రమంలో ఎమ్మెల్సీ కవితను గతంలో ఓమారు విచారించారు.మరోమారు విచారించేందుకు రంగం సిద్ధం చేశారు. అయినంత మాత్రాన ఇడినో, సిబిఐనో విమర్శించడం తగదు. ఇలాంటి చర్యలతో బిజెపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలపై సిఎం కెసిఆర్‌ను, బిఆర్‌ఎస్ పార్టీని లొంగ తీసుకోవడం కుదరదని బిజెపి తెలుసుకోవాలంటూ కవిత చేసిన వ్యాఖ్యలు ఆమె హుందాతనాన్ని దెబ్బతీసేవిగా ఉన్నాయి. సిఎం కెసిఆర్ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని ప్రకటించిన నేపథ్యంలో దానిని వదులుకోమని ఎవరూ చెప్పడం లేదు. దేశ అభ్యున్నతి కోసం గొంతెత్తుతాం. ప్రజావ్యతిరేక ప్రభుత్వానికి తెలంగాణ ఎప్పటికీ తలవంచబోదని ఢిల్లీలో ఉన్న అధికార కాంక్షపరులకు గుర్తుచేస్తున్నాను. ప్రజల హక్కులకోసం ధైర్యంగా పోరాటం చేస్తామని కవిత చెప్పడంలో అర్థంలేదు. తనపై వచ్చిన కేసులను తెలంగాణతో ముడిపెట్టి తెలంగాణ తలవంచబోదని చెప్పడంలో అర్థంలేదు. యావత్తు తెలంగాణకు కవిత ప్రతినిధి ఏమీకాదు. అందువల్ల తమాయించుకుని మాట్లాడాలి. తెలంగాణ తలవంచదు కనుకనే పోరాటం చేసింది. అందుకే కేసులు ఎదుర్కోవడం వేరు, అధికార బిజెపిని నిలదీయడంవేరు. ఈ రెండు విషయాలు వేర్వేరని కవిత గుర్తించాలి.అవినీతి కేసులో విచారణ వేరు, రాజకీయ పోరాటం వేరు. నిజానికి ఉమెన్స్ డే రోజు కెసిఆర్ కూతురు, ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులు రావడంపై రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇదే అంశంపై ఇప్పుడు సర్వత్రా చర్చలు సాగుతున్నాయి. ఏ ఇద్దరు కలిసినా ఇదే అంశంపై మాట్లాడుకుంటున్నారు. ఎందుకంటే లిక్కర్ స్కామ్ బయటకు వచ్చినప్పుడే కవిత అరెస్ట్ తప్పదన్న సంకేతాలు వచ్చాయి. ఈ క్రమంలో ఒకవేళ అరెస్ట్ చేస్తే పరిస్థితి ఏంటనేదానిపై ఇప్పుడు జనం చర్చించుకుంటున్నారు. అంతేకాదు బిఆర్‌ఎస్ నాయకులు కేంద్రప్రభుత్వంతోపాటు దర్యాప్తు సంస్థల తీరును తప్పుపడుతున్నారు. మోడీకి మూడిందని కొందరు అంటున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు తెలంగాణ ఆడబిడ్డ, ఎమ్మెల్సీ కవితకు నోటీసులు జారీ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మంత్రులు మండిపడుతున్నారు. కేంద్రప్రభుత్వం తప్పిదాలను ప్రశ్నిస్తున్నందుకే ఎమ్మెల్సీ కవితను టార్గెట్ చేశారని అంటున్నారు. నిజానికి లిక్కర్ స్కామ్ విచారణకు విమర్శకు పొంతనలేదు. ఈ విషయం మంత్రులు కూడా తెలుసుకోవాలి. కొంతమంది బిఆర్‌ఎస్ నేతలు మరోలా మాట్లాడుతున్నారు. ఈ కేసు నుంచి కడిగిన ముత్యంలా తిరిగి వస్తారని దీమా వ్యక్తం చేస్తున్నారు. చట్టం తనపని తాను చేసుకుపోతుందంటూ మరికొందరు నాయకులు చెబుతున్నారు. నిజానికి కవిత తనకు ఎలాంటి సంబంధంలేదని,కడిగిన ముత్యంలా వస్తే తప్పులేదు. ఆమెకు జనం బ్రహ్మరథం పడతారు. నిజానికి ఢిల్లీ లిక్కర్‌స్కామ్ కేసు తెలుగు రాష్ట్రాలలోనే కాదు యావత్ దేశాన్నే కదిలిస్తోంది. ఇదే కేసులో ఎపికి చెందిన వైఎస్‌ఆర్‌సిపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు రాఘవరెడ్డి ఇప్పటికే అరెస్ట్ అయ్యారు.దీంతో ఎపిలో కూడా దీనిపై చర్చ సాగుతోంది. వైసిఆర్‌సిపి సైతం ఆచితూచి స్పందిస్తోంది. ఎపి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ ఇప్పటివరకు ఈ అంశంపై స్పందించలేదు. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత పేరు తెరపైకి వచ్చిన దగ్గర నుంచి బిజెపితోపాటు కాంగ్రెస్ విమర్శలు ఎక్కుపెడుతోంది. రేపో మాపో కవిత అరెస్ట్ తప్పదనే ప్రచారం జరిగింది. ఇదే అంశంపై బిఆర్‌ఎస్, బిజెపి మధ్య మాటల యుద్ధం కూడాకొనసాగుతోంది. లిక్కర్ స్కామ్ కేసులో తన పేరు రావడంతోనే కవితకు, మహిళా రిజర్వేషన్ బిల్లు గుర్తుకురావడం హాస్యాస్పదంగా ఉందంటూ సెటైర్లు వేస్తోంది. దీనికి బిఆర్‌ఎస్ గట్టిగానే కౌంటర్ ఇస్తోంది. ప్రస్తుతం మెజార్టీసభ్యులు పార్లమెంటులో బిజెపికి ఉన్నందున ఇదే సమయంలో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించేలా చూడాలని మోడీసర్కారుపై ఒత్తిడి తెస్తోంది. మహిళ రిజర్వేషన్లపై పోరాటం చేస్తే తప్పులేదు. కవితను అంతా అభినందిస్తారు. కానీ లిక్కర్ స్కామ్‌లో వస్తున్న ఆరోపణలపై ఇప్పటి వరకు కవిత ఎక్కడా ఒక్కమాట కూడా మాట్లాడలేదు. నిప్పులేనిదే పొగరాదు. ఈ విషయం కవితకు తెలియందికాదు. ఇప్పటికే ఈ కేసుల్లో అరెస్ట్ అయిన వారితో, విచారణను ఎదుర్కొంటున్నవారితో వివరాలను రాబట్టిన తరువాత ఇడి కవితకు నోటీసులు ఇచ్చింది. ఇది గమనించి మాట్లాడాలి. ఎందుకంటే కవితను గతంలోనే ఓమారు ఇడి విచారించింది. ఆ విషయం మరచిపోరాదు. ●

## ప్రజావాక్కు



### మరోసారి టెట్ పరీక్ష నిర్వహించాలి

కొత్తగా బి.ఎడ్,డి.ఎడ్ రెండోవ సంవత్సరం పూర్తిచేసిన వాళ్లు టెట్ పరీక్ష కోసం దాదాపు నాలుగు లక్షలమంది టెట్‌పై ఆశలు పెట్టుకున్నారు. మళ్లీ తెలంగాణ టెట్ పరీక్ష కోసం గతంలో నిర్వహించిన తెలంగాణటెట్‌కి ఇతరేతర కారణాల వల్ల హాజరు కాలేకపోయారు. దాదాపు రెండు లక్షల మందివరకు విద్యార్థులు అర్హత సాధించలేకపోయారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2011 టెట్ వేశారు. మళ్లీ 2012లో టెట్ వేసిన తరువాత 2012లో డిఎస్సీ నోటిఫికేషన్ వచ్చింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 2016లో టెట్ జరిగింది. తరువాత 2017లో టెట్‌పరీక్ష పెట్టి టీఆర్టీనోటిఫికేషన్ ఇచ్చారు.ఐదు సంవత్సరాల తరువాత 2022మార్చి 10 టెట్ నోటిఫికేషన్ ఇచ్చారు. జూన్ 12న పరీక్ష జరిగింది. పేపర్ 1కి 3,18,044 మంది అప్లై చేసుకుంటే 1,04,078 మందికి కేవలం 32 శాతం మాత్రమే అర్హత సాధించారు. పేపర్ 2కి 2,50,897 మంది అప్లై చేసుకుంటే 1,24,535 మందికి కేవలం 49.5శాతం మంది అర్హత సాధించారు. ఈ మధ్య గురుకుల, డిఎస్సీ లాంటి నోటిఫికేషన్లు ఇస్తారని సమాచారం. ఈ నోటిఫికేషన్ల కంటే ముందు మరోసారి టెట్ నిర్వహించాలి.

-ఎన్.హారీష్, హైదరాబాద్

### కష్టాల్లో పాడి రైతులు!

రాష్ట్రవ్యాప్తంగా పశు సంవర్ధక శాఖలో ముప్పైవేల పోస్టులు భర్తీ కావల్సి ఉంది.నాలుగు సంవత్సరాలుగా ఖాళీలభర్తీకి రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టకపోవడంతో పశువులకు వైద్యం అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మరోవైపు పశువుల బీమా బకాయిలు రూ.200 కోట్లకు చేరుకున్నాయి. సహకార పాల డైరీలకు పాలు విక్రయించే పాడి రైతులకు లీటరుకు నాలుగు రూపాయల సబ్సిడీ ఇస్తామన్న హామీ అటకెక్కించారు. దాణా, గడ్డి ధరలు పెరిగి పాడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పాడి రైతుల దుస్థితిని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### బాల్యవివాహాలను అరికట్టాలి

ఈ మధ్య జరిగే బాల్యవివాహాలను అరికట్టేందుకు తహసిల్దార్, పోలీసు సిబ్బంది వయసు నిబంధనల కోసం జూనియర్ కళాశాలలో, డిగ్రీ కళాశాలలో అడ్మిషన్‌రికార్డులు కూడా చూసి కల్యాణ లక్ష్మి సర్టిఫికెట్ ధ్రువీకరించాలి. స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్, మహిళా సంఘాలు యువజన సంఘాలు బాల్య వివాహాలను అరికట్టాలి.వరుడు, వధువుమధ్య వయసు తేడాలు కూడా చాలా ఎక్కువగా ఉంటున్నాయి.

-రాపాక రవీందర్, జనగాం

### కుక్కలు, కోతుల నుండి రక్షించండి!

రాష్ట్రంలో ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ప్రజలపై నిత్యం వీధి కుక్కలుదాడులు ప్రమాదకరంగా మారాయి. ఇకదేశంలో యేటా లక్షల మంది గాయాలపాలవుతూ రేబిస్‌తో వేలాది మంది చనిపోతున్నారు.ముఖ్యంగా ఆలనాపాలనా లేని పేదల పిల్లలు, ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు, స్కూల్‌పిల్లలు వాటి బారిన పడుతున్నారు.కార్లు,విమానాల్లో తిరిగేమంత్రులకు,ఈ సమస్య తీవ్రత తెలియడం లేదు. కుక్కలసంఖ్య విపరీతంగా నాలుగైదు రెట్లు పైగా పెరుగుదలకి కారణం వాటి కాన్పులో నాలుగైదు పిల్లలుపుట్టడం.గతంలో వీధికుక్కల నిర్మూలనకు ఒక న్యాయస్థానం తప్పుపట్టిందని ఇప్పుడు వాటికివేసక్టమీ చేసి యధేచ్ఛగా వదిలేస్తున్నారు. అయితే వేసక్టమీ లెక్కలు కూడా కాకుల లెక్కలవలె ఉంటాయి. నేడు వీధికొక మాంసపు దుకాణం వెలిసింది. అక్కడ మిగిలిపోయిన వ్యర్థాలతో ఈ వీధికుక్కలు కూడామాంసాహారానికి అలవాటుపడుతూ ఆహారం దొరకనివేళ పసిపిల్లలనేతమ ఆహారమని వేటకుక్కల్లా పీకి పెడుతున్నాయి. ఒకపక్క అడవుల విస్తీర్ణం తగ్గిపోతుంటే కోతులువూళ్లలోకి వచ్చి ప్రజలను గాయపరుస్తున్నాయి. ముందు పౌరులప్రాణరక్షణ ప్రభుత్వ బాధ్యత. ఆ తరువాతే జీవకారుణ్యం.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

### భూముల అమ్మకం కోర్టు ధిక్కారం కాదా?

రాష్ట్ర ప్రభుత్వం అమరావతి రాజధాని ప్రాంతంలో భూములు అమ్మకానికి పెట్టడం కోర్టుతీర్పు ఉల్లంఘన అవుతుంది. ఇప్పటికే ఆమోదించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టకుండా ఇలా అమ్మకాలకు చర్యలు చేపట్టడం సరికాదు. సుప్రీంకోర్టు కూడా రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వని నేపథ్యంలో భూముల కొనుగోలు చేసిన వారు న్యాయపరమైన చిక్కుల్లో పడటం ఖాయం.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### పట్టభద్రులకు పరాభవం!


రాష్ట్ర శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గాలకు జరగనున్న ఎన్నికల్లో కనీసం 10వ తరగతి కూడా పాస్ కాని వారిని ఓటర్లుగా నమోదు చేయించడంసిగ్గుచేటు. దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ. ఇలాంటివెకిలి, చట్ట వ్యతిరేక చేష్టలకు సహకరించిన అధికారులు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు.అసలైనఓటర్లుగానమోదైన పట్టభద్రులు తమ ఓటు ద్వారా ఇటువంటి నీతిబాహ్య చర్యలకు వ్యతిరేకంగా తీర్పునిచ్చి ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న దుష్ట శక్తులకు గుణపాఠం చెప్పాలి.

-భారతీదేవి, కర్నూలు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సంక్షేమ రాజ్య సారథి సీఎం జగన్మోహన్‌రెడ్డి

-ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, మార్చి 10, ప్రభాతవార్త

రాష్ట్రంలో పేద ప్రజల అభ్యున్నతికి వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలు పెద్దఎత్తున అమలు చేస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పాజ్య సారథిగా గుర్తింపు పొందారని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా శుక్రవారం పలు అంశాలు వెల్లడించారు జగనన్న సంక్షేమ క్యాలెండర్ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆర్థిక సామాజిక భరోసానిస్తోందని అన్నారు. సంక్షేమ క్యాలెండర్ అమలులో భాగంగా మార్చి ఏప్రిల్ నెలల్లో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేయనున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు లబ్దిదారులకు అన్ని విధాలుగా తోడ్పాటు అందించనున్నాయని అన్నారు. మార్చి నెలలో 18న జగనన్న విద్యాదీవేన , 22వ ఉత్తమ వలంటీర్ల ప్రకటన 23న జగనన్న కు చెబుదాం 25న వైఎస్సార్ ఆసరా, 31న జగనన్న వసతి దీవెన పథాకాలు కార్యక్రమాలు అమలు కానున్నాయని అన్నారు. అలాగే ఏప్రిల్ 6న ఫ్యామిలి డాక్టర్ ఏప్రిల్ 10న వలంటీర్లకు సన్మానం ఏప్రిల్ 18న ఈబీసీ నేస్తం పథకాలు, కార్యక్రమాలు అమలు జరగనున్నట్లు తెలిపారు.

**డిజిటల్ ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేగవంతం**

డిజిటల్ ఆంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్రంలో అడుగులు వేగవంతం అయినట్లు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ప్రతి మిగతా 7లో

# సీతంరాజు సుధాకర్ గెలుపునకు కాపుల మద్దతు ఇవ్వాలి

-త్వరలోనే నామినెటెడ్ పోస్టులు భర్తీకి చర్యలు

-కాపు సంఘ సభలో పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, మంత్రి అమర్నాథ్



విశాఖపట్నం, మార్చి 10, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గానికి వైఎస్ఆర్సిపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్ గెలుపునకు కాపులంతా మద్దతు పలకాని వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి పిలుపు నిచ్చారు. స్థానిక మురళీనగర్ బొత్స గ్రాండ్ లో జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ ఆధ్వర్యంలో కాపు సంఘ సభ్యుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాపుల సంక్షేమానికి ఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన మేలు ఎంతో ఎక్కువడా ఉందని అన్నారు. తుని అల్లర్లలో అప్పటి ప్రభుత్వం పెద్ద ఎత్తున కాపులపై కేసులు పెడితే జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని తొలగింప చేశారని ఆయన చెప్పారు. దేశంలోని ఏ రాష్ట్రంలోని అందించని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మన రాష్ట్రంలో సుపరిపాలనకు అందిస్తున్నారని సుబ్బారెడ్డి చెప్పారు. మంచి పాలన అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డి పై ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖను పరిపాలన రాజధానిగా చేయాలని జగన్మోహన్‌రెడ్డి ప్రయత్నిస్తుంటే ప్రతిపక్షాలు మోకాలు అడ్డు వేస్తున్నాయని ఆయన అన్నారు. వైసీపీ అభ్యర్థి సుధాకర్ ను ఇక్కడి నుంచి గెలిపించి విశాఖ పరిపాలన రాజధాని కావాలన్న ఈ ప్రాంత ప్రజల మనోభావాన్ని తెలియజెప్పాలని అన్నారు. అలాగే త్వరలో విశాఖకు తరలిరానున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కి ఈ గెలుపు ఒక బహుమతిగా ఇవ్వాలని ఆయన కోరారు. త్వరలోనే పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. భీమిలి గోపాలపట్నం ప్రాంతాలలోని కాపు కళ్యాణ మండపాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 26శాతం మంది కాపులు ఉన్నారని రాజకీయాలను ప్రభావితం చేసేది కాపులని అన్నారు. ప్రతి ఎన్నికలలో కాపులు నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారని ఆయన అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత కాపు సామాజిక వర్గం మరింత బలపడిందని చెప్పారు. కాపు సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇస్తున్న ప్రాధాన్యత మాటల్లో చెప్పలేమని అవి అంకెల్లో కనిపిస్తున్నాయని అమర్నాథ్ చెప్పారు. గత ఎన్నికల్లో 31మంది కాపు అభ్యర్థులకు జగన్మోహన్‌రెడ్డి టికెట్లు ఇవ్వగా అందులో 27మంది గెలిచారని ఐదుగురు లోక్సభ అభ్యర్థులకు టికెట్లు ఇవ్వగా వారంతా గెలిపించారని అమర్నాథ్ తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి క్యాబెనెటోల కాపు సామాజికి వర్గానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని వివరించారు. మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సుకు పారిశ్రామికవేత్త ఎవరు రారని పెట్టుబడులు రావని హేళన చేసిన తెలుగుదేశపార్టీ నాయకులకు జగన్మోహన్‌రెడ్డి దిమ్మ తిరిగేలా చేశారని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి పై ఉన్న నమ్మకంతో భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చాయని ఆయన అన్నారు. ఇందులో మంత్రి అమర్నాథ్ కృషి కూడా ప్రశంసనీయమని ఆయన అన్నారు. ఇందులో మంత్రి అమర్నాథ్ కృషి కూడా ప్రశంసనీయమని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్స్ వంటివని ఎన్నికల్లో మన పార్టీ అభ్యర్దిని గెలిపించి వచ్చే ఎన్నికల్లో కూడా వైసీపీ తిరిగి అధికారంలోకి వస్తుందన్న సాంకేతాన్ని జనాల్లోకి పంపాలని కోరారు. విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ కాపులను ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్పొరేటర్లు, మంత్రులను చేసి ఈ సామాజిక వర్గానికి జగన్మోహన్‌రెడ్డి సముచిత స్థానాన్ని కల్పించారని అన్నారు. విశాఖను పరిపాలన రాజధాని చేయాలని జగన్మోహన్‌రెడ్డి ప్రయత్నం చేస్తుంటే ప్రతిపక్షాలు దానిని అడ్డుకుంటున్నాయని అన్నారు. సీతంరాజు సుధాకర్ ను అఖండ మెజార్టీతో గెలిపించి, విశాఖకు రానున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి స్వాగతం పలకాలని కోరారు. అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మశ్రీ మాట్లాడుతూ కాపులు ఎప్పుడూ వైసీపీ వైపే ఉన్నారని అన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీతంరాజు సుధాకర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇంచార్జ్ కె కె రాజు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఒక సామజిక వర్గం కుట్రవలన, అమరావతి పై ఉన్న ప్రేమ వలన ఈ ప్రాంతాన్ని వెనక్కి నెట్టేసారని అన్నారు. ఇకనైనా ఉత్తరాంధ్ర ప్రజలు మేల్కొని పరిపాలన రాజధాని తెచ్చుకోవాలని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరుగనున్న ఎన్నికలలో బ్యాలెట్ పేపర్‌లో మూడవ సంఖ్యలో ఉన్న తనకు తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సమావేశంలో విశాఖ ఎపీ ఎంవివి సత్యనారాయణ, కార్పొరేటర్ గుడివాడ అనూష, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీను, కొండా రాజీవ్, గంట్ల శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల అభివృద్ధి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యం

వైఎస్ఆర్‌సిపి రీజినల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి

విశాఖపట్నం, మార్చి 10, ప్రభాతవార్త

ముస్లిం మైనార్టీల అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లాల వైఎస్ఆర్‌సిపి రీజినల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. ఈమేరకు శుక్రవారం సాయంత్రం అక్కయ్యపాలెం పోర్ట్ స్టేడియం సమీప మైదానంలో వైసీపీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఐహెచ్. ఫరూఖీ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చే సిన వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌ను ముస్లిం మైనార్టీలందరూ అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల ఐటీ పెట్టుబడులు శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, వైఎస్ఆర్‌సిపి విశాఖ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు, మేయర్ హరివెంకట కుమారి, మాజీ శాసనసభ్యులు ఎస్‌ఎ రెహమాన్, కార్పొరేటర్లు బర్కత్ అలీ, షాదిక్, ఇమ్రాన్, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ సబ్నం ఆఫ్రోజ్, విశాఖ జిల్లా వైఎస్ఆర్‌సిపి మైనార్టీ అధ్యక్షుడు కెవి బాబా, దేవర కొండ మార్కండేయులు (ఇబ్రహీం), ముస్తఫా తదితరులు పాల్గొన్నారు







# జాతీయ విపత్తుల నివారణ సదస్సుకు హాజరైన నగర మేయర్ గొలగాని

విశాఖపట్నం, మార్చి 10, ప్రభాతవార్త

జాతీయ విపత్తుల నివారణ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ యు ఎల్ బి ల తరపున న్యూఢిల్లీలో ని విజ్ఞన భవనంలో జరిగే సదస్సుకు శుక్రవారం విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి హాజరయ్యారు. ఎన్‌పిడిఆర్‌ఆర్ సదస్సుకు ముఖ్యఅతిధిగా భారతప్రధాని నరేంద్రమోడీపాల్గొని సదస్సును ప్రారంభించారు. ఎన్‌పిడి ఆర్ ఆర్ కు సభ్యురాలిగా విశాఖపట్నం మేయర గా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. విశాఖపట్నం సముద్ర తీరాన ఉండడం అనేక రకాల పరిశ్రమలు ఇక్కడ స్థాపించబడి ఉన్నాయని ప్రకృతి వైపరీత్యాలు విపత్తులు ఎన్నో మనం ఎదుర్కొన్నామని విపత్తుల సంభవించినప్పుడు వాటిని ముందుగా ఎదుర్కొవడం ఎలా, అలాగే నివారణ చర్యలు రిస్కు తగ్గించడం ప్రాణ నష్టం ఆస్తి నష్టం తగ్గించడం వంటివి ఇక్కడ చర్చించేందుకు అవకాశం ఉందన్నారు. విశాఖ నగరం విపత్తులను తట్టుకుంటూ వాతావరణ మార్పులకు అనుగుణంగా చర్యలు తీసుకుంటూ సుస్థిర అభివృద్ధి వైపుకు ముందుకు నడిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ ప్రయత్నంలో ప్రభుత్వ అధికారులు, ఎన్జీవోస్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ మీడియా ప్రతినిధులు, నగర ప్రజలు అందరూ సమిష్టిగా సహకారం అవసరమన్నారు. ఈ సదస్సుకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ,యూనియన్ హోం సెక్రటరీ అజయ్‌కుమార్ బల్ల , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హోం శాఖ మంత్రులు తానేటి వనిత , విపత్తుల నిర్వహణ శాఖ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజుకు మద్దతుగా ప్రచారంచేసిన కె కె రాజు

విశాఖపట్నం, మార్చి 10, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సీతమ్మధార 14వ వార్డు ప్రెసిడెన్సియల్ స్కూల్లో 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు ప్రచారం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని స్కూల్ ప్రిన్సిపల్ ధరేమ్మందర్‌సింగ్ ఆనంద్ ని స్కూల్ సిబ్బందిని కలిసి మార్చి 13న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీతంరాజు సుధాకర్ కి మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కిరణ్‌రాజు, అంబటి శైలేష్, యం సునీల్, కె చిన్నా తదితరులు పాల్గొన్నారు.





# టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవికి మద్దతుగా ప్రచారం చేసిన గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, మార్చి 10, ప్రభాతవార్త

మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు శుక్రవారం విశాఖపట్నంలో సీతమ్మధార ల్యాండ్‌సమ్ ఆక్సిజన్ టవర్స్ లో ఉత్తరాంధ్ర పట్టభద్రుల విద్యావంతుడైన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు కి మొదటి ప్రాధాన్యత ఇచ్చి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ చిరంజీవి రావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘువర్మ , ఎమ్మెల్సీ రామారావు ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి విజయ్‌బాబు ,ల్యాండ్ సమ్ కమిటీ సభ్యులు , ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి విజయ్‌బాబు, ల్యాండ్ సమ్ కమిటీ సభ్యులు ఉత్తర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ముత్తంశెట్టి



విశాఖపట్నం, మార్చి 10, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు జీవీఎంసీ 98వ వార్డ సింహాచలంలో ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ అభివృద్ధికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని దానికి ఉదాహరణ ఈ మధ్య పెట్టుబడిదారులు సదస్సు నిదర్శనం అని తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ని గెలిపించడం వలన మన విశాఖని మరింత అభివృద్ధి చెందేందుకు తన వంతు కృషి చేస్తాడని తప్పని సరిగా అందరూ మొదటి ప్రాధాన్యత ఓటును సుధాకర్ కి వేసి గెలిపించాలని కోరారు. ఈకార యృక్రమంలో సింహాచలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ పోర్టు ఆధారిటీ ఆధ్వర్యంలో డిఐఎస్ఎఫ్ రైజింగ్ డే ఉత్సవాలు



విశాఖపట్నం, మార్చి 10, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్టు ఆధారిటీ ఆధ్వర్యంలో 54వ సిఐఎస్ఎఫ్ రైజింగ్ డే ఉత్సవాలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈఉత్సవాలను కైలాసపురంలోని సిఐఎస్ఎఫ్ న్యూ కాంప్లెక్స్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించారు. సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ విజయ్‌కుమార్ రైజింగ్ డే ఏర్పాట్లును పర్యవేక్షించారు. రైజింగ్ డే కు పోర్టు చైర్మన్ కె రామమోహనరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సిఐఎస్ఎఫ్ పోర్టు యూనిట్ చైర్మన్‌కు గౌరవ వందనం సమర్పించింది. పరేడ్ గ్రౌండ్‌లో నూతనంగా నిర్మించిన క్వార్టర్ గార్డ్ రూంను చైర్మన్ రామ్మమోహన్ ప్రసంగించారు. ఆయన చేతుల మీదుగా పరేడ్ గ్రౌండ్ లో మొక్కలను నాటారు. అనంతరం సిఐఎస్ఎఫ్ సిబ్బందిని ఉద్దేశించి చైర్మన్ ప్రసంగించారు పరిశ్రమల రక్షణ కోసం సీఐఎస్ఎఫ్ జవాన్లు నిరంతరం పహారా కాస్తూ అద్భుతమైన సేవలను అందిస్తున్నారని ప్రశంసించారు. తమ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జవాన్లకు ఈ సందర్భంగా చైర్మన్ చేతుల మీదుగా ప్రశంసా ప త్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్‌కుమార్ దూబె, పోర్టు చీఫ్ విజిలెన్స్ అధికారి పిఎస్ఎల్ స్వామి, పోర్టు యూనిట్ సీనియర్ కమాండెంట్ విజయకుమార్, సిఐఎస్ఎఫ్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దళిత యువకుడి హత్యకేసులో అగ్రవర్ణాల నిందితుల్ని పోలీసులు వదిలేశారు

### సత్యశోధక పరీక్షలు నిర్వహించి దోషులను శిక్షించాలి : సుప్రీంకోర్టు న్యాయవాది పద్మమూరి కృష్ణప్రసాద్



పాయకరావుపేట, మార్చి 10 ప్రభాతవార్త

పదాలవానిలక్ష్మీపురం దళిత యువకుడు నాగేంద్ర హత్యకేసులో ఇంకా అసలైన అగ్రవర్ణాల నిందితులను ఇప్పటికీ వారిని పోలీసులు ఈ హత్యకేసు నుండి తప్పించారని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది పద్మమూరి కృష్ణప్రసాద్ పోలీసుల తీరుపై తీవ్రఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం పాయకరావుపేటలో నాగేంద్ర హత్యకేసులో మిగిలిన అగ్రవర్ణాల నిందుతుల్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ దళిత బహుజన పార్టీ అధ్వర్యంలో భారీర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ దళితయువకుడు హత్యకేసులో దళితులైన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత వారి కుటుంబానికి అండగా నిలబడకుండా కనీసం హత్య జరిగిన విధానాన్ని ఖండించకుండా మౌనంగా ఉండటంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. హత్యకేసులో కేవలం ముగ్గురు వ్యక్తులను తూతూ మంత్రంగా అరెస్టుచేసి మరికొంతమంది అగ్రవర్ణాల వ్యక్తులను వారిని ఓవర్గం ప్రలోభ పోలీసులు అరెస్టుచేయకుండా కేసునుండి తప్పించారని అన్నారు. ఈ కేసులో లక్షలాది రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. నాగేంద్ర కుటుంబం కేసుపెట్టిన మేడిశెట్టి సూర్యనారాయణ అలియాస్ దివాణం వారి కుటుంబసభ్యులు మరికొంతమందిపై కేసు నమోదు చేయకుండా వారిని ఈ హత్యకేసునుండి తప్పించారని ఆరోపించారు. అదేవిధంగా ప్రస్తుత సర్పంచ్ హస్తంకూడా ఈ హత్యకేసులో ఉందని ఆరోపిస్తూ తక్షణమే వీరందరికీ సత్యశోధకపరీక్షలు నిర్వహించి బాధిత కుటుంబం అనుమానాలపై నిజానిగ్గుతేల్చాలని కృష్ణప్రసాద్ పోలీసులను కోరారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్‌చేశారు. దళితయువకుడు పొరపాటున తప్పుచేస్తే అతనిని మందలించాల్సిందిపోయి అగ్రకులాలవారంతా ఏకమై దళితయువకుడు నాగేంద్రను హత్యచేయడం అగ్రకులాలఅహంకారమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిబిపి పార్టీ జిల్లా అధ్యక్షుడు దువ్వాదవాడిలు, రాష్ట్రమహిళాఅధ్యక్షురాలు దాసరిఅన్నపూర్ణ, పేట పట్టణ అధ్యక్ష కార్యదర్శి జెక్కులసూరిబాబు, విరుకురి అర్జునరావు, తాటిపర్తిఅప్పారావుయాదవ్, అధ్యక్షులు జలపునాగబాబు, రెల్లికార్పొరేషన్‌డైరెక్టర్ మూర్తిసత్యనారాయణ, కార్యదర్శి గండేటిబైబిల్‌బాబు, మాల మహానాడు అసెంబ్లీ ఇంచార్జ్ గారా జయబాబు, స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లాకన్వీనర్ పెదపాటి సూరిబాబు, సైనిక్‌దళ్ జిల్లాకెప్టెన్ బోడపాటి సురేష్, టౌన్‌మహిళా అధ్యక్షురాలు బోడపాటి లక్ష్మి, ఆలపు ఆకుంట్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రెండు వర్గాలు తమపై దాడి జరిగాయంటూ పోలీసులకు ఫిర్యాదు

పాయకరావుపేట, మార్చి 10 ప్రభాతవార్త



మండలంలోని వెంకటనగరం గ్రామానికి చెందిన అన్నదమ్ముల కుటుంబాల మధ్య జరిగిన భూవివాదంలో ఘర్షణజరిగి తదనంతరం కొట్లాటలో ఇరువర్గాలకు గాయాలు తగిలినట్లు రెండు వర్గాలకు చెందిన వ్యక్తులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకున్నారు. ఈ వివాదానికి సంబంధించి బాధితులు హనుమంతు, వెంకటేష్, విలేకరులతో మాట్లాడుతూ తమతండ్రికి సంబంధించిన కేసరం గ్రామంలో ఉన్న ఎకరా 4 0 సెంట్లు భూమిని తాము గతకొన్ని ఏళ్ళుగా సాగుచేసుకుంటున్నామని ఈ భూమిలో కొంతభూమి అదనంగా ఉందని అబద్ధాలు చెప్పి బోడిపల్లిశీను కుటుంబసభ్యులు తమపై కర్రలు, కొబ్బరికాయలతో దాడిచేసి గాయపరిచారని బోడిపల్లి హనుమంతు, వెంకటేష్‌లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గాయపడిన హనుమంతు, వెంకటేష్‌లు తుని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అన్నదమ్ముల భూవివాదంలో 10సెంట్లు భూమి అదనంగా బంగారయ్య భూముల్లో కలిసిందని కొలతలు కొలిపించుకుని ఎవరికీ నష్టంలేకుండా చూసుకుందామని అనుకుంటున్న సమయంలో ఆకస్మాత్తుగా మాటమార్చి హనుమంతు అతని తమ్ముడు అక్కడ ఉన్న బోడిపల్లిగంగారావు, శ్రీను, లక్ష్మణరావులపై దాడిచేసారని గంగారావు కుటుంబ సభ్యులు హనుమంతు, వెంకటేష్‌లపై ఫిర్యాదుచేశారు. ఇరువర్గాల ఫిర్యాదుల మేరకు వాస్తవాలపై పోలీసులు ఎంక్వైరీ నిర్వహిస్తున్నారు.

## ఎన్టీపిసి సింహాద్రిలో ముగిసిన భద్రతా వారోత్సవాలు

పరవాడ, మార్చి 10, ప్రభాతవార్త



ప్రతిష్ఠవమైన ఆరోగ్యం మరియు భద్రత నిర్వాహణలో సింహాద్రి ఎన్టీపీసీ చేస్తున్న కృషి మిగిలిన పరిశ్రమలకు ఆదర్శంగా నిలుస్తుందని డిప్యూటీచీఫ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వి.సురేష్ అన్నారు. శుక్రవారం ఎన్టీపిసి సింహాద్రిలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న భద్రతా వారోత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి గ్రూప్ జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ సిన్హా, డిప్యూటీచీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వి.సురేష్‌లు పాల్గొని అధికారులు, ఉద్యోగులతో భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశ్రమల్లో అత్యుత్తమ భద్రతా సంస్కృతిని సాధించడానికి ఉద్యోగుల వక్రత, భాగస్వామ్య విధానం అవసరమని అన్నారు. పరిశ్రమల్లో మారుతున్న సామాజిక దృక్పథంలో, నిర్వాహణలు ప్రారంభం నుంచి భద్రత, ఆరోగ్య పర్యావరణ సమస్యలపై మరింత దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. భద్రతా వారోత్సవాలు సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ అధికారులు డిసి పాత్ర, యస్‌కె ఘూ, రూమా డిశర్మ తదితరులు పాల్గొన్నారు.

## సీతంరాజుకు మద్దతుగా వైసిపి నాయకుల ప్రచారం

పరవాడ, మార్చి 10, ప్రభాతవార్త



వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాల సమగ్ర అభివృద్ధి కోసం విశాఖను రాజధానిని చేస్తున్న వైసిపి పార్టీ కృషికి అందరు సహకరించాలని జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజు అన్నారు. శుక్రవారం ఎంఎల్‌సి అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు ఓటు వేయాలని మండలంలో పట్టభద్రుల ఓటర్లు ఇళ్లకు వెళ్లి అభ్యర్థించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ సీతంరాజు సుధాకర్ ను ఎంఎల్‌సిగా గెలిపించి జగనన్నకు కానుకగా ఇవ్వడానికి వైసిపి నాయకులు అందరు సమిష్టిగా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్లివానిపాలెం సర్పంచ్ గొర్ల అమ్ములు, నాయకులు గొర్ల గోపి, అప్పారావు, మోహన్, ప్రశాంత్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విశాఖ డెయిరీ చైర్మన్ అడారి ఆనంద్‌కుమార్‌కు ముఖ్యమంత్రి ఆశీస్సులతో రాష్ట్ర ఎంఎస్ఎంఇ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించిన సందర్భంగా డెయిరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో నక్కపల్లి మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీ మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపిన దృశ్యం (నక్కపల్లి- ప్రభాతవార్త)

## మాధవ్‌కు మద్దతుగా బీజేపీ ప్రచారం

నక్కపల్లి, మార్చి 10 ప్రభాతవార్త



ఉత్తరాంధ్రా పట్టభద్రుల నియోజకవర్గం నుంచి బీజేపీ బలపర్చిన ప్రస్తుత ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ శుక్రవారం నక్కపల్లి పట్టణంలో ప్రచారం నిర్వహించారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పోలినాటి నానాజీ ఆధ్వర్యంలో మేధావులను, ఉపాధ్యాయులను, సచివాలయ సిబ్బందిని, నిరుద్యోగులను కలిసి ఓటు వేయాలని కోరారు. ఇదిలా ఉండగా జానకయ్యపేట, సిహెచ్ పురం సారిపల్లి వానిపాలెంలో బీజేపీ నాయకులు ఈగల వెంకటేశ్వరరావు, ఏడిద కృష్ణ, కొండేటి గంగాధర్, కొల్నాటి అప్పారావు, తిరుపతి రామారావు, ఈగల త్రినాథమ్మ, పతర్ల అప్పలరాజులు ఉన్నారు.

## నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహిద్దాం : ఎండిఓ దెందుకూరి


నక్కపల్లి, మార్చి 10 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 14న నిర్వహించే నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని విభాగాలకు చెందిన వారందరూ కృషి చేయాలని ఎండిఓ దెందుకూరి సీతారామరాజు పిలుపు నిచ్చారు. శుక్రవారం గొడిచెర్ల వైద్యాధికారి కిషోర్ కుమార్ అధ్యక్షతన ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బందితో ఈ కార్యక్రమంపై ఎండిఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రైవేట ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరిగా ఈ నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకునేటట్టు కృషి చేయాలన్నారు. జ్వరం, జలుబు, దగ్గు ఉన్న వారికి మాత్రలు వేయకుండా చూడాలని ఎండిఓ సూచించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని ఏ ఒక్కరూ నిర్లక్ష్యం ఉండకుండా బాధ్యతగా కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో ఇవో ఆర్డీ వెంకటనారాయణ ఎంఇవో వివికె ప్రసాద్, హెల్త్ సూపర్‌వైజర్లు ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్న భోజనం తరువాత 10సం.ల లోపల వారికి మాత్రమే వేయాలని తెలిపారు.

## త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి : ఎండిఓ

నక్కపల్లి, మార్చి 10 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి ప్రతీ పేదవానికి పక్కా ఇల్లు ఉండాలనే ఏకైక లక్ష్యంతో ముందడుగు వేస్తుంటే లబ్ధిదారులు వెనుకబడటం మంచిది కాదని లబ్ధిదారులు ప్రతీ ఒక్కరూ పక్కాగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలనిఎండిఓ దెందుకూరి సీతారామరాజు సూచించారు. శుక్రవారం మండలంలోని గొడిచెర్ల జగనన్న లే అవుట్లను పరిశీలించారు. ముందుగా సర్పంచ్ అల్లు పార్వతి, రమణలతో గృహ నిర్మాణ లబ్ధిదారుల విషయమై చర్చించారు. సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయనతో పాటు పంచాయితీ కార్యదర్శి సాయిలక్ష్మి, హౌసింగ్ ఎఇ రాజు, ఇంజినీరింగ్ సిబ్బంది ఉన్నారు.

## స్టీల్‌ప్లాంట్‌లో ఘనంగా సీఐఎస్ఎఫ్ రైజింగ్ డే

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉక్కు సీఎండీ అతుల్‌భట్

గాజువాక, మార్చి 10, ప్రభాతవార్త



సీఐఎస్ఎఫ్ 54వ రైజింగ్ డే ఉక్కు సీఐఎస్ఎఫ్ పేరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉక్కు సీఎండీ అతుల్‌భట్ పాల్గొన్నారు. సీఐఎస్ఎఫ్ సిబ్బంది వేసి విన్యాసాలు, పేరేడ్ అందరినీ ఆకట్టుకున్నాయి, బెస్ట్ మార్చింగ్ చేసిన వారికి సీఎండీ చేతుల మీదుగా మెమెంటోలు అందజేశారు. దేశ వ్యాప్తంగా సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం మార్చి 10న జరిగే రైజింగ్ డే వేడుకలు ఉక్కునగరంలో కూడా ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఉక్కునగరం సీఐఎస్ఎఫ్ యూనిట్ కమాండెంట్ అత్తర్ మొహ్మద్ హనీఫ్ మాట్లాడుతూ క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్న సీఐఎస్ఎఫ్‌కి అభినందనలు అని దేశంలోనే సీఐఎస్ఎఫ్ మంచి గుర్తింపు ఉందన్నారు. 1969మార్చి 10వ తేదీన పార్లమెంట్‌లో చట్టం ద్వారా ఏర్పడిన సీఐఎస్ఎఫ్ నాటి నుండి నేటి వరకు మార్చి 10న రైజింగ్ డే నిర్వహించడం జరుగుతందన్నారు. కార్యక్రమంలో ఉక్కు డైరెక్టర్లు, సీజీఎంలు, యూనియన్ నాయకులు, సీఐఎస్ఎఫ్ అధికారులు, పోలీస్ అధికారులు, స్దానికులు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో పండుటాకులు సందడి

### ఒక్కచోట కలిసిన పూర్వ విద్యార్థులు- గోల్డెన్ జూబ్లీ జరుపుకున్న అపూర్వ విద్యార్థులు





నక్కపల్లి, మార్చి 10 ప్రభాతవార్త

పుట్టిన ఊరును చదువుకున్న పాఠశాలను ఎన్నటికీ మరచిపోకూడదనే ఏకైక ఆశయంతో ఆ పాఠశాలలో చదువుకున్న పండుటాకులు 50 సం.లు గోల్డెన్ జూబ్లీ జరుపుకుని నక్కపల్లిలో శుక్రవారం సందడి చేశారు. అరే అన్న ఎంతమంది మనవులు... ఏమి చేస్తున్నారు. ఎలా ఉంది ఆరోగ్యం... ఇలా వాళ్ల పలకరింపులకు హద్దు అవధులు లేకుండా పోయాయి. ఒకరికి ఒకరు ఆత్మీయ పలకరింపు వారిలో ఎంతో ఆనందాన్ని నింపింది. అరే జెవి ప్రభాకర్ నీవు ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కలిగేటట్టు చేయడంతో పాటు మనందరికి ఆరధ్య ప్రాయుడవైయ్యావని పట్టణానికి చెందిన కొత్త తాతాజీ అంటే ఆనాటి స్నేహం, చదువు మనందరిని ఒక స్థాయిలో ఉంచగలిగిందని, మన పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వగలిగామంటూ ఒకరికి ఒకరు కుటుంబ జీవితాలు చరి ్ంచుకుంటూ సరదాగా గడిపారు. వాళ్లు ఎవ్వరూ కాదు నక్కపల్లి ఉన్నత పాఠశాలల్లో 1972-73 సం.లో 10వ తరగతి పూర్తి చేసిన ఆ పండుటాకుల పూర్వ విద్యార్థులు వాళ్ల శుక్రవారం నక్కపల్లి ఉన్నత పాఠశాలల్లో ఒక్కచోట కలిశారు. ఈ సందర్భంగా అనారోగ్యాల రీత్యా మృతి చెందిన అప్పటి మిత్రులకు నివాళ్లు అర్పించిన అనంతరం ఆనాటి జ్ఞాపకాలను విశ్రాంతి జిల్లా ఐటిఐ ఆర్‌జెడి జెవి ప్రభాకర్ మాట్లాడుతూ ఇది మరచిపోని సన్నివేశమని ఈ విధమైన కలయిక ఉండడం ఇలా కలుసుకోవడం వల్ల మానసికమైన ఒత్తిడులకు దూరమవుతామన్నారు. ఈ గోల్డెన్ జూబ్లీ కార్యక్రమంలో భాగస్వామ్యులయ్యేందుకు నా మిత్రులతో సరదాగా గడపాలని అమెరికా నుంచి వచ్చిన మిత్రుడు తాతా నాగేశ్వరరావు కొత్త తాతాజీ, ఆర్ నాగేశ్వరరావు, దయాకర్, ఎం.నాగేశ్వరరావు, జెవి ప్రభాకర్‌లు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ పండు టాకులకు పాఠాలు బోధించిన ఆనాటి గురువులు, ప్రస్తుత విశ్రాంతి ఉపాధ్యాయులు రంగసాయి మాస్టార్‌ను ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా రంగసాయి మాస్టార్ మాట్లాడుతూ నక్కపల్లి హైస్కూల్‌కి జిల్లాలో మంచి పేరు ఉండేదని, ఆ పేరు బ్యాచ్‌ల వారీగా కలుస్తుంటే అర్థమవుతుందని, అందరూ ఒకరికి ఒకరు సహాయం అందించుకుంటూ ఆనందంగా గడపాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తళ్లా అప్పలస్వామి, సింగంశెట్టి నానాజీలతో పాటుగా పూర్వ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## పూర్వ పాఠశాలకు సౌండ్ సిస్టమ్స్ వితరణ

నక్కపల్లి, మార్చి 10 ప్రభాతవార్త



నక్కపల్లి ఉన్నత పాఠశాలల్లో 1972-73లో పదవ తరగతి పూర్తి చేసుకున్న అప్పటి పూర్వ విద్యార్థులు 50 సం.లు గోల్డెన్ జూబ్లీ సందర్భంగా చదువుకున్న పాఠశాలకు 40 వేలు విలువ చేసిన మైక్‌సెట్‌ను శుక్రవారం ప్రధానో పాధ్యాయులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు, విశ్రాంతి ఆర్‌జెడి ప్రభాకర్ జెవి తాతాజీ కొత్తాలతో పాటు అందరూ కలసి అందజేశారు. ఈ పాఠశాలలో చదువుకోవడం ఒక అదృష్టమని, అప్పటిలో చదువుకొనబట్టే ఈనాడు ముందుకు రాగలిగామని, ఎం.నాగేశ్వరరావు, ఆర్.నాగేశ్వరరావు, దయాకర్, కొత్తా తాతాజీలు అన్నారు. పాఠశాలల్లో పూర్వ విద్యార్థులు ముందుకు రావడం సంతోషంగా ఉందని అప్పారావు, సత్యవతి, పిడి కుందూరు రాజు, సుందరరావు, సత్తిబాబు, అరుణ, రమణ, భవాని, సుమ బిందు, పద్మావతిలు ఉన్నారు.

## సీతంరాజు గెలుపునకు సహకరించండి

### మత్స్యకార గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన -వైద్యులకు వినతి




నక్కపల్లి, మార్చి 10 ప్రభాతవార్త

ఉత్తరాంధ్రా పట్టభద్రుల నియోజకవర్గాల నుంచి వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో పోటీ చేస్తున్న విద్యావంతులు సీతంరాజు సుధాకర్ గెలుపుకు సహకరించాలని కోరుతూ శుక్రవారం పాయకరావుపేట శాసనసభ్యులు ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావు మండలంలో మత్స్యకార గ్రామాల్లోని నక్కపల్లి పట్టణంలోని ఉపాధ్యాయులు, వైద్యులను కలసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి విషయంలో చేపట్టిన అనేకమైన సంక్షేమ కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించారు. ఈ రాష్ట్రం బాగుండాలన్నా, పేదవాడు సంతోషంగా ఉండాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు దక్కాలన్నా, ఉత్తరాంధ్రా అభివృద్ధి జరగాలన్నా జగనన్న ఉంటేనే సాధ్యమవుతుందన్నారు. శుక్రవారం రాజయ్యపేట, బుచ్చిరాజుపేట, హెటిరో నక్కపల్లి ప్రాంతాల్లో సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, లొడగల చంద్రరావు, శీరం నర్సింహమూర్తి, యలమంచిలి తాతబాబు, అల్లాడ రమణ, అమరపల్లి శ్రీహరి, ఎరిపల్లి నగేష్, నూకరాజు, మేరుగు ముసలయ్య కొర్లయ్య, తదితరులు ఉన్నారు.


## పోలీసు స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నాపత్రాలు

నక్కపల్లి, మార్చి 10 ప్రభాతవార్త



ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలను శుక్రవారం నక్కపల్లి పోలీసు స్టేషన్‌కు చేరాయి. నక్కపల్లి, ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలుగా గుర్తించడంతో అందుకు సంబంధించిన పరీక్షా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రిన్సిపాల్ కె.శైలజా ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ శారదలు ఈ ప్రశ్నాపత్రాలను ఎస్ఐ శిరీష సమక్షంలో భద్రపరిచారు.

## సీతంరాజు సుధాకర్ విజయానికి పల్లెల్లో వైకాపా నేత వీసం ప్రచారం




నక్కపల్లి, మార్చి 10 ప్రభాతవార్త

ఉత్తరాంధ్రా పట్టభద్రుల నియోజకవర్గాల నుంచి వైకాపా అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్ విజయాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ పల్లెల్లో విస్తృతంగా పర్యటించి పట్టభద్రులను కలుస్తూ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం మండలంలోని ఉపమాక, శివారు పాలెల్లో పట్టభద్రులను ఉపాధ్యాయులను విద్యావంతులను కలిసి ముఖ్యమంత్రి చేపట్టిన పలు పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట జిల్లా విద్యార్థి విభాగపు అధ్యక్షులు కొప్పిశెట్టి హరిబాబు, శివాలయం చైర్మన్ వెంకటేశ్వరరావు, వైకాపా నాయకులు సిద్ధాబత్తుల నూకతాత, మాజీ ఎంపీటీసీ మనబాల తాతారావు, ఎంపీటీసీ కొల్నాటి బుజ్జి తదితరులు ఉన్నారు.

## వర్క్ ఫ్రమ్ హోమ్‌పై సమగ్ర విశ్లేషణ

ఆరిలోవ, మార్చి 10, ప్రభాతవార్త



ఇంటి నుండి పని చేయడంపై సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ అండ్ రీసెర్చ్ వారు తయారు చేసిన సమగ్ర నివేదిక డాక్టర్ బుల్లయ్య పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సిదార్ ప్రెసిడెంట్ కె.సి. రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జి. మధుకుమార్ మాట్లాడుతూ భారతదేశంలో వ్యవసాయం మీద ఆధారపడ్డ కుటుంబాలు వారు అందరూ వ్యవసాయం చేసుకుంటూ ఇంటి పట్టునే ఉంటూ జీవనం సాగించేవారిలో ఎటువంటి మానసిక ఇబ్బందులు లేక పోవడం గమనార్హమన్నారు. కులవృత్తుల వారు వారి ఇంటి నుండి తమ పనులు చేసుకుంటు జీవనం సాగించేవారు. అలాగే నేడు వర్క్ ఫ్రమ్ హోమ్ పద్ధతి ద్వారా ఎంతో మంది ఇంటి వద్ద నసుండి విధులు నిర్వహిస్తూ కుటుంబానికి దగ్గర ఉండడంతో పాటు ఆరోగ్యం, మానసిక ఉల్లాసంతో ఉద్యోగస్తులు ఉంటు ఆనందంగా జీవిస్తున్నారని ఈ సమగ్ర విశ్లేషణలో పేర్కొన్నట్లు తెలిపారు.

## ఉక్కు ఉద్యోగులకు కరపత్రాలను పంపిణీ చేసిన మాదవ్

గాజువాక, మార్చి 10, ప్రభాతవార్త



ఉక్కునగరం క్యాండిల్ కూడలిలో బీజెపి ఎమ్మెల్సీ పీవీఎన్ మాదవ్ ఉద్యోగస్తులకు కరపత్రాలను అందజేసి మొదటి ప్రాధాన్యత ఓటు తనకి వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ఉక్కు కర్మాగారాన్ని రక్షించేది మేమే అన్న నినాదంతో వందలాది కార్యకర్తలతో కలిసి వచ్చి విస్తృత ప్రచారం చేశారు. ప్లాంటు విషయమై ఆయా శాఖల మంత్రులతో అనేక పర్యాయాలు భేటీయై పలు అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఒక వేళ సెయిల్‌లో విలీనమైతే అది కూడా తమ ఉద్యమ ఫలితమేనని చెప్పుకొనే సంఘాలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఉక్కును కాపాడటమే కాకుండా ప్లాంట్ విస్తరణ, ఉపాధి అవకాశాలు, నిర్వాశితుల సమస్యలు పరిష్కారానికి చొరవ తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు, సెయిల్ ఇండిపెండెంట్ డైరక్టర్ కాశీ విశ్వనాధరాజు, స్టేట్ మహిళ మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మల కిషోర్, ఎన్నికల ఇంచార్జి కృష్ణంరాజు, సిరసపల్లి నూకరాజు, కోడూరు లక్ష్మీనారాయణ, లాయర్ జనపరెడ్డి పృధ్వీరాజ్, లాయర్ మల్లికార్జున్‌మూర్తి, సుబ్బురామిరెడ్డి, గూటూరు శంకర్‌రావు, బొండా యల్లాజీరావు, శ్రీదేవి, లక్ష్మీప్రసన్న, నాగేశ్వరరావు, పేర్ల సత్యారావు, వెంకటేశ్, తోట గంగరాజు, సత్యారావు, కదిరి భూలోక, కొమ్మినేని శ్రీనివాసరావు, నాయుడు, రాజశేఖర్, రంజిత్, రాహూల్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు కర్మాగారాన్ని రక్షించేది మేమే: పీవీఎన్ మాదవ్





గాజువాక, మార్చి 10, ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్ పై విపక్షాలు కావాలనే బీజేపీ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని ఆ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్ధి పీవీఎన్ మాదవ్ ఆరోపించారు. గాజువాక బీజెపి కన్వీనర్, ఎయిర్‌పోర్టు అథారిటీ అడ్వైజరీ కమిటీ సభ్యులు కరణంరెడ్డి నర్సింగరావు ఆధ్వర్యంలో గాజువాక బెస్ట్ వెస్ట్రన్ హోటల్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కు కర్మాగారం పై కేంద్రం చేసిన ప్రకటన అనంతరం తామంతా కేంద్ర మంత్రితో చర్చించడం జరిగిందన్నారు. సెయిల్ లేదా ఎన్ఎమ్‌డీసీలో విలీనం చేయడం ద్వారా పరిశ్రమ ప్రగతి బాటలో పయనిస్తుందని ఉక్కు కార్మికులకు అటు నిర్వాసితులకు న్యాయం జరుగుతుందన్న విషయాన్ని ప్రస్తావించినట్లు గుర్తు చేశారు. ఉద్యమం పేరుతో కేంద్ర ప్రభుత్వం పై విమర్శలు చేయడమే పనిగా కొన్ని కార్మిక సంఘాలు పనిచేస్తున్నాయని మండిపడ్డారు. ఏది ఏమైనా ఉక్కును కాపాడే శక్తి సామర్థ్యం బీజేపికి మాత్రమే ఉందని చెప్పారు. ప్లాంటు విషయమై ఆయా శాఖల మంత్రులతో అనేక పర్యాయాలు భేటీయై పలు అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఒక వేళ సెయిల్‌లో విలీనమైతే అదికూడా తమ ఉద్యమ ఫలితమేనని చెప్పుకొనే సంఘాలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఉక్కును కాపాడటమే కాకుండా ప్లాంట్ విస్తరణ, ఉపాధి అవకాశాలు, నిర్వాశితుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటున్నట్లు చెప్పారు. విశాఖ రైల్వే జోన్ సమస్య సాకారమయ్యే సమయం దగ్గరలోనే ఉందని అన్నారు. తాను ఎమ్మెల్సీగా ఉన్నంత కాలం శాసన మండలిలో అనేక అంశాలపై చర్చించానని గుర్తు చేశారు. ఉత్తరాంధ్ర పై పూర్తి అవగాహన ఉన్న తనను మళ్లీ పెద్దల సభకు పంపిస్తే ఉపాధ్యాయులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సెయిల్ ఇండిపెండెంట్ డైరక్టర్ కాశీ విశ్వనాధరాజు, స్టేట్ మహిళ మోర్చా అధ్యక్షురాలు నిర్మల కిషోర్, ఎన్నికల ఇంచార్జి కృష్ణంరాజు, కోడూరు లక్ష్మీనారాయణ, ఈర్ల శ్రీరామ్మూర్తి, లాయర్ మల్లికార్జునమూర్తి, సుబ్బురామిరెడ్డి, దీనంకొండ కృష్ణంరాజు, గూటూరు శంకర్‌రావు, బొండా యల్లాజీరావు, పేర్ల సత్యారావు, కదిరి భూలోక, పేర్ల వెంకటేశ్ పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఇంటర్ కిక్ బాక్సింగ్ పోటీలకు రఫరీగా సుమన్ ఎంపిక

గాజువాక, మార్చి10, ప్రభాతవార్త



అపారమైన అనుభవం కలిగి అందరి మన్ననలు పొందుతూ తనదైన శైలిలో కిక్ బాక్సింగ్ విద్యాలో ఎన్నో రకాల మెళుకువలు నేర్చుకొని పదిమంది విద్యార్దులకు కిక్ బాక్సింగ్ విద్యలో వారికి నేర్పిస్తూ ప్రముఖ విద్యాలయాలలో కిక్ బాక్సింగ్ విద్యను నేర్పిస్తూ పలువురు విద్యార్దులను వివిధ పోటీలకు ప్రోత్సహించి అందరికీ ఆదర్శంగా నిలిచిన ప్రముఖ కోచ్ కోరాడ సుమన్‌కు ఆల్ ఇండియా ఇంటర్ కిక్ బాక్సింగ్ పోటీలకు రఫరీగా ఎంపిక చేసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ తనను రఫరీగా ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్దుల తల్లిదండ్రులు ఆయనను అభినందించారు. ఇదే క్రమంలో ఏపీ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ వారికి, వాకో ఇండియా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోటీలు ఈనెల 14 నుంచి 22వ తేదీ వరుకు ఉత్తరాప్రదేశ్ రాష్ట్రమైన జాన్పూరు జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని దేశం మొత్తం మీద 9సెలక్టు చేయగా ఆంధ్రప్రదేశ్ నుంచి విశాఖపట్నం జిల్లా నుండి తనను ఎంపిక చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అదేవిధంగా రానున్న రోజుల్లో ఇంకా ఎంతో మంది విద్యార్దులకు ఈ కిక్ బాక్సింగ్ విద్యనే నేర్పించి రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో గాజువాక నియోజకవర్గం నుండి ఇది వరుకు ఎంతో మంది విద్యార్దులను తీసుకువెళ్లి వివిధ స్థాయిల్లో ఎన్నో పథకాలు సాధించారని వివరించారు.

## సావిత్రిభాయి ఫూలేకి ఘననివాళులు



గాజువాక, మార్చి10, ప్రభాతవార్త

ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వద్ద డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో సావిత్రిభాయి ఫూలే వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సావిత్రిభాయిఫూలే మహిళలకు గౌరవం తెచ్చే విధంగా తన భర్త జ్యోతిరావు ఫూలే చదువు నేర్పి ఒక టీచర్‌గా తయారుచేసి ఈ భారతదేశం గర్వంగా చెప్పుకునే విధంగా తయారు చేసిన వ్యక్తి జ్యోతిరావుఫూలే బీసీ సామాజిక వర్గంలో పుట్టి అట్టడుగువర్గంలో ఉన్న బీసీ సమాజవర్గంలో పైకి తీసుకొచ్చి ఓబీసీ రిజర్వేషన్ కల్పించిన ఘనత సావిత్రిభాయి ఫూలే. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సావిత్రిభాయి ఫూలే ఆశయాలని తీసుకొని మంత్రి పదవిలో గాని, ఎమ్మెల్యే పదవిలోగాని, మేయర్ పదవిలో గాని, బీసీ మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ బీసీ చైర్మన్లు, బీసీ డైరక్టర్లు గాని అలాగే సావిత్రిభాయి ఫూలే చేసిన సేవలను మన ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వాళ్ళ ఆశయాలు నెరవేర్చాలని ఎమ్మెల్యే నాగిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, మంత్రి రాజశేఖర్, మార్టుపూడి పరదేశి, రాజన్ వెంకటరావు, గంట్యాడ గురుమూర్తి, ఎన్నెటి రమణ, సంపంగి ఈశ్వరరావు, ధర్మాల శ్రీనివాసరెడ్డి, మద్దాల అప్పారావు, ఇందుకూరి లావణ్య, ములకలపల్లి వెంకటేష్, పిట్టారెడ్డి, లోకనాధం, ఇరోతి గణేష్, నగిశెట్టి శ్రీను, ప్రమీల, స్వాతి, ధనాల ఉమా, రామలక్ష్మీ, తాడి వరలక్ష్మీ, ఎం.లక్ష్మీ, అన్నపూర్ణ, రామలక్ష్మీ, కర్ణం లక్ష్మీ, కాంట్రేకుల లక్ష్మీ, విమలథామస్, ఆశ, పుష్ప, సీహెచ్ లక్ష్మీ, అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

## 87వ వార్డులో వైసీపీ విస్తృత ప్రచారం

గాజువాక, మార్చి 10, ప్రభాతవార్త



ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి మొదటి ఓటు ప్రాధాన్యత కల్పించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 87వ వార్డు వైసీపీ అధ్యక్షుడు బొడ్డ గోవింద్ కోరారు. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆదేశాల మేరకు వార్డులో ప్రతీ ఇంటికి వెళ్లి గురువారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎన్నెటి రమణ, చిత్రాడ వెంకటరమణ, పిన్నింటి సంతోష్, చిత్రాడ రాజు, ఆడారి శ్రీను, డి.రామిరెడ్డి, ఎల్ఐసీ నాయుడు, గెద్దాడ నాగరాజు, బి.ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌టీయూసీ ఆధ్వర్యంలో వైసీపీ ప్రచారం



గాజువాక, మార్చి 10, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికలు సందర్బంగా స్టీల్ వైఎస్ఆర్‌టీయూసీ వై.మస్లానప్ప, ఐఎన్‌టీయూసీ మంత్రి రాజశేఖర్ ఆధ్వర్యంలో గాజువాక వైసీపీ ముఖ్య నాయకులు, యూనియన్ సభ్యులతో వైసీపీ అభ్యర్ధి సీతంరాజు సుధాకర్ తరుపున స్టీల్‌ప్లాంట్ కార్మికుల పట్టభద్రుల ఓటర్లును అభ్యర్దించడం జరిగింది. అనంతరం గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరుగు ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌కు మొదటి ఓటు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో గొందేశి మహేశ్వరరెడ్డి, మార్టుపూడి పరదేశి, పిట్టారెడ్డి, వెంపాడ అప్పారావు, గొందేశి వెంకటరమణారెడ్డి, సాపే బ్రహ్మయ్య, వాసా అప్పలరెడ్డి, గొందేశి ప్రభాకర్‌రెడ్డి, గేదెల మధుసూదన్‌రెడ్డి, రమణమూర్తి, పూతి పోతయ్యరెడ్డి, తోకాడ అప్పారావు, బొడ్డ గోవింద్, పెన్నపు వెంకటరెడ్డి, జాగరపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులారా ఆలోచించి ఓటు వెయ్యండి : తోటరత్నం

గాజువాక, మార్చి 10, ప్రభాతవార్త



పట్టభద్రులారా ఆలోచించి ఓటు వెయ్యండంటూ 63వ వార్డులో శుక్రవారం విశాఖ పార్లమెంటరీ టీడీపీ ఉపాధ్యక్షురాలు తోట రత్నం వినూతన్నంగా ప్రచారం చేశారు. ఈనెల 13వ తేదీ సోమవారం జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో ఆమె ఇంటింటికి వెళ్లి ఓటర్లతో నేరుగా మాట్లాడారు. వైసీపీ చేస్తున్న దుర్మార్గపు పాలనని ప్రజలు ఇప్పటికే గుర్తించారని కాబట్టి టీడీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు మొదటి ఓటు ప్రాధాన్యత కల్పించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ రాజ్య సారధి సీఎం జగన్మోహన్‌రెడ్డి

5వ పేజీ తరువాయి

విద్యార్థికి డిజిటల్ క్లాస్ రూమ్ అందుబాటులోకి తేవడంతో పాటు ప్రభుత్వ వ్యవహారాలన్నీ డిజిటల్ విధానం లో జరిగేలా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో డిజిటల్ విప్లవం ఊపందుకుందని అన్నారు. విద్యా రంగంలో సమూల మార్పులు రానున్నాయని స్మార్ట్ క్లాస్ తో పాటు విద్యార్థులకు ట్యాబ్‌లు అందించినట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో ప్రభుత్వం సేవలందించే వారికి స్మార్ట్ ఫోన్స్ అందజేయడం జరిగిందని అన్నారు. డిజిటలైజేషన్ తో అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకంగా ప్రజలకు లబ్ధి చేకూరుతోందని అన్నారు. ప్రభుత్వం ప్రతి రంగానికి టెక్నాలజీని జోడిస్తూ పూర్తి స్థాయిలో డిజిటలైజేషన్‌కు కృషి చేస్తోందని ఆయన అన్నారు.

## కొమ్మిక ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మృతి

### కన్నీరు మున్నీరవుతున్న విద్యార్థిని తల్లిదండ్రులు



కొయ్యూరు, మార్చి 10, ప్రభాతవార్త

మండలంలోని కొమ్మిక గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాల ఆరోతరగతి విద్యార్థిని మాతె సుపర్ణ(11) శుక్రవారం ఉదయం ఆకస్మికంగా మృతిచెందింది. అంతవరకు సహచర విద్యార్థినులతో చక్కగానే గడిపిన విద్యార్థిని మాతె సుపర్ణ ఉదయం సుమారు ఎనిమిదిగంటల సమయంలో ఉన్నట్టుండి ఫిట్స్‌వచ్చి కిందపడిపోయి నురగలు కక్కడంతో ఇదిగమనించి విద్యార్థినులు పాఠశాల యాజమాన్యానికి తెలియజేయడంతో ఉపాధ్యాయులు వెంటనే స్పందించి దగ్గరలోని కంఠారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. పరీక్షలు నిర్వహించిన పిహెచ్‌సిసిబ్బంది విద్యార్థిని సుపర్ణ అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించినట్టు తెలిసింది. అటుపై మృతదేహాన్ని కంఠారం పిహెచ్‌సిలోనే ఉంచి, విద్యార్థిని తల్లిదండ్రులు మాతె లక్ష్మయ్య, నాగమ్మలకు సమాచారాన్ని చేరవేశారు. సాయంత్రం సమయానికి కంఠారం చేరుకున్న తల్లిదండ్రులకు విద్యార్థిని మృతదేహాన్ని అప్పగించారు. ఈ దంపతులకు చెందిన కుమారుడు ఆరునెలల క్రితమే అనారోగ్యంతో మృతి చెందినట్టు తెలియవస్తుంది. ఇప్పుడు ఉన్న కుమార్తె కూడా ఇలా అర్ధాంతరంగా మృతిచెవడంపై ఆ తల్లిదండ్రులు కన్నీరు, మున్నీరవుతున్నారు. కాగా ఈ మృతురాలు విద్యార్థిని స్వగ్రామం నాతవరం మండలం సుందరకోట పంచాయితీ, తొరబ గ్రామం.

## కాంగ్రెస్ అభ్యర్థి కొణతాల శ్రీనివాస్‌కు అంతర్జాతీయ గౌరీ ఐక్య సేన సమైఖ్య మద్దతు

జగదాంబ, మార్చి 10, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బరిలోఉన్న కొణతాలశ్రీనివాస్‌కు అంతర్జాతీయ గౌరీ సేన ఐక్య సమాఖ్య వ్యవస్థాపక చైర్మన్ ఆడారి ఉమా శంకర్ , సంఘం సభ్యులుకలిసి తమ సంఘంతరుపున కొణతాల శ్రీనివాస్‌కు మద్దతు తెలుపుతూ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సంఘం చైర్మన్ ఆడారి ఉమాశంకర్ మాట్లాడుతూ మా అంతర్జాతీయ గౌరీ సేన తరుపునకొణతాలశ్రీనివాస్‌కు మేం పూర్తి మద్దతు తెలుపుతున్నామని ప్రకటించారు.కొన్ని సంవత్సరాల నుంచిమేము ఆయనతో కలిసిఎన్నోసేవాకార్యక్రమాలుచేసామని విద్యవంతుడు,యువకుడు అనుభవజ్ఞుడైన కొణతాల శ్రీనివాస్‌ను విద్యావంతులను ఓటర్లంతా మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే శ్రీనివాస్ ఉత్తరాంధ్ర అభివృద్ధికిచిత్తశుదిదతో పనిచేస్తారన్న విశ్వాసం మాకు ఉందన్నారు.మీ ప్రాధాన్యత ఓటును 6వ నెంబర్ ఎదురుగా ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఆడారి ఉమాశంకర్ , కొణతాల రాధా, మల్లపైడిరాజు,కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా పోలీస్ విభాగానికి చెందిన 89 కాలం చెల్లిన వాహనాలు ఆన్‌లైన్‌లో వేలం

### జిల్లా ఎస్పీ గౌతమీశాలి

అనకాపల్లి, మార్చి 10, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పోలీస్ విభాగానికి చెందిన 89 కాలంచెల్లిన వాహనాలను ఆన్‌లైన్ ద్వారా వేలం వేయనున్నట్టు అనకాపల్లి జిల్లాఎస్పీ గౌతమిశాలి తెలిపారు. దీనిలో భాగంగా పోలీస్ విభాగానికి చెందిన (హెచ్‌ఎంబి/ ఎంఎంవి-8, ఎల్ఎంవి-53,ఎంసి'ఎస్-28 మొత్తం 89 కాలం చెల్లిన పోలీసు వాహనాలను 15లాట్లుగా విభజించి, ఈనెల 13వ తేదీన ఆన్‌లైన్ ద్వారా వేలం నిర్వహించనున్నట్టు జిల్లా ఎస్పీ గౌతమి శాలి తెలిపారు. ఆన్‌లైన్ పద్ధతి ద్వారా వేలం జరుగుతుందని, ఈ విషయమై మధ్యవర్తులు ఎవర్ని సంప్రదించవద్దని తెలిపారు. ఆసక్తి గలవారు హెచ్‌టిటిపిఎస్:// డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. కెఒఎన్‌యు జిఒఎల్‌యు. ఎపి.జిఒవి.ఇన్ అనే వెబ్‌సైట్‌లో బిడ్డింగ్ వేయాల్సిందిగా సూచించారు. ఈ వాహనాలు విశాఖపట్నం డిఇసి, బక్కన్నపాలెంలో ఉన్నాయని,ఆసక్తిగలవారు చూసుకోవచ్చన్నారు.ఇతర వివరాలకోసం అనకాపల్లి జిల్లా పోలీస్ ఎంటిఓ ఎం.ఆదినారాయణ, నెంబర్ 94407 96073, 98852 30459లలో సంప్రదించాలని కోరారు.

## బిసిలంతా సమిష్టిగా కృషిచేసి చంద్రబాబును సిఎంగా చేయాలి

### టిడిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి బుద్ద వెంకన్న



జగదాంబ, మార్చి 10, ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ పూర్వవైభవానికి బిసిలంతా సమిష్టిగా కృషిచేసి 2024వ సంవత్సరంలో మాజీముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్రపార్టీ ప్రధానకార్యదర్శి, ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌చార్జి బుద్ద వెంకన్న పిలుపునిచ్చారు. టిడిపి విశాఖ పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు విల్లూరి డాక్టర్‌చక్రవర్తి, జీవిఎంసి 33వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి, టిడిపి రాష్ట్ర గవరసామాజిక వర్గం సాధికారిక సమితి సభ్యురాలు తిరుమలదేవి వల్లభ పెందుర్తిలోబుద్ద వెంకన్న నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి విల్లూరి చిన్నతరహపారిశ్రామికులుట్రస్టు మెమొంటోను బహుకరించారు. ఈ సందర్భంగా పార్టీ పటిష్టతకుచేపట్టిన్న కార్యక్రమాలను విల్లూరి ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా బుద్ద వెంకన్న మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేస్తున్న ఆగడాలను, అకృత్యాలను ప్రజల్లోకివివరించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆసంతృప్తిలో ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెప్తారన్నారు. ఎటువంటి బెదిరింపులకుభయభ్రాంతులకు లొంగకుండా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

## 12వ గంటి అభినయ్‌చే సినీ గీతాలాపన



జగదాంబ, మార్చి 10, ప్రభాతవార్త

రాగమయి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు దాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞానకేంద్రంలో గల కళావేదికపై 'చెప్పవే చిరుగాలి-చల్లగా ఎదగిల్లి' పేరిట తెలుగు చలనచిత్ర గీతాలతో సినీ సంగీత విభావరిని నిర్వహిస్తున్నట్లు రాగమయి వ్యవస్థాపకులు కందర్పరాధ తెలిపారు. నగరానికి చెందినవర్ధమాన గాయకుడు గంటి అభినయ్ మూడు గంటల నిర్విరామంగా గాయనీమణులతో ప్రేక్షకాదరణ పొందిన సినీ గీతాలను ఆలపిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమ పోస్టర్‌ను సంస్థ కార్యాలయంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రామకృష్ణ ఆవిష్కరించి కార్యక్రమం విజయవంతం కావాలనికాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెలోడి క్రియేటర్స్ అధ్యక్షుడు సిహెచ్‌విశ్వనారాయణ, వర్ధమాన యువగాయకుడు గంటిఅభినయ్ తదితరులు పాల్గొన్నారు.సంగీతాభిమానులంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

## టెన్త్,ఇంటర్ పరీక్షల విద్యార్థులకు ఆర్టీసీ బస్సు ఏర్పాట్లు చేయాలి

### ఎస్‌సిపిసిఆర్ సభ్యులు డా.సీతారాం ఆదేశాలు



జగదాంబ, మార్చి 10, ప్రభాతవార్త

టెన్త్, ఇంటర్మీడియేట్ పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసి బస్సు సౌకర్యవంతమైన బస్సు ఏర్పాటు చేయాలని ఎస్‌సిపిసిఆర్ సభ్యులు డా.గొందుసీతారాం ఆదేశించారు. ఈనెల 15 నుండిరాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 15 నుండి జరుగనున్న ఇంటర్మీడియేట్ రెండో సంవత్సర పరీక్షలు, వచ్చేనెల 3వ తేదీ నుండి నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులు ఇంటి నుండి పరీక్ష కేంద్రాల వరకు రోడ్డురవాణాసంస్థసౌకర్యవంతమైన రవాణా సదుపాయాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌సభ్యులు డా.గొందుసీతారాం ఆదేశాలజారీ చేసారు.నగరంలోని ఆర్టీసికాంప్లెక్స్‌లోగల రీజనల్ మేనేజర్ కార్యాలయంలో పరీక్షల ఏర్పాట్లపై డీఈఓ, ఆర్‌ఐఓ, ఇంటర్మీడియేట్, విద్యాశాఖ,ట్రాన్స్‌కో, శిశు సంక్షేమ శాఖ, ఆర్టీసి చైల్డ్‌లైన్, నోడల్ చైల్డ్‌లైన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆర్టీసి అధికారులను సంబంధిత సమాచారాన్ని సేకరించారు.ఇంటర్,పదో తరగతి విద్యార్థుల పరీక్ష కేంద్రాలకు చేరవేసేందుకు ఎన్ని ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. ఇతర ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.దీంతోపాటు రూరల్ సంఖ్యపైనా ఆరాతీశారు. విద్యాశాఖ, ఇంటర్మీడియేట్ ఆఫీసుల నుండి , ప్రైవేటు విద్యాసంస్థల నుండికూడ సమాచారాన్ని తెప్పించుకుని ఆ మేరకు బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు ఉన్న ప్రాంతాలను గుర్తించి పరీక్ష కేంద్రాలకు ప్రత్యేక బస్సులు నడపాలన్నారు. ఈ సమావేశంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్యసేవలు పొందుతూ ఉపాధ్యాయుడు మృతి



రాజవొమ్మంగి, మార్చి 10, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి గ్రామంలో అంబేద్కర్ నగర్ జీపియస్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు వజ్రపు చిన్నబ్బాయి అనారోగ్యంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ 9తేదీ రాత్రి చనిపోయారు. అంత్యక్రియలు రాజవొమ్మంగిలో జరిగాయి. భార్య, ఇద్దరు పిల్లలు సంతానం ఉన్నారు. ఉపాధ్యాయుని కుటుంబాన్ని యుటిఎఫ్ నేతలు పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి పైడిమల్లు, పొట్టబోయిన రమణ, మిరియాల రమేష్‌బాబు, ఉదయ్, సొర్లం రాజబాబు, మఠం శేఖర్ సంతాపం తెలిపారు. ఎస్‌టియు నేత బొడారపు కృష్ణ ఉపాధ్యాయుని కుటుంబాన్ని పరామర్శించారు.

## మరుగుదొడ్డి శ్లాబ్ అంచుపడి గిరిజనుడుకి తీవ్రగాయాలు



రాజవొమ్మంగి, మార్చి 10, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి పంచాయతీ కిమ్మలగడ్డ గ్రామానికి చెందిన కంకిపాటి చిన్నబ్బాయి ఇంటి వద్ద మరుగుదొడ్డి స్లాబ్ అంచుకొట్టే ప్రయత్నంలో అంచుపడి తీవ్రగాయాలు అయ్యాయి. 108 వాహనంలో రాజవొమ్మంగి పిహెచ్‌సికి తరలించారు. డా.లిఖిత ప్రాధమిక చికిత్సచేసి నర్సీపట్నం హాస్పటల్‌కు రిఫర్ చేసారు. ఎక్కువగా గాయాలు కావడం, రక్తం ఎక్కువగా పోవడంతో రిఫర్ చేసామని డా.లిఖిత అన్నారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



రాజవొమ్మంగి, మార్చి 10, ప్రభాతవార్త

శుక్రవారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి గ్రామంలో గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమపాఠశాలలో మండల యుటిఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం జరిగింది. యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు యం.సత్యవతి అధ్యక్షతన మహిళా అసోసియేట్ అధ్యక్షులు తాడే లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా తొలితరం మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలను సత్యవతి, లక్ష్మీ ప్రసన్నలు వేసారు. ఈసందర్భంగా సత్యవతి మాట్లాడుతూ మహిళలకు 50 శాతం రిజర్వేషను కేటాయించాలన్నారు. లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ బాలికలు, మహిళలుపై జరుగుతున్న ఆకృత్యాలపై ప్రభుత్వం వెంటనే కఠిన శిక్షలను అమలు చేయాలన్నారు. వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఏజెన్సీలో మాతా, శిశు మరణాలను అరికట్టాలన్నారు. ఆశ్రమోన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు నాగసుశీల, ఉపాధ్యాయురాలు సుభాషిణిలను పూలమాలలను వేసి శాలువాలను కప్పి సత్కరించారు. సన్మాన గ్రహీత నాగసుశీల మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈకార్యక్రమంలో దాసరి పైడిమల్లు, పొట్టబోయిన రమణ, యం.సరస్వతి, లక్ష్మీప్రసన్న, వెంకటలక్ష్మి,. సొర్లం రాజబాబు, కోడూరు లోవరాజు, బి.శ్రీను, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మందుల పంపిణీ విజయవంతంగా చేయాలి



మాకవరపాలెం మార్చి 10 ప్రభాతవార్త

జాతీయ నులిపురుగు నివారణా దినోత్సవం సందర్భంగా మార్చి 14వ తేదీన ప్రతీ 15 సంవత్సరాలు లోపు ఉన్న ప్రతీ ఒక్కరికి మందులు అందేలా పనిచేయాలని వైద్యాధికారి శ్రీవిద్య అన్నారు. ఈమేరకు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో మండలపరిషత్ అభివృద్ధి అధికారి ఎం.అరుణశ్రీ అధ్యక్షతన మాకవరపాలెం బూరుగుపాలెం పిహెచ్‌సి పరిధిలోని ఆరోగ్య సిబ్బందితో సమావేశం జరిగింది. ప్రదానంగా విద్యార్థుల్లో ప్రతీఏటా జరిగే నులిపురుగుల నివాణ మందులు పంపిణీ విషయమై సిబ్బందికి సూచనలను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీవిద్య మాట్లాడుతూ 15 సంవత్సరాలు లోపు ఉన్న విద్యార్థులు ప్రతీ ఒక్కరూ మందులు వాడే విదంగా ఆరోగ్య సిబ్బంది చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో బూరుగుపాలెం పిహెచ్‌సి వైద్యాధికారి జిల్లాపరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## సీతంరాజు సుధాకర్‌ను గెలిపించండి



గాజువాక, మార్చి10, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్ధి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 69వ వార్డు వైసీపీ అధ్యక్షులు, ఏపీ ఔట్‌సోర్సింగ్ డైరక్టర్ బోగాది సన్యాసిరావు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వార్డు పరిధిలోని తుంగ్లాం, నాతయ్యపాలెంలో ఇంటింటికి వెళ్లి గ్రాడ్యుయేషన్ చేసిన వారిని కలిసి సుధాకర్‌కు మొదటి ఓటు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాతగాజువాక కూడలిలో ఆధునీకరణ పనులు పర్యవేక్షణ



గాజువాక, మార్చి 10, ప్రభాతవార్త

గాజువాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధి జాతీయ రహదారి నెంబర్-16, పాత గాజువాక కూడలి వద్ద ట్రాఫిక్ సమస్యలను అధిగమించుటకు గాను సదరు జంక్షన్ ఆదునీకరణ పనులు గత కొన్ని రోజులుగా మొదటు పెట్టి ఉన్నారు. దీనిలో భాగంగా శుక్రవారం జీవీఎంసీ, ఎహెచ్‌ఏఐ, ఆర్‌అండ్‌బీ, ఏపీఎస్ఆర్టీసీ, ట్రాన్స్‌పోర్టు, గీతం సివిల్ ఇంజనీరింగ్ విశాఖపట్నం ట్రాఫిక్ పోలీస్ విభాగాలకు సంభందించిన అధికారులు పాత గాజువాక జంక్షన్ వద్ద పరిశీలించి తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందని గాజువాక ట్రాఫిక్ సీఐ సత్యనారాయణరెడ్డి తెలిపారు.

## విద్యావేత్త చిరంజీవిని గెలిపించండి

### జిల్లా టీడిపి మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్ కే బాబర్



కశింకోట మార్చి 10,ప్రభాతవార్త

కశింకోట మండలం బయ్యవరం జిల్లా పరిషత్ హైస్కూల్ లో భోజన విరామ సమయంలో శాసనమండలి అభ్యర్థి చిరంజీవిరావు విజయాన్ని కాంక్షిస్తూ అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్‌కే బాబర్ మాట్లాడుతూ మనవసేవే మాధవశేవ అన్న పెద్దల సూక్తిని అనుసరించి డాక్టర్ చిరంజీవి గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు పాలుపంచుకున్నారని తెలిపారు. అర్థశాస్త్రంపై అనేక పుస్తకాలు రచించారని ఎకానమీ మెటీరియల్ను ఫ్రీ వెబ్సైట్లో ఉంచి విద్యార్థుల పక్ష పాతి అనే నిరూపించుకుంటారని అన్నారు. కొవిడ్ విపత్కర పరిస్థితుల్లో తన భార్యతో కలిసి తన స్వగ్రామమైన రావికమతం మండలం బెండపూడి గ్రామంలో 1300 కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేసిన మహా మానవతా వాది చిరంజీవి అన్నారు.జగన్ రెడ్డి పాలనలో ఈ సమాజంలో చాలా ఇబ్బందులను అన్ని వర్గాలు ఎదుర్కొటుంన్నాయని దానిక కారణం అశాంతిని రగిలించే చెడ్డ వ్యక్తులు కాదు మంచి వ్యక్తులు వ్యక్తుల మౌనం అన్న నెపోలియన్ మాటలు ఈనాటి జగన్ పాలనలో పరిస్థితులు సరిగ్గా సరిపోతున్నాయని పరిస్థితుల్లో ఈ విపత్కర పరిస్థితలను అధిగమించడం ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యమని అందుకు విధ్యానవంతుడు మేధావి సమస్యలపై అవగాహన ఉన్న జిరంజీవిరావుకు మీ మద్దతు తెలపడం ద్వార మా మొబైల్ లో ఉన్న ఓటర్ లకు మీ సహకారం ద్వార చిరంజివికి మద్దతు ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ప్రేసిడెంట్ కే.ఎస్ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## కల్వారి కృప మినిస్ట్రీస్ నూతనమందిర ప్రతిష్ట

### -ముఖ్యఅతిధిగా పాల్గొన్న జాన్‌వెస్లీ -రానున్న ఎన్నికల్లో వైసిపికి క్రైస్తవులు మద్దతు పలకాలి



జగదాంబ, మార్చి 10, ప్రభాతవార్త

పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, ఉప్పలపాడు గ్రామంలో శుక్రవారం కల్వారి కృప మినిస్ట్రీస్ నూతన మందిర ప్రతిష్ట జరిగింది. ఈ కల్వారి కృప మందిరాన్ని పాస్టర్ జి.సుందర్‌రావు తమ సొంత నిధులతో నిర్మించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్‌కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ ముఖ్యఅతిధిగా పాల్గొని ఆలయాన్ని తండ్రి, కుమార, పరిశుద్దాత్మ నామంలో ప్రారంభించారు. పాస్టర్ నందిగం సుందర్‌రావు సభాధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ నూతనమందిరంలో దేవుని రక్షణ ద్వారా ఎక్కువ మంది క్రైస్తవ్యంలోకి వచ్చేవధంగా ఇక్కడ ఉన్న సంఘ కాపరులు, సంఘ సభ్యుల ప్రవర్తన ఉండాలని అటువంటప్పుడే సంఘాలు అభివృద్ధిని సాధిస్తాయన్నారు. సమాజంలోఉన్నవారికి ప్రేమ, దయ, జాలి, కరుణ, కటాక్షం, నమ్మకం కలిగి ఉంటేనే క్రైస్తవుడిగా ఇతరులకు ఆదర్శంగా ఉండగలుగామని అన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి క్రైస్తవుల సమస్యలపట్ల ఎంతో సాధికారికంగా ఉనార్రన్నారు. బరియల్ గ్రౌండ్ సమస్యలను త్వరలోనే పరిష్కరించేవిధంగా సిఎం చర్యలు చేపడుతున్నా రన్నారు. ఇప్పటికే నవరత్నాల రూపంలో 1,50,000 మంది క్రైస్తవులకు 250 కోట్ల రూపాయలను అందించడం జరిగిందన్నారు. రానున్న కాలంలో వైసిపి ని క్రైస్తవులంతా బలపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్‌కాంగ్రెస్‌పార్టీ బాపట్ల పలనాడు గుంటూరు జిల్లాల యువజనకన్వీనర్ పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, పార్టీనాయకులు కోటిరెడ్డి, పద్దబ్బాయిరెడ్డి, క్రైస్తవ నాయకులు ఐజక్, డానియల్, నందగం సుధీర్,నందిగాం ఎర్రయోసేపు, అధిక సంఖ్యలో క్రైస్తవ కుటుంబాలు ఇతరులు పాల్గొన్నారు.

## వైసీపీ అభ్యర్థి సుధాకర్‌కు మొదటి ఓటు ప్రాధాన్యత కల్పించండి



గాజువాక, మార్చి10, ప్రభాతవార్త.

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ఓటు ప్రాధాన్యత కల్పించాలని 72వ వార్డు వైసీపీ ఇంచార్జి సిరట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి బల పరిచిన అభ్యర్ది కాబట్టి వివేకవం తుడు, విద్యావంతుడు అయితేనే చేస్తారని అన్నారు. కార్యక్రమంలో సంతోష్, పద్మ, వరలక్ష్మీ, వాసవినాయుడు, పరీదుల శ్రీనివాస్, మధు, వరలక్ష్మీ, పద్మ తదితరులు, సచివాలయ గృహసారథులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలవాలంటూ సత్తెమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు



గాజువాక, మార్చి 10, ప్రభాతవార్త

జీవీఎంసీ 65వ వార్డు శ్రీశ్రీశ్రీ సత్తెమ్మతల్లి అమ్మవారి ఆలయంలో వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ విజయాన్ని ఆకాంక్షిస్తూ విశాఖపట్నంకి పరిపాలన రాజధాని చేసినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి బహుమతిగా ఎమ్మెల్సీని ఇవ్వాలని ఉద్దేశ్యంతో 65వ వార్డు వైసీపీ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 516కొబ్బరికాయలు కొట్టడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతంరాజు సుధాకర్ తప్పక గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఎన్ మూర్తి, ధర్మాలశ్రీను, మొదలవలస లోకనాథరావు, మద్దాల అప్పారావు, నాగిశెట్టి శ్రీను, ఇరోతి గణేష్, మణికంఠ, పప్పల పుష్ప, భీశెట్టి నాయుడు, శరగడం సత్యనారాయణ, తారక్, ధనుంజయ్, ధనరెడ్డి, ఆర్మీ చిన్న, కంది అప్పలనాయుడు, జానకీ, ఒడిసెల ఈశ్వరరావు, లారీ నాయుడు, పెంటకోట నర్సింగరావు, పరదేశినాయుడు, సంజీవరావు, గండి అప్పలరాజు, బొత్స వాసు, అంగు, సంపత్, సతీష్, సంతోష్, అయ్యాల నాయుడు, మంగునాయుడు, జుత్తు లక్ష్మీ, రమణ, ఆర్మీ సతీష్, అర్జున్, పరశురామ్, రాంబాబు, అన్నాజీ, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజనులకు చెందిన 13 ఎకరాల్లో జీడితోటలు దగ్ధం






రాజవొమ్మంగి, మార్చి 10, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి పంచాయతీ అమ్మిరేకుల, అమ్మిరేకుల కొత్త వీధి గ్రామాలకు చెందిన ముగ్గురు గిరిజన రైతుల 13 ఎకరాలు జీడిమామిడి తోటలు అగ్నిప్రమాదంలో శనివారం కాలిపోయినట్లు లబ్బర్తి యంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు. దొడ్డంరెడ్డి ఎర్రయ్య, వెల్లెం అచ్చిరాజు, దొడ్డంరెడ్డి రాజేశ్వరికి చెందిన తోటలు దగ్ధం అయ్యాయి. కాపుదశలో పంట నష్టం జరిగిందని, ఈముగ్గురు గిరిజన రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని బడదనాంపల్లి సర్పంచ్ గొల్లపూడి లక్ష్మీదుర్గ కోరుతున్నారు.

## నేడు దూసరపాములో ఉచిత మెగా వైద్యశిబిరం

రాజవొమ్మంగి, మార్చి 10, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామ కల్వరి గ్రేస్ చర్చి ఆవరణలో శనివారం కాకినాడ సిటీ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, కల్వరి గ్రేస్ చర్చి సంయుక్తంగా ఉచిత మోగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కె.సుధాకర్ తెలిపారు. నరాల సమస్యలు, ఎముకలు, స్త్రీ సంబందిత వ్యాధులకు వైద్యపరీక్షలు చేసి ఇవ్వడం జరుగుతుం దన్నారు. సుగర్, బిపి పరీక్షలు, ఇసిజీ కూడా ఉచితంగా తీయడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, కనిగిరి రాజబాబు, మంతెన ముసలయ్య, కలవలపల్లి రాంబాబు పాల్గొన్నారు.

## బొంతువలస వద్ద ధాన్యం లోడ్ లారీ బోల్తా



కొయ్యూరు, మార్చి10, ప్రభాతవార్త

కొయ్యూరు, గూడెంకొత్తవీధి మండలాలసరిహద్దు బూదరాళ్లఘాట్‌రోడ్డులోని బొంతువలస, దూరపొలం గ్రామాలమధ్య శుక్రవారం సాయంత్రం సుమారు అయిదుగంటలకు జరిగిన ఒకరోడ్డు ప్రమాదంలో ధాన్యం లోడులారీ బోల్తాపడింది. అందిన సమాచారంమేరకు పెదవలస నుండి కొయ్యూరు వైపు ధాన్యంలోడుతో వస్తున్న లారీ అదుపుతప్పి ప్రమాదానికి గురైనట్టు తెలుస్తోంది. ఈ సమయంలో లారీలో డ్రైవర్‌తోపాటు, క్లీనర్ మాత్రమే ఉండగా, ఇద్దరూ ప్రాణాపాయం నుండి బయటపడినట్టు తెలుస్తోంది.

## ఛాన్స్ దొరికిందంటేచాలు.. సేవాకార్యక్రమమే

### విద్యార్థులకు పరీక్షల అట్టలు పంపిణీ చేసిన దుమంతి సత్యనారాయణ



కొయ్యూరు, మార్చి 10, ప్రభాతవార్త

అవకాశం వచ్చిందంటే అందిపుచ్చుకోవడం, ఛాన్స్ దొరికిందంటేచాలు ఓ సేవాకార్యక్రమం చేసేయడం అతనికి అలవాటు. మండలంలోని కొయ్యూరు గ్రామానికి చెందిన రెవెన్యూ ఉద్యోగి దుమంతి సత్య నారాయణ గతకొంతకాలంగా మండలంలోనేకాక చుట్టుపక్కల మండలాల్లో సైతం ఎప్పుడూ, ఏదోఒకరూపంలో సేవాకార్యక్రమాలు చేపడుతున్న విషయం తెలిసిందే. ఎక్కడైనా, ఎవరికైనా , ఎప్పుడైనా ఆపద వచ్చిందని ఆయన దృష్టిలో పడితేచాలు ఆయన ఇట్టే అక్కడ వాలిపోతారు. తనకు చేతనైన సాయంచేసేస్తారు. ఇటీవల అడవిబిడ్డలకు అన్నదానం పేరుతో నెలలో రెండు, మూడుగ్రామాల్లో గిరిజనులకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇటీవల అగ్నిప్రమాదం జరిగిన తాటిమానుపాలెం అగ్నిబాధితులకు నిత్యావసరసరుకులు, దుస్తులు అందించారు. తాజాగా శుక్రవారం రాజేంద్రపాలెం కెజిబివిలోని ఫేర్‌వెల్‌పార్టీకి అతిధిగా వచ్చినాయన అంతటితో ఆగలేక పరీక్షలు రాయనున్న 40మంది విద్యార్థునులకు పరీక్షఅట్టలు పంపిణీచేసి తన మార్క్‌ను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రత్యేకాధికారిణి శాంతి, ఇతర ఉపాధ్యా యులతో పాటు ఎంపిపి బడుగురమేష్‌బాబు, జెడ్పీటిసివారానూకరాజు, కొయ్యూరు ఎస్ఐ రాజారావు, చింతపల్లి ఎఎంసిచైర్మన్ రాజులమ్మ, వైస్‌ఎంపిపి అంబటినూకాలమ్మ, వైసిపిఅధ్యక్షుడు జల్లిబాబులు, ఎంపిడిఓ మేరీరోజ్, ఇఒపిఆర్డీ ఆర్‌పినాయుడు తదితరులు పాల్గొని, దుమంతి సత్యనారాయణ సేవాగుణానికి ఫిదా అయ్యారు.

## ఆకాశం నీ హద్దు.. అవకాశం వదలొద్దు

### విశ్వాసం నీకుంటే విశ్వం నీదవుతుంది - కెజిబివి పేర్‌వెల్'లో వక్తలు




కొయ్యూరు, మార్చి 10, ప్రభాతవార్త

ఆకాశం నీహద్దురా..అవకాశం వదలొద్దురా.. అన్నచందంగా విద్యార్థులు ఎటువంటి పరిమితులు విధించుకోకుండా ఉన్నతశిఖరాలను అధిరోహించడానికి కృషిచేయాలని ఎంపిపి బడుగురమేష్‌బాబు, జెడ్పీటిసి వారానూకరాజు, ఎఎంసి చైర్మన్ రాజులమ్మ, కొయ్యూరు ఎస్ఐ రాజారావు, గురుకులపాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, రెవెన్యూఉద్యోగి దుమంతి సత్యనారాయణ తదితరవక్తలు సూచించారు. శుక్రవారం మండలకేంద్రంలో కస్తూరిభాగాంధీ విద్యాలయంలో ప్రత్యేకాధికారిణి శాంతి, ఇతర ఉపాధ్యాయునుల నేతృత్వంలో పరీక్షలు రాయనున్న విద్యార్థులకు వీడ్కోలుపార్టీ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ సంతోష,విషాదాల విచిత్రసమ్మేళనమే వీడ్కోలు పార్టీగా అభివర్ణించారు. విద్యార్థులు విద్యాలయాన్ని విడిచిపెట్టి వెళ్లిపోతున్నారన్న విషాదం ఒకవైపు, జీవితంలో మరో ముందడుగు వేస్తున్నారన్న సంతోషం మరోవైపు ఉంటాయన్నారు. క్రమశిక్షణతో చదివి, పరీక్షలు బాగారాసి జీవితంలో ఉన్నతశిఖరాలవైపు పయనించాలని, ఉన్నతశిఖరాలను అధిరోహించాలంటే ఉన్నత మార్గం ఎన్నుకోవాలన్నారు. క్రమశిక్షణ కలిగినవారే భవిష్యత్‌లో సమాజంలో రాణిస్తారని, క్రమశిక్షణలేని వ్యక్తులు సమాజానికి అవసరంలేదన్నారు. పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అటుపై ఈ సంధర్భంగా విద్యార్థినులు చేసిన నృత్యప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అటుతరువాత అతిధులకు కెజిబివి యాజమాన్యం విందును ఏర్పాటుచేసారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మేరీరోజ్, వైస్‌ఎంపిపి అంబటినూకాలమ్మ, ఎపిజివిబి మేనేజర్ సతీష్, ఇఒపిఆర్డీ ఆర్‌పినాయుడు, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు, డౌనూరుఎంపిటిసి బిడిజనఅప్పారావు, చిట్టింపాడు సర్పంచ్ నూకాలమ్మ, పలుప్రభుత్వ కార్యాలయాల, పాఠశాలల సిబ్బంది,గ్రామపెద్దలు పాల్గొన్నారు.



## గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



మాడుగుల, మార్చి 10 ప్రభాతవార్త

గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని పాడి రైతులందరూ సద్వినియోగపరుచుకోవాలని మాడుగుల ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డా.నాయుడు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వీడికాడ మండలం అదవి అగ్రహారం గ్రామంలో జరుగుతున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని డా.చిట్టి నాయుడు పరిశీలించారు. అనంతరం పాడి రైతులతో వీడికాడ పశువైద్యశాల పశువైద్యాధికారి డా.జి గాయత్రీ దేవి ఆధ్వర్యంలో నిర్వహించిన పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి మాట్లాడారు. జాతీయ పశు వ్యాధి నియంత్రణ కార్యక్రమం కింద రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు చేపట్టిన ఉచిత గాలికుంటు వ్యాధి టీకా కార్యక్రమాన్ని పాడి రైతులందరూ సద్వినియోగపరచుకొని వారి వద్ద ఉన్న నాలుగు నెలల వయసు దాటిన ప్రతి పాడి పశువుకు టీకాలు ఇవ్వాలని చెప్పారు. అలాగే పశు సంచార ఆరోగ్య సేవలు గురించి వివరించి రైతులకు అత్యవసరమైనపో 1962 టోల్ ఫ్రీ నెంబర్కు కాల్ చేసి తమ పాడిపశువుకు అనారోగ్యమైనదో తెలియజేయాలని వివరించారు. డా.జిగాయత్రీదేవి మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు సుమారు 4,500 పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలపూడి, జైతవరం గ్రామ పశుసంవర్ధక సహాయకులు గంగు నాయుడు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రోడ్డుపైనే మురుగు.. పట్టించుకునే వారే కరువు

### ప్రముఖులు విద్యార్థులు ప్రయాణించే ప్రధాన రోడ్డుపైనే దుస్థితి



యలమంచిలి, మార్చి 10 ప్రభాతవార్త

నిత్యం ప్రముఖులు కళాశాల విద్యార్థులు ప్రజలు రాకపోకలు సాగించే రోడ్డుమీదనే వారం రోజులుగా డ్రైనేజీ మురుగునీరు నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతుందని పట్టణ ప్రజల ప్రజారోగ్యాన్ని పట్టించుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో స్థానికులతో పాటు ఈ రోడ్డు మీదుగా రాకపోకలు సాగించే ప్రయాణీకులకు కూడా తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదని యలమంచిలి ధర్మవరంలోని క్లబ్బు రోడ్డులో వారం రోజులుగా డ్రైనేజీ మురుగు నిలిచిపోతుందని దీంతో స్థానికులు ఓ పక్క దుర్వాసనతోను మరో పక్క దోమల తీవ్రతతో పడరాని పాట్లు పడుతున్నారని ఈ రహదారి మీదుగానే కోర్టుకు వెళ్లే న్యాయ మూర్తులు న్యాయవాదులు కళాశాలకు వెళ్లే అధ్యాపకులు విద్యార్థులు ధర్మవరం ప్రజలు నిత్యం రాకపోకలు సాగించుకుంటారని ప్రముఖులు రాకపోకలు సాగించే రహదారిపైనే ఈ దుస్థితి నెలకొంటే మారు మూల వార్డులోని ప్రజల పరిస్థితి ఇంకెలా ఉంటుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. రోడ్డుపైనే దుర్వాసన వద్ద జల్లుతూ ఉన్న డ్రైనేజీ కారణంగా స్థానికులు అనారోగ్యానికి గురైతే బాధ్యులు ఎవరని ఇప్పటికైనా మునిసిపాలిటీ ప్రజారోగ్యశాఖ అధికారులు వీధుల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించి నివారణ చర్యలు తీసుకోవాలని లేకుంటే జిల్లా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళతామని పలువురు వాపోతున్నారు.

## రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలను ప్రారంభించిన పరవాడ డిఎస్పీ శ్రీనివాసరావు



యలమంచిలి, మార్చి 10 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో మెస్సార్ ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్, క్యాడెట్ టైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలను శుక్రవారం పరవాడ డి.ఎస్.పి శ్రీనివాసరావు, న్యూ ఆంధ్ర ప్రదేశ్ టైక్వాండో కార్యదర్శి అచ్యుత్ రెడ్డి, యలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్, ఎంపీపీ బోదకు గోవింద్ జ్యోతి ప్రజ్ఞలను చేసి పోటీలను ప్రారంభించారు. డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యతోపాటు ఆటలకు కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఇక్కడ పాల్గొంటున్న క్రీడాకారులందరూ మంచి ప్రతిభ చూపించి తర్వాత జరగబోయే నేషనల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్కు మంచి పేరు తేవాలని సూచించారు. అనంతరం పోటీలను ప్రారంభించారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్తా యలమంచిలి పట్టణ వైఎస్ఆర్పీ పార్టీ అధ్యక్షులు ఎర్రయ్య దొర పాల్గొన్నారు. ఛాంపియన్షిప్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నగి రెడ్డి సత్యనారాయణ రాష్ట్రస్థాయి పోటీలు సంబంధించిన వివరాలను తెలియజేస్తూ 13 జిల్లాలకు సంబంధించిన సుమారు 550 బాలబాలికలు పాల్గొంటున్నారని, వయస్సును బట్టి రెండు కేటగిరీలకు సంబంధించిన 12 విభాగాల్లో బాలబాలికలకు విడివిడిగా పోటీలు జరుగుతాయని తెలిపారు.

## పెన్షనర్లకు డిఎ, పిఆర్సి ఎరియర్స్ విడుదల చేయాలి



యలమంచిలి, మార్చి 10 ప్రభాతవార్త

డిఎ, పిఆర్సి ఎరియర్స్ను విడుదల చేయాలని యలమంచిలి పెన్షన్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యనిర్వాహణ సభ్యులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజుకి 9 అంశాలతో కూడిన వినతిపత్రం అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పెన్షనర్ల అధ్యక్షుడు సోమేశ్వరరావు మాట్లాడుతూ 2018 నుంచి బకాయి పడిన డిఏ ఎరియర్స్, పిఆర్సి ఏరియర్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. 2023 వేతన సవరణ సంఘం ఏర్పాటు చేసి అనుగుణంగా 12వ పిఆర్సిని వర్తింపజేసేలా కమిటీ నియమించాలని కోరారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు దశ వారీగా పోరాటం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సాంబమూర్తి, కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన ఉన్న వ్యక్తి సుధాకర్

### ఉపాధ్యాయులతో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి



చింతపల్లి, మార్చి 10 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్, మనకున్న చట్టాలపైన గిరిజన హక్కుల పైనా పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి అని ఆయన్ని శాసన మండలికి పంపిస్తే మనకు మేలుగా జరిగే అవకాశం ఉందని పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం ఆమె చింతపల్లి మండలంలోని సెయింట్ఆన్స్ పాఠశాల, బీవీకే పాఠశాల ఏపీఆర్ కళాశాల, సిని హెచ్ పాఠశాల, డిగ్రీ కళాశాల, బాలికల పాఠశాలలో గ్రాడ్యుయేట్స్ ఓటర్లు అయిన ఉపాధ్యాయ ఉపాధ్యాయేతరులతో స్వయంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మేధావి, సునిశిత పరిశీలన శక్తి ఉన్న సీతం రాజు సుధాకర్ను గెలిపించుకుంటే గిరిజనులకు లబ్ధిచేకూరే విధంగా సభలో మన తరఫున గొంతు వినిపించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఉపాధ్యాయులంతా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి మొదట(1) ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించేలాగున కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు అనుబంధంగా ఉన్న సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులతో కూడా వైఎస్ఆర్సిపి అభ్యర్థికి ఓటు వేసే విధంగా సూచనలు చేయాలని కోరారు. ప్రజలందరికీ మేలు జరిగేటువంటి పాలన అందిస్తున్న జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా నిలవాలని కోరారు. వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ మూడున్నరేళ్ల పాటు గడపగడపకు సంక్షేమ ఫలాలు అందించిందని, దానితో సమానంగా అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూషదేవి, పార్టీ మండల అధ్యక్షులు మోరి రవి, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు దురియా పుష్ప లత, సెయింట్ ఆన్స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మంగి సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



చింతపల్లి, మార్చి10 ప్రభాతవార్త

మండలంలోని కొమ్మంగి పంచాయితీ సర్పంచ్ పాంగి లక్ష్మి మామ, వైకాపా నాయకుడు గుణ బాబు తండ్రి ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం ఎమ్ఎల్ఎ భాగ్యలక్ష్మి సర్పంచ్ స్వగ్రామం కొలపరి వెళ్ళి ఆకుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎమ్ఎల్ఎతో పాటు ఎంపిపి అనుషాదేవి, సర్పంచ్ ఫోరమ్ అద్యక్షురాలు దురియా పుష్పలత, మండల అధ్యక్షుడు మోరి రవి, కో-ఆప్షన్ సభ్యులు నాజర్ వల్లి, ఎంపిటిసి జయలక్ష్మి తదితరులు ఉన్నారు.

## ఫ్యాన్సీ నెంబర్ ప్లేట్ వాహనాల పై ప్రత్యేక తనిఖీలు



మాధవధార, మార్చి 10 ప్రభాతవార్త

జిల్లలో తిరిగే ప్రతి వాహనానికి తప్పనిసరిగా హై సెక్యురిటి ప్లేటు కలిగియుండాలని, ఎవరైనా ఫ్యాన్సీ నెంబర్ ప్లేటు గాని లేదా ప్లేట్లు కేంద్ర మోటారు వాహనాల నియమాలలో రూలు 50, 51కాకుండా వేరే ఏ విధమైన నెంబరు ప్లేట్లను వాహనానికి అమర్చిన గాని ఆ వాహనంపై కేసు రూ.1000 వరకు జరిమానా విధించడం జరుగుతుందని డిటిసీ రాజరత్నం తెలిపారు. కాబట్టి వాహనదారులందరూ దీనిని గమనించి తమ వాహనం నెంబరు ప్లేట్లని వెంటనే హై సెక్యూరిటీ ప్లేట్లగా మార్చుకోవాలని తెలిపారు. ఫ్యాన్సీ నెంబరు ప్లేట్లు ఇష్టానుసారంగా వాహనానికి అమర్చినట్లయితే అటువంటి వాహనాలను సీజు చేస్తామని మరల వాటికి హైసెక్యూరిటి ప్లేట్లను అమర్చిన తర్వాతనే వాహనాలను రిలీజ్ చేయబడతాయని తెలిపారు. ఈ నెల 15వ తేదీ నుండి వాహన రిజిస్ట్రే షన్ ప్లేట్లపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రత్యేక తనిఖీలను నిర్వహించి ఫ్యాన్సీ నెంబరు ప్లేట్లు కలిగిన వాహనాలపై కేసులు నమోదు చేసి సీజు చేస్తామని తెలిపారు.

## ఘనంగా సివేరి దొన్నుదొర జన్మదిన వేడుకలు



హుకుంపేట, మార్చి 10 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సివేరి దొన్నుదొర జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. హుకుంపేట మండలంలోని కొలపాడు గ్రామంలో వై సర్పంచ్ మత్స్యరాజు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు మహిళలు శుక్రవారం కేక్ కట్ చేశారు. అనంతరం హుకుంపేట మోద కొండమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హుకుంపేట ఆసుపత్రి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏకేఎస్ఎస్ మండల ప్రెసిడెంట్ మజ్జిబాబురావు అరకు అసెంబ్లీ ఆర్గనైజర్ కొర్ర సంతోష్ కుమార్ సీనియర్ నేతలు బొడ్డ శ్యామ్ ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి పి శంకర్ పాల్గొన్నారు.

## పీవీఎన్ మాధవ్ని గెలిపించాలి



హుకుంపేట, మార్చి 10 ప్రభాతవార్త

బీజేపీ పార్టీ బలపరిచిన పీవీఎన్ మాధవ్కి మద్దతుగా హుకుంపేట మండలం పూజ పంచాయితీలో గల మజ్జివలస గ్రామంలో ఎస్సీ మోర్చా రవికుమార్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో అన్ని గ్రామాల్లో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా రహదారుల నిర్మాణం జరిగిందని తెలిపారు. అదేవిధంగా విజయనగరం నుండి రాజమండ్రి కలుపుతూ జాతీయ రహదారి నిర్మాణం జరుగుతుందన్నారు. రైతులకు కిసాన్ సమయాన్నిధుల ద్వారా భారత దేశంలో రైతులకు నేరుగా వారి ఖాతాల్లో డబ్బులు వేస్తుంటే మేమే రైతులకు ఇస్తున్నామంటున్న నేతల మాటలను నమ్మవద్దని తెలిపారు. రాష్ట్రంలోనే కాక మన్యంలో కూడా విద్యార్థులను నడిరోడ్డు మీద నిలబెట్టిన ఈ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని ఆయన కోరారు. ఇటువంటి ప్రభుత్వాన్ని ఎదిరించాలంటే సమర్థవంతమైన నాయకుడు కావాలని అటువంటి నాయకుడు టీవీఎస్ మాధవన్ ఒక్కరే ఉన్నారని కావున ఈ నెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు ద్వారా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పంతాలగాసన్న ఎంపీటీసీ బాలకృష్ణ ప్రధాన కార్యదర్శి సత్తిబాబు అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## 14న నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



పీఎం పాలెం, మార్చి 10 ప్రభాతవార్త

డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సమీక్ష చేశారు. ఈ నెల 14న జరగబోయే నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా చిన్నారులకు వేయవలసిన అల్బెండజోల్ మాత్రల పంపిణీ గురించి సమీక్ష చేశారు. ప్రసవములు, గర్భిణీలను గుర్తించి వారికి బర్త్ ప్లానింగ్ గురించి తెలియచేయాలని ఆరోగ్య సిబ్బందికి ఆదేశించారు. హైరిస్క్ గర్భిణీలను గుర్తించి వారికి ప్రయాణ సదుపాయం కల్పించాలని ఆర్సీహెచ్ పోర్టల్లో నమోదు చేయాలని ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయాలని ఎన్సిడి సర్వే చేయించాలని వైద్యాధికారి, సూపర్వైజర్స్కు సూచించారు. మందుల విభాగాన్ని తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. సిబ్బంది సమయపాలన పాటించాలని ఎఫ్ఆర్ఎస్ హాజరు, బయోమెట్రిక్ హాజరు వేయాలని సూచించారు. రిజిస్టర్స్ తనిఖీ చేశారు. తదుపరి ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించి వారికి అల్బెండజోల్ మాత్రలు పంపిణీ జరిగిందో లేదో అడిగి తెలుసుకున్నారు. డా.ఎన్.రమారెడ్డి, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల చదువుల పట్ల ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదు : ఎంపిపి



విఆర్ పురం, మార్చి 10, ప్రభాతవార్త

గిరిజన విద్యార్థుల చదువుల పట్ల ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్యం తగదని వి.ఆర్.పురం ఎంపిపి కారం లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఎంపిపి లక్ష్మి, శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్లు సిపిఎం బృందంతో కలిసి ఆశ్రమ పాఠశాలలు, పాఠశాలలను సందర్శించారు. సోములు గూడెం బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించగా, పాఠశాలలో 308 విద్యార్థులకు గాను, 7గురు ఉపాధ్యాయులు ఉన్నారని ఆమె గుర్తించారు. వారిలో 10వ తరగతి విద్యార్థులు 94 మంది ఉండగా, ఫిజిక్స్, సోషల్ ఇంగ్లీష్, సైన్స్ బోధించేందుకు ఉపాధ్యాయులు లేరని ప్రధానోపాధ్యాయురాలు సవలం వీరభద్రమ్మ ఎంపిపి లక్ష్మికి వివరించారు. విద్యా సంవత్సరం పూర్తికావస్తున్నా ఉపాధ్యాయుల విషయంలో పరిస్థితి ఇలా ఉందంటే, ఈ ప్రభుత్వానికి గిరిజన విద్యార్థుల చదువుల పట్ల ఎంత శ్రద్ధ ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో పరిస్థితి ఇలా ఉంటే, విద్యార్థుల భవిషత్ ఏంటని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం చింతరేవుపల్లి, కన్నాయిగూడెం, తృష్టివారిగూడెం పాఠశాలలను ఆమె సందర్శించారు. అక్కడి సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఆయా పాఠశాలల్లోను ఉపాధ్యాయుల కొరత ఉందటాన్ని ఆమె గుర్తించారు. తక్షణమే ఆశ్రమ పాఠశాలల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి వెంట శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, ఆ పార్టీ మండల కార్యదర్శి చిన్నబాబు, నాయకుల పంకు సత్తిబాబు, వడ్లది రమేష్, కుంజా నాగిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభని గెలిపించాలి



జి.మాడుగుల, మార్చి 10 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాగిన ధర్మన్నపడాల్ సిఐటియు మండల కార్యదర్శి జె.దీనబంధు మండల నాయకులు జి.మధు గిరిజన సంఘం మండల నాయకులు వీరన్న పడాల్ శ్రీకాంత్ ధర్మరావులు జి.మాడుగుల మండలంలోని ప్రభుత్వ విద్యాసంస్థలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆశ్రమ పాఠశాలలు గురుకుల పాఠశాలలో అధ్యాపకులు ఉపాధ్యాయులను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ పట్టభద్రులు 250 ప్రజా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సం ఘాలు బలపరిచిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల ప్రభ గెలుపుతోనే ఉద్యోగ ఉపాధ్యాయుల పెన్షనర్ల సమస్యలు పరిష్కారానికి కృషి జరుగుతుందని అలాగే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, పట్టణ గ్రామీణ ప్రాం తాల్లోని నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కారానికి మార్గం అవుతుందని అన్నారు. ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వం పాలన ప్రజలపై భారంగా ఉందని నిరుద్యోగులకు ఉపాధి కరువైందన్నారు. రెగ్యులర్ ఉపా ధ్యాయులు ఉద్యోగుల సిపిఎస్ పెన్షన్ విధానం రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని పోరాడుతుందన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి పివిఎన్ మాధవ్ గెలుపు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి మలుపు

### బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు



జి.మాడుగుల/పాడేరు, మార్చి 10 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా జీ.మాడుగుల మండల సింగర్బ, లువసింగి పంచాయితీలోగల ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్లు కలిసి 1 ప్రాధ్యాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ మండల అధ్యక్షులు బి.సుబ్బారావు, మండల అధ్యక్షులు సలుగు సతీష్ ఆధ్వర్యంలో అభ్యర్థించారు. ఈ కార్యక్రమం ఉదేశ్యంచి బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ టీడీపీ పీడీపీ అభ్యర్థులు గెలుపు కోసం రాజకీయాలు, పొత్తులు చేసుకొని ఎన్నికలకు పోతున్న వారికి ఓడించి తగ్గిన బుద్ధి చెప్పాలని కోరడం జరిగిందన్నారు. మాధవన్నకు ఈ ఎన్నికలో మరొక్కసారి గెలిపించి ఉత్తరాంధ్ర అభివృద్ధికి తోడ్పడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు మినుములు గోపాల్ పాత్రుడు, జిల్లా నాయకులు బి.సుబ్బారావు, మండల అధ్యక్షులు సలుగు సతీష్, మండల యువ మోర్చా అధ్యక్షులు రేగం మత్స్యలింగం తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం : బిజెపి అభ్యర్థి పివిఎన్ మాధవ్ను గెలిపించండి

### ఆల్ ఇండియా లేబర్ బోర్డు కమిషన్ చైర్మన్ జయప్రకాశ్ నారాయణ



గూడెంకొత్తవీధి మార్చి 10 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో ఎన్నికల ప్రచారం జోరు అందుకుంది. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా జీకేవీధి మండలంలో పర్యటించి ప్రచారం నిర్వహించిన ఆల్ ఇండియా లేబర్ బోర్డు కమిషన్ చైర్మన్ జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన ఆదివాసీ గిరిజన ప్రాంతంలో అల్లూరి సీతారామరాజు నడియడిన ప్రదేశాలను అభివృద్ధి చేస్తూ అల్లూరి సీతారామరాజు స్మరక మ్యూజియం, మెడికల్ కాలేజీ అన్ని మారుమూల ప్రాంతాలను కలుపు హైవే రోడ్లను నిర్మాణం ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి ముందుంటుందని బీజేపీ పార్టీ నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నటువంటి పివిఎన్ మాధవ్ని పట్టభద్రులందరూ మొదటి ప్రాధాన్యత ఓటుని వేసి గెలిపించినట్లయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కేంద్ర ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తారని ఇంకా అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చే అవకాశం ఉంటుందని ప్రజలు మరొక అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జీకేవిధి మండల అధ్యక్షులు వనపాల జోగిరాజు బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు బిజెపి ఉపాధ్యక్షులు బోండ్ల చిరంజీవి బిజెపి అరకు పార్లమెంట్ కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి దుక్కేరి ప్రభాకరరావు బిజెపి జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కాకూరు శేఖర్ బిజెపి నాయకులు గేమిలి త్రినాథ్ దుక్కేరి శంకరరావు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## అందరికీ లబ్ధి అనేది జగన్ ప్రభుత్వంలోనే సాధ్యం

### ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ చైర్మన్ కంభా రవిబాబు



జి.మాడుగుల, మార్చి 10 ప్రభాతవార్త

కులాలు, మతాలు, ప్రాంతాలు, పార్టీలు అన్న భేదం లేకుండా ప్రతి ఒక్కరికీ జగనన్న ప్రభుత్వంలోనే లబ్ధి చేకూరిందని ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ చైర్మన్ కంభా రవిబాబు అన్నారు. అందరి పక్షాన్న నిలిచే ప్రభుత్వానికి మనమంతా అండగా ఉండాలని పిలుపునిచ్చారు. జి.మాడుగుల మండలం ఏపీఆర్ఎస్ స్కూల్లో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో టీచర్లతో శుక్రవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వం గిరిజన పక్షాన్న నిలుస్తుందని ప్రతి సమస్యను కూలంకషంగా పరిశీలించి పరిష్కారానికి నిరంతరం ప్రయత్నిస్తుందని చెప్పారు. మంచి చేసే వ్యక్తులు ఆదరిస్తేనే భవిష్యత్తులో మంచి అనేది జరుగుతుందని పేర్కొన్నారు. ఇంతకు ముందు ఎన్నడూ జరగని మేలు కేవలం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే జరగడం శుభ పరిణామమని తెలిపారు. అందుకే పార్టీలు, కులాలు, మతాలు అన్నింటికీ అతీతంగా జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రమంతటా ప్రశంసలు లభిస్తున్నాయని పేర్కొన్నారు.

## విస్తృతంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం టిడిపి అభ్యర్థి గెలుపుకు మద్దతు ఇవ్వండి

### జీకేవిధి టిడిపి మండల అధ్యక్షులు ముక్కలి రమేష్



గూడెంకొత్తవీధి మార్చి 10 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో విస్తృతంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సాగుతుంది. తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని జీకేవీధి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముక్కలి రమేష్ ఆధ్వర్యంలో మండలంలో పలు పాఠశాలల్లో పట్టభద్రులైన ఉపాధ్యాయులను కలసి మొదటి ప్రాధాన్యత ఓటుని టిడిపి అభ్యర్థికి వేసి గెలిపించాలని అభ్యర్థన చేశారు. రాష్ట్రంలో ఉద్యోగులు ఉపాధ్యాయులు నిరుద్యోగుల కోసం నిరంతరం కృషిచేసి సమస్యల పరిష్కారానికి నాంది పలకడానికి వేపాడ చిరంజీవిరావు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పట్టభద్రులందరూ గమనించి ఓటును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తం దానం చేసిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేసిన జిల్లా కలెక్టర్



పాడేరు, మార్చి10, ప్రభాతవార్త

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అల్లూరి సీతారామరాజు జిల్లా శాఖ ప్రెసిడెంట్, కలెక్టర్, సబ్ కలెక్టర్ అభిషేక్, చైర్మన్ రోణం కి గోపాలకృష్ణ, రక్తదానం చేసిన రక్త దాతలకు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమన్నారు. సేకరించిన రక్తం జిల్లాలోని తలసేమియా, చికిల్ సెల్ ఎనేమియాతో బాధితులకు అందజేస్తామని అన్నారు. రెడ్క్రాస్ చైర్మన్ మాట్లాడుతూ రక్తం దానం చేసిన వారికి కలెక్టర్ ద్వారా ప్రశంసాపత్రం అందిస్తామన్నారు. గతంలో రక్తదానం చేసిన వారికి శుక్రవారం స్పందనలో హెల్త్ డిపార్ట్మెంట్కి చెందిన ఎస్.సంజీవరాజు, దానియల్ కుమార్, ఎఎస్ నాయుడు (విద్యాశాఖ), తఫేదార్ ఎస్.శ్రీను(ఐటిడిఎ)కి ప్రశంసలు అందజేశారని రెడ్క్రాస్ సెక్రటరీ జి.ఈశ్వరరావు తెలిపారు. ట్రెజరర్ పి.అప్పారావు, సూర్యారావు, సుబ్రహ్మణ్యం, కో-ఆర్డినేటర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## పాడేరులో సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా

పాడేరు, మార్చి10,ప్రభాతవార్త

సీపీఎం మండల కార్యదర్శి ఎల్.సుందర్రావు ఆధ్వర్యంలో శుక్రవారం పాడేరులో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరావు మాట్లాడుతూ గిరిజన రిజర్వేషన్ కల్పించే జీఓ నెంబర్ త్రీను రద్దు చేసి నేటికీ రెండున్నర సంవత్సరాల పూర్తి అవుతున్న చట్టబద్ధ కల్పించలేదని, గిరిజన సలహా మండల్లో తీర్మానం చేసినా జిఓ.3 చట్టబద్ధత కాలేదన్నారు. తక్షణమే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు కోసం పోరాడుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులపై తీవ్ర నిర్బంధాన్ని, అణచివేతను ఉపయోగిస్తూ అరెస్టులు, షోకాజ్ నోటీసులు ఇవ్వడం అపాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాలికి లక్కు, దురు బొజ్జన్న, చిట్టిబాబు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ బరువున్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచండి : జిల్లా కలక్టర్



పాడేరు, మార్చి10, ప్రభాతవార్త

అంగన్వాడీ కేంద్రాలలో తక్కువ బరువున్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని, వారికి అందించే పౌష్టికాహారం వారు సక్రమంగా తినే విధంగా అంగన్వాడీ కార్యకర్తలు, వర్కర్లు బాధ్యత వహించాలని కలక్టర్ ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్ సమావేశమందిరంలో పాడేరు డివిజన్ పరిధిలోని ఐసిడిఎస్ అధికారులతో బేటీ బచావో, బేటీ పఢావో కార్యక్రమంపై కలక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ తీసుకోవాలని వారు సరిగా ఆహారం తీసుకోక పోతే డాక్టర్ సలహాలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మరీ తక్కువ బరువున్న పిల్లలను పాడేరు ఆసుపత్రిలో గల పౌష్టికాహార పునరావాస కేంద్రానికి తరలించి పౌష్టికాహారం అందించాలన్నారు. బరువు తక్కువగా ఉన్న పిల్లల ఫోటోలు బరువు తెలియజేయాలని, 15 రోజుల పాటు వారిని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ వారికి మెనూ ప్రకారం సమయానికి ఆహారం అందిస్తే తప్పనిసరిగా బరువు పెరగటంతో పాటు అనారోగ్య సమస్యల నుండి విముక్తులవుతారని కలక్టర్ వివరించారు. అందుకు అంగన్వాడి కార్యకర్త, వర్కర్ భాద్యత వహించాలని, సూపర్వైజర్లు ఆయా కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి క్రమం తప్పకుండా సందర్శించాలని, వారి ఫోటోలు పంపాలని ఆదేశించారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల సందర్శన ఫోటోలు పంపాలన్నారు. తల్లులతో సమావేశాలు నిర్వహించి వారికి అవగాహన కల్పించాలన్నారు. బరువు తక్కువున్న పిల్లల వివరాలతో ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించి ప్రతి రోజు వారి వివరాలు ఆ రిజిస్టర్లో నమోదు చేయాలని, వారంలో వచ్చిన మార్పులను తెలియజేయాలని సూచిం చారు. తదుపరి వారం తిరిగి సమీక్ష నిర్వహిస్తానని ఈ వారంలోగా సందర్శించిన కేంద్రాలలో ఫోటోలు తీసి సమావేశానికి హాజరు కావాలని ఆదేశించారు. అదేవిధంగా అనీమియా తల్లులు, పిల్లలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని, కలక్టర్ ఆదేశించారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి సూర్యలక్ష్మి, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డా.కృష్ణారావు, ఐసిడిఎస్ సిడిపిఓలు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ముఖ హాజరు తప్పని సరి

### సమయ పాలన పాటించాలి -స్పందన సమస్యల పరిష్కారంపై శ్రద్ధ




పాడేరు మార్చి 10 ప్రభాతవార్త

ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు విధిగా ముఖ హాజరు వేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. కార్యాలయాలకు సకాలంలో హాజరు కావాలని ఆదేశించారు. ప్రతీ ఉద్యోగి సమయ పాలన పాటించాలని చెప్పారు. ఐటిడిఏ సమావేశ మందిరంలో ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ, సబ్ కలెక్టర్ వి.అభిషేక్తో కలిసి వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి శుక్రవారం 45 ఫిర్యాదులు స్వీకరించారు. అధికారులు మండలాల్లో పర్యటించి స్పందన సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ముఖ హాజరు వేయకుండా ఉద్యోగుల జీతాలు డ్రా చేస్తే వివరణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు.

### స్పందనలో 45 అర్జీలు స్వీకరణ

స్పందన కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలన్నారు. జిల్లా అధికారులు హాజరు కాకుండా దిగువ స్థాయి అధికారులను పంపిస్తే ఉపేక్షించేది లేదన్నారు. కోర్టు కేసులను పర్యవేక్షించాలని సూచించారు. కోర్టు కేసులకు కౌంటర్ ఫైల్ దాఖలు చేయాలని చెప్పారు. గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ బాషా, డిఇఓ సలీమ్ బాషా, గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు డివిఆర్ ఎం.రాజు, కె.వేణుగోపాల్, పంచాయితీ రాజ్ ఇఇ కొండయ్య పడాల్, పిఐయు ఇఇ కె.లావణ్య కుమార్, రహదారులు భవనాలశాఖ ఇఇ బాల సుందరబాబు, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్రావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్బిఎస్ నంద్, జిల్లా పంచాయితీ అధికారి కొండలరావు, డిఎల్పిఓ పిఎస్ కుమార్, ఐసిడిఎస్ పిడి సూర్యలక్ష్మి పాల్గొన్నారు.

## అవంతి చొరవతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకి మహర్దశ



భీమునిపట్నం, మార్చి, 10, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అభివృద్ధి కోసం మౌళిక సదుపాయాలు నిర్మాణం కోసం ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం శాశనసభ్యులైన ముత్తంశెట్టి శ్రీనివాసరావు దృష్టిలో పెట్టగా నాడు-నేడులో భాగంగా భీమిలి జోన్ నందు గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలకి పేజ్ 1 క్రింద 1కోటి 20 లక్షలు, 1కోటి 60 లక్షలు మొత్తంగా 2కోట్ల 80 లక్షలు రూ.నిధులతో కళాశాలలో మైదానం, నూతన తరగతి గదులు, నాణ్యతతో కూడిన ఫ్లోర్ ఇలా పలురకాలైన మౌళిక సదుపాయాలుతో సుందరీకరణంగా తీర్చిదిద్దడం జరిగింది. అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వాల పాలనలో ప్రభుత్వ విద్యాలయాల్లో ఎలాంటి మౌళిక వసతులు లేక అభివృద్ధికి నోచుకునే పరిస్థితి లేక చిన్నచూపుతో విద్యార్థులు ప్రవేశాలకు ముందడుగు వేయని పరిస్థితి ఉండేదని అలాంటి పరిస్థితిని నాడు-నేడు ద్వారా విద్యారంగంలో ఎన్నో నూతన సంస్కరణలు తీసుకువచ్చి ప్రభుత్వ విద్యాలయాలను కార్పోరేట్ విద్యాలయాలకు ధీటుగా చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని ఇప్పుడైతే ప్రభుత్వ విద్యాలయాల్లో కూడా ఉత్తీర్ణత ప్రవేశ శాతం పెరగడంతో పాటు సీట్లు దొరకని పరిస్థితి నెలకొన్నదని తండ్రి ఒక అడుగు వేస్తే ఆయన కుమారుడైన జగనన్న పది అడుగులు వేసి సుభిక్షమైన పాలన అందిస్తున్నారని మాట్లాడారు. సమస్యలను వినతులు రూపంలో విన్నవించిన వెంటనే స్పందించి పరిష్కారం చేసిన అవంతి శ్రీనివాసరావుకి ఉపాధ్యాయ బృందం ధన్యవాదాలు తెలిపారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా వేపాడ చిరంజీవిరావు గెలిపిద్దాం : మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు



విజయనగరం టౌన్, మార్చి10 (ప్రభాత వార్త) : పట్టభద్రుల ఎమ్మెల్సీగా వేపాడ చిరంజీవిరావును గెలిపిద్దామని మాజీ కేంద్ర మంత్రి పి.అశోక్ గజపతిరాజు పిలుపునిచ్చారు. శాసనమండలి ఎన్నికల్లో అభ్యర్థులను పారదర్శంగా ఎన్నుకోవాలని సూచించారు. శుక్రవారం పార్టీ కార్యాలయం అశోక్ బంగాళాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం కాపాడాలంటే దొంగ ఓట్లు, రిగ్గింగ్, ఫోర్జరీ వంటివి జరగకూడదన్నారు. అధికారులు విధులను నిజాయితీగా నిర్వహిస్తే ప్రజాస్వామ్యం బలపడుతుందన్నారు. దొంగ ఓట్లను గుర్తించే అవకాశం అధికారులకు, ఏజెంట్లుకు ఉంటుందన్నారు. దొంగ ఓట్లు ఎవరైనా వేయడానికి వస్తే అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని, వేపాడ చిరంజీవి గెలుపునకు సహకరించాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఓటర్లంతా విజ్ఞులు, విచక్షణ ఉన్నవారన్నారని వ్యాఖ్యానించారు. మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ ఏం సాధించారని ప్రశ్నించారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత పంచాయతీలకు ఏం చేశారో ఆ పార్టీ సర్పంచులనే అడిగితే చెబుతారన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పనకు కూడా డబ్బులు లేని దుస్థితి ఉందన్నారు. స్థానిక సంస్థల పన్నులు ఏమయ్యాయో తేల్చాలన్నారు. ఈ మూడున్నరేళ్లలో సీఎం జగన్ కోర్టు వాయిదాలకు వెళ్లకుండా తప్పించుకోవడమే ఆయన సాధించిన ఘనకార్యమన్నారు. ఈ కార్యక్రమంలో కంది చంద్రశేఖర్, విజ్జపు ప్రసాద్, ప్రసాదుల ప్రసాద్, ఆల్తి బంగారుబాబు, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years
శనివారం, 11 మార్చి 2023

# అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటు వేయండి

### – ఎమ్మెల్సీ రఘురాజు



శృంగవరపుకోట, మార్చి 10 ప్రభాతవార్త : వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం చూసి ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేయాలని వైసీపీ పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. శుక్రవారం మండలంలోని వీరనారాయణం గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్, సచివాలయంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ రఘురాజు పాల్గొని మాట్లాడుతూ వైసీపీ పార్టీతోనే యువతకు భవిష్యత్తు ఉంటుందని ఉద్యోగస్తులకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. వైసీపీ పార్టీ అధికారం చేపట్టి నాలుగేళ్ళలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిదన్నారు. అందువలన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపీ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్‌ఎంపీపీ సుధారాజు,సర్పంచ్ సరోజిని, ఎంపీటీసీ లక్ష్మి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని : సీపీఎం



రామభద్రపురం, మార్చి 10 ప్రభాతవార్త : ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించింది. ఈ ధర్నానుద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల పైన వేధింపుల ఆపాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సకాలంలో జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మునుపెన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులపైన కక్ష సాధింపు చర్యలకి పాల్పడడం చాలా అన్యాయమని ఇలాంటి సందర్భంలో ఉద్యోగ ఉపాధ్యాయులపైన ప్రభుత్వ వేధింపులు మానుకోవాలని సకాలంలో జీతాలు చెల్లించాలని సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దించాలని గత కొన్ని రోజులుగా ఉద్యోగ ఉపాధ్యాయులు చేస్తున్న పోరాటానికి సిపిఎం పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. ఇలాంటి సందర్భంలో ముఖ్యమంత్రి గతంలో పాదయాత్ర జరిగే సందర్భంలో అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఇప్పుడు ఆ హామీలు నెరవేర్చికపోవడం చాలా అన్యాయమని అలాగే నేటికీ 60 శాతం మందికి ఉద్యోగ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించకపోవడం విద్యురంగా ఉందని అలాగే డిఎ బకాయిలు ఊసే ఎత్తడం లేదని ఇలాంటి సందర్భంలో ఉద్యోగ ఉపాధ్యాయులు తమ ఖాతాలో నిల్వ ఉన్న సొమ్ము నుండి పెట్టుకునే లోన్లు కూడా సుమారు 3 వేల కోట్ల రూపాయలు రెండు సంవత్సరాలుగా చెల్లించుకుంటా ఆర్థిక ఇబ్బందులకు గురిచేతున్నారని ఇలాంటి సందర్భంలో ఇప్పటికీ అనేకమంది ఉద్యోగ ఉపాధ్యాయులు కూడా వేధింపులకు తట్టుకోలేక మరణించారని తమ హక్కుగా భావిస్తూ సిపిఎస్ రద్దు కోసం పోరాడుతున్న ఉద్యోగ ఉపాధ్యాయుల పైన తీవ్ర నిర్బంధాన్ని అణిచివేతను ఉపయోగిస్తూ అరెస్టులు మరియు సోకాజ్ నోటీసులు ఇచ్చి నిరంతరం బెదిరింపులకు పాల్పడడం అన్యాయమని ఉద్యోగ సంఘాల నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొన రాదని సోకజ్ నోటీసులు ఇస్తూ ఇబ్బందికి గురి చేస్తున్నారని ఇది ఎంతవరకు కరెక్ట్ అని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులు చేస్తున్న పోరాటానికి సిపిఎం పార్టీ మద్దతు తెలియజేస్తుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థినీ గెలిపించాలి



కొత్తవలస, మార్చి 10 ప్రభాతవార్త : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు శృంగవరపుకోట నియోజవర్గం యువనేత గొంప క్రిష్ణ అధ్యక్షతన టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు విజయం కోసం ఎన్నికల ప్రచారం, శుక్రవారం కొత్తవలస మండలంలో కొత్తవలసలో గల జెడ్పీహైస్కూల్, యంపిడిఓ కార్యాలయం, తహశీల్దారు ఆఫీస్, ప్రభుత్వం హోమియో ఆసుపత్రి, కోర్ట్, జిందాల్ భారతి విద్య మందిర్ స్కూల్లో గొంప క్రిష్ణ, మండల టీడీపీ అధ్యక్షుడు గొరపల్లి రాము ఆధ్వర్యంలో పట్టభద్రులను కలిసి కరపత్రాలను పంచుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ జాబితాలను అందజేసి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ మేరకు మండల పార్టీ అధ్యక్షుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షుడు, బూత్ కన్వీనర్‌లు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రతి పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి కలిసి, పట్టభద్రులకు టీడీపి ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవికి మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి తెదేపా పార్టీ అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలుపొందేలా కృషి చేయాలని సూచించారు. శృంగవరపుకోట నియోజవర్గంలో ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థికి మెజారిటీ ఓట్లు వెయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లెంక శ్రీను, తిరుపతి, ఈశ్వరరావు, టి.శ్రీరాములు, ప్రసాద్, రామకోటి, సూర్యనారాయణ, సతీష్ చంటి, మొల్లేటి ప్రకాష్, రెల్లి శ్రీను, నాగుబిల్లి చెల్లయ్య పాల్గొన్నారు.

# వీడి వీకే కేంద్రాలు తక్షణమే ప్రారంబించాలి

### – ఏపీ డి.సత్యంనాయుడు



పాచిపెంట, మార్చి 10 ప్రభాతవార్త : వీడి వీకే కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని మన్యం జిల్లా పార్వతీపురం వెలుగు ఏపీడి సత్యం నాయుడు సిబ్బందికి ఆదేశించారు. మండల కేంద్రమైన పాచిపెంట వెలుగు కార్యాలయాన్ని ఆయన శుక్రవారం, ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో లభ్యమవుతున్న అటవీ ఫలాలను వీడీపీకే కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని ఆయన ఆదేశించారు. వెలుగు సిబ్బంది పనితీరుపైన సమీక్షా చేస్తూ వెలుగు ద్వారా నిర్వహించుచున్న వీడీపీకే కేంద్రాలు ద్వారా మండలంలో లభ్యమయ్యే అటవీ ఉత్పత్తులు చింతపండు 5 టన్నులు వరకు కొనుగోలు చేసి వాటిని గ్రేడింగ్ చేసి మహిళ సంఘ సభ్యులకు అందజేయాలని సిబ్బందికి ఆదేశించారు. అంతేకాకుండా పాచిపెంట మండలంలో లభ్యం కాని చీపుర్లు, పసుపు, మక్కువ, సాలూరు మండలలో వీడి వీకే నుండి దిగుమతి చేసుకొని మహిళ సంఘ సభ్యులకు సరసమైన ధరలకు అందించాలని సిబ్బందికి కోరారు. అనంతరం రైతు ఉత్పత్తి దారుల సంఘం కలెక్షన్ సెంటర్ నిర్మాణం పనులును పరిశీలించారు. ఈ సమావేశంనకు ఏపీఎం పి. సత్యనారాయణ, సీసీలు జగన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఏపీడీ



పాచిపెంట, మార్చి 10 ప్రభాతవార్త : మండల కేంద్రమైన పాచిపెంట గ్రామంలో గల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని శుక్రవారం పార్వతీపురం వెలుగు ఏపీడి సత్యంనాయుడు తనిఖీ చేశారు. ఈనెల 13వ తేదీన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా పోలింగ్ బూత్లను ఆయన తనిఖీ చేశారు. ఓటింగ్ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లుపై ఆరా తీశారు.

# వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపే లక్ష్యం

### – ఎమ్మెల్యే అలజంగి జోగారావు



పార్వతీపురం, మార్చ్ 10 ప్రభాతవార్త : ఉత్తరాంధ్ర మూడు ఉమ్మడి జిల్లాల పట్టబద్రుల ఎన్నికలలో వైసీపీ తరుపున పోటీ చేయుచున్న ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రచారాన్ని నిర్వహించారు. శుక్రవారం అయన సారధ్యంలో జరిగిన ప్రచారంలో ముఖ్య అతిథులుగా నియోజకవర్గ పార్టీ పరిశీలకులు శోభా హైమావతి పాల్గొన్నారు. పార్వతీపురం నియోజకవర్గం పురపాలక సంఘం వార్డులలో, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి పర్యటించి ఘనంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ వార్డులలో గల ఓటర్లను, ఉపాధ్యాయులను నేరుగా కలుసుకుని బ్యాలెట్ పేపర్లో గల సీరియల్ నంబర్-3కి ఎదురుగా గల సీతంరాజు సుధాకర్ పేరుకి ఎదురుగా ప్రాధాన్యత ఓటు 1 అంకె వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే , పార్టీ పరిశీలకులు ఎన్నికల ప్రచారం ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఇందుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, జేసిఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ వి.శంకర్రావు, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు మేరువ వెంకట్రావు, ఏఎంసీ డైరెక్టర్, నాయకులు అర్విఎస్ కుమార్, పిఓసిలు, గృహ సారథులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సెంచూరియన్‌లో క్రీడా పోటీలు ప్రారంభం





నెల్లిమర్ల, మార్చి 10 ప్రభాతవార్త : సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో అంతర్‌విశ్వవిద్యాలయాల క్రీడల పోటీలు శుక్రవారం ప్రారంబమయ్యాయి. వీటిని వైస్ చాన్సలర్ జీఎస్ఎన్ రాజు లాంఛనంగ ప్రారంభించారు. అంతకు ముందు వివిధ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు నుంచి మార్చ్‌పాస్ట్ వందనం స్వీకరించారు. ఈ సమావేశంలో వైస్ చాన్సలర్ రాజు మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. నాలుగు రోజుల పాటు జరుగునున్న ఈ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా ,ఉల్లాసంగా పాల్గొని క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని అన్నారు. ఈ పోటీల్లో భాగంగా అథ్లెటిక్స్‌తో పాటు కబడ్డీ, ఖోఖో, బాస్కెట్ బాల్, వాలీబాల్, త్రోబాల్, పుట్‌బాల్ క్రికెట, కత్తియుద్ధం, చెస్ తదితర పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీలకు సెంచూరియన్ విశ్వవిద్యాలయం విద్యార్థులతో పాటు ఇదే యూనివర్శిటీకి చెందిన పర్లాఖిముండి, రాయగఢ, ఛత్రపూర్, బొలంగిర్, గోపాల్‌పూర్ కాంపస్‌లకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల ప్రారంభకార్యక్రమంలో వైస్ చాన్సలర్ రాజుతో పాటు గ్రామ తరంగ్ మేనేజింగ్ డైరెక్టర్ బాబుశంకర్, ఒడిషా క్యాంపస్ నుంచి అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ దుర్గాప్రసాద్ పాఢి,స్పోర్ట్స్ డైరెక్టర్ రబినారాయణ్ రౌత్రే, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ఎస్ వర్మ, డాక్టర్ సన్నీడియోల్ తదితరులు పాల్గొన్నారు

# చిరంజీవిరావును గెలిపించాలి 'కరణం' విస్తృత ప్రచారం



గజపతినగరం, మార్చి 10 ప్రభాతవార్త : తమ పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు గెలుపు కోసం తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ శుక్రవారం గజపతినగరం, పురిటిపెంట పంచాయతీలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ పంచాయతీల్లో పట్టభద్రుల ఓటర్లు ప్రతి ఇంటికి, వ్యాపారుల దుకాణాల వద్దకు తానే స్వయంగా వెళ్లి చిరంజీవిరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. విద్యావంతుడు, మేధావి అయిన చిరంజీవిరావును గెలిపించి శాసనమండలికి పంపించాలని కోరారు. శాసనమండలిలో మేధావులు ఉంటేనే నిరుద్యోగ యువతకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ ప్రచారంలో ఆయన వెంట పార్టీ నాయకులు మిత్తి రెడ్డి వెంకటరమణ, లంక చిన్నమనాయుడు, గోవింద, కర్రీ ఆదినారాయణ, కర్రి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ



బాడంగి, మార్చి 10 ప్రభాతవార్త : మండలంలో గొల్లది గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సబ్సిడీ ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో నవధాన్యాలపై రైతులకు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీ అనంతరం రైతులు అందరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో నవధాన్యాలు వేసి భూమిలో జీవవైవిద్యం పెంచుకోవాలి భూమిలో కార్బన్ శాతం పెంచాల్సిన అవసరం ఉంది.రసాయన ఎరువులు,పురుగు మందులు వాడకం ఆపేసి అందరూ రైతులు తక్కువ ఖర్చుతో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఆరోగ్య కరమైన పంటలు పండించి ఎక్కువ దిగుబడులు సాధించాలి అని మాస్టర్ ట్రైయినర్ ఆర్.శ్రీనివాస్ రైతులకు వివరించడం జరిగింది. గ్రామంలో ఉన్న రైతులు అందరూ వేసి మన గ్రామంలో ఏ ఒక్క రైతు పురుగుమందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు పండించి మన గ్రామాన్ని బయో విల్లేజ్‌గా చెయ్యాలని ఆర్.శ్రీనివాస, రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, విఏఏ సతీష్ యూనిట్ ఇన్‌ఛార్జి వై.ఈశ్వరరావు, ఆర్.రమణ, జి.సన్యాసి నాయుడు, అప్పలనాయుడు ఐసిఆర్‌పి ఎం.చైతన్య, హాజరు కావడం జరిగింది.

# ఎన్నికల ప్రచార జోరు పెంచిన వైసీపీ నాయకులు



సాలూరు, మార్చి 10 ప్రభాతవార్త : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైయస్సార్ పార్టీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఇస్తూ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టణ వైకాపా నాయకులు, కార్యకర్తలు ప్రచార జోరు పెంచారు. శుక్రవారం ఉదయం డీసీఎంస్ డైరెక్టర్ పిరిడి.రామకృష్ణ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 20, 21 వార్డులో వైకాపా శ్రేణులు పట్టభద్రులను కలిసి రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే వైయస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో అలాగే డిప్యూటీ సీఎం పీడిక. రాజన్నదొర నియోజవర్గ అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. వైకాపా సీనియర్ నాయకులు జరజాపు ఈశ్వరావు, సూరిబాబు, రాపాక మాధవరావు, గిరి రఘు,గొర్లె వెంకటరమణ, పిట్టా వాసు, ఈదుబిల్లి నాయుడు, కస్తూరి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పాలనను చూసి

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిని గెలిపించాలి

### – డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



విజయనగరం టౌన్, మార్చి 10 ప్రభాతవార్త : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పాలనను చూసి దీవెనలు అందించే విధంగా ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలో వైసీపీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి న్యాయవాదులకు అభ్యర్థించారు. ఈ మేరకు శుక్రవారం విజయనగరం న్యాయవాదుల సంఘ భవనంలో బందారు సంజీవరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైసిపి బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, శాసన మండలి సభ్యులు డాక్టర్ సురేష్ బాబు, సీనియర్ న్యాయవాది కోలగట్ల తమన్నశెట్టి లు న్యాయవాదులతో సమావేశమై సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా న్యాయవాదులకు ఓటును అభ్యర్థించడానికి విచ్చేసినట్లు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి వెల్లడించారు. న్యాయవాదులకు, తమకు ఎన్నో ఏళ్ల నాటి సత్సంబంధాలు ఉన్నాయని గుర్తు చేశారు. న్యాయవాదుల అభ్యర్థన మేరకు కోర్టు భవన నిర్మాణానికి నిధులు మంజూరుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి యువ న్యాయవాదులకు 5000 రూపాయల చొప్పున లా నేస్తం ద్వారా ఆదుకున్నారన్నారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డితో సన్నిహిత సంబంధాలు ఉన్నా సీతంరాజు సుధాకర్‌ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం స్థాపన దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అడుగులు వేసి సఫలీకృతులయ్యారన్నారు. అన్ని వర్గాలను ఆదుకుని సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన ఘనత ఆయన దేనన్నారు. ఆయన చేస్తున్న కృషికి మద్దతుగా సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని కోరారు. పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రజా పాలనను ఆదర్శవంతంగా చేస్తున్న సమయంలో ప్రతిపక్షం, పచ్చ మీడియా లేనిపోని అవాంతరాలు సృష్టించి ఆరోపణలు చేయడం శోచనీయమన్నారు. ఈ మధ్య జరిగిన గ్లోబల్ సమ్మెట్ విజయవంతం కావడంతో ఓర్వలేక లేనిపోని విమర్శలు గుప్పిస్తున్నారని ఆరోపించారు. తనను శాసనమండలికి పంపించినట్లయితే ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ఈ సమావేశంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

# విద్యాధికుడు చిరంజీవిరావును ఎమ్మెల్సీగా గెలిపించాలి

### – జూమ్ సమావేశంలో చంద్రబాబునాయుడు



నెల్లిమర్ల, మార్చి 10 ప్రభాతవార్త : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా విద్యాధికుడు, టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సూచించారు. మంగళగిరి లోని పార్టీ జాతీయ కార్యాలయం నుంచి శుక్రవారం నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఇక్కడ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, ఏర్పాటు చేసిన జూమ్ సమావేశానికి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు, భోగాపురం మండల కమిటి అధ్యక్షుడు కర్రోతు బంగార్రాజులతో పాటు నియోజక వర్గ పరిధిలోని పలువురు వైద్యులు, న్యాయవాదులు, యువకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో చంద్రబాబుమాట్లాడుతూ సొమ్ముకు ఆశపడి విలువైన ఓటును దుర్వినియోగం చేసుకోరాదన్నారు. అన్ని విధాలుగా సమర్థుడు అయిన చిరంజీవిరావుకు పట్టం కడితే నిరుద్యోగులకు, పట్టభద్రులకు న్యాయం జరుగుతుందని అన్నారు.వైసిపి ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల ను ప్రజల్లోనికి తీసుకువెళ్లేందుకు వైద్యులు, న్యాయవాదులు, యువకులు కీలక పాత్ర పోషించాలని చంద్రబాబు సూచించారు.ఈ సమావేశంలో ఆనంద్‌కుమార్, రవిశేఖర్‌లతో పాటు కర్రోతు బంగార్రాజు, సత్యనారాయణ, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయతీ పార్టీ అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, ప్రముఖ వైద్యుడు డాక్టర్ అవనాపు భానుప్రకాష్,రెడ్డి సూరిబాబు, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, తెలుగుయువత మండల కమిటి అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, వానపల్లి వీరభద్ర రావు, రెడ్డి వేణు, పలువురు వైద్యులు, న్యాయవాదులు, యువకులు పాల్గొన్నారు.

# రమాప్రభని గెలిపించాలని ముమ్మర ప్రచారం



గరివిడి, మార్చి 10 ప్రభాతవార్త : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా పిడిఎఫ్ మద్దతు అభ్యర్థి కోరెడ్ల రమాప్రభను గెలిపించాలని ప్రొగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ నాయకులు ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు పట్టభద్రుల ఓటర్లను కోరారు. శుక్రవారం యుటిఎఫ్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నాలుగేళ్ళ జగన్మోహన్ జగన్ సర్కార్ చేసింది శూన్యమని ఆరోపించారు. నాలుగేళ్ళలో ఒక్క ఉపాధ్యాయ నియామక ఉత్తర్వు ఇవ్వలేదన్నారు. పిడిఎఫ్ అభ్యర్థి రమాప్రభ గెలుపుతో శాసనమండలిలో ప్రశ్నించే గొంతు వినిపిస్తుందన్నారు. పట్టుభద్రులు, ఉపాధ్యాయులు ఆలోచన చేసి పిడిఎఫ్ చేసిన సేవలను మననం చేసుకోవాలన్నారు. 27 ఏళ్ళుగా చేస్తున్న సేవల్ని గుర్తెరిగి గెలిపించిన చిరస్మరణీయ చరిత్ర పిడిఎఫ్‌కి ఉందన్నారు. ప్రలోభాలకు లొంగవద్దఉ, జగన్ సర్కార్ మద్దతు అభ్యర్థికి ఓటు వద్దు రమాప్రభకే ఓటు వేయండంటూ ఆయన అభ్యర్థించారు. ఆ పార్టీ ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

# షాపులు అద్దె కోసం టెండర్లకు పిలుపు



బొబ్బిలి, మార్చి 10 ప్రభాతవార్త : జిల్లాలో ఆర్టీసీ బస్సు స్టేషన్‌లో ఖాళీగా ఉన్న స్థలం, షాపులు అద్దె ప్రాతిపదికన టెండర్లు పిలుస్తున్నామని జిల్లా ప్రజా ప్రధాన రవాణా అధికారి కె శ్రీనివాసరావు వెల్లడించారు.శుక్రవారం బొబ్బిలి బస్సు స్టేషన్ షాపులకు టెండర్లు విషయం ఔత్సాహిక వ్యాపారవేత్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం బొబ్బిలి బస్సు స్టాండ్ పరిశీలించారు. తాగునీరు, మరుగుదొడ్లు, ఖాళీ స్థలం పరిశీలించారు. ఇక్కడ పారిశుద్ధ్యంపై శ్రద్దతీసుకొవాలని అన్నారు.5సంవత్సరాలు అద్దె ప్రాతిపదిక టెండర్లు పిలుస్తున్నామన్నారు. కావలసిన వారు బొబ్బిలి బస్టాండ్‌కు వస్తే ధరావత్తు తీసుకుని టెండర్‌ఫారం అందజేస్తామని అన్నారు.11బస్సులు విజయనగరం నుంచి వస్తున్నాయని అన్నారు. బొబ్బిలి, చీపురుపల్లి, తెర్లాం, విజయనగరం ,కొత్తవలస,ఎస్ కోట, రామభద్రపురంలో స్టేషన్లు ఉన్నాయిని అన్నారు. బొబ్బిలిలో 23 షాపులకు టెండర్లు పిలుస్తామని అన్నారు.అనెల 14న టెండర్లు పిలువబడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం డిపో మేనేజర్ జె.శ్రీనివాసరావు, సహాయ ట్రాఫిక్ మేనేజర్ డి.ఆదినారాయణ, డీఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలి

### అత్యంత అప్రమత్తంగా విధులను నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి



విజయనగరం, మార్చి10 (ప్రభాత వార్త) :

ఎన్నికల కమిషన్ నిర్ధేశించిన నిబంధనలను ఖచ్చితంగా అమలు చేస్తూ, ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో సొంత నిర్ణయాలు పనికిరావని స్పష్టం చేశారు. ప్రతీఒక్కరూ అత్యంత అప్రమత్తంగా విధులను నిర్వహించాలని సూచించారు. ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణకు సంబంధించి, ఆర్‌డిఓలు, తాశిల్దార్లు, పోలీసు అధికారులతో ఆన్‌లైన్లో, ఎస్‌డిసిలు, ఇతర అధికారులతో ప్రత్యక్షంగా తన ఛాంబర్ నుంచి సమావేశాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటు ఉన్నవారిని మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలని ఆదేశించారు. ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్న ఐదు పోలింగ్ కేంద్రాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రక్కప్రక్కన పోలింగ్ బూత్‌లు ఉన్నచోట, క్యూలైన్లను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలన్నారు. ఒక్కొక్కరినీ పోలింగ్ బూత్‌లోకి పంపించాలని, కెమేరాలను లోపలికి అనుమతించకూడదని చెప్పారు. 12వ తేదీ ఉదయం 8 గంటలనుంచే కలెక్టరేట్‌లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ప్రారంభమవుతుందని చెప్పారు. ఇక్కడే ముందస్తుగా ఒకసారి బ్యాలెట్‌బాక్సులను తనిఖీ చేసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటలనుంచే వెబ్ కాస్టింగ్ ప్రారంభమవుతుందని చెప్పారు. ఎక్కడైనా వెబ్ కాస్టింగ్‌కు సాంకేతిక సమస్య ఎదురైతే, అక్కడ వీడియో రికార్డింగ్ చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన 14 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకదాన్ని అనుమతించాలని చెప్పారు. పోలింగ్ రోజు ఉదయం 8 గంటలకల్లా ఖచ్చితంగా ఓటింగ్ ప్రారంభించడానికి ఏర్పాట్లు చేయాలని, సాయంత్రం 4 గంటలకల్లా ఓటింగ్ ముగించడానికి ప్రయత్నించాలని, దీనికోసం పోలింగ్ ప్రక్రియను త్వరగా జరిగేలా చూడాలని సూచించారు.

## ఎఆర్ పోలీసుల కోసం 'దర్బార్' ఏర్పాటు

### పునశ్చరణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఎస్పీ ఎం.దీపిక



విజయనగరం క్రైం, మార్చి 10 ప్రభాతవార్త :

విజయనగరం జిల్లా ఆర్మ్ రిజర్వు (ఎఆర్) పోలీసులకు ప్రతీ ఏడాది 15 రోజులపాటు నిర్వహించే పునశ్చరణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎం.దీపిక ముఖ్యఅతిధిగా హాజరై, ఆర్మ్ రిజర్వు పోలీసుల సమస్యల పరిష్కారానికి "దర్బార్" నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఎం.దీపిక మాట్లాడుతూ పోలీసు విధులను నిర్వహించేటప్పుడు నిష్పక్షపాతంగా అంకితభావం, నిజాయితీతో వ్యవహరించి, ప్రజలకు మరింత చేరువ ఉండాలన్నారు. విధుల్లో మరింత నైపుణ్యాన్నిసాధించేందుకు ప్రతీ ఏడాది నిర్వహించే పునశ్చరణ తరగతులు (మొబిలైజేషను) ఆర్మ్ రిజర్వు పోలీసుల శారీరక ధారుఢ్యాన్ని, వివిధ తుపాకుల వినియోగంపట్ల అవగాహన పెంచుకోవడానికి, వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి ఎంతగానో ఉపయోగపడిందన్నారు. ప్రస్తుత పరిస్థితులు, అవసరాల దృష్ట్యా ఈ మొబిలైజేషనులో ఆర్మ్ పోలీసులకి వ్యక్తిత్వ వికాసాన్ని, ఆరోగ్యాన్ని, ఆర్థిక స్థితులను మెరుగుపర్చేందుకు ప్రణాళికాయుతంగా కార్యక్రమాలను రూపకల్పన చేశామన్నారు. ఆర్మ్ రిజర్వు పోలీసుల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా ఎస్పీ "దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించారు. దర్బార్లో పోలీసు సిబ్బంది సంక్షేమానికి చేపట్టాల్సిన చర్యలు, విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను, ఇబ్బందులను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి జిల్లా ఎస్పీ అక్కడికక్కడే చర్యలు చేపట్టడంతో సిబ్బంది తమ హర్షాన్ని వ్యక్తం చేసారు. పార్వతీపురం మన్యం జిల్లాలో విధులు నిర్వహించే సిబ్బందికి ఎ.ఎన్.ఎస్. మంజూరుచేసేందుకు, సిబ్బంది లభ్యతను సమీక్షించి వీక్లీ ఆఫ్ అమలు చేసేందుకు, అనారోగ్య కారణాలతో విధులు నిర్వహించే సిబ్బందికి సరళమైన విధులకు వినియోగించే విధంగాను, ఇతర ప్రాంతాలకు విధి నిర్వహణ నిమిత్తం వెళ్ళే ఆర్మ్ రిజర్వ్ సిబ్బందికి వాహన సదుపాయం కల్పించేందుకు, వెయింటింగులో ఉండే పోలీసు సిబ్బంది విశ్రాంతితీసుకొనేందుకు ప్రత్యేక విశ్రాంత గదులు, సదుపాయాల కల్పనకు, చాలా కాలంగా వివిధ డ్యూటీల్లో డిప్యూటేషన్ పై పనిచేస్తున్న సిబ్బంది స్థానే కొత్త వారికి అవకాశం కల్పించేందుకు చర్యలు చేపడతామని తెలిపి, ఆర్మ్ రిజర్వు సిబ్బందికి ఎస్పీ ఎం.దీపిక భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, విజయనగరం ఇన్‌ఛార్జ్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ట్రాఫిక్ డిఎస్పీ ఎల్.మోహనరావు, ఆర్.ఐ. బి.రమణమూర్తి, ఎస్బీ సిఐలు జి.రాంబాబు, సిహెచ్. రుద్రశేఖర్, 1వ పట్టణ సిఐ బి. వెంకటరావు, 2వ పట్టణ సిఐ సిహెచ్. లక్ష్మణరావు, ఆర్ఎస్ఐలు శ్రీనివాసరావు, నీలిమ, నారాయణరావు, ప్రసాదరావు, కేశవరావు, విజయకుమార్, పలువురు ఎఆర్ఎస్ఐలు, ఎఆర్‌హెచ్‌సీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో టీడీపీ వైపే ఉద్యోగులు

### - మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



శృంగవరపుకోట, మార్చి 10 ప్రభాతవార్త :

జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టీడీపీ వైపే ఉద్యోగులు ఉన్నారని తప్పక విజయం సాధిస్తామని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు. శుక్రవారం ఎస్ కోటలోని సుబ్బిరామిరెడ్డి కల్యాణ మండపంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల ముఖ్య అతిధిగా పాల్గొని అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలవలేమని వైసీపీపార్టీకి ముందే తెలుసునని అందువలన బోగస్ ఓట్లును చేర్పించి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంపై ఇటు ఉద్యోగులు అటు నిరుద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. యువతకు ఉపాధిలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమం ఒక్క టీడీపీ పార్టీ తోనే సాధ్యమన్నారు. అందువల్ల టీడీపీ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈగెలుపుతో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్‌ఎంపీపీ రమణాజీ, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ కిరణ్, టీడీపీ సీనియర్ నేతలు మల్లేశ్వరరావు, ఇందుకూరి శ్రీనువాసురాజు, తెలుగు యువత, తెలుగు మహిళ, పలువురు పట్టభద్రులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ ఎమ్మెల్సీ చిరంజీవిను గెలిపించండి : కళా



రాజాం, మార్చి 10 ప్రభాతవార్త :

పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్‌ఆర్‌సీపీ అధికార పార్టీ దుర్వినియోగానికి పాల్పడు తుందని, ఇందులో గ్రాడ్యుయేషన్ కానీ వాళ్లు ఎవరు కూడా ఏజెంట్లుగా ఉండడానికి వీల్లేదని మాజీ మంత్రి కళావెంకటరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతమంది ఇండిపెండెంట్ అభ్యర్థులను పెట్టి వాళ్ల ద్వారా అరాచర శక్తులను లోపల కూర్చోబెట్టడానికి ప్రయత్నం జరుగుతుందన్నారు. టీడీపీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించి ఈ అరాచక, ప్రభుత్వానికి, జగన్మోహన్ రెడ్డికి కనువిప్పు వచ్చేలా చేయాలన్నారు. ఆటవిక ప్రభుత్వానికి కనువిప్పు కలిగించే విధంగా ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవిరావుకు మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## ఏకశిల విగ్రహాలు ఊరేగింపు



గరుగుబిల్లి, మార్చి 10 ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి ఎల్వి సుబ్రమణ్యం కోరిక మేరకు వైష్ణవి దంపతులు వితరణ చేసిన అమూల్య ఏక శిలా విగ్రహాలు, రాతి ద్వారాలు రాతి పీఠాలు రాతి దీపపు ప్రమిదలు, మార్బుల్స్ విశాఖ నుండి తోటపల్లి తీసుకురావడంతో భక్తులు ఘన స్వాగతం పలికారు. పార్వతీపురం నుండి దారి పొడవునా గ్రామాల నుండి వందలాదిమంది హారతులతో, కోలాటం నృత్యాలతో స్వాగతం పలికారు. రాత్రి క్రేన్ సహాయంతో విగ్రహాలు దించినంత వరకు మహిళలు భజన పాటలతో భక్తి ప్రపత్తులు చాటుకున్నారు.

### సీఎం జగన్మోహన్ రెడ్డికి..

## మజ్జి-బడ్డుకొండ వారి వివాహ ఆహ్వానం..!



విజయనగరం, మార్చి10 (ప్రభాత వార్త) :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఉమ్మడి విజయ నగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస రావు, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని కలిశారు. గిరిజన మంత్రి పీడిక రాజన్న దొరతో కలిసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఈ ఇరువురు వియ్యంకులు తమ మజ్జి-బడ్డుకొండ వారి ఇంట జరిగే వివాహ మహోత్సవానికి విచ్చేయాల్సిందిగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, పద్మావతి దంపతుల చిన్న కుమారుడు ప్రదీప్, జెడ్పి చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు, పుష్పాంజలి కుమార్తె సిరి సహస్రలకు ఈనెల 23న జరగనున్న వివాహ వేడుకకు ఆహ్వానిస్తూ సీఎం జగన్మోహన్ రెడ్డికి పెండ్లి ఆహ్వాన పత్రికలు అందచేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్మోహన్ రెడ్డి వారికి శుభాభినందనలు తెలియచేశారు. వీరితో కలిసి మక్కువ శ్రీనువాసురావు, భోగాపురం రఘుబాబు సీఎం జగన్మోహన్‌రావును కలిశారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### రవాణా శాఖ సహాయ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రమేష్ కుమార్



పార్వతీపురం, మార్చి 10 ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రవాణా శాఖ సహాయ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రమేష్ కుమార్ అన్నారు. పార్వతీపురం సురేష్ పాఠశాలలో శుక్రవారం రహదారి భద్రత అవగాహన కార్యక్రమాన్ని రవాణా శాఖ నిర్వహించింది. విద్యార్థి దశలో నిబంధనలు పాటించడం వలన అలవాటుగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. మంచి అలవాటు జీవితానికి మంచిదని చెప్పారు. అందరూ రహదారులను ఉపయోగిస్తారని, అయితే కొద్దిపాటి అవగాహనతో ప్రమాదాలు నివారించవచ్చని ఆయన అన్నారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు, చుట్టు ప్రక్కల వారికి, స్నేహితులకు తెలియజేయాలని తద్వారా అందరూ నిబంధనలు పాటించి సంతోషంగా ఉండగలరని చెప్పారు. అధిక వేగం ప్రమాదా లకు కారణం అవుతుందని ఆయన పేర్కొన్నారు. నిబంధనలు పాటించక, వేగంగా వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారని, కుటుంబాలు కష్టాల్లో పడుతున్నాయని ఆయన చెప్పారు. రహదారి దాటేటప్పుడు రెండు వైపులా గమనించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ వైద్యులు డా.డి.నారాయణరావు, ఏఎస్ ఐటి భాస్కరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ సాహు, కరస్పాండెంట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



సంతకవిటి, మార్చి 10 ప్రభాతవార్త :

ఈ నెల 13 జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ కోళ్ల అప్పలనాయుడు ఆధ్వర్యంలో మండలంలోని గోళ్లవలస మద్దూరు రామయ్య అగ్రహారం శంకరుని అగ్రహారం జావాం గ్రామాలలో ఓటర్లను సచివాలయ సిబ్బందిని ఉపాధ్యాయులను కలిసి తెలుగుదేశం పార్టీ తరపున ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన వేపాడ చిరంజీవికి సీరియల్ నెం 2 లో 1 ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గట్టి భాను క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మొయ్యి నారాయణప్పుడు, మాస్టర్ చక్రవర్తి శ్రీను, వీరన్న రమేష్, రామారావు, సత్యం రమేష్ కొప్పల శ్రీరాములు హరీష్‌రాజు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేసారు.

## ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని సందర్శించిన డిఐఓ



పార్వతీపురం రూరల్ (సీతానగరం), మార్చి 10 ప్రభాతవార్త :

గెడ్డలుప్పిలో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఓ) డాక్టర్ టి.జగన్మోహనరావు సందర్శించారు. ఒపి నిర్వహణ రికార్డు లను, రక్త పరీక్షలను, దీర్ఘకాలిక రోగుల తనిఖీల పర్యవేక్షణ కార్డులను ఆయన పరిశీలించారు. గ్రామంలోలో వైద్య సేవలు వినియో గించుకున్న వారి వివరాలను పక్కగా రిజిస్టర్లలో నమోదు చేయాలని, ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు అందుకొన్న వారు, కదలలేని స్థితిలో ఉన్న వారి ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. గ్రామంలో ముందురోజునే ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం నిర్వహణ గురించి ప్రజలకు తెలియజేయాలని తద్వారా వైద్య సేవలకు ప్రజలందరూ వినియోగించుకోగలరని ఆయన అన్నారు. అనంతరం గృహ సందర్శన చేసి ఆరోగ్య పర్యవేక్షణ చేసి డిఐఓ జగన్మోహనరావు ప్రజలకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి.ఉషారాణి, వైద్య సిబ్బంది, 104 సిబ్బంది దుర్గాప్రసాద్, ప్రసాద్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు శంబంగి బ్రదర్స్ ప్రచారం



బొబ్బిలి, మార్చి 10 ప్రభాతవార్త :

బొబ్బిలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సిపి అభ్యర్థి కోసం ఎమ్మెల్యే సోదరులు ముమ్మర ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజుసుధాకర్ తరుపున స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పలనాయుడు, అతని సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడుతో పాటు పార్టీ కన్వీనర్లు, రేజేటి ఈశ్వరరావు ,(విస్స) తమ్మిరెడ్డి దామోదరరావు వార్డులో నియమించిన ప్రతినిధులు వైసెస్‌ఆర్ పార్టీ అభిమానులు పెద్దఎత్తున పార్టీ చెప్పిన విధంగా అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపునకు ప్రతీ విద్యాలయంకు, కళాశాలకు వెళ్లి విస్తృత ప్రచారం చేస్తున్నారు. గ్రామాలలో ఉన్న కన్వీనర్ల అంతా ప్రచారం పూర్తి స్థాయిలో చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావువెంకటమురళీకృష్ణారావు, తూముల బంగారు రాణీ తదితరులు పూర్తి స్థాయిలో అన్నివిధాలు సహాయ సహకారులు అందజేస్తూ సీతంరాజు గెలుపునకు కృషిచేస్తున్నారు.

## సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలి

### - న్యాయవాదులకు ఎమ్మెల్యే కడుబండి పిలుపు



కొత్తవలస, మార్చి 10 ప్రభాతవార్త :

మండలంలో కొత్తవలస కోర్టు హాలులో న్యాయవాదులకు ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుదాకర్‌ను గెలిపించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు పిలుపునిచ్చారు. కొత్తవలస కోర్టు న్యాయవాదులకి, మండల పరిషత్ కార్యలయం ఆవరణలో ఎంపిడిఓ సిబ్బిందికి, బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది, వాగ్దేవి కాలేజీ సిబ్బందికి, ఎన్నికల ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ వి.వి.చిన రాము నాయుడు, ఎంపీపీ నీలంశెట్టి , జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, పీ ఏ సి యస్ చైర్మన్ గొరపల్లి శివ, జేసియస్ చైర్మన్ బొంతల వెంకటరావు, సర్పంచ్ రామస్వామి, గొరపల్లి రవి, వార్డు మెంబర్ కారుమురి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూకుడు పెంచిన ప్రధాన పార్టీలు

### - చాప కింద నీరులా పిడిఎఫ్ అభ్యర్థిని రమాప్రభ







గజపతినగరం మార్చి 10 ప్రభాతవార్త :

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సమయం సమీపిస్తుండడంతో ప్రధాన పార్టీలైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలు తమ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారంలో మరింత దూకుడు పెంచాయి. ఇప్పటికే ఒక పర్యాయం పట్టభద్ర ఓటర్లను కలిసి ఓటు కోసం అభ్యర్థించిన ఈ రెండు పార్టీలు మరో పర్యాయము ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతున్నారు. ప్రధాన పార్టీలు ప్రచారం ఇలా ఉండగా, పిడిఎఫ్ అభ్యర్థిని కోరెడ్ల రమాప్రభ ప్రచారం చాప కింద నీరులా సాగుతుంది. సిపిఐ ,సిపిఎం లతోపాటు పలు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఎటువంటి హడావిడి లేకుండా తమ ప్రచారాన్ని చేసుకుంటూ పోతున్నారు .ఈ నియోజకవర్గంలో పిడిఎఫ్ అభ్యర్థిని ప్రభావం రెండు పార్టీల మెజార్టీని దెబ్బ కొట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇంకా ఒక్కరోజు మాత్రమే ప్రచారానికి సమయం ఉండడంతో తమ ప్రచారానికి మరింత పదును పెడుతున్నారు. వివిధ రూపాల్లో ప్రచారం చేస్తున్నారు. ప్రధానంగా సోషల్ మీడియాను విస్తృతంగా ప్రచారానికి వినియోగిస్తున్నారు . ఓటర్లకు వాట్సాప్ మెసేజ్ లు ద్వారా ఓటు కోసం అభ్యర్థిస్తున్నారు. అలాగే తమ తమ స్టేటస్‌లో, ఫేస్‌బుక్‌లో, న్యూ స్పీడింగ్లో తమ పేరు మారుమోగేల విస్తృత ప్రచారం చేసుకుంటున్నారు. దీనికి తోడు ఫోన్ కాల్స్ ద్వారా కూడా ఓటు కోసం అభ్యర్థిస్తున్నారు.

**మెజార్టీ కోసం తాపత్రయం :**

గజపతినగరం నియోజకవర్గం నుంచి వైకాపా బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు భారీ మెజార్టీని సాధించి పెట్టాలని, తద్వారా అధిష్టానానికి తన సత్తా నిరూపించాలని ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య తీవ్రంగా శ్రమిస్తున్నారు. నియోజకవర్గంలోని గజపతినగరం, బోండపల్లి, దత్తిరాజేరు, జామి, గంట్యాడ మండలాల్లో ఇప్పటికే అప్పల నరసయ్య విస్తృత ప్రచారం చేపట్టడం జరిగింది. అలాగే రెండు పర్యాయాలు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాలు కూడా నిర్వహించారు. ఇందులో భాగంగానే శుక్రవారం గొట్లంలో మంత్రి బొత్స సత్యనారాయణ అధ్యక్షతన భారీ సమావేశం నిర్వహించి క్యాడర్లో మరింత ఉత్సాహం నింపారు. మరోవైపు తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కే.ఏ .నాయుడు తమ పార్టీ అభ్యర్థి చిరంజీవి రావు కోసం విస్తృత ప్రచారం చేపడుతున్నారు. అలాగే ఇదే పార్టీలోనే వ్యతిరేక వర్గం నడుపుతున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ మరో ముందడుగు వేసి తానే స్వయంగా ఇంటింటికి వెళ్లి చిరంజీవి రావు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. అలాగే అభ్యర్థి చిరంజీవి రావు ను మూడు రోజుల క్రితం గజపతినగరం తీసుకువచ్చి నియోజకవర్గం స్థాయి సమావేశం చేపట్టి తన బలాన్ని నిరూపించుకున్నారు. ఈ నియోజకవర్గ నుంచి చిరంజీవిరావుకు భారీ మెజార్టీని సాధించాలని కృషి చేస్తున్నారు.

## వేపాడ చిరంజీవిరావుకే అమూల్యమైన ఓటు

### - టిడిపి పోలీస్ బ్యూరో సభ్యులు సంధ్యారాణి



సాలూరు, మార్చి 10 ప్రభాతవార్త :

సాలూరు పట్టణ మున్సిపాలిటీలో ఉన్న పలువార్డులలో శుక్రవారం ఉదయం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోలిట్ బ్యూరో సభ్యులు జి.సంధ్యారాణి ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారం విస్తృతంగా చేపట్టారు. ఆమె మాట్లాడుతు రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చల్లబోయిన శ్రీనివాసరావు రాజమండ్రి నుండి ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారంలో పాల్గొన్నారని తెలిపారు. పట్టణంలో ఉన్న పలు వార్డులతో పాటుగా బాలికోన్నత పాఠశాల, పోలీస్ స్టేషన్, మున్సిపల్ ఆఫీసు, ఆఫీస్, లాయర్ల సంఘం, తెలగావీధి పాఠశాలలో అందరినీ కలసి ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావుని అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రమాప్రభను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



గజపతినగరం మార్చ్ 10 ప్రభాతవార్త :

ఉత్తరాంధ్ర పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వి.లక్ష్మి, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఒమ్మి రమణ, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి డి.రాము, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస్ ఓటర్లను కోరారు. శుక్రవారం వారు గజపతినగరంలో ప్రచారం చేపట్టారు. స్థానిక జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులను కలిసి ఓటు కోసం అభ్యర్థించారు. అలాగే ఇంటింటికి వెళ్లి పట్టభద్ర వాటర్లను కలిశారు. .ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం, ప్రజా సమస్యలపై పోరాటాలు చేసేందుకు, ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా నినదించే దానికి డాక్టర్ కోరెడ్ల రమాప్రభను గెలిపించుకోవలసిన ఆవశ్యకత ఉన్నదని వారు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ద్వారా అధికార పార్టీకి బుద్ధి చెప్పాలి



వేపాడ, మార్చి 10 ప్రభాతవార్త :

రాష్ట్రంలో అధికార పార్టీ రాక్షసపాలన నిర్మూలనకు పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ద్వారానే బుద్ధి చెప్పాలని ఎస్.కోట నియోజకవర్గం టీడీపీ పార్టీ నాయకుడు గొంప కృష్ణ కోరారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన యువకులు, విద్యావంతులు, ఉపాధ్యాయులు, మేధావులు వైఎస్సార్ పార్టీ చేపడుతున్న అక్రమాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు మాయ మాటలు చెప్పి లబ్దిపొందాక ఏ విధంగా ఉద్యోగులను ఇబ్బందులు పెడుతున్నారో అన్న విషయాన్ని గ్రహించాలన్నారు. చట్ట సభల్లో హక్కులపై పోరాడి న్యాయం చేసే వారికి, సమాజానికి మేలు జరిగే విధంగా, మీ హక్కులకు పోరాటాలకు సహకరిస్తారన్న వారికే మీ ఓటును వేసి చట్ట సభలకు పంపిస్తారని కోరారు.

## సమగ్ర భూసర్వేతో భూసమస్యలకు పరిష్కారం



నెల్లిమర్ల, మార్చి 10 ప్రభాతవార్త :

సమగ్ర భూసర్వేతో భూసమస్యలకు తెర పడుతుందని వైస్ ఎంపీపీ సారికి వైకుంఠం నాయుడు అన్నారు. మండలంలోని అలుగోలు గ్రామంలో డ్రోన్ సర్వేకు ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైకుంఠం నాయుడు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా భూసర్వే రాష్ట్రంలో జరగలేదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భూసర్వే నిర్వహించడం సిఎం జగన్మోహనరెడ్డి ఘనత అని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు, భూయజమానులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రధానంగా సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వైకుంఠంనాయుడుతో పాటు సర్పంచ్ బంగారమ్మ,జోగిరాజుపేట సర్పంచ్ మత్స శ్రీనివాస గోవిందనాయుడు,మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జమ్ము అప్పలనాయుడు,ఆల్తి వెంకటరమణ, టిడిపి నాయకులు కురిమినేని దివాకర్, మత్ససత్యం, ఆల్తి బాబూరావు,పంచాయితీ కార్యదర్శి కెల్ల రామ్‌జీ,విఆర్ఓ రవికుమార్, సర్వేయర్, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లు స్వాధీనం



గంట్యాడ, మార్చి 10 ప్రభాతవార్త :

మండలంలోని కొత్త వెలగాడ గ్రామంలో అక్రమంగా మద్యం నిల్వ ఉంచినట్లు వచ్చిన సమాచారం మేరకు గంట్యాడ ఎస్.ఐ కిరణ్‌కుమార్ నాయుడు ఆకస్మిక దాడి చేసి ఎవర్న అప్పలనాయుడు వద్ద నుంచి 19 లిక్కర్‌బాటిళ్లను పట్టుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీతంరాజు సుధాకర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన కాపు సామాజిక వర్గం



విశాఖపట్న, మార్చి 10, ప్రభాతవార్త

వైసీపీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపునకు మద్దతుగా కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు గ్రాడ్యుయేట్‌లు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంపూర్ణ సంఘీభావ మద్దతు ప్రకటిస్తూ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. విశాఖ బొత్సా స్వేర్ కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గ్రాడ్యుయేట్‌లు అందరిక పరిచయం చేయడం ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేశారు అనంతరం ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు బిసిలను అందులో రాష్ట్రంలో అత్యధిక ఓటు బ్యాంక్ కలిగియున్న కాపులను కేవలం ఎలక్షన్‌లో గెలిపించే కాగితపు సిరా ఓటు బ్యాంకు గానే చూశాయనే విషయం అందరికి తెలిసిన విషయమే అదే నేటి వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బదదీసీలను బ్యాక్ వర్డ్ క్యాస్ట్ అని కాకుండా బ్యాక్ బోన్‌గా చూసి పదవులలో 60శాతం నుంచి 70శాతం వరకు బీసీలకు ఇచ్చి వారికి పెద్దపీట వేసారని బిసిలకు పదవుల్లో పెద్దపీట వేసారని చెప్పడానికి రాష్ట్రంలో ఉన్నత పదవులు బిసిలలో అందరితో పాటు కాపులకు ఇచ్చారని అంతేకాకుండా మా విశాఖలో కాపు సామాజిక భవనం నిర్మాణంకి స్థలంతో పాటు నిధులు కేటాయించండి అని వినతి సమర్పించినప్పుడు వెంటనే స్పందించి విశాఖ జిల్లాకు గాను అతిపెద్ద నియోజకవర్గం అయిన భీమిలి ఎండాడలో స్థలంతో పాటు సుందరీకరణమైన మైళిక సదుపాయాలను కేటాయించడం జరిగిందని ఇలా చేయడం జగన్‌మోహన్‌రెరడ్డికే చెందిందని పై విషయాలు గుర్తెరిగి మనమంతా సీతంరాజు సుధాకర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అందరికి చెప్పి వేయించి మన ఉత్తరాంధ్ర అభివృద్ధిఅనే దృడ సంకల్పంతో సుధాకర్‌ని గెలిపించి విశాఖను పరిపాలనా రాజధానిగా తెస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కానుకగా ఇచ్చే బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు.

## ఆర్థికంగా వెనుకబడిన గిరిజన ప్రాంతాలకు చెందిన 540 మందికి స్వయం ఉపాధి శిక్షణ



విశాఖపట్నం, మార్చి 10, ప్రభాతవార్త

ఆర్థికంగా వెనుకబడిన గిరిజన ప్రాంతాల ప్రజలు తమ కాళ్ళు మీద తాము నిలబడాలని సొంతంగా ఆదాయాన్ని ఆర్జించాలనే ఉద్దేశంతో విశాఖ ఉక్కు కర్మాగారం యొక్క కార్పొరేటర్ సంస్థ అయిన ఆర్‌ఎన్‌ఐఎల్ అల్లూరి సీతారామారాజు జిల్లాలోని గిరిజన ప్రాంతాలకు చెందిన 540మందికి వారి వారి స్వంత గ్రామాలలో ఆదాయ గడించే నైపుణ్యాలలో నైపుణ్యాభివృద్ధి శిక్షణకు అందించింది. కటింగ్, టైలరింగ్, డ్రెస్ మేకింగ్ లో 200మంది లబ్ధిదారులకు , అడ్డా లీఫ్ ప్లేట్ (విస్తరాకు) తయారీ లో 260 మంది లబ్ధిదారులకు శిక్షణ ఇచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని నడిమివలస వలసి, బల్లిమామిడి, మాలివలస, చొంపి, పాకనకుడి, మలిసింగారం కొండిబ, శివలింగపురం, గెడ్డంపుట్టు, తుంపాడ రాములపుట్టు, వర్ధనపల్లి, కడలి గిరిజన గ్రామలకు చెందిన 540 మంది గిరిజనులకు కార్పొరేట్ పర్యావరణ బాధ్యతలో భాగంగా శిక్షణ ఇవ్వాడానికి ఆర్‌ఎన్‌ఐఎల్ రూ. 19.98 లక్షలు వెచ్చించింది. లబ్ధిదారులకు అవసరమైన నైపుణ్యాలను నైపుణ్యాభివృద్ధి , వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని జన శిక్షన్ సంస్థాన్ ద్వారా శిక్షణ ఇప్పించడం జరిగింది. డిసెంబర్ -2022లో ప్రారంభమైన శిక్షణా కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయి, లబ్ధిదారులకు వారివారి నైపుణ్యాలను అంచనా వేసి కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన వారికి సర్టిఫికేట్స్ శుక్రవారం అందజేశారు. టి వి రమణారావు (కార్పొరేటర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) ఆర్‌ఐఎన్‌ఎల్ శిక్షణా పూర్తి చేసిన లబ్ధిదారులకు సర్టిపికేట్స్ అందజేశారు. నిరుపేద గిరిజనుల తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ వారికి ఆర్థికంగా సహాయపడే అవసరమైన శిక్షణను అందించినందుకు ఆర్‌ఎన్‌ఐఎల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

## విద్యుత్ వాహనాలలో పవర్ ఎలక్ట్రానిక్స్‌పై గీతం వర్క్‌షాప్



రుషికొండ, మార్చి 10, ప్రభాతవార్త

విద్యుత్ వాహనాలలో పవర్ ఎలక్ట్రానిక్స్, సంప్రదాయేతర ఇందన వనరుల పాత్రపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్స్ ఎలక్ట్రికల్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఇఇసిఇ) విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల వర్క్‌షాప్‌ను శుక్రవారం ఐఐటీ గాంధీనగర్ ప్రొఫెసర్ డాక్టర్ కె రాఘవన్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు విద్యుత్తు వాహన రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులనను ఆయన వివిరించారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌కు పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా ఇంజనీరింగ్ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని సూచించారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సి విజయశేఖర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగాల మధ్య అంతర్ పరిశోధనలు అవసరమన్నారు. ఇఇసిఇ విభాఇగం అధిపతి ప్రొఫెసర్ జె బి సెవిన్‌స్టైన్ మాట్లాడుతూ విద్యుత్ వాహనాల వినియోగం పెరగనున్న కారణంగా విద్యుత్తు డిమాండ్‌ను తట్టుకోవడానికి సంప్రదాయేతర ఇందన ఉత్తత్ని, విద్యుత్ నిలవ సామర్థ్యం పెంపుదల అవసరమన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌నకు కోఆర్డినేటర్‌లుగా ఎమ్ ఇబ్రహీమ్, కె అరవింద్‌కుమార్, వవ్యహరించారు. దేశంలోని పలు ప్రాంతాల నుంచి అధ్యాపకులు, పారిశ్రామిక నిపుణులు పాల్గొన్నారు.

## ఫుడ్ ప్రోసెసింగ్ రంగంలో అపార అవకాశాలు


### ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి



ఏయూ, మార్చి 10, ప్రభాతవార్త

ఫుడ్ ప్రోసెసింగ్ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయనని ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఎంఎస్‌ఎంఈ డెవలప్‌మెంట్ ఫెసిలిటేషన్ ఆఫీస్, ఏయూ ఐపిఆర్ చెయిర్ ఏపీ చాంబర్స్ టీం ఇండస్ట్రీయల్ కన్సెలెన్సీ సంయుక్తంగా నిర్వహించిన ఫుడ్ ప్రోసెసింగ్ ఇండస్ట్రీస్ పై జాతీయ వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఫుడ్ ప్రొడక్షన్ రంగంలో నూతన ఆవిష్కరణలు చేపట్టాలన్నారు డిఎఫ్‌ఆర్‌ఎల్ ఏపీ ఫుడ్ సొసైటీతో సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. నేడు నూతన ఆలోచనలతో వచ్చే యువతకు ఆర్థిక సహాకారం అందించడానికి అనేక పెట్టుబడిదారులు సిద్ధంగా ఉన్నారు. ఆహార ఉత్పత్తి రంగనాఇకి డిమాండ్ పెరుగుతూ వస్తోందన్నారు. ఏయూ పూర్వ రిజి స్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్ మాట్లాడుతూ ఆహార కొరత లేకుండా వృధా నియంత్రిస్తూ వ్యవసాయ రంగానికి లాభదాయకంగా ఫుడ్ ప్రోసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు కావాలన్నారు. ఏపీ చాంబర్స్ అధ్యక్షుడు పూడా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కొత్త ఆలోచనలతో పనిచేసేవారికి వైవిధ్యమైన అవకాశాలు ఉన్నాయన్నారు. నేడు మార్కెటింగ్ సదుపాయాలు వనరులు పెరిగాయన్నారు. యూబిఐ అధికారి సింహాచలం మాట్లాడుతూ యువత పారిశ్రామిక వేత్తలుగా మారాలన్నారు. ఉపాధికోసం ఎదురుచూడకుండా ఉపాధి కల్పించే దిశగా ఆలోచన చేయాలని సూచించారు. నెట్‌వర్కింగ్ నిపుణుడు మిధున్ మాట్లాడుతూ వ్యాపార విస్తరణ, నిర్వహణలో నెట్ వర్కింగ్ ఎంతో కీలకమన్నారు. శ్రావణ్‌షిప్పింగ్ అధినేత జి సాంబశివరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్రప్రాంతంలో సహజ వనరుల అధికంగా ఉంటాయన్నారు. ఎగుమతులు చేసుకునే స్థాయికి యువతరం ఎదగాలన్నారు. టీం ఇండస్ట్రీయల్ కన్సల్టెన్సీ ఎండిడి మధుసూధన రావు మాట్లాడుతూ ఎదగాలనే ఆకాంక్ష నూతన సంస్థల ఏర్పాటుకు నాందిగా నిలుస్తుందన్నారు. విలువను జోడించడం మార్కెటింగ్ చేయడం వ్యాపార అభివృద్ధికి కీలకంగా నిలుస్తాయన్నారు. వేస్టేజీని నియంత్రించాలని సూచించారు ఎంఎస్‌ఎం ఈ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంచార్జ్ జి వి ఆర్ నాయుడు సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యంపై అవగాహన సదస్సు



జగదాంబ, మార్చి 10, ప్రభాతవార్త

నగరంలోని 19వ వార్డు పెదజాలారిపేటలో గల అంగన్‌వాడీ కేంద్రంలో బాలికల యుక్తవయసునుండి మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలుసూచనలు,అంన్వాడీ సెంటర్‌లో వాసవ్యా మహిళా మండలి కుసాల్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో న్యుత్రీషన్ డేమొఇన్‌స్ట్రేషన్ యాక్టివిటి వారు అవగాహనకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ యుక్తవయసు వచ్చిన బాలకలకు,గర్భిణీలకు అలాగే బాలింతలకు, నెలసరులు ఆగిపోయిన మహిలలకువారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాన్న నిర్వహించారు. ప్రతి ఒక్కరూ వారి వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలనితెలిపారు. రోజువారు తీసుకునే ఆహారంలో పోషకాలు అధికంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. రాగిపిండితో ఉప్మా ఎలా తయారుచేసుకోవాలో క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో కుశాల్‌ప్రాజెక్ట్‌కమ్యూనిటీ కో ఆర్డినేటర్ షర్మిల, ప్రసన్న అంగన్వాడీ టీచర్ పార్వతి, విజయలక్ష్మిదేవి, ఎఎన్‌ఎం రేఖ, హెచ్‌వి ఆశా కార్యకర్త పాల్గొన్నారు.



విశాఖ నగరంలో ఏ 1 కన్వెన్షన్ హాలులో శుక్రవారం జరిగిన విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాల ఇన్‌చార్జి వైవి సుబ్బారెడ్డి పిఎ దశరథరెడ్డి వివాహ వేడుకలో పాల్గొన్న ప్రముఖులు, అతిరథ మహారథులు (ప్రభాతవార్త, విశాఖపట్నం)

## గీతంలో రహదారి భద్రతా ర్యాలీ




రుషికొండ, మార్చి 10, ప్రభాతవార్త

రహదారి ప్రమాదాలను నివారించడానికి యువతలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగించడానికి జాతీయ భద్రత వారోత్సవాలలో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం రహదరారి భద్రత ర్యాలీని నిర్వహించారు. గీతం జాతీయ సేవా విభాగం (ఎన్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీని గీతం సెక్యూరిటీ డైరెక్టర్ బివి రమణకుమార్, ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ట్రాఫిక్ నిబంధనలను గౌరవిస్తూ, హెల్మెట్, సిటుబెల్టు ధరించడం, వాహనాలు నడిపే సమయంలో సెల్‌ఫోన్ వాడకాన్ని నివారించడం వంటి భద్రత చర్యల ద్వారా ప్రయాదాలు జరగకుండా నివారించవచ్చునని పేర్కొన్నారు. మితిమీరిన వేగంతో యువత వాహనాలు నడపడం మానుకోవాలని వ్యక్తిత్వ వికాసంపై దృషిట పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎసస్ ప్రోగ్రామ్, ఆఫీసర్ డాక్టర్ కె ఎల్ సురేష్‌కుమార్, డాక్టర్ టి దుర్గారావు, డాక్టర్ ఆర్ గోపీనాథ్, డాక్టర్ కె సురేష్, టి మాలతి, గీతం సేస్టి విభాగం అదికారి కె పి చక్రధర్ తదితరులు పాల్గొన్నారు. గీతం ఎన్‌సిసి కేడెట్‌లు, సెక్యూరిటీ విభాగం సిబ్బంది పాల్గొని రహదారి భద్రతపై బోర్డులను, బ్యానర్‌లను ప్రదర్శించారు.

## వేపాడ చిరంజీవిరావును గెలిపించాలి

జగదాంబ, మార్చి 10, ప్రభాతవార్త

మాజీ మంత్రివర్యులు, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు సూచనలమేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్రమహిళ అధికార ప్రతినిధి డా ఈతలపాక సుజాత,వార్డు అధ్యక్షులు గంట్యాడ వీరుబాబు, సెక్రటరీ ఎం.దేవి, 55వ వార్డులోని 265బూత్ పరిధిలో గల ఓటర్లను కలిసి ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు మొదటిప్రాధాన్యత ఇచ్చి ఓటువేసి గెలిపించాల్సిందిగా కోరారు.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
VISAKHAPATNAM
PUBLIC NOTICE
E-File No. 336250, Dt.10-03-2023

The Commissioner, Greater Visakhapatnam Municipal Corporation, Visakhapatnam has approved Road development plan showing the proposed 60'-0" MP Road from Marikavalasa Rajiv Gruhakalpa (NH-16) Road to GVMC Dumping Yard(NH-16) in Sy.no. 78 to 80, 177, 178, 182, 185 to 188 of Paradesipalem Village as per G.O. Ms. No. 180 MA & UD, dt.01.10.2020.

Hence, the general public are here by informed to submit their objections/ suggestions if any, in this regard within 15 days from the date of publication of this notification to Zonal Office, Zone-II, Madhurawada, GVMC pertaining to the above approval of 60'-0" Master Plan Road from Marikavalasa Rajiv Gruhakalpa (NH-16) Road to GVMC Dumping Yard(NH-16) failing which it will be considered that there are no objections/suggestions etc., and the above approval of Road Development Plan (RDP) will be processed as per rules.

S/d- Commissioner,
GVMC, Visakhapatnam


## ఎమ్మెల్సీ అభ్యర్థి శీతంరాజు సుధాకర్‌ను గెలిపించండి

### మార్కెట్ యార్డు చైర్మన్ పలక రవియశోద



అనకాపల్లి, మార్చి 10, ప్రభాతవార్త

వ్యవసాయ మార్కెట్‌యార్డ్ అనకాపల్లిలోఉన్న వ్యవసాయ మార్కెట్ కార్యాలయం, యుకో బ్యాంక్,వ్యవసాయ శాఖ, ఆడిట్‌ఆఫీస్, వ్యవసాయ భూ పరీక్షకేంద్రాల్లో వ్యవసాయ మార్కెట్‌యార్డ్ అధ్యక్షురాలు పలకా యశోద రవి ఆధ్వర్యంలో శనివారం రాష్ట్రపరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సూచనలతో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా పోటీచేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కరకసోమునాయుడు, వైయస్సార్ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి పలకారవి, దాడి కుమారు, మార్కెట్‌కమిటి డైరెక్టర్లు, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని పట్టభద్రుల దగ్గరకు వెళ్ళి సీతంరాజుసుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు.

## ఘనంగా సావిత్రిభాయిపూలే 126 వర్ధంతి



జగదాంబ, మార్చి 9, ప్రభాతవార్త

స్వర్గీయ సావిత్రిభాయిపూలే 126వ వర్ధంతిని దళిత సేన కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళితసేన రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్ గొల్లమాల అప్పారావు సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1897లో సావిత్రిబాయి పూలే మరణించినప్పుడు ఆమె వయసు 66 ఏళ్ళు. ఆమె భాతికఖాయానికి ఆమె దత్తత కొడుకు అతిమ సంస్కారాలు జరిపించారని ఆయన పేర్కొన్నారు.పాఠశాలలు కేవలం బ్రాహ్మణ పిల్లలకే పరిమితమైన రోజుల్లో జ్యోతిభాపూలే నిమ్నజాతుల పిల్లల కోసం పాఠశాలలు స్థాపించారని, ఆ తర్వాత సావిత్రిబాయి పూలే మహిళలకోసం ఒకప్రత్యేక పాఠశాలను స్థాపించారన్నారు.ఆ విధంగానే ఆమె భారతదేశంలో స్థాపించబడిన మొదటి మహిళా పాఠశ్శాల అధ్యాపకురాలిగా చరిత్రపుటల్లో స్థానం సాధించుకున్నారని కొనియాడారు.దళిత, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ కుఅల మహిళల ఐక్యతోసంమతాలకు చోటు కల్పించేవారు. ఆమె స్కూల్ ద్వారానే ఫాతిమాషేక్ అనే యువతి తొలి ముస్లిం మహిళా అధ్యాపకరాలిగా చరిత్రకెక్కడం చెప్పుకోదగ్గ విషయమని గొల్లమాల అప్పారావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళితసేన సిటి కన్వీనర్ గొల్లమాల మీనా, సిటి ప్రెసిడెంట్ పుచ్చా కామేశ్వరరావు,వైస్‌ప్రెసిడెంట్ తాడిపూడి సీతారామ్,కార్యదర్శి పట్నాల ఝాన్సీరాణి, జనరల్ సెక్రటరీ మల్లిఖార్జునరావు, రాంజీ అభ్యుదయ సేవాసంఘం ప్రతినిధులు గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార జోరు



ఆరిలోవ, మార్చి 10, ప్రభాతవార్త

ఆరిలోవ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. ఈమేరకు శుక్రవారం 12వ వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో 9,12,13 వార్డులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయాన్నే వాకర్స్ అసోసియేషన్ సభ్యులను, వాలీబాల్ అసోసియేషన్ సభ్యులను, గ్రాడ్యుయేట్స్‌ను కలిసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుడుమూరి గోవింద్, ఏడువాక సన్యాసిరావు, గాడి సత్యం, ఒమ్మి పోలరావు, ఈగల కొండలరావు, పోతిన భరత్ తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే సూచనప్రాయంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు ఋణగ్రహీత(లు): (1) M/s ఇన్ఫినిటి షిప్పింగ్ & ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం: 7-5-42, 1వ అంతస్తు, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఎదురుగా, పాండురంగాపురం, విశాఖపట్నం-530003. (2) శ్రీ. నరవ రాజశేఖర్, తండ్రి: ఎన్ అప్పారావు, అక్షయ ఆస్పిరా, ఫ్లాట్ నెం.112, గ్రౌండ్ ఫ్లోర్, డి.నెం: 7-17-7/ఎ92, ప్లాట్ నెం. ఎమ్ఐజి-66, కిర్లంపూడి లేఅవుటు, వాల్తేరు వార్డు, విశాఖపట్నం-530017. (3). శ్రీ. నరవ అప్పారావు, తండ్రి: లేటు గురువులు, డి.నెం: 14-15-17/3, శ్రీ రామ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 4, గ్రౌండ్ ఫ్లోర్, గోఖలే రోడ్డు, మహారాణిపేట, విశాఖపట్నం-530002. (4). శ్రీమతి. నరవ అనురాధ, భర్త: ఎన్ అప్పారావు, శ్రీ రామ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 4, గ్రౌండ్ ఫ్లోర్, గోఖలే రోడ్డు, మహారాణిపేట, విశాఖపట్నం-530002. (5). శ్రీమతి. పి పి హేమ శ్రీదేవి, భర్త: పి ఆర్ జె శ్రీనివాస రాజు, డి.నెం: 49-54-23, గ్రీన్ పార్క్ కాలనీ, బి ఎస్ లేఅవుటు, సీతమ్మధార, విశాఖపట్నం-530013. (6). శ్రీ. పి ఆర్ జె శ్రీనివాస రాజు, తండ్రి: పి హరినాథ రాజు, డి.నెం: 49-54-23, గ్రీన్ పార్క్ కాలనీ, బి ఎస్ లేఅవుటు, సీతమ్మధార, విశాఖపట్నం-530013. (7). శ్రీమతి. నరవ సుధా రాణి, భర్త: ఎన్ రాజ శేఖర్, అక్షయ ఆస్పిరా, ఫ్లాట్ నెం.112, గ్రౌండ్ ఫ్లోర్, డి.నెం: 7-17-7/ఎ92, ప్లాట్ నెం. ఎమ్ఐజి-66, కిర్లంపూడి లేఅవుటు, వాల్తేరు వార్డు, విశాఖపట్నం-530017. (8). శ్రీమతి. చిట్టూరి జానకీరామ్, భర్త: సిహెచ్ ఎస్ ఆర్ ప్రసాద్, డి.నెం: 10-3-8/51, ఫ్లాట్ నెం 508, కైలాసమెట్ట, విశాఖపట్నం-530003. (9). శ్రీమతి. డి లక్ష్మి దేవి, భర్త: దంతులూరి వెంకట రామరాజు, ఫ్లాట్‌నెం. 2, డి.నెం.7-5-42, పాండురంగాపురం, విశాఖపట్నం-530003. (10). శ్రీ. డి వెంకట రామ రాజు, తండ్రి: సూర్యనారాయణ, ఫ్లాట్ నెం. 2, డి.నెం.7-5-42, పాండురంగాపురం, విశాఖపట్నం-530003. (11). శ్రీమతి. పేరిచర్ల వెంకట సుబ్బలక్ష్మి, భర్త: పి హరినాథ రాజు, డి.నెం: 49-54-23, గ్రీన్ పార్క్ కాలనీ, బి ఎస్ లేఅవుటు, సీతమ్మధార, విశాఖపట్నం-530013. (12). శ్రీ. పేరిచర్ల హరినాథ రావు, తండ్రి: శ్రీ పి జోగి రాజు, డి.నెం: 49-54-23, గ్రీన్ పార్క్ కాలనీ, బి ఎస్ లేఅవుటు, సీతమ్మధార, విశాఖపట్నం-530013 వారి నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తేది.28.02.2023 నాటికి చెల్లించవలిసిన బకాయి రూ. 44,42,84,400.70 పై. (అక్షరాల నలభై నాలుగు కోట్ల నలభై రెండు లక్షల ఎనభై నాలుగు వేల నాలుగు వందల రూపాయలు మరియు డబ్బై పైసలు మాత్రమే) దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 28.03.2023 న విక్రయించబడుతుందని ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది.

సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1: జీవిఎమ్‌సి, విశాఖపట్నం, వాల్తేరు వార్డు, నౌరోజి రోడ్డు, టిఎస్ నెం. 1196, బ్లాక్ 56, గోకుల్ కాంప్లెక్స్, గ్రౌండ్ ఫ్లోర్‌లో 500 చ॥అ॥ ప్లింత్ ఏరియా, డి.నెం: 14-1-12/5 కలిగిన, శ్రీమతి. ఎస్ అనురాధకు చెందిన కమర్షియల్ ఫ్లాట్ నెం.GF-3. స్థలానికి హద్దులు: తూర్పు: బహిరంగ ప్రదేశం, పడమర: వరండా, ఉత్తరం: బహిరంగ ప్రదేశం, దక్షిణం: ఆఫీసు స్పేస్ నెం.2.

రిజర్వుధర: రూ. 28,22,000/- ధరావత్తు: రూ. 2,82,200/- బిడ్ పెంపుదల: రూ. 25,000/-

ఆస్తి నెం.2: జీవిఎమ్‌సి, విశాఖపట్నం-530001, వెలంపేట, బ్యారక్స్ గ్రౌండ్స్ దగ్గర, కల్లుపాకలు ఏరియా, బౌదార రోడ్డు, మార్కెట్ వార్డు, బ్లాక్ నెం. 5, టిఎస్ నెం. 137/పి, డి.నెం: 27-20-21, శ్రీ. ఎస్ అప్పారావుకు చెందిన 251.01 చ॥గ॥ స్థలం ఏరియా, 2702 చ॥అ॥ బిల్టప్ ఏరియా, బిల్డింగ్ ఫ్రంట్ ఎండ్‌లో ఫస్ట్ మరియు సెకండ్ ఫ్లోర్స్ + ఒక గొడౌన్ గల రెసిడెన్షియల్ కాంప్లెక్స్. స్థలానికి హద్దులు: తూర్పు: కె కాళీదాస్ & ఇతరులకు చెందిన ఇల్లు, పడమర: ఇతర పార్టీ యొక్క ఆస్తి & 4వ పార్టీ యొక్క ఎస్ వెంకట రమణ డి షెడ్యూలు ఆస్తి (ప్లాన్‌లోని సి మార్క్ ఆస్తి), ఉత్తరం: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: ఉమ్మడి కాలువ.

రిజర్వుధర: రూ. 1,50,00,000/- ధరావత్తు: రూ. 15,00,000/- బిడ్ పెంపుదల: రూ. 1,50,000/-

ఆస్తి నెం.3: జీవిఎమ్‌సి లిమిట్స్, విశాఖపట్నం, వాల్తేరు వార్డు, కిర్లంపూడి లేఅవుటు, టిఎస్ నెం. 985, ప్లాట్ నెం. MIG 66 నందు 891.0 చ॥గ॥ మొత్తం విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 89.10 చ॥గ॥ వాటా స్థలంతో మొత్తం స్థలంలో నిర్మించిన అక్షయ ఆస్పిరా, గ్రౌండ్ ఫ్లోర్‌లో 2850 చ॥అ॥ మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 100 చ॥అ॥ విస్తీర్ణం గల రెండు కార్ పార్కింగ్ ఏరియాలు మొత్తం 200 చ॥అ॥, డి.నెం: 7-17-7/A/(2), అసెస్‌మెంట్ నెం. 100002/00358 కలిగిన, మెస్సర్స్ ఇన్ఫినిటి షిప్పింగ్ & ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఫ్లాట్ నెం. 112. స్థలానికి హద్దులు: తూర్పు: కొంతమేర ఫ్లాట్ నెం. 111, కొంతమేర లిఫ్ట్, కొంతమేర ఒపెన్ డక్ట్ & కొంతమేర మెట్లు, పడమర: బహిరంగ ప్రదేశం, ఉత్తరం: బహిరంగ ప్రదేశం, దక్షిణం: బహిరంగ ప్రదేశం.

రిజర్వుధర: రూ. 1,80,00,000/- ధరావత్తు: రూ. 18,00,000/- బిడ్ పెంపుదల: రూ. 1,50,000/-

ఆస్తి నెం.4: జీవిఎమ్‌సి, విశాఖపట్నం, వాల్తేరు వార్డు, సిబిఎమ్ కాంపౌండ్, విఐపి రోడ్డు, ఫ్లాట్ నెం 40 నుండి 44, 55 నుండి 59 & 102, మొత్తం 2923 చ॥గ॥లో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 54 చ॥గ॥ స్థలం వాటాతో అందులోని మొత్తం స్థలంలో నిర్మించిన MVR's వినాయగర్ ట్రేడ్ సెంటర్, నార్త్ వెస్ట్ పార్ట్, లెవల్-8, 7వ అంతస్తు, కమర్షియల్ స్పేస్ 2568 చ॥అ॥, డి.నెం: 9-13-45/2/9/1(54), శ్రీ. నరవ రాజశేఖర్‌కు చెందిన షోరూమ్ నెం. A. స్థలానికి హద్దులు: తూర్పు: వరండా, మెట్లు, షోరూమ్ నెం. ఎ మిగతా భాగం, పడమర: సైడ్ సెట్ బ్యాక్ స్పేస్, ఉత్తరం: రేర్ సెట్ బ్యాక్ స్పేస్, దక్షిణం:షోరూమ్ నెం. ఎ మిగతా భాగం

రిజర్వుధర: రూ. 1,92,00,000/- ధరావత్తు: రూ. 19,20,000/- బిడ్ పెంపుదల: రూ. 2,00,000/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ www.mstcecommerce ద్వారా నిర్వహించబడును.
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp దర్శించండి మరియు బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ & రిజిస్ట్రేషన్ దయచేసి క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో రూలు 8 (6) / రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8 (6)/ రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది : 09.03.2023
స్థలం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం

## పెదబయలు గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన గురుకులం జాయింట్ సెక్రటరీ ప్రభాకర్



పాడేరు, మార్చి10,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు గిరిజన సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో గురువారం రాత్రి ఏకడమిక్ కేలండర్ పర్యవేక్షణకు తాడేపల్లి గిరిజన గురుకులం జాయింట్ సెక్రటరీ ప్రభాకర్ నోడల్ ప్రిన్సిపాల్ మూర్తి కన్వీనర్ ప్రిన్సిపల్ ధర్మారాజు అరకు వేలీ తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు క్రమశిక్షణ తీరును అలాగే పదవ తరగతికి బోధన చేస్తున్న ఉపాధ్యాయుల లెస్సన్ ప్లాన్, టీచింగ్ డైరీ లను విద్యార్థుల నోట్స్‌లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పదవ తరగతి గదిలో విద్యార్థులకు పరీక్షల పట్ల టెన్/టెన్ సాధించుటకు సలహాలు సూచనలు అందించారు. వందశాతం ఫలితాలు సాధించడమే ప్రధాన లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. పెదబయలు ఉపాధ్యాయులు తరుపున రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు శాకిర్, రామకృష్ణ వాట్స్ ఆఫ్ లో పెట్టిన వినతిపత్రం ప్రభాకర్ డిఎకీ ప్రిన్సిపాల్ డి.శంకర్‌రై ఆధ్వర్యంలో వినతి పత్రం ఇస్తూ సమాన పనికి సమాన వేతనం, 12 నెలలకు ఇప్పించాలనీ, గురుకులం బైలాష్ ప్రకారంగా 3 నుండి 5ఏళ్లు సర్వీసు పూర్తి చేసిన గెస్ట్, సిఆర్టీ 1663 మందికి సిఆర్టీ పదోన్నతి కల్పించాలని హెల్త్ కార్డులు, టీచర్లు గుర్తింపు కార్డులు ఇవ్వాలని రాష్ట్రంలో, ఎప్పుడు బదిలీలు జరిగిన ఆర్డర్ కాఫీతో బలిచేయాలని నోటి మాట పద్ధతి కాదని ఉన్నత అధికారులు దృష్టికి, బిఓజి లోమా సమస్యల సాధనకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. మమల్ని ఆఫ్కాస్ ఉపాధ్యాయులుగా గుర్తించడం లేదని వర్కర్స్ జాబితాలో పెట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించకుండా అధికారులు తప్పు చేశారని అఫ్కాస్ నుండి బయటపడి, మెరుగైన గౌరవం కల్పించాలని రాష్ట్రప్రభుత్వం గిరిజన విద్య కోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తుంది కానీ విద్యనందించే ఓఎస్ అని పిలవబడే ఉపాధ్యాయులకు పి అర్ సి వేతనాలు అమలు చేయాలని నోడల్ ప్రిన్సిపాల్ శ్రీమూర్తి కన్వీనర్ ప్రిన్సిపల్ ధర్మరాజు అల్లూరి జిల్లా, (పాడేరు) స్థానిక ప్రిన్సిపల్ డీ శంకర్రావు, ధర్మారాజు (పాడేరు) ప్రభాకర్ ఆల్లూరి జిల్లా జాయింట్ సెక్రటరీ కోరారు.

## సాధువులు భోజనాలు ఏర్పాటు



పాడేరు, మార్చి10,ప్రభాతవార్త

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి పుట్టినరోజు సందర్భంగా జిల్లా వి216ఎ రీజయన్ 6 విసి పాడేరు హిల్స్ శ్రీమోదకొండమ్మ అమ్మవారి ఆలయం వద్ద సాధువులకి భోజనాలు ఏర్పాటు చేశారు. అధ్యక్షుడు పి.సంతోష్, సెక్రటరీ పి.రమేష్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల ఫరిధిలో రెండు రోజులు డ్రై డే : జిల్లా కలక్టర్



పాడేరు, మార్చి 10, ప్రభాతవార్త

జిల్లాలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల ఫరిధిలో రెండు రోజుల పాటు డ్రై డేగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. 13న పోలింగ్ జరగనున్నందున 11వ తేదీ సాయంత్రం 4గంటల నుండి 13వ తేదీ పోలింగ్ ముగిసే వరకు సాయంత్రం 4గంటల వరకు పాడేరు డివిజన్ పరిధిలో గల 11 మండలాలలో పోలింగ్ కేంద్రాల పరిధిలో 19 రిటైల్ అవుట్‌లెట్లు, అరకు మండల ఫరిధిలో గల హరిత వేలీ రిసార్ట్స్, హరిత హిల్ రిసార్ట్స్, అనంతగిరి మండలంలో హరిత వేలీ రిసార్ట్స్, టైడా జంగిల్ బెల్స్‌లో హరిత రిసార్ట్స్‌లో గల టిడి-1 లైసెన్స్ షాపులకు ఈ డ్రై డే వర్తిస్తుందని, 11వ తేదీ సాయంత్రం 4గంటల నుండి 13వ తేదీ పోలింగ్ ముగిసే వరకు సాయంత్రం 4గంటల వరకు షాపులు మూసివేయాలని కలెక్టర్ ఉత్తర్వులలో ఆదేశాలు జారీ చేశారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు విజయానికి విస్తృత ప్రచారం



పాడేరు, మార్చి 10,ప్రభాతవార్త

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఉత్తరాంధ్ర అభివృద్ధికి పట్టభద్రులు సహకరించాలని కోరుతూ శుక్రవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా పాడేరు మండలంలో ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి ప్రచారం ముమ్మరంగా చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బుక్కా జగదీష్, దుంబేరి విశ్వనాథం, దప్పొడి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## వేపాడ చిరంజీవిరావును గెలిపించాలి



యలమంచిలి, మార్చి 10 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు సూచన మేరకు సోమలింగపాలెం గ్రామంలో పట్టభద్రులను గవర్నమెంట్ హైస్కూల్ టీచర్ సచివాలయ సిబ్బంది ఎమ్మెల్సీ ఓటు వేయమని ప్రచారం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బలపరచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవి రావు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా పట్టభద్రులను ప్రభుత్వ ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్ల నానాజీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్.ఎస్ నాగేశ్వర రావు టౌన్ బిజెపి రామకృష్ణ క్లస్టర్ ఇన్‌చార్జ్ శ్రీనివాసరావు, గొర్లె బాబురావు గుర్రాల రాము, శ్రీను, కర్రి స్వామిరాజు విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

## జాతీయ మహిళా న్యాయ సహాయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం



యలమంచిలి, మార్చి 8 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో కోర్టు సముదాయంలో శుక్రవారం జాతీయ మహిళా న్యాయ సహాయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ ఏ సాయికుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలకు చట్టాల గురించి ప్రతి ఒక్కరికి తెలుసుకునే బాధ్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ వెంకట్రావు, బార్ అసోసియేషన్ ప్రతినిధి సత్యనారాయణ, న్యాయవాదులు రామ్మోహనరావు, కేశిరెడ్డి పివి రమణ బార్ కౌన్సిల్ సభ్యులు వైఎస్సార్ క్రాంతి పారా అధికారి రాణి మహిళా పొదుపు సంఘాల సభ్యులు ద్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## యువతే తెలుగుదేశానికి వెన్నెముక : టీడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, మార్చి 10, ప్రభాతవార్త

వచ్చే ఏడాది జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి యువత ప్రధాన భూమిక పోషించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజక వర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి జోన్ 3వ వార్డు తెలుగు యువత అధ్యక్షులు కనకల అప్పలనాయుడు 41వ జన్మదిన వేడుకలు భీమిలి పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు కనకల అప్పలనాయుడుని శాలువ, పూలమాలల తో సత్కరించిన అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఇక ఏడాది కాలా కీలకమని అన్నారు. ముఖ్యంగా యువత నేడేమంటే ప్రధాన భూమిక పోషించాలని అన్నారు. ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న కనకల అప్పలనాయుడు యువత తో అనుక్షణం మమేకమై వారందరికి అండగాఉంటూ పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని అన్నారు. స్థానిక సమస్యలమీద అనునిత్యం స్పందిస్తూ వాటిని పరిష్కరించడంలో కీలకభూమిక పోషిస్తూ అందరి గుండెల్లో సుస్థిరమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. ఇంకా భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ నుండి మరెన్నో పదవులు పొందాలని, ఇలాంటి జన్మదినాలు కుటుంబ సమేతంగా ఎన్నో జరుపుకోవాలని గంటా నూకరాజు ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరరావు, మారోజు సంజీవకుమార్, గంటేటి పోలిరాజు, కంచెర్ల కామేష్, కొక్కిరి అప్పన్న, రాజగిరి రమణ, మహేష్, వియ్యపు పోతురాజు, సత్తరవు చిన్న పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా సీతంరాజును గెలిపించండి

చోడవరం మార్చి 10 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించి శాసనమండలికి పంపించాలని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు కరణం ధర్మశ్రీ పట్టభద్రులను పిలుపునిచ్చారు. శుక్రవారం చోడవరం మండల విశాఖ డైరీ పాల సంఘాల అధ్యక్షులు కార్యదర్శులతో సమావేశమైన ఎమ్మెల్యే సుధాకర్‌కి ఓటు వేయాలని అభ్యర్థించారు. సుధాకర్ ఎమ్మెల్సీగా గెలిస్తే ఉత్తరాంధ్ర మరింత అభివృద్ధి చెందగలదని ముఖ్యంగా ఉమ్మడి విశాఖ జిల్లా మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని అందులో చోడవరం నియోజక వర్గానికి అత్యంత ప్రాధాన్యత లభిస్తుందని చెప్పారు. కాబట్టి పట్టభద్రులందరూ ఆలోచన చేసి సుధాకర్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, మాజీ జెడ్పీటీసీ బి.సూర్యనారాయణ, విశాఖ డైరీ ప్రతినిధులు పాల్గొన్నారు.





## వేపాడ చిరంజీవి రావుని గెలిపిద్దాం

### భీమిలిలో పలు ప్రైవేట్ కళాశాలలో ఉపాధ్యాయులను కలిసి ఓటు అభ్యర్థించిన భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు, నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రావి వెంకటేశ్వరరావు



భీమునిపట్నం, మార్చి 10 ప్రభాతవార్త

భీమిలిలో పలు ప్రైవేట్ విద్యాసంస్థలలో ఉపాధ్యాయులను సమావేశపరచి మొదటి ప్రాధాన్యత ఓటు తెలుగుదేశం పార్టీ బలపరిచిన డా.వేపాడ చిరంజీవి రావుకి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వాటర్ మహాశయులను భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు భీమిలి నియోజకవర్గం ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రావి వెంకటేశ్వరరావు ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో భీమిలి రూరల్ మండల పార్టీ ప్రెసిడెంట్ డిఏఎన్ రాజు, ఆనందపురం మండల పార్టీ ప్రెసిడెంట్ బొద్దాపు శ్రీనివాస మూడో వార్డు ఉపాధ్యక్షులు పెంటపల్లి యోగేశ్వరరావు తెలుగు యువత అధ్యక్షులు కనకల అప్పలనాయుడు రెండవ వార్డ్ లీగల్సేల్ అధ్యక్షులు సోడిపిల్లి జయశంకర్ సాయి మూడో వార్డ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొక్కిరి అప్పన్న కాసరపు నాగరాజు తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## వేపాడకు మద్దతుగా ప్రచారం



మాడుగుల మార్చి 10 ప్రభాతవార్త

టిడిపి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు పిలుపునిచ్చారు. శుక్రవారం చోడవరం మాడుగుల టీడీపీ పార్టీ పరిశీలుకులు, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు ఆధ్వర్యంలో ఇన్‌చార్జి పీవీజీ కుమార్, తెలుగుదేశం నేతలు తో కలిసి దేవరాపల్లి మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాల సిబ్బందిని కలుసుకొని అభ్యర్థి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పైలా మాట్లాడుతూ టిడిపి అభ్యర్థి చిరంజీవిరావు పేరు బ్యాలెట్ పేపర్‌లో సీరియల్ నంబర్ 2లో ఉంటుందని ఆ కాలమ్‌లో ఫోటో ఎదురుగా 1 అని వ్రాసి మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని చెప్పారు.

## జాతీయ సంస్థలను కాపాడాలి



మాడుగుల మార్చి 10 ప్రభాతవార్త

దేశంలో భారతీయ కేంద్ర ప్రభుత్వం పని తీరు చాలా అధ్వానంగా ఉందని ఎస్బిఐ స్టేట్ బ్యాంకు ఎల్ఐసి వంటి సంస్థలను ప్రైవేటీకరణ, ఆదానీ సంస్థలలో జరుగుతున్న ఆర్థిక అవకతవకలు వంటి వాటిపై విచారించేందుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ కో-ఆర్డినేటర్ పడాల కొండలరావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అఖిల భారత అధ్యక్షులు మల్లి ఖార్జున ఖర్గే పిలుపు మేరకు పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాలు మేరకు శుక్రవారం సాయంత్రం మాడుగుల గాంధీ పార్క్ వద్ద వున్న ఉన్న భారతీయ స్టేట్ ఖాతాదారుల సేవ కేంద్రం ముందు కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నియోజక వర్గ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ పడాల కొండల రావు మాట్లాడుతూ దేశ ప్రజల ఆస్తి లాంటి భారతీయ స్టేట్ బ్యాంకు మరియు భారతీయ జీవిత బీమా సంస్థల మనుగడ దెబ్బతినెలా సుమారుగా సుమారు లక్ష 20 వేల కోట్ల రూపాయలు అప్పుగా ఆధాని సంస్థలు తీసుకొని ఆర్థిక నేరానికి పాల్పడ్డారని గడిచిన 9 సంవత్సరాలుగా బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దొడ్డి దారిలో అప్పులు ఇప్పిస్తుంది అని అనేక మార్లు రాహుల్ గాంధీ చెప్పిన విషయం ఆధాని సంస్థలపై హిండెన్ బర్గ్ జరిపిన పరిశోధన నివేదికలో తేటతెల్లమయ్యిందని విమర్శించారు. పెట్రోల్ డీజిల్ ఇంజన్ ఆయిల్ వంటనూనె నిత్యవసర వంటి సరుకులపై అధిక రేట్లు పెంచి ప్రజలపై భారాన్ని మోపుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు భీమర శెట్టి భవాని, ఎస్సి సెల్ నియోజక వర్గ నాయకులు బుడ బండి రాజు, మండల బీసీ సెల్ అధ్యక్షులు బాలి బోయిన అప్పారావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్టా అమరయ్య గుప్త, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు నాని, పొట్ల కళ్యాణం ములగపాక రాము పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం సద్వినియోగపరుచుకోండి



చోడవరం మార్చి 10 ప్రభాతవార్త

పశువుల్లో గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తు చర్యల్లో భాగంగా నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని ఆడి రైతులందరూ మర్చిపోవాలని చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాకు సత్యారావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం గోవాడ గ్రామంలో వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభిస్తూ రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. పశు వైద్యాధికారిని డా.లిఖిత మాట్లాడుతూ పశువులకు తరచుగా గాలికుంటు వ్యాధులు సోకుతున్నాయని కాబట్టి అవి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ ఉపసర్పంచ్ ఏడువాక వెంకట నాగేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ సహాయకులు పి దేముడు, సహకార సంఘం అధ్యక్షుడు బేరా సత్యారావు, స్థానిక నాయకులు సేనాపతి వెంకట్, కోనేటి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి పుట్టినరోజు సందర్భంగా చోడవరంలో వాసవి క్లబ్ సేవలు



చోడవరం మార్చి 10 ప్రభాతవార్త

అంతర్జాతీయ వాసవి క్లబ్ తొలి మహిళా అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రీ దేవి జన్మదిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్ద ఎత్తున సేవా కార్యక్ర మాలు నిర్వహించారు. దాంట్లో భాగంగా చోడవరం వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చోడవరం శ్రీ వాసవి కన్యకా పరమే శ్వరి దేవాలయంలో గాయత్రి పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. చోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో గల గర్భిణీ స్త్రీలకు, మిగిలిన రోగులకు పాలు రొట్టెలు పళ్ళు పంపిణీ చేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ చైర్మన్ కలగర్ల శేషగిరిరావు, యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కొల్లూరు మణి కుమార్, సెక్రటరీ కేతవరపు రామకృష్ణ, ట్రెజరర్ పూసర్ల కిరణ్, ఐపిపీ పూసర్ల రామకృష్ణ, చార్టటెడ్ ప్రెసిడెంట్ సత్యవరపు శ్రీనివాసరావు, వికేఎస్‌పి ఇన్‌చార్జ్ బత్తుల శ్రీనివాస్, యూత్ డైరెక్టర్స్ యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.


## చోడవరం మండలంలో ఆర్జెడి ఆకస్మిక తనిఖీలు



చోడవరం మార్చి 10 ప్రభాతవార్త

విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఆర్.జ్యోతి కుమారి శుక్రవారం చోడవరం మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల విద్యాశాఖాధికారి కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు తొలిత గోవాడ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో అమలు జరుగుతున్న టీచింగ్ ఎట్ రైట్ లెవెల్, అభ్యసన అభివృద్ధి కార్యక్రమం అమలును సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పాఠశాలలో 8వ తరగతిలో విద్యార్థుల బైజూస్ ట్యాబ్‌లో వినియోగంను విద్యార్థుల వారీగా అందరివి పరిశీలించి, వినియోగం తక్కువగా ఉందుట గమనించి ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న అన్ని రికార్డులను పరిశీలించి, విద్యార్థుల నోట్సులను పరిశీలించి కరెక్షన్స్ సరిగ్గా లేకపోవడంతో ఉపాధ్యాయుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో గమనించన పై లోపాలను సరిదిద్దుకోవాలని, దీనిపై మండల విద్యాశాఖాధికారి అధ్యక్షతన త్రీ మెన్ కమిటీ వేస్తున్నామని, వారు సమర్పించు నివేదిక ఆధారంగా చర్యలు ఉంటాయని తెలిపారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం, మన బడి, నాడు నేడులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి మండల విద్యాశాఖాధికారి కార్యాలయంను సందర్శించి, కార్యాలయంలో నిర్వహిస్తున్న అన్ని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్శనలో మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు డి.శ్రీను పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా సుధాకర్‌ను గెలిపించాలి : ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం మార్చి 10 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కోరారు. శుక్రవారం నర్సీపట్నంలోని అన్ని ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గుర్తించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, వైసిపి నాయకులు పాల్గొన్నారు. నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కోరారు. శుక్రవారం నర్సీపట్నంలోని అన్ని ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గుర్తించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో చేరిన వైసిపికి చెందిన 20 కుటుంబాలు



నర్సీపట్నం మార్చి 10 ప్రభాతవార్త

నర్సీపట్నం నియోజకవర్గం మాకవరపాలెం మండలం వజ్రగడ పంచాయితీ ఎస్సీ కాలనీకి చెందిన వైసిపికి చెందిన 20 కుటుంబాలు జనసేన పార్టీలో చేరాయి. శుక్రవారం నర్సీపట్నం ఎన్జీఒ హోమ్‌లో జరిగిన కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర సమక్షంలో వీరంతా జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గ్రామానికి చెందిన నమ్మి రమణ రాజు, వారి సోమరాజు ఆధ్వర్యంలో కె.సతీష్, చందు, కిశోర్, ప్రసాద్, రాజు, సూరిబాబు, కిశోర్, ప్రసాద్, కిరణ్, డేవిడ్, దిలీప్ తదితరులు. పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. రానున్న రోజుల్లో జనసేన ప్రభంజనం సృష్టించడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారు పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని కోరారు. జనసేన పార్టీ కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య మాట్లాడుతూ ప్రజల కోసం ప్రజల గొంతుక వినిపించడం కోసం, ప్రజాసమస్యలే పునాదిగా జనసేన పార్టీ ఆవిర్భవించిందన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిత్యం రాష్ట్ర ప్రజల కోసం శ్రమిస్తున్నారన్నారు. పార్టీలో చేరిన వారు. జనసేన పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన మున్సిపాలిటీ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నాలుగు మండలాల నాయకులు నమ్మి రమణరాజు, కర్రి సురేష్, చిరంజీవి శ్రీను, రేగుబల్ల శివ, బైన మురళీ, లంక వీరపాత్రుడు, కొప్పాక కళ్యాణ్, బోయిన చిరంజీవి, కర్రి సంతోష్, వాసం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మందుల పంపిణీ



నర్సీపట్నం మార్చి 10 ప్రభాతవార్త

నర్సీపట్నం ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం ఎంపిడిఒ జయమాధవి అధ్యక్షతన మార్చి 14న నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నులి పురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంతి మాట్లా డుతూ రెండేళ్ల లోపు పిల్లలకు సగం మాత్ర ఇవ్వాలని రెండేళ్ల పైబడిన పిల్లలకు పూర్తి మాత్ర ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేములపూడి డాక్టర్ అనూష, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా చిరంజీవిరావును గెలిపించాలి



నర్సీపట్నం మార్చి 10 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ వేపాడ చిరంజీవిరావును గెలిపించాలంటూ శుక్రవారం అనకాపల్లి పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు, 25వ వార్డు కౌన్సిలర్ చింతకాయల రాజేష్ ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీలోని ఆదిత్య జూనియర్ కళాశాలతోపాటు పలు కళాశాలలో ఆయన పర్యటించి చిరంజీవి రావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ధనిమిరెడ్డి మధు, శ్రీకాంత్, నాయకులు పైల గోవిందరావు పాల్గొన్నారు.

## మాకవరం పంచాయితీలలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

### పాల్గొన్న స్థానిక సర్పంచ్ గంగాధర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరబీరు జగబంధు



ముంచంగిపుట్టు, మార్చి 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల మాకవరం పంచాయితీ సచివాలయ సిబ్బందితో, పాఠశాల ఉపాధ్యాయులతో నిరుద్యోగ యువతతో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉద్యోగస్తులను కోరారు. ఉపాధ్యాయ ఉద్యోగ మిత్రులు సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యతగా (1) ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉద్యోగస్తులకు, నిరుద్యోగ యువతకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండదండగా ఉంటుందని జగనన్న పాలనలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు ఉద్యోగస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే దిశగా ప్రయత్నించే వ్యక్తి సీతంరాజు సుధాకర్‌ని తెలిపారు. వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అరబీరు జగబంధు, గంగాధర్ స్వామి, గ్రామ సచివాలయ కన్వీనర్లు, సాధన, రామరాజు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

## చిరంజీవిరావుకు ఓటు వేద్దాం.. ప్రజాసామ్యాన్ని కాపాడుకుందాం

### ఉద్యోగ అవకాశాలు అభివృద్ధి చేసింది టిడిపియే : టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండు రంగ స్వామి




ముంచంగిపుట్టు, మార్చి 10 ప్రభాతవార్త

ముంచింగిపుట్టు మండలం శాసన మండలి పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా పెదగుడ పలు పంచాయితీలో టిడిపి మండల అధ్యక్షులు కిల్లో బలరాం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. పెదగుడా పంచాయితీ సారథిలో ప్రచారంలో భాగంగా తెలుగు దేశం పార్టీ డివిజన్ నాయకులు పాంగి పాండు రంగ స్వామి మాట్లాడుతూ ప్రజసౌమ్యాన్ని కాపాడాలి అంటే తెలుగు దేశం బలపరిచిన అభ్యర్థి ఉపాధ్యాయులు, విద్యావంతుడు అయిన వేపాడ చిరంజీవి రావును మొదటి ప్రాథమిక ఓటు వేసి గెలిపించ వలసిన బాధ్యత ప్రతీ ఒక్కరి మీద ఉందని, అభివృద్ధి ఉద్యోగ అవకాశాలు కల్పించింది టిడిపి ప్రభుత్వంమేననీ మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నాడు 1496 పిజి హెచ్‌ఎం, స్కూల్ అసిస్టెంట్, పిడి ప్రమోషన్ పోస్టులు ఆర్థిక శాఖ అనుమతులు తెచ్చమని వైసిపి ప్రభుత్వం ఎందుకు భర్తీ చేయలేదో నిలదియ్యాలని, గిరిజన సంక్షేమ శాఖలో డిఇఓ, ఎంఇఓ పోస్టు భర్తీకి ప్రపోజల్స్ పెట్టమని వైసీపి ప్రభుత్వం ఏం చేసిందో అడగాలని 132 జిఓ పాక్షిక సడలింపు చేసి హెడ్ మాస్టర్‌లను డ్రాయింగ్ పవర్ ఇచిన ఘనత టిడిపిదేనని, జీఓ నెం 3ను రద్దు చేసి రివ్యూ పిటిషన్ కూడా వెయ్యకుండా గిరిజన నిరుద్యోగుల ద్రోహిగా వైసిపి మిగిలిందన్నారు. భవిష్యత్తులో నిరుద్యోగులకు మేలు జరగాలన్న ఉద్యోగస్తులకు ప్రజలకు మేలు జరగాలన్న భవిష్యత్ తరాల కోసం వైసిపికి గుణపాఠం చెప్పాల్సిన బాధ్యతా ప్రతీ ఒక్కరి మీద ఉందనీ, ఓటుకి రూ.2 వేలు ఇచ్చి కొనే ప్రయత్నం వైసిపి చేస్తుందని భవిష్యత్ తరాల కోసం వేపాడ చిరంజీవీ రావుని ఓటు వేసి గెలిపించి వైసిపి ప్రభుత్వానికి ఒక చెంప దెబ్బ కొట్టాలని ఓటర్లను విజ్ఞప్తి చేస్తున్నామని టిడిపి డివిజన్ నాయకులూ పాంగి పాండు రంగ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కిల్లో బలరాం, మండల పార్టీ సెక్రటరీ కొంతెలి జగత్రయ్ ఎస్టి సెల్ రాష్ట్ర కమిటీ సభ్యులు అడికటియ తిరుపతి, మండల నాయకులూ కీల్లో లైకొన్, వేచంగి సుఖంజి, వంతల చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం వేపాడ చిరంజీవిరావును గెలిపిద్దాం

### ప్రచారంలో టీడిపి అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ



ముంచంగిపుట్టు, మార్చి 10 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో అరకు నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు తెలుగు దేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని ముంచంగిపుట్టు మండల కేంద్రంలో టీడీపీ మహిళలతో కలిసి ఇంటిం టికీ ప్రచారం చేస్తూ దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీగా అత్యధిక మెజారిటీతో వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని ప్రచారం చేశారు. రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ అడకటియ తిరుపతి రావు, టీడిపి నాయకులు చిన్ని, యువకులు పాల్గొన్నారు.

## మాదల సర్పంచ్‌కు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పరామర్శ

అరకులోయ మార్చి 10 ప్రభాతవార్త



అరకులోయ నియోజకవర్గం అరకులోయ మండలం మాదల పంచాయితీ సర్పంచ్ వంతల శ్రీనివాసు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ శుక్రవారం సర్పంచ్ స్వగ్రామమైన ములియగలుగు గ్రామంకు చేరుకొని ఆయనను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులు, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు పాటించి, త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ సర్పంచి శ్రీనివాస్‌కు చెప్పారు. కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వెంట మండల అధ్యక్షుడు బాబురావు మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనజేషన్ కార్యదర్శి సాయిరాం, మహిళా నాయకురాలు కళావతి, తెలుగు యువత కార్యదర్శి రమేష్, టీడీపీ నాయకులు అభిమన్యు తదితరులున్నారు.

## అనుమతులు ఉండవు.. అక్రమార్కులకు హద్దు ఉండదు

### యదేచ్ఛగా అర్ధరాత్రి సమయంలో మట్టి రవాణా -అధికారులే అండా...
### మాకు ఉండదు బెంగాలి -ముడుపులే మాకు మూలసూత్రం



ఎటపాక మార్చి10 (ప్రభాతవార్త)

ఏజన్సీ ప్రాంతాల్లో మట్టి ఇసుక అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. సంపద లక్ష్యంగా అడ్డు అదుపు లేకుండా యదేచ్ఛగా అర్ధరాత్రి సమయంలో మట్టి ఇసుక రవాణా చేస్తూ అక్రమార్కులు కాసులు దండు కుంటున్నారు. కంచే చేను మేసిన చందం గా ఉందని ఎటపాక పరిస్థితి సహజ వనరులను రక్షించాల్సిన వారే అక్రమార్కులకు అండగా ఉండ డంతో సహజ వనరులు దోచుకొని కాసులు దండు కుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. రెవెన్యూ అధికారులు ముడుపుల మత్తులో అనుమతులు మంజూరు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఏజన్సీ ప్రాంతాల్లో జరుగుతున్న ఈ అక్ర మార్కుల అక్రమ దందాకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. దీనిపై స్థానిక ఎం. ఆర్వోని వివరణ కోరగా రాత్రి సమయాల్లో అక్రమంగా ఇసుక, మట్టి రవాణా జరుగుతుందని ఫోన్‌లు వస్తున్నాయని సంఘటన స్థలానికి చేరుకోగానే అక్కడ ఎటువంటి వాహనాలు ఉండడం లేదని అన్నారు. ఈ మధ్య కాలంలో అక్రమంగా మట్టిని రవాణా చేస్తున్న రెండు వాహనాలను సీజ్ చేశామని తెలిపారు.

## నేడు సోమన్నపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమునిపట్నం, మార్చి 10, ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం ఆదేశాల మేరకు హెచ్.టి./ఎల్.టి.లైన్‌ల క్రింద వున్న చెట్లను తొలగించడం, లైన్‌ల నిర్వహణ పనులు శనివారం నిర్వ హించబడతాయని భీమిలి ఎ.ఇ., యు.సకరయ్య తెలిపారు. ఈ కింది పంచాయితీలకు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు సరఫరాలో అంతరాయం సోమన్నపాలెం, రెడ్డిలపాలెం, గొల్లలపాలెం, కె.నగరపాలెం, కె.దిబ్బడిపాలెం, మంగమారిపేట, రామాద్రి, రాయపాలెం, రేఖవానిపా లెం, మహాలక్ష్మి పురం, ఏళ్ళంపేట, బ్యాంక్ కాలనీ, రాజలింగంపేట, దక్కట్టిపాలెం, చినబజార్, తోట వీధి, రెల్లివీధి, బర్మా కాలనీ, అప్పికొండవీధి, కొంకివీది, కృష్ణ కాలనీ, మూలకుద్దు, మరాడపలెం, కీతిం పేట, అన్ని పారిశ్రామిక, వ్యవసాయ వినియోగదారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

## పిల్లలకు నులి పురుగు మందులు వేయించాలి: డాక్టర్ శైలజ

ఆనందపురం, మార్చి 10 ప్రభాతవార్త

నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఒకటి నుండి 19సం.ల పిల్లలందరికీ ఆల్బన్ జోల్ మాత్రను వేయించాలని ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.కోరాడ శైలజ పేర్కొ న్నారు. ఈనెల 14న నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, జూని యర్ కాలేజీలలో గల మొత్తం 18000 పిల్లలకు అల్బెండోజోల్ మాత్రలు మింగించుటకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. దానిలో భాగంగా శుక్రవారం ఆనందపురం మండల పరిషత్ కార్యాలయం లో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు వారి వారి పిల్లల లిస్టు ప్రకారం మాత్రలు యాప్‌లో అప్లోడ్ చేసి తీసుకోని వెళ్ళడం జరిగిందన్నారు. ఈనెల 14న మాత్రను పిల్లలు అందరికీ భోజనం తర్వాత నమిలి మింగించ వలసినదిగా చెప్పారు. 1నుండి 2సం. వయస్సు గల పిల్లలకు సగం మాత్ర, 2నుండి 19 వయస్సు గల పిల్లలలో పూర్తి మాత్ర మింగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.శాహ నజ్, హెల్త్ సూపర్‌వైజర్ ఐ.గోవిందరావు, సెక్రెటరీ కరుణాకర్, అంగన్వాడీ సూపర్‌వైజర్ పార్మశిస్ట్ జయకుమార్. హెల్త్ అసిస్టెంట్‌లు సత్తి రాజు. తారకేష్ పాల్గొన్నారు.

## తెలుగు చిత్ర కళాకారులందరినీ ఏకతాటిపైకి తీసుకురావడమే సమాఖ్య లక్ష్యం

### 2024లో ప్రపంచ తెలుగు చిత్రకారుల మహాసభలు



అరకులోయ, మార్చి 10, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో, ప్రపంచంలో ఉన్న తెలుగు చిత్ర కళాకారులందర్నీ ఏకతాటిపైకి తీసుకురావాలన్నదే ప్రపంచ తెలుగు చిత్రకారుల సమాఖ్య లక్ష్యమని సమైక్య ప్రధాన కార్యదర్శి కే బాలయోగి, ఉత్తరాంధ్ర శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ కనుమూరి, కో ఆర్డినేటర్ టి వెంకటరావు ప్రతినిధులు జీవన్ ఘోష్, డా.రాజ్యలక్ష్మి, జి.మురళీకృష్ణ, ఏ.కుమార్, చంద్ర మోహన్, పి.వెంకట్రావు, అశ్విరాదం, రెడ్డి, రామారావు తదితరులు తెలిపారు. వచ్చే ఏడాదిలో నిర్వహిం చబోయే ప్రపంచ తెలుగు చిత్ర కళాకారుల మహాసభలు కార్యక్రమాల్లో భాగంగా ప్రపంచ తెలుగు చిత్రకారుల సమైక్య ఆధ్వర్యంలో శుక్రవారం అరకులోయలో క్యాప్చర్ అనే కార్యక్రమంను నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోని తెలుగు చిత్ర కళాకారులందర్నీ ఏకతాటిపైకి తీసుకురావాలన్న ఉద్దేశంతో విజయవాడలో ప్రపంచ తెలుగు చిత్రకారుల సమాఖ్య అనే సంస్థను ఏర్పాటు చేశామన్నారు. దీనిలో భాగంగా 2024లో తెలుగు కళామ్మ తల్లికి కళాభిషేకం అనే పేరుతో ప్రపంచ తెలుగు చిత్రకారుల మహాసభలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీనికోసం ఆంధ్రప్ర దేశ్‌లోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలు, దేశంలో ఉన్న ప్రముఖ స్థలాలను ఎంపిక చేసుకొని వాటిని క్యాప్చర్ అనే పేరుతో 24 ఆర్ట్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగా అరకులోయ కు విచ్చేశామని, ఇక్కడి ఆచార, సాంప్రదాయాలు ఉట్టిపడేలా, అరకు అందాలతో పాటు కొన్ని పెయిం టింగ్స్‌ను చిత్రీకరిస్తున్నామన్నారు. స్థానిక శాసనసభ్యులు చెట్టి పాల్గుణ సహకారంతో అరకులోయలో తాము రెండు రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమ్మన్నారు. కాగా ఈ ప్రాంతంలో చిత్రీకరించి న చిత్రాలను ఈ నెల 12 నుండి మూడు రోజులపాటు విశాఖపట్నంలోని హెరిటేజ్ మ్యూజియంలో ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా అరకులోయలో తమ కళాకారులకు స్థానిక అల్లూరి రిసార్ట్ నిర్వాహకులు అప్పలరాం తమ సహాయ సహకారాలు అందించారన్నారు. స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ కు, అల్లూరి రిసార్ట్ నిర్వాహకులకు తమ కళాకారుల తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్న ట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ తెలుగు చిత్రకారుల సమాఖ్య సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మందుల పంపిణీ



ఎస్.రాయవరం, మార్చి 10 ప్రభాతవార్త


మార్చి 14న జరిగే జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఎం.పి.డి.వో. కార్యాలయం లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా మండల విద్యాశాఖాధికారి మూర్తి మాట్లాడుతూ విద్య, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, నూటికి నూరుశాతం ఈ కార్యక్రమం విజయ వంతం అయ్యేలా కృషి చెయ్యాలని తెలిపారు. ఎంపిడివో రామచంద్రమూర్తి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో మండ లంలోని పెనుగొల్లు, సర్వసిద్ధి ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల అన్ని అంగన్వాడీ కేంద్రాలు,ఎం. పి.పి. స్కూల్స్, ఎం.పి.యు.పి., జిల్లా పరిషత్ హైస్కూల్, తదితర వాటికి ఈ అల్బెండజోల్ మాత్రలను సర ఫరా చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్బంగా పెనుగొల్లు వైద్యాధికారి నాయక్ మాట్లాడుతూ ప్రతీ పాఠ శాలలోనూ సిబ్బంది మరగకాచి చల్లార్చిన నీళ్లు సిద్ధంగా ఉంచాలని, మధ్యాహ్నం విద్యార్థుల భోజనం ముగిసిన తర్వాత అల్బెండజోల్ మాత్రలు వేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్య, వైద్య ఆరోగ్య శాఖాధికారులు, గ్రామ సచివాలయ ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, పలు పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా వ్యాధి నివారణపై అవగాహన సదస్సు



ఎస్.రాయవరం, మార్చి 10, ప్రభాతవార్త

మండలంలోని సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఎనిమిది గ్రామ సచివాల యాల్లో ఫ్రైడే... డ్రైడే కార్యక్రమంలో భాగంగా జిల్లా మలేరియా నివారణాధికారి వరహాలు ఆదే శాల మేరకు యాంటీ లార్వా ఆపరేషన్లు, అవగా హనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఎస్.రాయవరం మండల రెవిన్యూ కార్యాలయం ఎదురుగా ఉన్నటువంటి మురికి నీటి కాలువ పరిసరాలు, పారిశుద్ధ్యం పరిస్థితులు పరిశీలించిన మెడికల్ ఆఫీసర్ వెక్టర్ కంట్రోల్ హైజిన్ యాప్‌లో సమస్యను పొందుపరచాలని స్థానిక సచివాలయ హెల్త్ సెక్రటరీని ఆదేశించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి నాయుడు ఆదేశాల మేరకు కీటక జనిత వ్యాధులైన డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, ఫైలేరియా, తదితర జ్వరాలు ప్రబలకుండా దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారులు నాగేశ్వరావు, బి.సత్యన్నారాయణ, నోడల్ ఆఫీసర్ ప్రసాద్, స్థానిక సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మండలంలోని దేవవరంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ, టిడిపి నాయకులు సూర్య గణేష్‌లు టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావును గెలిపించాలని కోరుతూ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టభద్రులను కలిసిన విన్నవించుకున్న దృశ్యం. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## పార్టీ శ్రేణుల సమిష్టి కృషితో విజయం తథ్యం



ఎస్.రాయవరం, మార్చి 10, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి జగనన్నకు కానుకగా ఇవ్వాలని పాయకరావు పేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం కోరు ప్రోలులో గల క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ విద్యావేత్త, సేవాగుణం కలిగిన వ్యక్తి సీతంరాజు సుధాకర్ అని అటువంటి వ్యక్తిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి మీద ఉన్నదని ఆయన అన్నారు. ఈ నెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి సుధాకర్ గెలిపేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఈ గెలుపు ముఖ్యమంత్రికి ఒక కానుకగా ఇవ్వాలని ఆయన పార్టీ నాయకులకు కార్యకర్తలను కోరారు. మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రతీ ఒక్క నాయకుడు కష్టపడి పని చేయాలని అప్పుడే విజయం సాధించగలమని, ప్రతిపక్ష పార్టీ ఓటర్లను మభ్య పెట్టడానికి ప్రయత్ని స్తున్నారని కాబట్టి పార్టీ శ్రేణులు ఎన్నికలు జరిగేవరకు అప్రమత్తంగా ఉండాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డి.వి. సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ విధంగా మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలనేది కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో దత్తుడు సీతబాబు రాజు, చిక్కాల రామారావు, మామిడి చంటి, మాతా గురునాధరావు, జనపరెడ్డి శేషారత్నం, దగ్గుపల్లి సాయి, శ్రీపతి రాజు, సీరం నరసింహమూర్తి, బొల్లం బాబ్జి, సూరకాసుల గోవిందు, పోలిశెట్టి ఈశ్వరరావు, నూకు నాయుడు పైలు రమేష్, ధనిశెట్టి బాబురావు, గారా ప్రసాద్, యలమంచిలి, తాతబాబు, గుంటూరు శ్రీను, బచ్చల రాజు నల్లల రామకృష్ణ, జగతా శ్రీను పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 5వ తరగతి, ఇంటర్మీడియట్‌లలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం



పీఎం పాలెం, మార్చి 10 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాల (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) కొమ్మాది, మధురవాడ నందు 2023-24 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి ప్రవేశం కోరు విద్యార్థినులు 25 ఫిబ్రవరి నుంచి 24 మార్చి వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ టి.నాగమణి తెలిపారు. 5వ తరగతి ప్రవేశం కోరు విద్యార్థినులు 2021-22 విద్యా సం.నందు 3వ తరగతి, 2022-23, విద్యా సంవత్సరం నందు 4వ తరగతి ప్రభుత్వ పాఠశాల యందు గానీ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏదేని ప్రైవేటు పాఠశాలలో నిరవధికంగా చదువు పూర్తి చేసి ఉండాలని, 1 సెప్టెంబర్ 2010 నుంచి 31 ఆగస్టు 2014 మధ్య జన్మించిన వారై ఉండాలని సంవత్సర ఆదాయం తల్లిదండ్రులకు ఒక లక్ష రూపాయలు మించరాదని అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తు చేసుకొనువారు 2022-23 విద్యా సంవత్సరం ఆంగ్ల మాధ్యమం నందు 10వ తరగతి పూర్తి చేసిన వారై ఉండాలన్నారు. ఆసక్తి గల విద్యార్థినులు హెచ్‌టిటిపిఎస్:// ఏపీజిసెట్.ఏపీసిఎఫ్ఎస్ఎస్.ఇన్ ద్వారా 5వ తరగతి, హెచ్‌టిటిపిఎస్:// ఏపీజిసెట్.ఏపీసిఎఫ్ఎస్ఎస్.ఇన్/ ఇంటర్ ద్వారా ఇంటర్‌కు నెట్ సెంటర్లో గాని, లేక కొమ్మాదిలో గల గురుకుల పాఠశాలలో కాని సంప్రదించవచ్చని దగ్గరలో ఏదేని డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. విద్యార్థిని ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, విద్యార్థి పాస్ ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థినులకు 23 ఏప్రిల్‌న ఉదయం 10గం. నుంచి మధ్యాహ్న 12గం. వరకు 5వ తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహిం చగా అదే రోజు మధ్యాహ్నం 2గం.నుంచి సాయంత్రం 4 గం. వరకు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష నిర్వహించబడునని అన్నారు. పరీక్ష తేదీకి ఒక వారం రోజుల ముందు నుంచి అదే వెబ్‌సైట్లో హాల్ టిక్కెట్లు డౌన్‌లోడు చేసుకోవచ్చన్నారు. పరీక్ష సమయానికి ఒక గంట ముందు పరీక్ష కేంద్రానికి హాజరై తమ హాల్ టిక్కెట్టు, విద్యార్థి ఆధార్ కార్డు మొదలైనవి తనిఖీ చేయించుకోవాలన్నారు. నిష్ణాతు లైన ప్రభుత్వ ఉపాధ్యాయులచే విద్యనందించడం జరుగుతుందని, ప్రతీ విద్యార్థికి పౌష్టికాహారం అందిం చబడుతుందని, 4 జతల బట్టలు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, కంచం, గ్లాసు, కూరగిన్నెలు, దుప్ప టి, తువ్వాలు, కార్పెట్, రెండు జతల బూట్లు, ట్రంకు పెట్టె, ట్రాక్ షూ ఇవ్వబడునని ఆమె తెలిపారు.

## బీహార్ ఉపముఖ్యమంత్రి తేజస్వియాదవ్ నివాసం, లాలూ అల్లుడి ఇళ్లలో ఇడి సోదాలు



**న్యూఢిల్లీ, మార్చి 10:** ల్యాండ్స్ ఫర్ జాబ్స్ స్కాంలో బీహార్ ఉపముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్‌కు చెందిన ఢిల్లీలోని నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) శుక్రవారం సోదాలు నిర్వ హించింది. బీహార్, ఉత్తర్ ప్రదేశ్, ముంబయిలోని ఆయన కుటుంబానికి చెందిన పలు చోట్ల ఈ సోదాలు జరిగాయి. బీహార్ మాజీ సిఎం లాలూ ప్రసాద్‌యాదవ్ సన్నిహితుడైన ఎమ్మెల్యే అబుదొజానాకు చెందిన పాట్నాలోని ఇంట్లో కూడా ఇడి సోదాలు జరిపింది. ఇదే కేసులో ఇడి అధికారులు ఉత్తర్‌ప్రదేశ్ ఘజియాబాద్ లోని సమాజ్‌వాదీ పార్టీ నేత జితేంద్రయాదవ్ నివాసంలోనూ సోదాలు జరిపింది. జితేంద్ర లాలూయాదవ్ కుమార్తె రాగిణి భర్త అన్నది గమనార్హం. కొద్దిరోజుల క్రితం లాలూతోపాటు ఆయన భార్య రబ్రీదేవిని సిబిఐ ప్రశ్నించింది. సిబిఐ నివేదిక ఆధారంగా మనీలాండరింగ్ కేసులో ఇడి తనిఖీలు చేపట్టింది. 2004 నుంచి 2009 వరకు కేంద్రంలోని యుపిఎ ప్రభుత్వ హయాంలో లాలూ రైల్వేమంత్రిగా పని చేశారు. 2008..2009 మధ్య రైల్వే ఉద్యోగాలకు నియామక ప్రక్రియ జరగ్గా.. ఉద్యోగాలు ఇప్పించేందుకు కొందరు అభ్యర్థుల నుంచి లంచంగా లాలూ కుటుంబ సభ్యులు భూములు, ఇతర ఆస్తులను తీసుకున్నట్లు అభియోగాలు నమోదయ్యాయి. ఇదే కేసులో నిందితులపై మనీలాండరింగ్ ఆరోపణలు కూడా ఉండటంతో ఇడి తనిఖీలు చేపట్టింది.

## ప్రపంచదేశాల్లో 68.12 కోట్లకు పెరిగిన వైరస్‌కేసులు

### 68.10 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మార్చి 10:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.12 కోట్లమందికికరోనాసోకి 68.10 లక్షలమంది చనిపోయారు. మరో 40,372 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.41కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.03 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.68 కోట్లకుపైగా కరోనాకేసులునమోదుకాగా వారిలో 20.21 లక్షలమంది చనిపోయారు. మరో 6485 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 24.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.13 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తరఅ మెరికా దేశాల్లో మొత్తం 12.49 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.14 లక్షలమంది చనిపోయారు. మరో 7555 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.25 లక్షలమంది వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో ఇప్పటివరకూ 21.46 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 15.38 లక్షలమంది చనిపోయారు. మరో 15,547 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.92 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.81 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.51 లక్షలమంది చనిపోయారు.మరో 10,182 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.05 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.

ఆఫ్రికా దేశాల్లో 1.28 కోట్లమందికికరోనాసోకి వారిలో 2,58,610 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,63,760 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నట్లు ఆదేశాలు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు పంపించాయి.

## ప్రకృతి వైపరీత్యాలను కట్టడిచేసేందుకు భావితరం టెక్నాలజీ వినియోగం ఎంతో మేలు

### ఎన్డీఆర్ఆర్ సదస్సులో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, మార్చి 10:** ప్రకృతి వైపరీత్యా లనష్టాన్ని తగ్గించేందుకు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని భవిష్యత్ టెక్నాలజీలను అందిపుచ్చుకోవాలని ప్రధానిమోడీ సూచించారు. ప్రకృతి భీభత్సాల్లో జరిగే నష్టాలనునివారించేందుకు భావితరం టెక్నాలజీలను మూలవనరులుగా వినియోగిస్తే నష్టం సాధ్యమైనంతగా తగ్గించు కోవచ్చని, సానుకూలదృక్పథంతో వ్యవ హరించాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల నష్టం తగ్గింపుపై టెక్నాలజీ వినియోగం అన్న అంశంపైనిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యాలపై తక్షణ స్పందనతోపాటు సానుకూల దృక్పథం ఎంతో అవసరమని అన్నారు. స్వాతం త్ర్యం వచ్చిన ఐదు దశాబ్దాల తర్వాత కూడా ప్రకృతి ఉపద్రవాలను అధిగమించేందుకు సరైన చట్టం లేదని ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. గుజరాత్‌లోని కచ్‌లో 2001లో భారీ భూకంపం సంభవించిందని అప్పుడే రాష్ట్రంలో ఉపద్రవ నివారణ చట్టం ఇచ్చిందని అన్నారు. ఈ చట్టంపరిగణనలోనికి తీసుకుని కేంద్రం జాతీయ ఉపద్రవ నివారణ పర్యవేక్షణ చట్టాన్ని 2005లో అమలుకు తెచ్చిందని మోడీ గుర్తుచేసారు. ఆ తర్వాత జాతీయ ఉపద్రవ నివారణ ప్రాధికారసంస్థను కూడా ఏర్పాటుచేసామని ప్రధాని అన్నారు. ఇలాంటి ఉపద్రవాలను ఎదుర్కొనేందుకువీలుగా భావితరం టెక్నాలజీ అత్యంతమేలుచేస్తుందని స్థానిక మౌలికవనరులను కూడా అవసరానికి తగినట్లు వినియోగించు కోగలుగుతామన్నారు. టర్కీ, సిరియాల్లో జరిగిన భారీ భూకంపాల తర్వాత భారత్ అందించిన సేవలను యావత్తు ప్రపంచం ప్రశంసించిందని ఆయన అన్నారు. ఇదే సదస్సులో హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ టర్కీ సిరియాల్లో భారత ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు అందించిన సేవలను ప్రశంసించారు. గత నెలలో సంభవించిన భారీ భూకంపంలో 50వేల మంది కిపైగా చనిపోయారని, అనేక మంది ఈ రెండుదేశాల్లోను తీవ్ర గాయాల పాలయ్యారన్నారు. ఈసదస్సులోనే ప్రధాని సుభాష్‌చంద్రబోస్ అపద ప్రబంధన్ పురస్కార్ 2023 అవార్డులను బహూకరించారు. ఒడిశా రాష్ట్ర మేనేజ్‌మెంట్ అథారిటీ, మిజోరమ్‌లోని లుంగ్లేఫైర్‌స్టేషన్‌లకు ఈ అవార్డులు దక్కాయి.

## ఇమ్రాన్ నాన్‌బెయిల్‌బుల్ వారంట్ రద్దు.. ప్రభుత్వసంస్థలకు సమన్లు జారీచేసిన కోర్టు



ఇస్లామాబాద్, మార్చి 10: పాకిస్థాన్‌లోని ఉన్నతన్యాయస్థానం మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు జారీచేసిన నాన్‌బెలయిబుల్ అరెస్టు వారంట్‌ను సస్పెండ్‌చేసింది. ప్రభుత్వ సంస్థలపై ఇటీవల చేసిన ఆవేశ పూరిత ప్రసంగాలపై బెలూచిస్తాన్ ప్రాంతంలో ఆయనపై కేసులునమోదయ్యాయి. దీనితో న్యాయస్థానానికి హాజరుకాకపోవడంతో నాన్‌బెయిలబుల్ వారంట్ జారీచేసింది. ఒకపౌరుడు దాఖలుచేసిన పిటిషన్‌పై నాన్‌బెయిల్‌బుల్ వారంట్ జారీ అయింది. ప్రభుత్వ సంస్థలు, ఇతర రాజ్యాంగబద్ధ సంస్థలపై విద్వేషపూరిత ప్రచారంచేయడంపై ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలయింది. క్విట్టాలోని జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ జారీచేసిన ఈ ఉత్తర్వులపై పిటిఐ బెలూచిస్తాన్ హైకోర్టులో అప్పీలుచేసింది. క్వెట్టాపోలీస్‌స్టేషన్‌లో నమోదయిన ఎఫ్ఐ ఆర్‌ను రద్దుచేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జహీర్ ఉద్ దిన్ కకర్ అరెస్టు వారంట్‌ను సస్పెం డ్‌చేసి విచారణను రెండువారాలపాటు వాయిదా వేసారు. అంతేకాకుండా బెలూచిస్తాన్ ఐజి, ఇన్వెస్టిగేషన్ డైరెక్టర్; ఎస్ఎస్‌పి లీగల్, ఎస్‌హెచ్‌ఒలకు నోటీసులు జారీచేసారు. 70 ఏళ్ల ఖాన్‌ను అరెస్టుచేయాలని క్వెట్టా జ్యుడిషియల్‌మేజిస్ట్రేట్ ఆదేశించి కోర్టుకు హాజరుపరచాలని సూచించారు. గత ఏడాది ఏప్రిల్‌లో పదవినుంచి ఉద్వాసనకు గురయిన తర్వాత ఇమ్రాన్‌ఖాన్‌పై మొత్తం 76 కేసులునమోదయ్యాయి. తోషాఖానా కేసుకు సంబంధించి జమన్‌పార్క్ నివాసంలో మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ప్రభుత్వంపై తీవ్ర విమర్శలుచేసారు.

## మూడోసారి చైనా అధ్యక్షుడుగా జిన్‌పింగ్



**బీజింగ్, మార్చి 10:** చైనా అధ్యక్షుడిగా షీ జిన్‌పింగ్ సరికొత్త చరిత్ర సృష్టించారు. ముచ్చటగా మూడోసారి దేశాధ్యక్ష పదవిని చేపట్టారు. మరో ఐదేళ్ల పాటు జిన్‌పింగ్‌కు అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తూ చైనా పార్లమెంట్ శుక్రవారం ఆమోదముద్ర వేసింది. దీంతో చైనా దేశానికి ఆయన జీవితకాల అధినాయకుడిగా ఉండేందుకు మార్గం లభించినట్లయింది. గతేడాది అక్టోబరులో జరిగిన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా (సిపిసి) కాంగ్రెస్ సమావేశాల్లో 69యేళ్ల జిన్‌పింగ్‌ను మరోసారి పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న విషయం విదితమే. దీంతో సిపిసి వ్యవస్థాపకుడు మావో తర్వాత మడోసారి పార్టీ పగ్గాలు అందుకున్న తొలి నేతగా జిన్‌పింగ్ ఘనత సాధించారు. సిపిసిలో ఆయనకు పార్టీ బాధ్యతలు అప్పగించడంతో మూడోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. సాధారణంగా సిపిసి నిర్ణయాలనే యాంత్రికంగా అమలు చేస్తూ రబ్బర్ స్టాంప్ పార్లమెంట్‌గా పేర్కొందిన నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ జిన్‌పింగ్‌ను మూడోసారి అధ్యక్షుడిగా శుక్రవారం ఎన్నుకుంది. మొత్తం 2,950 మందికిపైగా సభ్యులు ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక తర్వాత జిన్‌పింగ్ రాజ్యాంగంపై ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. ఇక జిన్‌పింగ్ అత్యంత సన్నిహితుడు హన్ ఝెంగ్‌ను దేశ ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. మరోవైపు ప్రపంచంలోనే అతిపెద్ద సైన్యంగా గుర్తింపు తెచ్చుకున్న చైనా సాయుధ దళాలకు అధిష్ఠానమైన కేంద్ర మిలిటరీ కమిషన్ చైర్మన్‌గానూ జిన్‌పింగ్‌నే ఎన్నుకుంటే నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ శుక్రవారం తీర్మానించింది. దీంతో అధికారాల్నీ మళ్లీ జిన్‌పింగ్ చేతుల్లోకే వెళ్లాయి. పార్టీ ప్రధాన కార్యదర్శిగా, దేశాధ్యక్షుడిగా, మిలిటరీ కమిషన్ చైర్మన్‌గా చైనాలోని మూడు అధికార కేంద్రాలకు ఆయన నాయకుడిగా కొనసాగనున్నారు. దీంతో ఇక జిన్‌పింగ్ జీవితకాలం అధికారంలో ఉండనున్నట్లు తెలుస్తోంది. 2012లో చైనా కమ్యూనిస్ట్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా జిన్‌పింగ్ తొలిసారి నియమితులయ్యారు. అప్పటి నుంచి ఈ పదేళ్ల పదవీకాలంలో ఆయన, చైనా కమ్యూనిస్టు అధినాయకుడు మావో జెడాంగ్ తర్వాత అంతటి శక్తిమంతమైన నేతగా ఆవిర్భవించారు. సాధారణంగా చైనాలో ఉన్నత నాయకులెవరూ రెండుసార్లకు మించి పదవిలో కొనసాగకూడదనీ, 68 యేళ్లు నిండిన తర్వాత రిటైరైపోవాల్సిందేనని మావో తర్వాత పగ్గాలు చేపట్టిన డెంగ్ జియావోపింగ్ నిర్దేశించారు. అయితే ఈ నిబంధనను మారుస్తూ 2018లో జిన్‌పింగ్ ప్రభుత్వం రాజ్యాంగంలో కీలక సవరణ చేసింది. దీంతో రెండు పర్యాయాల పదవీకాల పరిమితి నుంచి దేశాధ్యక్షుడికి మినహాయింపు కల్పించింది. ఈ నేపథ్యంలో జిన్‌పింగ్ మూడోసారి పగ్గాలు చేపట్టేందుకు ఆ సవరణ మార్గం కల్పించింది. ఇక జిన్‌పింగ్ చైనాకు ముచ్చటగా మూడోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు.



## రేప్‌కేసు నిందితుడి ఇంటిని కూల్చివేసిన పోలీస్ సిబ్బంది!

**భోపాల్, మార్చి 10:** మధ్యప్రదేశ్‌లోని ఒక అత్యాచారంకేసునిందితుడి ఇంటిని మహిళా కానిస్టేబుళ్లు స్వయంగా బుల్‌డోజర్‌సాయంతో కూల్చివేసారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో కొనసాగుతున్న బుల్‌దోజర్‌న్యాయం ఇపుడు ఇండోర్‌కు సైతం ఎగబాకింది. అత్యాచారం అనేది ఎంతో హేయకరమైన చర్య అని పోలీసులు మంచి పనిచేసారని ఇలాంటి నిందితులకు ఇదే సరైన శిక్ష అని పేర్కొన్నారు. భోపాల్‌కు 250 కిలోమీటర్ల దూరంలోని దామోహ్‌లో ఒకమైనర్ బాలికను సామూహిక అత్యాచారంచేసినట్లు కేసు నమోదయింది. ముగ్గురు వ్యక్తులను ఈకేసులో అరెస్టుచేసారు. నాలుగో నిందితుడు కౌశల్‌కిషోర్ చౌబె పరారీలో ఉన్నాడు. ఆక్రమిత స్థలంలో ఆతడు అక్రమంగా ఇంటినినిర్మించినట్లుపోలీసులు గుర్తించారు. వెంటనే ఆ ఇంటిని బుల్‌డోజర్‌తో కూల్చివేసారు. బుల్‌డోజర్‌ను ఒక మహిళా పోలీస్ అధికారుల బృందం కొనసాగించింది. రాణి స్టేషన్ అధికారి ప్రశితా కుర్మి మాట్లాడుతూ తమ అధికారులు మంచి పనిచేసారని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలకు చోటులేకుండా కఠిన చర్యలు ఇలాగే ఉండాలని అభిప్రాయపడింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 440, మృతి ముగ్గురు దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,89,512

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చ్10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 440 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,89,512కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,55,439 మంది కోలుకోగా 3294 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతు న్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,779కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహా రాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,38,129కి చేరగా,79,89,286 మంది వరకు కోలుకున్నారు.1,48,424మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజి టీవ్ కేసుల సంఖ్య 68,31,358కి చేరింది. అందులో 67,58,303మంది కోలుకున్నారు.




# ఇది ఎవరూ కాదనలేని నిజం...

**ఆదివారం జరగబోయే ఆస్కార్ ఈవెంట్ కోసం ఎంటర్‌టైన్‌మెంట్ టు నైట్‌ప్రోగ్రామ్ హోస్ట్ యాష్ క్రాసన్ మెగాపవర్‌స్టార్ రామ్ చరణ్‌ను ఇంటర్వ్యూ చేశారు. ఈసందర్భంగా 'నాటు నాటు' పాట సాధించిన ఘనత గురించి చరణ్‌ప్రస్తావించారు. అలాగే దర్శకధీరుడు రాజమౌళితో వర్క్‌చేయటం తనకెలాంటి అనుభూతినిస్తుందో కూడ ఆయన వివరించారు. ఇదే ఇంటర్వ్యూలో మన వెర్సటైల్ యాక్షన్ హీరో చరణ్ ఆస్కార్ ఈవెంట్‌లో పాల్గొనాలనుకునే సెలబ్రిటీల పేర్లను వెల్లడించారు. తనకెంతో ఇష్టమైన ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఇద్దరు ఫిల్మ్‌మేకర్స్ పేర్లను తెలిపారు. ఈ ఇంటర్వ్యూలో చరణ్ ఇంకా ఏమన్నారంటే.. ఆయన మాటల్లోనే..**

–నాటు నాటు సాంగ్ కేవలం ఆర్‌ఆర్‌ఆర్ మూవీలోని పాట మాత్రమే కాదు. ఇది అందరి పాట.. ప్రజలందరూ మెచ్చిన పాట.. భిన్న సంస్కృతులకు చెందిన వేర్వేరు వయసుల కు చెందినవారు పాటలోని సాహిత్యం అర్థం కానప్పటికీ తమ పాగా స్వీకరించారు. పాట బీట్ పుట ట్యాపింగ్‌గా అందరూ మెచ్చేలా ఉంది. జపాన్ నుంచి యుఎస్ వరకు ప్రతి ఒక్కరూ పాటను ఇష్టపడ్డారు. దీన్నంతా మూడో వ్యక్తిగా నేను గమనిస్తూనే ఉన్నాను. ఇది ఎవరూ కాదనలేని నిజం.. ఇంత కంటే గొప్పగా ఏదీ కోరుకోను..

–ఉక్రెయిన్‌లోని ప్రెసిడెంట్స్ ప్యాలెస్ ముందు వారం రోజులపాటు నాటు నాటు.. పాటను రిహార్సల్స్ చేశాం.. అక్కడి ప్రెసిడెంట్ కూడ ఓ నటుడే .కాబట్టి ఆయన అక్కడ షూటింగ్ చేసుకుం టామనే మా అభ్యర్థనను మన్నించారు. పాట చిత్రీకరణ లో నూట యాభై మంది డ్యాన్సర్లు సెట్‌లో పాల్గొన్నారు.. ఇంకా 200 మంది యూనిట్ సభ్యులున్నారు.. ఈ పాటను చిత్రీకరించటానికి 17 రోజుల సమయం పట్టింది.. డాన్స్ చేసే క్రమంలో చాలా రీటేక్స్ తీసుకున్నాం.. నేనైతే నాలుగు కిలోల బరువు తగ్గిపోయాను. ఆ కష్టం గురించి ఇపుడలా లోచించినా నా కాళ్లు వణుకుతాయి..

– నా నుంచి , నా సహ నటుడు (ఎన్టీఆర్) నుంచి ఎలాంటి అవుట్‌పుట్ రావాలనే దానిపై మా దర్శకుడు రాజమౌళి చాలా చాలా జాగ్రత్తలు తీసుకునేవారు.. మా డానన్స మూమెంట్స్ లయబద్ధత, ప్రతి ఫ్రేమ్ పర్ఫెక్ట్‌గా ఉండాలని మా డైరెక్టర్ చాలా పర్టిక్యులర్‌గా ఉండేవారు.. ఆయన ఆ సమయంలో మమ్మల్ని ఎంత హింస పెట్టినా దానికి తగ్గ ఫలితం దక్కింది.. (నవ్వుతూ).. నేను రాజమౌళిగారితో ఎపుడు పనిచేసినా నా బ్రెయిన్‌ని స్విచ్ఛాఫ్ మోడ్‌లో పెట్టేసుకుంటాను. ఎందుకంటే ఆయన మనసులో ఏముందో మనం ఊహించలేం.. అలాగే ఆయన పనిలో ఆయన చాలా నిష్ణాతుడు.. ఓ టెక్నీషి యన్‌గా తనకేం కావాలో బాగా తెలుసు.

– కేట్ బ్లాంచెట్, టామ్ క్రూయిజ్, వంటి వారి సినిమాలను చూస్తూ పెరిగాను.. టామ్‌క్రూయిజ్ చాలా గొప్ప వ్యక్తి... ఆయనతో కలిసి పనిచేసే అవకాశం వస్తే చాలా గొప్ప.. ఆయ నెంతో స్ఫూర్తిదాయకమైన వ్యక్తి.

**త్వరలోనే జరగబోతున్న ఆస్కార్ అవార్డ్స్ కార్యక్రమం సంధర్భంగా ఎగ్జయిటెడ్‌గా ఉన్నాను.. అలాగే తెలియని నెర్వస్‌నెస్ ఉంది. ఓ నటుడిగా అక్కడ ఉంటానో లేక ఫ్యాన్‌బాయ్‌గా ఉంటానో తెలియటం లేదు.. ఎందుకంటే నేను ఎవరినైతే చూస్తూ పెరిగాను వారందరినీ అక్కడ చూడబోతున్నాను. అది తలుచుకుంటుంటేనే చాలా ఎగ్జయిటింగ్‌గా అనిపిస్తుంది..**

– ఆస్కార్‌న అవార్డుకి మా సంగీత దర్శకులు ఎంఎం కీరవాణిగారు అర్హులు.. ఆయన తన రంగంలో 27 ఏళ్లుగా పయనిస్తు న్నారు.. ఇన్నేళ్లకు ఆయనకు ఆస్కార్ అవార్డు వస్తుంది.. కీరవాణిగారికి సపోర్ట్ చేయటానికి ఓ కుటుంబంలాగా మేమంతా ఇక్కడకు వచ్చాం..

–ఆర్ఆర్ఆర్ గొప్ప కళాత్మక చిత్రం. దీని పరంగా మాకు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రేమ, అభినందనలుదక్కాయి.. ఇపుడేదైతే దక్కుతుందో అదంతా అదనం.. మేం ఈ క్షణాలను ఆస్వాదిస్తున్నాం.. మక్కా ఆఫ్ సినిమా అయిన హాలీవుడ్ మమ్మల్ని రసీవ్ చేసుకున్న తీరు ఎంతో గొప్పగా ఉంది.. మారు సహృదయంతో ఆదరించారు. మంచి సినిమా కు భాషతో పనిలేదు. ఆర్ఆర్ ఆర్ అందుకు ఒక మంచి ఉదాహరణ.. ఇలాంటి గొప్ప క్షణాల్లో నా దర్శకుడు రాజమౌళి గారితో భాగమైనందుకు ఎంతో గొప్పగా ఆనందంగా ఉంది.

–భిన్న సంస్కృతులతో కూడిన ఆడియెన్స్ ఎంతగానో ఇష్టపడే ఫ్రాంచేజీ చిత్రాల్లో నేను భాగం కావాలనుకుంటున్నాను.. ఇపుడు సినిమా గ్లోబల్ అయ్యింది.. సినిమాకున్న హద్దులన్నీ చెరిగిపో తున్నాయి.. ఇలాంటి సినీ గ్లోబలైజేషన్ సమయంలో నేను సినీ ఇండస్ట్రీలో ఉండటం అదష్టంగా భావిస్తున్నాను..నేను హాలీవుడ్‌లో చాలా మంద ఇదర్శకులతో కలిసి పనిచేయాలనుకుంటున్నాను.. వారిలో జెజె అబ్రమ్స్ ఒకరు. క్వెంటిన్ టరాన్టినో నాకు ఎంతో ఇష్టమైన దర్శకుడు. ఆయన డైరెక్టు చేసిన వార్ మూవీ ఇన్‌గ్లోరి యస్ బాస్టర్స్ నాకు ఆల్ టైం ఫేవరేట్ మూవీ... ఆయన నాపై ఎంతో ప్రభావాన్ని చూపారు. ఈ దర్శకులు వారితో పనిచేసే నటులకు సవాలు విసురుతుంటారు.

# తెలుగులో కాజల్ అగర్వాల్ 'ఘోస్టీ'

అగ్ర హీరోయిన్ కాజల్ అగర్వాల్, సీనియర్ హీరోయిన్ రాధిక శరత్‌కుమారన, కోలీవుడ్ నటుడు యోగిబాబు ప్రధాన తారాగణంగా రూపొందిన తమిళ చిత్రం 'ఘోస్టీ' . కళ్యాణ్ దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ తీసుకొస్తోంది.. ఉగాది సందర్భంగా తెలుగు, తమిళ భాషల్లో ఈచిత్రం విడుదల కానుంది.. ఉగాదికి సినిమా విడుదల కానున్న సందర్భంగా గంగ ఎంటర్‌టైన్ మెంట్స్ అధినేత మాట్లాడుతూ, ఘోస్టీలో కాజల్ అగర్వాల్ ద్విపాత్రాభినం చేస్తున్నారని అన్నారు. పోలీసు, హీరోయిన్.. రెండు పాత్రల్లో ఆమె కన్పించను న్నారని అన్నారు. రెండిటి మధ్య చాలా వ్యత్యాసం ఉంటుందన్నారు. ఆత్మలకు, కాజల్ పాత్రలకు సం





బంధం ఏమిటనేది ఆసక్తికరంగా ఉంటుందన్నారు. ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించటంతోపాటు ఉత్కంఠ కు గురిచేసేచిత్రమన్నారు. సామ్ సిఎస్ సంగీతం మెయిన్ పిల్లర్‌గా పేర్కొన్నారు.. త్వరలో ఈచిత్రం తెలుగు ట్రైలర్‌ను విడుదల చేయను న్నామని పేర్కొన్నారు. ఈ చిత్రంలో షార్ట్‌ఫిల్మ్ తీయాలనుకునే ఔత్సాహిక దర్శకుడిగా యోగి బాబు నటిస్తు న్నారు.. తనతోపాటు స్నేహతుల ను మణిరత్నం అసిస్టెం ట్లుగా కాజల్ అగర్వాల్‌కు పరిచయం చేసుకుంటారు.. హీరోయిన్ దగ్గరకు వెళ్లబోయి పోలీసు దగ్గరకు వెళతారు. యోగిబాబు మాత్రమే కాదు.. చాలా మంది ఆ విధంగా కన్ఫ్యూజ్ అవు తారు.. హీరోయిన్ అనుకుని దగ్గరకు వచ్చిన వాళ్లతో నేను పోలీస్ అని చెబుతూ కాజల్ ఒక్కటి పీకడం వంటి సన్నివేశాలుంటాయి.. ఇందులో కెఎస్ రవికుమార్ గన్స్‌ను డీల్‌చేసే మాఫియా పాత్రలో కన్పించనున్నారు..

# 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి'

సూపర్‌హిట్ చిత్రాల తర్వాత నటుడు నాగశౌర్య, దర్శకుడు శ్రీనివాస్ అవసరాల కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ ఫలానా అబ్బాయి, ఫలానా అమ్మాయి'.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. ఈ ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఫిల్మ్‌లో మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. టీజీ విశ్వప్రసాద్, పద్మజ దాసరి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. కల్యాణి మాలిక్ సంగీతం అంది



స్తున్నారు.. ఈచిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. మార్చి 17న ఈచిత్రం విడుదల కానుంది.. తాజాగా ఈచిత్రం నుంచి మూడో పాటను యూనిట్ విడుదల చేసింది.. నీతో ఈ గడిచిన కాలం.. అనే పాట ఆకట్టుకుంటోంది.. ఈ పాట కూడ కనుల చాటు మేఘమా.. టైటిల్ సాంగ్ తరహాలోనే వినసొంపుగా , వినగానే నచ్చేలా ఉంది. గాయని గీతామాధురితో కలిసి కల్యాణి మాలిక్ ఈ పాటను ఎంతో అందంగా ఆలపించారు. నాయకా, నాయికలకు ఒకరిపై ఒకరకున్నఇష్టాన్ని , ప్రేమని తెలిపేలా సాగిన నాతో ఈ గడిచిన కాలం.. సాంగ్ లిరికల్ వీడియో ఎంతో ఆకట్టుకుంటోంది. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ , విజువల్స్ కట్టిపడేస్తున్నాయి.. ప్రకృతి అందాల మధ్య వారి ప్రేమ బంధాన్ని చూపించిన తీరు మెప్పిస్తోంది.. ఈ పాటకు రఘు మాస్టర్ కొరియోగ్రఫీ వహించారు.



# వాళ్లిద్దరూ ఒకటయ్యారట!

## సోషల్‌మీడియాలో నరేష్ ట్వీట్!



సీనియర్ నటుడు నరేష్, నటి పవిత్ర వ్యవహారంపై కొంతకాలంగా జరుగుతున్న ప్రచారాన్ని నిజం చేస్తూ ఆయన మరోసారి వివాహ బంధంలోకి అడుగు పెట్టారు.. పవిత్రా లోకేష్‌ను వివాహం చేసుకున్నట్టు ఆయన ట్వీట్ చేశారు. ఒక పవిత్రం బంధం, రెండు మనసులు మూడు ముళ్ళ, ఏడడుగులు మీ ఆశీస్సులు కోరుకుంటూ పవిత్ర నరేష్ అంటూ. పోస్ట్‌చేశారు. ఈ ట్వీట్‌లో ఒక వీడియో కూడ ఉంది.. అందులో నరేష్, పవిత్ర వివాహం చేసుకున్నట్టు కన్పిస్తోంది.. బ్యాగ్రౌండ్‌లో కొంతమంది ఉన్నారు. అయితే నిజం పెళ్లా, లేదా ఏదైనా సినిమా కోసమా ..లేదావెబ్‌సిరీసన కోసమా? అనేది తెలియదు.. అయితే ప్రమోషనల్ స్టంట్ అనే కామెంట్లు విన్పిస్తున్నాయి..ఇదంతా ఏదైనా సినిమానో లేక వెబ్ సిరీస్‌కు చెందిన ప్రమోషన్ స్టంట్ అయి ఉంటుందనే టాక్ కూడ లేకపోలేదు. కాగా గత డిసెంబర్ 31న తాము కొత్త అడుగులు వేస్తున్నామని చెబుతూ, లిప్‌లాక్ ఇస్తున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన సంగతి తెలిసిందే.. అది అప్పట్లో తెగ వైరల్ అయ్యింది.. ఇపుడు మరో సారి ఈ జంట సోషల్‌మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది..

# ఏంజిల్ లుక్స్

బాలీవుడ్ బ్యూటీ హ్యుమాఖురేషీ... నిత్యం సోషల్ మీడియాలో అభిమానులకు టచ్‌లోనే ఉంటుంది. ఈ భామ తాజాగా అందాల విందు వడ్డిస్తూ చేసిన ఫొటోషూట్ కాస్తా వైరలైకూర్చుంది..ఏంజిల్ తరహాలో భిన్నమైన కాస్ట్యూమ్స్‌తో అలరి స్తోందనే కామెంట్లు వచ్చిపడు తున్నాయి..ఈ ఫొటోలను ఆందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ భామ కెరీర్ విషయానికొస్తే.. దక్షిణాదిన పలు చిత్రాల్లో కన్పించి పాన్‌ఇండియా స్థాయిలో ఒకింత గుర్తింపు తెచ్చుకుంది..ప్రస్తుతం హిందీలో రెండు చిత్రాల్లో నటిస్తోంది.. అంతేకాకుండా రెండు వెబ్‌సిరీస్‌లుకూడ నటిస్తూ అలరిస్తోంది.. అందమైన ముఖకవళికలు, ఆకట్టుకునే ఫిజిక్ ఈ భామ సొంతం అనే చెప్పాలి..

# రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'చిక్లెట్స్'

శ్రీనివాసన్ గురు సమర్పణలో ఎస్ఎస్‌బి ఫిల్మ్స్ పతాకంపై సాత్విక్ వర్మ, జాక్ రాబిన్‌సన్, మంజీరా రెడ్డి, అమీర్తా హోల్డర్ నటీనటులుగా ముత్తు ఎం దర్శకత్వంలో శ్రీనివాసనన గురు తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన చిత్రం చిక్లెట్స్.. ఈచిత్రం నుంచి విడుదలైన ఒక పాటకు, ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది.. అన్నికార్యక్రమాలను పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.. ఈసందర్భంగా ఈచిత్రంలో రెండోపాట నా ఆశే వేవే.లు. అనే సాంగ్‌ను విడుదలచేశారు.. ఈసినిమాకు బాలమురళి బాబు చక్కటి సంగీతం అందించారు.. అందరికీ



అర్థమయ్యేలా వనమాలి రాసిన లిరిక్స్‌కు సింగర్ సౌమ్య మాధవన్ చాలా చక్కగా ఆలపించారు. నిర్మాత శ్రీనివాసన్ గురు మాట్లాడుతూ, ఈ పాటను వింటుంటే చాలా క్లాసీగా ఇంట్రెస్ట్‌గా చాలా కొత్తగా అన్పిస్తుందన్నారు. తక్కువ సమయంలో ఈ పాటకు మంచి స్పందన రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈసినిమా కథ విషయానికొస్తే.. ఇపుడున్న జనరేషన్ అందరూ వారిక ఏం కావాలి..ఏది వద్దు అనే వాటిపై పూర్ మెచ్యూర్డ్‌గా ఆలోచిస్తున్నారని, అందుకే 90 జనరేషన్ పిల్లలకు, 2కె జనరేషన్ పిల్లలకు ఉన్న తేడా ఏంటి. అలాగే పిల్లలకు పేరెంట్స్‌కు మధ్య జరుగు తున్న సంఘర్షణ ఏంటి అనేది మా చిక్లెట్స్ సినిమాలో చెప్పటం జరిగిందన్నారు. కుటుంబానికి నచ్చే విధంగా మంచి మెసేజ్ ఉండేలా తెరకెక్కించటం జరిగిందన్నారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న మాచిత్రాన్ని అందూ ఆదరిస్తారని కోరుకుంటున్నట్టు తెలిపారు.

# 'భీష్మ పర్వం' ప్రారంభం

చేతన్ చేను హీరోగా నూతన దర్శకుడు ప్రేమ్‌కుమార్ దర్శకత్వంలో రూపొందనున్న చిత్రం భీష్మపర్వం.. ప్రేమ్‌కుమార్, చేతన్‌చేను నిర్మిస్తున్న ఈచిత్రం పూజాకార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది.. ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. ఎర్రవెల్లి భాస్కర్, ఎర్రవెల్లి ప్రవీణ్, తరుణ్‌భాస్కర్, జయశంకర్ కెమెరా స్విచ్ఛాన్ చేశారు. పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కనున్న ఈచిత్రం కోసం రామోజీ ఫిల్మ్‌సిటీ



దగ్గరలో 40 అడుగుల కాళీ మాత సెట్ వేసి వందమంది ఫైటర్లతో భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నారు.. పిఎంకే ఇంటర్నేషనల్స్, చేతన్ చేను ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈచిత్రంలో రోషిని సహోతా హీరోయిన్‌గా నటిస్తోంది.. అనూప్ శర్మ విలన్‌గా నటిస్తున్నారు.

# 'ఇంటింటి రామాయణం'

సూర్యదేవర నాగవంశీ, మారుతి టీమ్ సమర్పణలో ఐవివై ప్రొడక్షన్స్ నిర్మించిన కుటుంబ కథాచిత్రం 'ఇంటింటి రామాయణం'.. వెంకట్ ఉప్పుటూరి గోపీ చంద్ యిన్నమూరి నిర్మాతలు.. నరేష్, రాహుల్ రామకృష్ణ, నవ్యస్వామి, సురభి ప్రభావతి, గంగవ్వ ప్రధానపాత్రల్లో నటించారు. ఈచిత్రానికి సురేష్ నరెడ్ల దర్శకత్వం వహించారు. కళ్యాణి మాలిక్ సంగీతం అందిస్తున్నారు.. గ్రామీణ నేపథ్యంలో మధ్య తరగతి కుటుంబ కథగా తెరకెక్కిన ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.. ఈచిత్రం త్వరలోనే థియే టర్లలో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమైంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. నిర్మాత నాగవంశీ సూర్యదేవర మాట్లాడుతూ,



డిస్ట్రిబ్యూటర్‌గా ఉన్న వెంకట్‌కి నిర్మాతగా మారమని సూచించానని, అలా మారుతిగారుని వెళ్లి కవవగా, ఆయన వీరిద్దరికీ ఇచ్చిన బహుమతి ఈసినిమా అన్నారు. మొదట దీన్ని డిజిటల్ సినిమాగా ప్రారంభించటం జరిగింద`న్నారు. అవుట్‌పుట్ చూసినతర్వాత థియేటర్‌లోఆడతుందన్న నమ్మకంతో విడుదల చేస్తున్నామని తెలిపారు. నా స్నేహితులు నిర్మాతలుగా మారి తీసిన ఈచిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నానని అన్నారు. ప్రముఖ దర్శకుడు మారుతి మాట్లాడుతూ, సురేష్ నా దగ్గర కొత్తజంట నుంచి ఐదారు సినిమాకు దర్శకత్వ శాఖలో పనిచేశాడని అన్నారు. ఆ తర్వాత దర్శకత్వ ప్రయత్నాలు మొదలుపెట్టి సురేష్ ఒక సారి కథ రాసుకున్నాను అని చెప్పాడని అన్నారు. కథ వినగానే నాకు చాలా నచ్చిందన్నారు. ఇది ప్రతి ఇంటికి, ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే కథ అన్నారు. ఇతర భాషల్లో విడుదల చేసినా ఈచిత్రానికి చక్కటి ఆదరణ లభిస్తుందన్నారు. దర్శకుడు సురేష్ నరెడ్ల, ప్రముఖ నటుడు నరేష్, రాహుల్ రామకృష్ణ, నటి నవ్యస్వామి, నిర్మాతలు వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ యిన్నమూరి తదితరులు మాట్లాడారు.

# రాష్ట్రష ఫాస్టర్ల సంఘం అన్వేష్‌కు సన్మానం

**ఇచ్ఛాపురం, మార్చి 10 ప్రభాతవార్త**



వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన ప్రత్తి అన్వేష్‌కు రాష్ట్ర ఫాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ ఘనంగా సన్మానించింది. రాష్ట్ర అధ్యక్షులు ప్రతాప్‌సిన్హా, జిల్లా అధ్యక్షులు డిఎస్‌విఎస్‌కుమార్ ఆధ్వర్యంలో అన్వేష్‌ను సన్మానించారు. క్రైస్తవ సంస్థల స్థల పరిరక్షణకు, చర్చిల నిర్మాణం కోసం ఈ నెల 27న ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఫాస్టర్ల సంఘం సీనియర్ సిటిజన్ సంఘం తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగంపై మున్సిపల్ అధికారులు సోదాలు

**ఇచ్ఛాపురం, మార్చి 10 ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ వినియోగంపై అధికారులు సోదాలు నిర్వహించారు. డైలీమార్కెట్, మెయిన్‌రోడ్డులో గల కిరాణా దుఖాణాలు, స్వీటు దుఖాణాలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, హోటళ్లు, హోల్‌సేల్‌దుఖాణాల్లో ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్‌పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. 650 గ్రాముల ప్లాస్టిక్‌ను సీజ్ చేసి 900 రూపాయలు జరిమానా విధించారు. మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ ఆధ్వర్యంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్రకుమార్, సచివాలయం శానిటేషన్ సిబ్బంది దాడుల్లో పాల్గొన్నారు. చెక్కతో తయారు చేసిన చెంచాలు వాడాలని, గుడ్డతో తయారు చేసిన సంచులను వినియోగించాలని ఆదేశించారు.

# రైల్వే అండర్ పాసెజ్ నిర్మాణం కోసం ఎలియన్స్ క్లబ్ వినతి

**ఇచ్ఛాపురం, మార్చి 10 ప్రభాతవార్త**



స్థానిక రత్తకన్న ఎల్‌సి గేట్ వద్ద నార్త్ కేబిన్ సమీపాన రైల్వే అండర్ పాసెజ్ నిర్మాణం చేపట్టాలని ఎలియన్స్ క్లబ్ ప్రతినిధులు రైల్వే అధికారులను కోరారు. ఈ మేరకు ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఖుర్దా రోడ్డు డివిజనల్ రైల్వే మేనేజర్ రింకేష్ రాయ్, డివిజనల్ ఇంజనీర్ రవికుమార్ యాదవ్‌లను కలిసారు. రైల్వే అండర్ పాసెజ్ నిర్మాణం ఈ నెలాఖరు నాటికి చేపడతామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. అలాగే రైల్వే నిధులతోఓవర్ బ్రిడ్జి నిర్మాణం కూడా చేపడతామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. బరంపురం-విశాఖపట్నం ఇంటర్‌సిటీ ట్రైన్ వేళలు మార్చే విషయంపై కూడా అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఉమాశంకర్, కోశాధికారి సత్యమయ్య, ఢిల్లేశ్వరరావు, జాడు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం సుధాకర్‌ని గెలిపించండి

**సోంపేట, మార్చి 10 ప్రభాతవార్త**



మార్చి 13న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీతంరాజు సుధాకర్‌ను మొదటి ప్రాధాన్యత ఓటు వేస అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచార కార్యక్రమంలో ఇచ్ఛాపురం నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ సోంపేటలో గల జిల్లా కోర్టు న్యాయవాదులు మరియు సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోంపేట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసుతో పాటుగా పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి మండలంలో పర్యటిస్తూ వైఎస్సార్ సీపీ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించి సహ కరించాలని న్యాయవాదులకు కోరారు. కార్యక్రమంలో జెడ్పీటిసి సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# పొలంలో కుప్పలు... రైతులకు తిప్పలు

**గార, మార్చి 10 ప్రభాతవార్త**

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు నిలిపివేయడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎంతో కష్టపడి పండించిన పంట అమ్ముకోలేక నానా ఇబ్బందులకు గురౌతున్నారు. పోని ఎంతో కొంతకు మిల్లర్లకు అమ్ముకుందామన్నా మిల్లర్లు కూడా ముందుకు రావడం లేదు. దీనితో రైతులు తాము పండించిన పంట పొలంలోనే వరి కుప్పలు ఉంచారు. పెట్టుబడులు ఎక్కువైనప్పటికీ ధాన్యం అమ్మాలంటే కొనేవారు అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన రైతులకు వడ్డీ భారం పెరుగుతుంది. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మండలంలోని రైతులు కోరుతున్నారు.

# పారాపురంలో జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమం

**కొత్తూరు, మార్చి 8 ప్రభాతవార్త**



ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార నేపథ్యంలో అన్ని పార్టీలు తాము బలపర్చిన అభ్యర్థులను గెలిపించుకోవడంలో తమ శక్తియుక్తులను కూడగట్టుకుంటూ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార జోరును పెంచాయి. ఈ సందర్భంగా కొత్తూరు మండలం పారాపురం గ్రామానికి చెందిన తోట సోదరులు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు తోట నందకుమార్, తోట కిరణ్‌కుమార్ లిరువురుతో పాటు పారాపురం ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణలు కలిసి సంయుక్తంగా గ్రామంలోని గ్రాడ్యుయేట్ ఓటర్లను, గ్రామ సచివాలయ కార్యాలయ సిబ్బందిని కలిసి ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా పలువరు గ్రాడ్యుయేట్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ అధ్యక్షులు తోట నందకుమార్, తోట కిరణ్‌కుమార్, పారాపురం ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థి తరపున నివగాంలో ముమ్మర ప్రచార

**కొత్తూరు, మార్చి 10 ప్రభాతవార్త**



ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కొత్తూరు మండలంలోని వంశధార నదీతీర గ్రామమైన నివగాంలో మాజీ సర్పంచ్ నూలు వీరభద్రస్వామి ఆధ్వర్యంలో ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నూలు వీరభద్రస్వామి పలువురు ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును బలపరుస్తూ మీ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా తిరుగుతూ ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఓటర్లను కోరారు. దీంతో పాటు ఓటు వేసే విధానాన్ని గ్రాడ్యుయేట్ ఓటర్లకు తెలియజేశారు. ఎమ్మెల్సీ ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నూలు వీరభద్రస్వామి వెంట సర్పంచ్ ప్రతినిధి సోమేష్, నీలంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సుధాకర్ గెలుపుతోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి

**ఆమదాలవలస, మార్చి 10 ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైకాపా అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి జరుగుతుందని నియోజకవర్గం సీనియర్ వైకాపా నాయకులు కోట గోవిందరావు అన్నారు. మండలంలోని ఇసర్లపేట, మందాది, బొడ్లపాడు, వైకుంఠపురం తదితర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట గోవిందరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధికి జగన్మోహన్‌రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని, వెనుకబడిన జిల్లాలో సంక్షేమానికి ప్రత్యేక నిధులు తీసుకుంటున్న ఘనత సిఎంకే దక్కుతుందన్నారు. సీతంరాజు సుధాకర్‌కు మొదట ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టభద్రుల ఓటర్లుకు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కోట జశ్వంత్‌కుమార్, బుడుమూరు మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆమదాలవలస బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కణితి నామినేషన్

**ఆమదాలవలస, మార్చి 10 ప్రభాతవార్త**



ఆమదాలవలస బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కణితి విజయలక్ష్మి శుక్రవారం నామినేషన్లు వేశారు. కార్యదర్శిగా అల్లాడ విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా డోల రమణమూర్తి వేశారు. తుది గడువు శనివారంతో ముగుస్తుందని ఎన్నికల అధికారి సాధు ధనుంజయరావు తెలిపారు. అధ్యక్ష పదవికి పోటీ పడితే ఈ నెల 25న ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**ఆమదాలవలస, మార్చి 10 ప్రభాతవార్త**



సరుబుజ్జిలి మండలం బొప్పడం గ్రామంలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ వారి సౌజన్యంతో ఎస్‌ఎస్‌టి వారి ఆధ్వర్యంలో కళాజాత కళాకారుల ద్వారా ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం జరుపబడింది. సైబర్ మోసాలు కొరకు టోల్ ఫ్రీ 1930, రిజర్వ్ బ్యాంక్-ఇంటిగ్రేటెడ్ అంబడ్స్‌మన్ టోల్ ఫ్రీ 14448 నెంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ పి.వెంకన్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాజాత బృందం కె.శంకరరావు, కె.కృష్ణారావు, ఎం.లక్ష్మి సిబ్బంది నిర్వహించారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

**బూర్జ, మార్చి 10 ప్రభాతవార్త**



మండలంలోని తోటవాడ గ్రామంలో సచివాలయ కన్వీనర్ మండల సచివాలయం కన్వీనర్ గుమ్మడి రాంబాబు, స్థానిక సర్పంచ్ సూర ఆనందరావు ఆధ్వర్యంలో ఆవులకు మరియు గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువైద్యాధికారి జి.వెంకటరావు వేయించారు. ఈ టీకాల కార్యక్రమం ఈ నెల ఒకటో తేదీ నుంచి 31వ తేదీ వరకు మండలంలో ఉండే అన్ని పశువులకు వేయడం జరుగుతుందని, పాడి రైతులందరూ తమ పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తుగా ఈ టీకాలు విధిగా వేయించాలని కోరారు. ఇప్పటి వరకు మండలంలో 1650 పశువులకు టీకాలు వేశామని, అందరి పాడిరైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కొల్లవలస పశువైద్యాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్‌స్ఫూర్తి కళాబృందంతో చైతన్య నాటికలు

**పాతపట్నం, మార్చి 10 ప్రభాతవార్త**



పాతపట్నం మండల కేంద్రం బస్టాండ్ ప్రాంగణంలో కొరసవాడ, మెయిన్‌రోడ్డు దరిలో శ్రీకాకుళం ఎస్‌పి ఆదేశాల మేరకు సిఐ వినోద్‌బాబు, ఎస్సై ఎన్.కామేశ్వరరావు, సిబ్బంది సహకారంతో స్ఫూర్తినాటిక కళాజాతర ప్రజలకు ఆకట్టుకుంది. ముఖ్యంగా మైనర్ బాలికలపై అత్యాచారం, మహిళలపై అత్యాచార సంఘటనలు గూర్చి నేర ప్రవృత్తి తదితర విషయాలపై అవగాహన కల్పించారు. చట్టం తన పని తాను చేసుకుంటుందని ప్రజలకు చైతన్యపరిచారు.

# ఆడపిల్లలను రక్షిద్దాం-లింగ వివక్షను అరికడదాం

**జలుమూరు, మార్చి 10 ప్రభాతవార్త**



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు తాడేల శ్రీకాంత్, వంశీకృష్ణ ఆధ్వర్యంలో పిసిపిఎన్‌డిటి చట్టం ప్రకారం ఆడపిల్లలను రక్షిద్దాం లింగవివక్షను అరికడదాం అనే నినాదంతో వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు ర్యాలీ నిర్వహించారు. కూతురంటే కాదు భారం కుటుంబానికి దేవుడిచ్చిన వరం, ఆడపిల్లపై నిరాధారణ ఏమి న్యాయం? తల్లి గర్భంలోనే తుంచుడం అన్యాయం అని నినాదాలతో ర్యాలీ హోరెత్తింది, ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ చిన్నరాజులు, సిహెచ్‌ఓ పద్మావతి, ఫార్మాసిస్ట్ ఎ.చిన్నారావు, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

**జలుమూరు, మార్చి 10 ప్రభాతవార్త**



మండలంలోని కొండపోలవలస గ్రామంలో ఉన్న ప్రతి పశువుకు నాలుగు నెలలు దాటిన వాటి పెయ్యలకు ఎడి ఎం.లోకనాధం ఆధ్వర్యంలో పశువైద్యాధికారి సంతోష్‌కుమార్ గాలికుంటు వ్యాధి నివారణకు శుక్ర వారం టీకాలు వేశారు. ఈ గ్రామంలో సుమారు 130 టీకాలు వేసినట్లు పశువైద్యాధికారులు తెలిపారు. 13 పశువులకు టీకా వేయక ముందు రక్త నమూనా సేకరించి టీకా వేసిన తర్వాత మళ్లీ ఆదే పశువుకు 21 రోజులు తర్వాత మరలా రక్తనమూనా సేకరించి టీకా తాలుకా ప్రభావితం ఎంత వరకు ఉన్నది అని తెలుసుకోవడం జరుగుతుంది. ఇంత వరకు సుమారు మండలంలో 200 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ లక్ష్యాన్ని మార్చి 31 లోగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణపై అవగాహన సదస్సు

**జలుమూరు, మార్చి 10 ప్రభాతవార్త**

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు తాడేల శ్రీకాంత్, వంశీ ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది, ఆశా వర్కర్లుకు శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నులిపురుగుల నివారణకు తగు సూచనలు ఇస్తూ ఈనెల 14న అన్ని పాఠశాలల్లో అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమం జరుగును. ఒకటి నుంచి రెండు సంవత్సరాల ప్రతి పిల్లలకు అరముక్క టాబ్లెట్‌ను, 2 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఒక టాబ్లెట్ (ఆల్‌బెన్డ్‌జోల్ 400 గ్రాములు) ఇస్తున్నట్లు తెలిపారు. నులిపురుగులు వ్యాపించు విధానం, నిర్మూలన వలన ప్రయోజనాలు చర్చించడం జరిగింది. మొత్తం పిల్లలు 5937 మందికి వేయనున్నట్లు తెలిపారు.

# ఐదు లీటర్ల నాటుసారాతో వ్యక్తి అరెస్ట్

**పాతపట్నం, మార్చి 10 ప్రభాతవార్త**



పాతపట్నం నీలకంఠపురం నివాసి చింతలపూడి జయరాం నాటుసారా ఉన్న సమాచారం తెలుసుకున్న ఎస్సై ఎన్.కామేశ్వరరావు మరియు సిబ్బంది దాడి చేసి 5 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని అతన్ని అరెస్ట్ చేశారు.

# హెల్మెట్, వాహన పత్రాలు లేని వారికి జరిమానా

**పాతపట్నం, మార్చి 10 ప్రభాతవార్త**



హెల్మెట్స్, లైసెన్స్, ఇన్సురెన్స్ లేని వాహనదారులకు జరిమానా విధిస్తున్నట్లు ఎస్సై కామేశ్వరరావు తెలిపారు. వాహనదారులకు వాహనం యొక్క సీబుక్, డ్రైవింగ్ చేసే వ్యక్తికి డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి ఇన్సురెన్స్ తప్పనిసరిగా ఉండాలని, మైనర్లకు వాహనం డ్రైవింగ్‌కు ఇవ్వకూడదని, విధి విధానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎంతటి వారికైనా కేసులు, జరిమానాలు తప్పవని ఎస్సై తెలిపారు.

# సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి : రెడ్డి శాంతి

**కొత్తూరు, మార్చి 10 ప్రభాతవార్త**



ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి బలపర్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రులు సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి గ్రాడ్యుయేట్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన కొత్తూరులో ఆమె జోరుగా హుషారుగా ప్రచారం చేసి పలువురు గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిశారు. అలాగే ఓటు వేసే విధానం గురించి పట్టభద్రుల ఓటర్లకు వివరించారు. అనంతరం మండలంలోని సిరుసువాడ గ్రామం నందు వైఎస్సార్‌సీపీ నాయకులు పంకజ్‌కుమార్ దాస్ కుమార్తె వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నవ వధూవరులు త్రిపుర, సంతోష్‌లను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆమె వెంట స్థానికసర్పంచ్ పడాల కృష్ణవేణి, కొత్తూరు జెడ్పీటీసీ కామక భాగ్యవతి, పారాపురం ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు లోతుగెడ్డ తిరుపతిరావు, కామక త్రినాధరావులతో పాటు పలువురు పట్టభద్రుల ఓటర్లు కూడా ఉన్నారు.

# వైకాపా ఎమ్మెల్సీని ఓడించాలి

**మందస, మార్చి 10 ప్రభాతవార్త**



పితాతోళి, పుచ్చపాడు, బైరిసారంగపురం గ్రామాల్లో పర్యటించి విద్యావంతులైన వేపాడ చిరంజీవిరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న వైకాపాకు బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో జీకేనాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బావన దుర్యోధన, ఐటీడీపి నియోజకవర్గ అధ్యక్షుడు తమ్మినేని ధనుంజయ, గొర్లె హరీష్, చింతాడ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# టూవీలర్ల కోసం బీఎస్ 6 ఇంజిన్ ఆయిల్స్

**సరుబుజ్జిలి, మార్చి 10 ప్రభాతవార్త**

ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్స్ (ఓఈఎం)లకు ప్రొప్రైయిటరీ ఆటోమోటివ్ పరిష్కారాల టియర్ 1 సరఫరాదారు యునోమిండా, తమ బీఎస్ 6 ప్రమాణాలు కలిగిన ఆటోమోటివ్ ఇంజిన్ ఆయిల్స్‌ను ద్విచక్ర వాహనాల కోసం విడుదల చేసింది. సందర్భంగా యునోమిండా లిమిటెడ్ టువీలర్ సెగ్మెంట్ హెడ్ రాజీవ్ జునేజా మాట్లాడుతూ మినరల్, సెమీ సింథటిక్ ఫుల్లీ సింథటిక్‌లో విడుదల చేసిన ఈ ఆయిల్స్ అత్యధిక విస్కాసిటీతో వైవిధ్యమైన లక్షణాలను కలిగి ఉన్నాయన్నారు. ఇవి అత్యున్నతంగా ఇంజిన్‌కు రక్షణ అందించడంతో పాటుగా గణనీయంగా నిర్వహణ ఖర్చులను సైతం తగ్గిస్తాయని తద్వారా ఇంజిన్ జీవితకాలం కూడా పెరుగుతుందన్నారు. యునోమిండా నుంచి అత్యున్నత నాణ్యత కలిగిన ఆటోమోటివ్ ఇంజిన్ ఆయిల్స్‌ను పెరోఫోమ్యాక్స్ పేరిట మినరల్ గ్రేడ్‌లో అందిస్తున్నారని చెప్పారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# జోరుగా సాగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**నరసన్నపేట, మార్చి 10 ప్రభాతవార్త**



స్థానిక రాజీవ్‌నగర్, పురుషోత్తంనగర్, సంతపేట, పసారువీధిలలో జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంను వైసీపీ నాయకులు నిర్వహించారు. ఈ ప్రచారంలో పట్టభద్రులైన ఓటర్లంతా తమ మొదటి ప్రాధాన్యత ఓటును వైఎస్సార్ పార్టీ బలపర్చిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పట్టణ మేజర్ పంచాయతీ సర్పంచ్ బురెల్లి శంకర్, ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, స్థానిక ఎంపీటీసీ నాగవంశం శ్రీనివాస్, వార్డు మెంబర్లు చీపురు నారాయణరావు, వండాన లక్ష్మణరావు, అందవరపు పాపారావు, రావాడ మోహనరావు, చింతు చిన్నప్పన్న, జగ్గునాయుడు, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

# అభయాంజనేయస్వామి ఆలయం పంచమ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎంజీఆర్

**పాతపట్నం, మార్చి 10 ప్రభాతవార్త**



పాతపట్నం మండలం తీమర గ్రామంలో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయస్వామి పంచమ వార్షికోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు (ఎంజీఆర్) పాల్గొని అభయాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పంచమ వార్షికోత్సవ కార్యక్రమానికి 10వేలు రూపాయలు ఆర్థిక విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలతో వర్ధిల్లాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, ఎంజీఆర్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**సోంపేట, మార్చి 10 ప్రభాతవార్త**



సోంపేట మండలం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటరమణ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల ద్వారా మూడు సంవత్సరాల చిన్నారుల నుంచి ఇంటర్మీడియెట్ విద్యార్థుల వరకు నులిపురుగుల మాత్రలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓతో పాటు ఎంపీపీ దాసు, కొర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సౌజన్య, ఎంఈఓ ఎస్.జోరాడు, ఎఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించండి

**కొత్తూరు, మార్చి 10 ప్రభాతవార్త**



ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కొత్తూరు మండలంలోని అల్తి ఏరియాలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్సీ ఓటర్లను ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును ఎమ్మెల్సీగా గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరారు. తెదేపా బలపర్చిన వేపాడకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలన్నారు. అలాగే ఓటు వేసే విధానాన్ని వివరించారు. గ్రాడ్యుయేట్ ఓటర్ల ప్రచార కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కలమట వెంట మండల తెదేపా అధ్యక్షులు పొత్రకొండ మోహనరావుతో పాటు పలువురు మండల తెదేపా నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీతంరాజు సుధాకర్ విజయానికి సహకరించాలి

**కోటబొమ్మాళి, మార్చి 10 ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ విజయానికి పట్టభ ద్రులు సహకరించాలని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావుకోరారు. శుక్రవారం మండలంలోని గంగరాం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఎమ్మెల్సీ అభ్యర్థిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో మండల విప్ అప్పన్న, పేడాడ జ్యోత్స్న వెంకటరావు, అప్పలనాయుడు తదితరులు ఉన్నారు. అలాగే మహాసాహెబ్‌పేట పంచాయతీ పరిధి కమలనాథపురంలో కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పంపతిరావు హేమసుందరరాజు ఎన్నికల ప్రచారం చేపట్టారు. పట్టభద్రుల గృహాలకు వెళ్లి మొదటి ప్రాధాన్యత ఓటు ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు వేయాలని అలాగే ఓటు వేసే విధానం గురించి పట్టభద్రులకు ఆయన అవగాహన కల్పించారు.

# వైసీపీ విజయానికి సారథులు మీరే

**కోటబొమ్మాళి, మార్చి 10 ప్రభాతవార్త**



వైసీపీ విజయానికి గృహసారథులే సారథులని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని దంత గ్రామంలో వార్డు మెంబర్లు, సర్పంచ్ గృహసారథుల గృహాలకు వెళ్లి పలు విషయాలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గృహసారథులు వారికి కేటాయించిన కుటుంబాలకు సంబంధించిన పూర్తి సమాచారంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అలాగే స్థానిక సంస్థల పట్టభద్రుల ఎన్నికలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన అభ్యర్థులను గెలిపించే దిశగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, సర్పంచ్ గొండు చాందిని, జెఎస్‌ఎ కోఆర్డినేటర్ గద్దవలస నాగభూషణరావు, టెక్కలి జెడ్పీటిసి సభ్యురాలు దువ్వాడ వాణి, అక్కయ్యవలస సర్పంచ్ ప్రతినిధి ఎస్.జనార్ధనరావు, నరసన్నపేట సీనియర్ శాసనసభ్యుడు వైసీపీ జిల్లాపార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాసు, వ్యక్తిగత సహాయకులు గొండుమురళి, కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులు బాడాన గోవిందరావు, మాజీ ఎంపీటీసీ ప్రతినిధి చల్ల తిరుపతిరావు, వెలమల కుమార్, వెలమల హరి, తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# డాక్టర్ వరుణ్‌కు ఘన సత్కారం

**కోటబొమ్మాళి, మార్చి 10 ప్రభాతవార్త**



వైఎస్సార్ సీపీ శ్రీకాకుళం జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు, స్థానిక వంశధార ప్రైవేటు విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్‌చింతాడ వరుణ్‌కు శుక్రవారం కళాశాల ఆవరణలో ఘన సత్కారం జరిగింది. ఈమేరకు విద్యాసంస్థల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. డాక్టర్స్ సెల్ విభాగానికి అంకిత భావంతో తన సేవలు అందజేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ చింతాడ అనిరుద్రుడు తదితరులు ఉన్నారు.

# శ్రీముత్యాలమ్మ గ్రామదేవత విగ్రహ ప్రతిష్ట ప్రారంభోత్సవం

**సారవకోట, మార్చి 10 ప్రభాతవార్త**



అలుదు గ్రామంలో బండారువాని చెరువు ప్రధాన రహదారి ప్రక్కన శ్రీముత్యాలమ్మ గ్రామదేవత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శాస్త్రోక్తంగా పురోహితులచే ప్రారంభోత్సవం మంగళవారం జరిగింది. పొట్నూరు భాస్కరరావు, ఈశ్వరమ్మ దంపతులు వారి కుమారులు రాము, మురళీ దంపతులు మరియు గ్రామస్తులు ఆధ్వర్యంలో జరిపారు. ఈ కార్యక్రమాన్ని సారవకోట మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, ఎంపీటీసీ రావాడ శ్రీను, సర్పంచ్ దండాసి, భక్తులు పలువురు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. గతపూర్వం నుంచి ఆనవాయితీగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సంబరం చేస్తుంటారని తెలిపారు. భజన బృందంచే భజన కార్యక్రమం నిర్వహించారు.

11-03Pg10exHMNWJQEf:Layout 1 3/11/23 12:52 AM Page 1



# ముగిసిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్



## 480 పరుగులకు ఆలౌట్


**అహ్మదాబాద్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ నాలుగో టెస్టుమ్యాచ్‌లో ఆసీస్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. ఉస్మాన్ ఖవాజా 180 పరుగులుతో చెలరేగాడు. కామెరూన్‌గ్రీన్ 114 పరుగులతో ఇద్దరూ సెంచరీలు బాదారు. భారత్ ఇక తన తొలి ఇన్నింగ్స్ ప్రారంభించింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 480 పరుగులకు ఆలౌట్ అయింది. తర్వాత ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా రెండోరోజు ఆటముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 36 పరుగులుచేసింది క్రీజులో రోహిత్‌శర్మ 17, శుభమన్‌గిల్ 18 పరుగులతో ఉన్నారు. దీనితో ఆసీస్ కంటే 444 పరుగులు వెనకబడింది. మూడోరోజు పూర్తిగా బ్యాటింగ్‌చేస్తేనే భారత్‌కు ఎలాంటి ఇబ్బందిరాదు. ఆసీస్‌మాదిరిగా టీమిండియా బ్యాటర్లు రాణించాలి. ఉస్మాన్‌తోపాటు గ్రీన్‌కూడా ఈ మ్యాచ్‌లో సెంచరీలు బాదారు. బ్యాటింగ్‌కు పిచ్ అనుకూలంగా మారడంతో ఆసీస్ బ్యాటర్లు చెలరేగారు. ఓవర్‌నైట్ స్కోరు 255/4తో కలిపి రెండోరోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ తొలి సెషన్‌లో ఒక్క వికెట్ కూడా ఇవ్వలేదు. ఈ క్రమంలోగ్రీన్‌కూడా టెస్టుల్లో తొలిసెంచరీని పూర్తిచేసాడు. ఇద్దరూ కలిసి ఐదో వికెట్‌కు ఏకంగా 208 పరుగులుజోడించారు. రవిచంద్రన్ అశ్విన్ 91/6 విజృంభించి వికెట్లు తీసాడు. కామెరూన్ గ్రీన్‌తో పాటు విలియమ్ క్యారీకూడా వెనువెంటనే పెవిలియన్‌కు చేరాడు. తర్వాత వచ్చిన స్టార్క్ కాసేపు అడ్డుగా నిలిచినా అశ్విన్ దెబ్బకు క్రీజును వీడాడు. తొలి ఓవర్‌నుంచి ఆసీస్ ఇన్నింగ్స్‌ను నడిపించిన ఉస్మాన్ ఖవాజా ఎట్టకేలకు అక్షర్‌పటేల్‌కు వికెట్ సమర్పించుకున్నాడు. డిఆర్ఎస్‌కువెళ్లిమరీ టీమిండియా ఫలితం రాబట్టింది. దీనితో 208 పరుగులకు ఎనిమిది వికెట్లను ఆసీస్‌కోల్పోయింది. మరో రెండు వికెట్లు తీసి ఆసీస్ జట్టును సత్వరమే ఆలౌట్‌చేద్దామని భావించిన భారత్‌కు టాడ్ మర్ఫీ 41, లయన్ 34 పరుగులతో అంతుబట్టనివిధంగా చెలరేగారు. వీరిద్దరూ తొమ్మిదో వికెట్‌కు 70 పరుగులుజోడించారు. అశ్విన్ బౌలింగ్‌లో మర్ఫీ వికెట్లముందు చిక్కాడు. చివరిలో లయన్‌కూడా అశ్విన్ బౌలింగ్‌లోనే విరాట్‌కోహ్లీ చేతికి క్యాచ్‌ఇచ్చి పెవిలియన్‌కు చేరడంతో ఆసీస్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. భారత బౌలర్లలో అశ్విన్ ఆరు, షమీ, జడేజా, అక్షర్ చెరో వికెట్‌తీసారు.




## ముంబయి ఇండియన్స్‌కు కొత్త జెర్సీ

**ముంబయి:** ఐపిఎల్ మాజీ ఛాంపియన్ ముంబయి ఇండియన్స్ వచ్చే ఐపిఎల్‌నుంచి కొత్త అవతారంలో దర్శనమిస్తున్నది. ఈ ఏడాది మరికొన్ని రోజుల్లో ఐపిఎల్ 2023 ప్రారంభం కానున్న తరుణంలో ఈక్యాష్‌రిచ్‌లీగ్ 16వ సీజన్‌కు ముందు ముంబై జట్టు తమ జెర్సీని మార్చేయాలని నిర్ణయించింది. అధికారిక ట్వీట్‌చేస్తూ తమ కొత్త జెర్సీ డిజైన్‌ను కూడా షేర్‌చేసింది. పాత బ్లూ, గోల్డ్ డిజైన్‌నుంచి మరీ డీవియేట్ కాకుండా ముంబయి ఫ్రాంచైజీ కొత్తజెర్సీని డిజైన్‌చేసింది. జెర్సీపై డార్క్, లైట్‌బ్లూ కలయికపైగోల్డ్ కలర్‌గీతలు కనిపిస్తున్నాయి. కొత్త జెర్సీతో అయినా తమ అదృష్టం మారుతుందని ముంబయి భావిస్తోంది. గత ఏడాది ఆడిన 14 మ్యాచ్‌ల్లోనే ముంబయి ఇండియన్స్ కేవలం నాలుగు మ్యాచ్‌లు మాత్రమే గెలిచింది. పాయింట్లపట్టికలో అట్టడుగు భాగాన నిలిచింది. ఇప్పటివరకూ ఐదు ఐపిఎల్ ట్రోఫీల్లో నెగ్గిన ముంబయి ఫ్రాంచైజీ ఈ సారి బలంగానే కనిపిస్తోంది. దానికితోడు రోహిత్, సూర్యకుమార్‌యాదవ్ తదితరులు మంచి ఫామ్‌లో ఉన్నారు. దీనితో తమ ఆరోట్రోఫీ ఖాయం అన్న ధీమాతో జట్టు ఉంది. జట్టులో పేసర్‌బుమ్రా ఈ ఏడాది ఐపిఎల్‌కు రాలేకపోతున్నాడు. వెన్నునొప్పికి శస్త్రచికిత్స చేసారు. ఆరునెలలపాటు ఆటకు దూరం అవుతున్న బుమ్రాతోపాటు రిచర్డ్సన్‌కూడా గాయంతో ఈసీజన్‌కు దూరం అయినట్లు ఆసీస్‌క్రికెట్‌బోర్డు తెలిపింది. కనీసం ఆరువారాలపాటు ఆటకు దూరంగా ఉంటాడని సమాచారం. తొలిమ్యాచ్‌లో ఆర్సీబీని ఢీకొట్టనున్న ముంబయి ఇండియన్స్ కొత్త జెర్సీతో హడావిడిచేయనున్నది.

## ఆసీస్ కెప్టెన్‌కు మాతృవియోగం



**సిడ్నీ:** ఆస్ట్రేలియా జట్టు కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ ఇంట విషాదం చోటుచేసుకుంది. ఆతని తల్లి మరియా కమిన్స్ కన్నుమూసారు. భారత్‌లో జరుగుతున్న బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో తొలిరెండు టెస్టుల్లో ఆస్ట్రేలియా ఓడిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌ల తర్వాత మూడో టెస్టులో కమిన్స్ ఆడలేదు. తల్లికి అనారోగ్యంతో స్వదేశం వెళ్లాడు. ఆమెపరిస్థితి విషమించడంతో నాలుగోటెస్టుకు కూడా తిరిగి రాలేదు. ఈసమయంలోనే కమిన్స్ తల్లి మరణించింది. ఈక్రమంలోనే నాలుగో టెస్టు రెండోరోజున ఆసీస్ ఆటగాళ్లందరూ చేతికి నల్లటి ఆర్మ్‌బ్యాండ్ ధరించి ఆడతారని ఆసీస్ క్రికెట్‌బోర్డు వెల్లడించింది. మరియాకమిన్స్ మరణవార్త తెలిసి మేం చాలా బాధపడుతున్నాం. ఆస్ట్రేలియా క్రికెట్‌జట్టుతరపున ప్యాట్‌కమిన్స్, ఆతని కుటుంబం, స్నేహితులకు మా సంతాపం తెలుపుతున్నట్లు ప్రకటించింది. బిసిసిఐ కూడా మరియా మరణవార్తపై స్పందించింది. భారత క్రికెట్ తరపున మరియా మరణంపై చాలా బాధపడుతున్నాం. ఈ కష్టకాలంలో ప్యాట్ ఆతని కుటుంబానికి మా సానుభూతి అని ట్వీట్‌చేసింది. కొంతకాలంగా బ్రెస్ట్ క్యాన్సర్‌తో మరియా బాధపడుతున్నది. ఇటీవలి కాలంలో పరిస్థితి మరింత దిగజారడంతో ఆమె ఆసుపత్రి పాలయింది. ఈ క్రమంలోనే భారత్‌లోజరుగుతున్న బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీనుంచి అర్థాంతరంగా ప్యాట్‌కమిన్స్ స్వదేశానికి వెళ్లాడు. ఇపుడు నాకుటుంబంతో ఉండటమే ముఖ్యం అనుకుంటున్నా. అస్ట్రేలియా క్రికెట్‌బోర్డు, జట్టునుంచి నాకు లభించిన మద్దతుకు కృతజ్ఞతలు నాపరిస్థితిని అర్థంచేసుకున్నందుకు ధన్యవాదాలు అన్ని కొన్నిరోజులక్రితం ప్యాట్‌కమిన్స్ తెలిపాడు.

## క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించిన ఆసీస్ స్టార్ ఓపెనర్



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా వెటరన్ బ్యాటర్ షాన్ మార్ష్ ఫస్ట్‌క్లాస్‌క్రికెట్, అంతర్జాతీయ వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇకపై ఆతడు కేవలం టి20 క్రికెట్‌లో మాత్రమే కొనసాగనున్నాడు. 39 ఏళ్ల మార్ష్ 2001లో వెస్ట్రన్ ఆస్ట్రేలియా తరపున ఫస్ట్‌క్లాస్ అరంగేట్రం చేసాడు. 2022లోప్రతిష్టాత్మక షెఫీల్డ్ ట్రోఫీని సారథిగా వెస్ట్రన్ ఆస్ట్రేలియాకు మార్ష్ అందించాడు. లిస్ట్ ఎ కెరీర్‌లో 177 మ్యాచ్‌లు ఆడిన మార్ష్ 44.45 సగటుతో 7158 పరుగులుచేసాడు.

26 ఏళ్ల ఫస్ట్‌క్లాస్‌కెరీర్‌లో వెస్ట్రన్ ఆసీస్‌కు ఎన్నో విజయాలను షాన్ అందించాడు. ఇక షాన్ అంతర్జాతీయ కెరీర్‌పరంగాచూస్తే ఆస్ట్రేలియా తరపున 38 టెస్టులు, 73 వన్డేలు,15టి20ల్లో పాల్గొన్నాడు. 2019లోనే టెస్టుక్రికెట్‌కు మార్ష్ గుడ్‌బై చెప్పాడు. టెస్టుల్లో ఆతడు 32.32 సగటుతో 2265 పరుగులు సాధించాడు. ఆతడి టెస్టు కెరీర్‌లో ఆరుసెంచరీలు పది అర్ధశతకాలు ఉన్నాయి. అదేవిధంగా వన్డేల్లో 2773 పరుగులు, టి20ల్లో కేవలం 255 పరుగులు మాత్రమే మార్ష్‌చేసాడు. కాగా షాన్ మార్ష్‌సోదరుడు మిచెల్‌మార్ష్ ప్రస్తుత ఆస్ట్రేలియా జట్టులో కీలక సభ్యుడుగా కొనసాగుతున్నాడు.

## కొత్తజెర్సీతో గుజరాత్ టైటాన్స్




**అహ్మదాబాద్:** ఐపిఎల్ గత సీజన్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్‌కూడా ఈసారి కొత్త జెర్సీతో సిద్ధం అవుతోంది. తమ కొత్తజెర్సీని కూడా సోషల్‌మీడియాలోప్రకటించింది. టీమిండియా స్టార్‌క్రికెటర్ హార్దిక్ పాండ్యా అద్భుత కెప్టెన్సీతో ఐపిఎల్ 2022లో గుజరాత్ అద్భుతంగా రాణించింది. ఫైనల్‌లో సంజూశాంసన్ నేతృత్వంలోని రాజస్థాన్ రాయల్స్‌తో తలపడి ట్రోఫీ నెగ్గింది. అదేజోరులో ఈ ఏడాదికూడా సిద్ధం అవుతోంది. ఈ క్రమంలోనే కొత్త జెర్సీని విడుదలచేసింది. తమ పాత బ్లూజెర్సీకే చిన్నచిన్న మార్పులుమాత్రమే చేసి విడుదలచేసింది. మా జెర్సీలో స్టార్‌పెట్టుకున్నందుకు గర్వంగా ఉంది. అందరూ ప్రేమించే జెర్సీ మా గెలిచే స్వభావాన్ని ప్రతిబింబించేలా ఉందని ఈ జెర్సీ విడుదలను చూడండి అంటూ గుజరాత్ టైటాన్స్ ఒక విడియోను సోషల్‌మీడియాలో షేర్‌చేసింది. గత ఏడాది ఐపిఎల్‌లో సూపర్‌గా రాణించిన గుజరాత్ వరుస విజయాలతో మొదటిగా నాకౌట్స్‌లోకి వచ్చింది. ఆడిన 14 మ్యాచ్‌ల్లో 10మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. తర్వాత తొలి క్వాలిఫయర్‌లో రాజస్థాన్‌ను ఓడించి ఫైనల్‌చేసింది. ఫైనల్‌లో మరోసారి రాజస్థాన్‌తో తలపడింది. ఈ మ్యా చ్‌లోట్రోఫీ గెలిచి తమ తొలిసీజన్‌లోనే ట్రోఫీ నెగ్గి చరిత్రసృష్టించింది. ఈ సీజన్తర్వాత భారత జట్టులోకూడా హార్దిక్ పాండ్యాకు కెప్టెన్‌గా గుర్తింపు లభించింది. ఈ క్రమంలోనే భారత జట్టులో రోహిత్ లేనపుడు టి20 కెప్టెన్‌గాకూడాకొనసాగాడు.

## 8యేళ్ల తర్వాత భారత్‌లో పెరిగిన బాండ్ల రాబడులు

**న్యూఢిల్లీ, మార్చి 10:** ప్రపంచవ్యాప్తంగా అదుపులోకి రాని ద్రవ్యోల్బణం కారణంగా దేశాలకు ఇబ్బందులు రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంగా సెంట్రల్ బ్యాంకులు చేపడుతున్న చర్యలు పూర్తిస్థాయిలో అనుకున్న ఫలితాలను ఇవ్వటం లేదు. ఇప్పటికే ప్రపంచంలోని అగ్రరాజ్యాలు ఆర్థిక మాంద్యం సుడిగుండంలో చిక్కుకున్నాయి. కొన్ని చిన్న దేశాలు కూడా ఇరుకున్నాయి. ప్రస్తుతం పరిస్థితులను చూస్తుంటే ఇండియా కూడా ఆర్థిక మాంద్యంలోకి జారుకుంటుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. దీనికి సంబంధించిన సంకేతాలు మనకు అదే విషయాన్ని చెబుతున్నాయి. మే 2015 తర్వాత మొదటిసారిగా భారత్ బాండ్ ఈల్డ్ కర్వ్ ఇన్వర్ట్ కావడం ఇదే విషయాన్ని సూచిస్తోంది. 364 రోజుల ట్రెజరీ బిల్లు కటాఫ్ ఈల్డ్ క్లుప్తంగా బెంచ్‌మార్క్ 10 సంవత్సరాల బాండ్ కంటే ఎక్కువ పెరగడం ఇప్పుడు ఆర్థికవేత్తలను ఆందోళనలోకి నెడుతోంది.




ఇది ఆర్థిక మాంద్యం రావడానికి ముందు కనిపించే ఒక కీలక సంకేతం. మే 2015లో యేడాది కాల పరిమితి బాండ్ 10 సంవత్సరాల బాండ్ కంటే ఎక్కువగా ట్రేడ్ అయింది. తాజాగా ఆర్‌బిఐ 364 రోజుల నోట్లను 7.48 శాతం వడ్డీ రేటుకు విక్రయించింది. అయితే 10 సంవత్సరాల బెంచ్‌మార్క్ బాండ్ రాబడి 7.26 శాతంగా ఉంది. 2032 బాండ్ ఈల్డ్ గరిష్ఠంగా 7.4728 శాతానికి చేరి 7.4547 శాతం రేటు వద్ద ముగిసింది. అక్టోబరు 2018 నుంచి ఇది అత్యధిక రేటు కావడం మార్కెట్‌లో ఆందోళనలకు కారణంగా మారింది. తక్కువ కాలం బాండ్లపై వడ్డీ రాబటి దీర్ఘకాలిక బాండ్ల కంటే ఎక్కువగా ఉన్నట్లయితే దానిని బాండ్ ఈల్డ్ కర్వ్ ఇన్వెర్షన్ అని అన్నారు. ప్రస్తుతం హెచ్చరికలను చూస్తుంటే భారతదేశం ఆర్థిక మాంద్యంలోకి జారుకుంటుందా అని చాలా మంది సామాన్యులు ఆందోళనకు గురవుతున్నారు. అయితే ట్రెజరీ బిల్లుల అమ్మకాలపై ఊహించిన దానికంటే ఎక్కువ కట్ ఆఫ్‌ల కారణంగా భారతదేశంలో ఇన్వెర్షన్ జరిగింది. ఇది బ్యాంకింగ్‌వ్యవస్థలో లిక్విడిటీ లోటు కారనంగా ప్రేరేపించబడిందని తెలుస్తోంది. లిక్విడిటీలో ఈ క్షీణత కారణంగా ఈల్డ్ కర్వ్ ఇన్వెర్షన్ ధోరణి మరికొంతకాలం కొనసాగే అవకాశం నిపుణుల అంచనా.

## హెచ్‌సిఎల్‌కి ప్రపంచ స్థాయి గుర్తింపు

**ముంబై, మార్చి 10:** దేశీయ టెక్ కంపెనీలు అభివృద్ధిలో దూసుకు పోతున్నాయి. అంతర్జాతీయ శ్రేణిలో సత్తా చాటుతున్నాయి. టిసిఎస్, ఇన్ఫోసిస్‌లు అగ్ర సంస్థలుగా వెలుగొందుతుండగా, తాజాగా హెచ్‌సిఎల్ తాము అత్యధిక ప్రాముఖ్యత ఇస్తున్నట్లు చెప్పారు. పర్యావరణ, సామాజిక, పాలనలో బలమైన పనితీరు కనబరుస్తూ హెచ్‌సిఎల్ రికార్డు సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన పరిశోధన, రేటింగ్ ఏజెన్సీలచే మంచి గుర్తింపు పొందింది. ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ద్వారా ఈ మేరకు కంపెనీ ప్రకటించింది. కార్పొరేట్ సుస్థిరతను అమలు చేయడంలో సాధించిన గణనీయమైన పురోగతికి ఇది నిదర్శనమని పేర్కొంది. సాఫ్ట్‌వేర్, సేవల విభాగంలో హెచ్‌సిఎల్‌టెక్‌ని సిఎస్‌జి లీడర్‌గా ఎంఎస్‌సిఐ రేటింగ్ ఇచ్చింది. 8,500 కంపెనీలు పరిశ్రమ ఇఎస్‌సికి అనుగుణంగా ఉన్నాయా అని పరిశోధించి, రిస్క్‌లను బహిర్గతం చేసింది.




నష్టాల నిర్వహణ సామర్థ్యాన్ని అంచనా వేసింది. లీడర్, యావరేజ్, లాగార్డ్‌గా రేటింగ్‌లను విభజించింది. కాగా ఈ యేడాది ఎఎ రేటింగ్‌తో హెచ్‌సిఎల్ అగ్రగామి సంస్థగా గుర్తించబడింది. గతేడాది ఎతో పోలిస్తే గణనీయమైన వృద్ధి సాధించినట్లు వెల్లడించింది. హెచ్‌సిఎల్ టెక్‌ని ఇండస్ట్రీ మూవర్‌గా ఎస్‌అండ్‌పి గ్లోబల్ సస్టైనబిలిటీ ఇయర్‌బుక్ 2023 గుర్తించింది. స్థిరమైన వ్యాపార పద్ధతులను ప్రదర్శించిన ప్రముఖ కంపెనీల జాబితాను ఈ సంస్థ నివేదిస్తుంది. 2023 ఎడిషన్ కోసం, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 61 పరిశ్రమల్లోని 7,800 సంస్థలను ఎస్‌అండ్‌పి విశ్లేషించింది. కఠినమైన కార్పొరేట్ సస్టైనబిలిటీ అసెస్‌మెంట్ ఫ్రేమ్‌వర్కుపై దాని రేటింగ్ ఆధారపడి ఉంటుంది. కూడా ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందినట్లు సిఇఒ విజయ కుమార్ వెల్లడించారు. క్లయింట్లు, వినియోగదారులు, పెట్టుబడిదారుల ప్రయోజనాలు కాపాడేందుకు

## రికార్డులు సృష్టిస్తున్న వాల్‌మార్ట్

**న్యూఢిల్లీ, మార్చి 10:** అమెరికాకు చెందిన రిటైల్ వ్యాపార దిగ్గజం వాల్‌మార్ట్. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో ఈ సంస్థ తన వ్యాపారాలను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో కంపెనీ దేశీయ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌ను కొనుగోలు చేయడంతో భారీ విస్తరణ ప్రణాళికలకు శ్రీకారం చుట్టింది. అమెరికా బయట వాల్‌మార్ట్ అతిపెద్ద మార్కెట్‌గా చైనా ఉంది. అయితే ప్రస్తుతం దీనిని అధిగమించడానికి భారత్ సిద్ధంగా ఉందని వాల్‌మార్ట్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జాన్ డేవిడ్ రైనీ వెల్లడించారు. వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఫ్లిప్‌కార్ట్, ఫోన్‌పే ఉత్తేజకర మైన అవకాశాలు దేశంలో పెద్ద మార్కెట్ వాటాను కలిగి ఉన్నాయని వెల్లడించారు. ఈ యేడాది చైనాను అధిగమించి భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్‌గా అవతరిస్తుందని తాను నమ్మకంతో ఉన్నానని రైనీ వెల్లడించారు. ఇది భవిష్యత్తులో నిజంగా మంచి అవకాశమని ఆయన తెలిపారు. రానున్న కాలంలో కంపెనీకి ఆదాయ వృద్ధి చాలా వరకు ఫ్లిప్‌కార్ట్ నుంచి వస్తుందని అన్నారు. ఫిబ్రవరిలో పోస్ట్-ఎర్నింగ్ కాల్‌లో ఎగ్జిక్యూటివ్ పేర్కొన్న తర్వాత రైనీ చేశారు. చైనా గతంలో వాల్‌మార్ట్‌కు అతిపెద్ద విదేశీ మార్కెట్‌గా ఉంది. కంపెనీ ఇక్కడ 365 రిటైల్ యూనిట్లను కలిగి ఉంది. అయితే బిసిజి-ఆర్ఎఐ నివేదిక ప్రకారం, భారతదేశ రిటైల్ పరిశ్రమ యేడాదికి 10శాతం చొప్పున వృద్ధి చెందుతోందని వెల్లడైంది. ఇది 2023 నాటికి ఏకంగా రెండు లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంటుందని వారు అంచనాలు వేశారు. కంపెనీ కేవలం భౌతిక స్టోర్లలో మాత్రమే కాకుండా ఆన్‌లైన్ స్టోర్‌లలో పురోగతి కనిపిస్తోంది. అయితే వాల్‌మార్ట్ నాల్గవ త్రైమాసికంలో నిర్వహణ ఆదాయం 72శాతం మేర తగ్గి 300 మిలియన్ డాలర్లకు పడిపోయింది.




## 18యేళ్ల తర్వాత ఐపిఒకు టాటా టెక్ !

# వాణిజ్యం

**ముంబై, మార్చి 10:** టాటా మోటార్స్ అనుబంధ సంస్థ టాటా టెక్నాలజీస్ పబ్లిక్ ఇష్యూకు రాబోతోంది. ఈ మేరకు సెబీకి ప్రాథమిక పత్రాలు సమర్పించింది. టాటా మోటార్స్ సహా మరో ఇద్దరు ఇన్వెస్టర్లు 23.6శాతం వాటాను విక్రయించేందుకు సిద్ధమయ్యారు. 2004లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌ను పబ్లిక్ ఇష్యూకు తెచ్చిన టాటా గ్రూప్ 18 యేళ్ల తర్వాత మళ్లీ మరో సంస్థను ఐపింకు తీసుకొస్తోంది. ఐపిఒ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ కిందే జరగనుంది. టాటా మోటార్స్ 8,11,33,706 షేర్లు, ఆల్ఫా టిసి హోల్డింగ్స్ 97,16,853 షేర్లు, టాటా కేపిటల్ గ్రోత్ ఫండ్ 48,58,425 షేర్లను వదులుకునేందుకు సిద్ధమయ్యాయి. ఈ ఐపిఒ ద్వారా ఎంత మొత్తం నిధులను సమీకరించాలనుకుంటున్నది మాత్రం తెలియరాలేదు. ఇటీవలి టాటా టెక్ బైబ్యాక్ ప్రకారం కంపెనీ విలువను రూ.16,080 కోట్లుగా అంచనా వేశారు. దాని ప్రకారం, తాజా ఐపిఒ పరిమాణం రూ.3,800 కోట్ల వరకు ఉండొచ్చునని సమాచారం. జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, బిఒఎఫ్ఎ సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా ఈ ఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. టాటా టెక్నాలజీస్ ఒక ప్రొడక్ట్ ఇంజినీరింగ్, డిజిటల్ సేవల సంస్థ. సిఇఒ వారెన్ హ్యారిస్ నేతృత్వం వహిస్తున్న ఈ సంస్థలో 11వేల మంది పనిచేస్తున్నారు. టాటా మోటార్స్, జాగ్వార్ ల్యాండ్‌రోవర్ సహా టాటా గ్రూప్‌లోని ఇతర సంస్థలకు ఇది ప్రధానంగా సేవలందిస్తోంది. టాటా టెక్నాలజీస్‌లో 2022 మార్చి 31 నాటికి టాటా మోటార్స్‌కు 72.48 శాతం వాటా ఉంది. ఆల్ఫా టిసి హోల్డింగ్స్, టాటా కేపిటల్ గ్రోత్ ఫండ్‌లకు వరుసగా 8.96శాతం, 4.48శాతం చొప్పున వాటాలున్నాయి. టాటా మోటార్స్ ఫైనాన్స్, టాటా ఎంటర్‌ప్రైజెస్, ఓవర్సీస్, జెడ్రా కార్పొరేట్ సర్వీసెస్, ప్యాట్రిక్ రేమాన్ మెక్‌గోల్డ్‌రిక్ సంస్థలకు మిలిగిన వాటాలున్నాయి.




## భారీ నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 10:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజూ నష్టపోయాయి. ఉదయం భారీ నష్టాలతో ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే బాటలో పయనించాయి. బ్యాంకింగ్, స్థిరాస్తి రంగాల షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తాయి. మరోవైపు అధిక వెయిటేజీ ఉన్న హెచ్‌డిఎఫ్‌సి జంట షేర్లు, రిలయన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎస్‌బిఐ వంటి షేర్లు నష్టపోవడమూ ప్రతికూల ప్రభావం చూపింది. సెన్సెక్స్ చివరికి 671.15 పాయింట్లు నష్టపోయి 59,135.13 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 176.70 పాయింట్లు క్షీణించి 7,412.90 పాయింట్ల వద్ద ముగిసింది. టాటా మోటార్స్, ఎన్‌టిపిసి, మారుతి సుజుకీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా, టైటాన్, టెక్ మహీంద్రా, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐబ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి, రిలయన్స్ ఇండస్ట్రీస్, కోటక్‌మహీంద్రాబ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అదానీ గ్రూప్ షేర్లు శుక్రవారం మిశ్రమంగా ముగిసాయి. అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్, అదానీ టోటల్ అప్పుల్ సర్క్యూట్‌ని తాకాయి. అదానీ పవర్ 4.59 శాతం పెరిగాయి. ఎసిసి, అంబుజాసిమెంట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీవిల్మర్, ఎన్‌డిటివి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## రూ.10వేల నోట్లు ముద్రించి నిలిపివేసిన ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, మార్చి 10:** మనం చిన్నప్పటి నుంచి ఐదుపైసల కాయిన్ నుంచి 10 రూపాయల కాయిన్ వరకు చూసే ఉంటాం. ఇక నోట్ల విషయానికి వస్తే, రూపాయి నోటు నుంచి రెండు వేల రూపాయల నోటు వరకు చూశాం. ఇప్పుడు అంతకన్నా పెద్ద నోటు అంటే 10వేల రూపాయల నోటు చూడబోతున్నాం. అయితే కొన్నేండ్ల క్రితం రూ.10వేల నోటుని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ముద్రించింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఒకానొక సమయంలో ఈ నోటుని ముద్రించి మళ్లీ ఆపేసినట్లు తెలిసింది. అయినా రిజర్వ్ బ్యాంకు ఎందుకు ఆ నోటును ముద్రించింది, ఎందుకు రద్దు చేసింది, ఆ నోటు ఎప్పుడు ముద్రించారు అనే విషయాన్ని తెలుసుకుందాం. భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా 1938 సంవత్సరంలో రూ.10వేల నోటను ముద్రించింది. ముద్రించిన ఎనిమిది సంవత్సరాలకే అంటే 1946 జనవరిలో డీమోనిటైజ్ చేశారు. మళ్లీ ఎనిమిది సంవత్సరాలకు అంటే 1954 సంవత్సరంలో రూ.10వేల నోట్లను ముద్రించడం ప్రారంభించింది. 24యేళ్ల పాటు చలామణిలో ఉన్న పదివేల రూపాయల నోట్లని చివరగా 1978లో రద్దు చేశారు. ఈ నోట్లు చివరగా 1978లో రద్దు చేశారు. ఈ నోట్లు ముద్రించిన తర్వాత చిల్లర సమస్యలు, ఇతర ఆర్థిక సమస్యలు తలెత్తుతున్నాయని తెలిసి ప్రభుత్వం డీమెనిటైజ్ చేసి ముద్రణను నిలిపివేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. చాలా మంది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కేవలం రెండు వేల రూపాయల నోటు వరకు మాత్రమే ముద్రిస్తుందని అనుకుంటారు. కానీ 1934, సెక్షన్ 24 ప్రకారం, కేవలం రూ.2, 5, 10,20,50, 100, 200, 500, 2000, 10వేల నోట్లను ముద్రించవచ్చు. అయితే ముద్రించే హక్కు ఉంది కదా అని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విచ్చలవిడిగా నోట్లను ముద్రించదు. ఆ తర్వాత ప్రభుత్వ అనుమతితో నిబంధనలను అనుసరిస్తూ కరెన్సీని ముద్రిస్తుంది. అయితే కేంద్ర ప్రభుత్వం కూడా తుదినిర్ణయం తీసుకోవడానికి ముందు ఆర్‌బిఐతో చర్చిస్తుంది. ఆర్థిక లోటు, వృద్ధిరేటు, జిడిపి ఇతర అంశాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం, ఆర్‌బిఐ ఎంత కరెన్సీ ముదించాలో నిర్ణయించుకుంటారు. ఎంత పెద్ద బ్యాంకు అయినా నోట్లు ముద్రించే విషయంలో తుది నిర్ణయం తీసుకునేది మాత్రం కేంద్ర ప్రభుత్వమే. ఇక కరెన్సీని ఎక్కువగా ముద్రిస్తే ఆర్థికవ్యవస్థ దెబ్బతింటుంది. ద్రవ్యోల్బణం రేటు గణనీయంగా పెరుగుతుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: NoJ/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.